# ఉన్నత వ్యాపార గణక శాస్త్రం

ఖండాలు : V - VIII

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
CM0499

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

1996

CM-0499
31-3-97

# రచయితల బృందం

సంపాదకుడు
ఆచార్య వి. విశ్వనాథం

సహ సంపాదకులు
శ్రీ జి. మల్లారెడ్డి

రచయితలు
ఆచార్య డి. ఓబుల్ రెడ్డి
శ్రీ పి. దివాకర్ రావు
శ్రీ వి.బి. శాస్త్రి
శ్రీ ఆర్.పి. త్రివేది
శ్రీ సి. మల్లికార్జునరావు
శ్రీ సి. పాండు
శ్రీ జి. మల్లారెడ్డి

Dr. B.R.A.O.U. LIBRARY
Acc. No. CM-0499
Date 31-3-97
Call No.

ప్రథమ ప్రచురణ 1985

పరిష్కరణ 1991, 1994, 1995

© 1985 డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలో ఏ భాగం అయినా ఉపయోగించుకోదలచుకొంటే, విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ పాఠాలు డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్య ప్రణాళికలో ఒక భాగం. పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు: డైరెక్టర్ (అకడమిక్), డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ (ఆం.ప్ర.)

ముద్రణ : దీపు ప్రింటర్స్, హైదరాబాదు.

BRAOU

# పీఠిక

ఈ పుస్తకం **డా|| బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం** బి.కాం, మూడవ సంవత్సరము ఉన్నత వ్యాపార గణక శాస్త్రము కోర్సు పాఠ్య ప్రణాళిక ననుసరించి వ్రాయబడింది. మూడు సంవత్సరముల బి.కాం. డిగ్రీ కోర్సు నందు ఉన్నత వ్యాపార గణక శాస్త్రంలో విద్యార్థి చదువవలసిన మౌళిక విషయములు ఇందులో పొందు పరచబడ్డాయి. ఈ కోర్సు పాఠ్య ప్రణాళికను సౌకర్యంకొరకు కొన్ని ఖండాలుగా, మరల ఒక్కొక్క ఖండాన్ని కొన్ని భాగాలుగా విభజించడం జరిగింది. సాధారణంగా ఒక్కొక్క ఖండం ఒక ప్రత్యేక విషయానికి సంబంధించి ఉంటుంది. విద్యార్థులు చదివి సులభంగా అర్థము చేసుకొనుటకు వీలుగా ఉండేటట్లు ఒక నిర్ణీత నమూనా ప్రకారం అనుభవజ్ఞులైన వ్యక్తులు ఈ భాగాలను వ్రాసినారు. ప్రతి భాగం పాఠ్యోద్దేశాలతో మొదలవుతుంది. దాని తరువాత ఆ భాగంలో ఉన్న విషయాలు ఇవ్వబడ్డాయి. ప్రతి భాగం చివరలో విద్యార్థుల గ్రహణ శక్తిని పరీక్షించుటకు ప్రశ్నలు, అభ్యాసాలు ఇవ్వబడ్డాయి. అంతేకాక ఆ భాగం సారాంశము, విద్యార్థికి అంతగా పరిచయంలేని సాంకేతిక పదజాలముగూడ ఇవ్వబడ్డాయి.

ఈ కోర్సును ప్రవేశ పెట్టుటలోని ముఖ్య ఉద్దేశం విద్యార్థి విశ్వ విద్యాలయము నుండి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన తరువాత అతను వ్యాపార వ్యవహారాలను రాయగలిగి మామూలుగా గణకుడు నిర్వర్తించే విధులను, నిర్వర్తించగలిగిన నైపుణ్యాన్ని సంతరించుకొనేటట్లు చేయడం. ఈ కోర్సును ౮ ఖండాలుగా విభజించడం జరిగింది.

ఈ పుస్తకంలో 11నుండి 26 వరకు భాగాలను వివరించడమైనది.

BRAOU

BRAOU

# విషయ సూచిక


| | | | పేజీ నెం. |
|---|---|---|---|
| ఖండం – | V : | భాగస్వామ్య లెక్కలు | |
| భాగం – | 11 | భాగస్వామ్య ఖాతాలు – పరిచయం | 1 |
| భాగం – | 12 | మూలధన ఖాతాలను వ్రాసే పద్ధతులు | 11 |
| భాగం – | 13 | భాగస్వామ్య సంస్థ ముగింపు లెక్కలు | 24 |
| భాగం – | 14 | భాగస్వామి ప్రవేశము | 43 |
| భాగం – | 15 | భాగస్థుని విరమణ లేదా మరణం | 81 |
| భాగం – | 16 | భాగస్వామ్య సంస్థ రద్దు | 99 |
| భాగం – | 17 | భాగస్థుని దివాలా | 116 |
| భాగం – | 18 | భాగస్వామ్య సంస్థను కంపెనీకి అమ్మడం | 134 |
| ఖండం – | VI | విభాగ వ్యవస్థల ఖాతాలు | |
| భాగం – | 19 | విభాగ వ్యవస్థల ఖాతాలు – I | 146 |
| భాగం – | 20 | విభాగ వ్యవస్థల ఖాతాలు – II | 154 |
| ఖండం – | VII: | బ్రాంచి ఖాతాలు | |
| భాగం – | 21 | బ్రాంచి ఖాతాలు – పరిచయం | 175 |
| భాగం – | 22 | అస్వతంత్ర బ్రాంచీల ఖాతాలు (నగదు, అరువు అమ్మకాలు) | 194 |
| భాగం – | 23 | అస్వతంత్ర బ్రాంచీల ఖాతాలు (సరుకు నిల్వ, ఋణగ్రస్తుల విధానంతో సహా) | 206 |
| భాగం – | 24 | స్వయం ప్రతిపత్తిగల బ్రాంచీలు | 223 |
| ఖండం – | VIII: | బాంకు ఖాతాలు | |
| భాగం – | 25 | బాంకు ఖాతాలు – I | 243 |
| భాగం – | 26 | బాంకు ఖాతాలు – II | 256 |


BRAOU

**డా॥ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం**

## బి.కాం. తృతీయ సంవత్సరం

## కామర్స్ : గ్రూప్–ఎ; కోర్సు –III

## ఉన్నత వ్యాపార గణకశాస్త్రం

## పాఠ్య ప్రణాళిక


| | | |
|---|---|---|
| ఖండం – I | : | అసంపూర్ణ పుస్తకాలనుండి ముగింపు లెక్కలు |
| భాగం–1 | : | ఒంటిపద్దు విధానం |
| భాగం–2 | : | ఒంటిపద్దు విధానం – మూలధనాన్ని పోల్చే పద్ధతి |
| భాగం–3 | : | ఒంటిపద్దు ఖాతా పుస్తకాలను జంటపద్దు విధానంలోకి మార్చే పద్ధతి |
| ఖండం – II | : | వ్యాపారేతర సంస్థల ఖాతాలు |
| భాగం–4 | : | వ్యాపారేతర సంస్థల ఖాతాలు –I |
| భాగం–5 | : | వ్యాపారేత సంస్థల ఖాతాలు – II |
| ఖండం – III | : | స్వయం సమానీకృత, పరిచ్ఛేద సమానీకృత విధానాలు |
| భాగం–6 | : | స్వయం సమానీకృత, పరిచ్ఛేద సమానీకృత విధానాలు –I |
| భాగం–7 | : | స్వయం సమానీకృత, పరిచ్ఛేద సమానీకృత విధానాలు –II |
| ఖండం – IV | : | అద్దె కొనుగోలు, వాయిదా కొనుగోలు పద్ధతులు |
| భాగం–8 | : | అద్దె కొనుగోలు, వాయిదా కొనుగోలు పద్ధతులు – పరిచయం |
| భాగం–9 | : | అద్దె కొనుగోలు పద్ధతి |
| భాగం–10 | : | వాయిదా కొనుగోలు పద్ధతి |
| ఖండం – V | : | భాగస్వామ్య లెక్కలు |
| భాగం–11 | : | భాగస్వామ్య ఖాతాలు–పరిచయం |
| భాగం–12 | : | మూలధన ఖాతాలను వ్రాసే పద్ధతులు |
| భాగం–13 | : | భాగస్వామ్య సంస్థ ముగింపు లెక్కలు |
| భాగం–14 | : | భాగస్వామి ప్రవేశము |
| భాగం–15 | : | భాగస్థుని విరమణ లేదా మరణం |
| భాగం–16 | : | భాగస్వామ్య సంస్థ రద్దు |
| భాగం–17 | : | భాగస్థుని దివాలా |
| భాగం–18 | : | భాగస్వామ్య సంస్థను కంపెనీకి అమ్మడం |
| ఖండం VI | : | విభాగ వ్యవస్థల ఖాతాలు |
| భాగం–19 | : | విభాగ వ్యవస్థల ఖాతాలు –I |
| భాగం–20 | : | విభాగ వ్యవస్థల ఖాతాలు – II |
| ఖండం – VII | : | బ్రాంచి ఖాతాలు |
| భాగం–21 | : | బ్రాంచి ఖాతాలు – పరిచయం |
| భాగం–22 | : | అస్వతంత్ర బ్రాంచీల ఖాతాలు (నగదు, అరువు అమ్మకాలు) |
| భాగం–23 | : | అస్వతంత్ర బ్రాంచీల ఖాతాలు (సరుకు నిల్వ, ఋణగ్రస్తుల విధానంతో సహా) |
| భాగం–24 | : | స్వయం ప్రతిపత్తి గల బ్రాంచీలు |
| ఖండం – VIII | : | బాంకు ఖాతాలు |
| భాగం–25 | : | బాంకు ఖాతాలు – I |
| భాగం–26 | : | బాంకు ఖాతాలు –II |


BRAOU

# ఖండం – V: భాగస్వామ్య ఖాతాలు

## భాగం – 11 : భాగస్వామ్య ఖాతాలు – పరిచయం

విషయ క్రమం


11.0 ఉద్దేశాలు
11.1 పరిచయం
11.2 నిర్వచనం – ముఖ్యాంశాలు – లక్షణాలు
11.3 భాగస్వామ్య ఒడంబడిక లేదా ఒప్పందం
11.4 భాగస్వామ్య ఒడంబడిక లేనప్పుడు వర్తించే నిబంధనలు
11.5 భాగస్వామ్యం – సహయాజమాన్యం
11.6 సంస్థల నమోదు
11.7 భాగస్వామ్య ఖాతాలలో సాధారణంగా వచ్చే సర్దుబాట్లు
11.8 సారాంశం
11.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
11.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
11.11 సిఫారసు చేసిన పుస్తకాలు
11.12 పదకోశం


### 11.0 ఉద్దేశాలు

భాగస్వామ్య ఖాతాలను తయారు చేసేటప్పుడు కొన్ని నియమాలను, న్యాయాత్మక అంశాలను, సర్దుబాట్లను పాటించాల్సి ఉంటుంది. అలా పాటించాల్సిన నియమాలను, న్యాయాత్మక అంశాలు మొదలైన వాటిని గురించి ఈ భాగం వివరిస్తుంది.

BRAOU

ఈ భాగాన్ని చదివిన తరువాత, మీరు :

- భాగ స్వామ్యాన్ని నిర్వచించ గలగాలి
- భాగస్వామ్య అంశాలను, లక్షణాలను పేర్కొన గలగాలి
- భాగస్వామ్య ఒప్పందంలోని అంశాలను పేర్కొన గలగాలి
- భాగస్వామ్య ఒప్పందంలోని అంశాలను విశదీకరించ గలగాలి
- భాగస్వాముల మధ్య ఒప్పందం లేనప్పుడు వర్తించే నియమాలను గుర్తించ గలగాలి.
- భాగ స్వామ్యం – సహయాజమాన్యాల మధ్య తేడాను చెప్ప గలగాలి.

### 11.1 పరిచయం

వ్యాపారములో ఒకరికంటే ఎక్కువ వ్యక్తుల కలయికవలన అది మరింత చక్కగాను, ప్రయోజనకరముగాను ఉంటుందన్న విషయము, ప్రతీ వ్యాపారస్థుడు అనుభవముతో తెలుసుకొన్నది. అంతేకాకుండా, తగినంత శక్తి, అనుభవము ఉన్న వ్యక్తి తన వద్ద తగినంత ధనము లేకపోయినట్లయితే, అవసరమైన సొమ్మును తీసుకురాగలిగిన మరియొక వ్యక్తితో కలపవచ్చును. ఈ విధముగా ఇద్దరు కాని అంతకంటె ఎక్కువ వ్యక్తులుగాని ఆ యాజమాన్యాన్ని పంచుకుంటారు. సొంత వ్యాపారములోని లోటుబాటులను, భాగస్వామ్య వ్యాపారములో చాలమటుకు అధిగమించవచ్చు.

## 11.2 నిర్వచనము – ముఖ్యాంశాలు – లక్షణాలు

భారత దేశములో భాగస్వామ్య వ్యాపారము భారత భాగస్వామ్య చట్టము, 1932 ప్రకారము జరుగుతుంది. చట్టంలోని 4వ సెక్షను ప్రకారము భాగస్వామ్యమనగా "సమిష్టిగా గాని, అందరి తరపున ఒకరుగాని, వ్యాపారాన్ని కొనసాగిస్తూ వ్యాపారంలో వచ్చే లాభాలను పంచుకోవడానికి ఒప్పుకొన్న వ్యక్తుల మధ్య సంబంధము"గా నిర్వచింపబడినది. వ్యక్తిగతముగా వారిని భాగస్థులు అంటారు. సమిష్టిగా దానిని "సంస్థ" అంటారు.

పై నిర్వచనము ప్రకారము భాగస్వామ్యము యొక్క ముఖ్య అంశాలు ఈ దిగువ వివరించబడ్డాయి.

a) వ్యక్తుల సంఖ్య – ఒక భాగస్వామ్య సంస్థ ఏర్పడుటకు కనీసము యిద్దరు వ్యక్తులుండాలి (గరిష్ఠ సంఖ్య20). అయితే బాంకింగు వ్యాపారమైతే పదికి మించరాదు. ఆ సంఖ్య అంతకంటె మించితే అది చట్ట విరుద్ధమైన భాగస్వామ్యము అవుతుంది.

b) ఒడంబడిక – భాగస్వాముల మధ్య ఒక ఒడంబడిక ఉండుట అవసరము.

c) పని – భాగస్థులు ఏదో ఒక వ్యాపారము చేయుటకే కలియాలి.

d) లాభాలు – వారు లాభాలను పంచుకొనుటకు (లేదా నష్టాలను పంచుకొనుటకు) అంగీకరించాలి. లాభాలను పంచుకొనకపోయినట్లయితే దానిని భాగస్వామ్య సంస్థ అనుటకు వీలులేదు.

e) నిర్వహణ – సంస్థను అందరు భాగస్వాములు నిర్వహించవచ్చు. లేదా అందరి తరపున ఎవరైనా నిర్వహించవచ్చును.

భాగస్వామ్యము యొక్క లక్షణాలు ఈ విధంగా ఉంటాయి.

(i) భాగస్థులను, సంస్థను చట్టము ఒకరిగానే పరిగణిస్తుంది. చట్ట ప్రకారము వారు వేరు కాదు. ఎవరైనా భాగస్వామి మరణిస్తే, సంస్థ రద్దు అవుతుంది. సంస్థ తరపున ప్రతి భాగస్వామి కాంట్రాక్టులు చేయవచ్చును. సంస్థ యొక్క అప్పులకు ప్రతీ భాగస్వామిపైనా దావా వేయవచ్చును.

(ii) భాగస్వాముల బాధ్యత సమిష్టియైనది మరియు వ్యక్తిగతమైనది. మరియు అపరిమితమైనది. సంస్థ చేసిన అప్పులను తీర్చుటకు సంస్థ ఆస్తులు సరిపోనట్లయితే, మిగిలిన మొత్తాన్ని అందరి భాగస్థులనుండి లేదా ఎవరి వద్ద నుండైనా వసూలు చేయవచ్చును. పరిమితమైన బాధ్యతలో భాగస్వాములుగా ఉండుటకు అవకాశమున్నదిగాని, అట్టి సందర్భాలలో కనీసం ఒకరైనా అపరిమితమైన బాధ్యతతో కూడిన భాగస్వామిగా ఉండాలి.

(iii) ఇతర భాగస్వాముల అనుమతి లేకుండా ఏ భాగస్వామీ విరమించుటకు వీలు లేదు.

## 11.3. భాగస్వామ్య ఒడంబడిక

భాగస్వాముల మధ్య ఒప్పందమే భాగస్వామ్యము. అట్టి ఒప్పందము నోటిమాట ద్వారా జరుగవచ్చు. వ్యక్తుల నడవడివలన అనుకోవచ్చు లేదా లిఖిత పూర్వకంగా ఉండవచ్చు. నోటిమాటతో కూడిన, భావించబడిన ఒప్పందము భాగస్వామ్యపు స్థితి తెలుపుటకు సరిపోయినప్పటికీ, వ్రాతపూర్వకమైన ఒడంబడిక ఉండుట ఎప్పటికీ మంచిది. ఎప్పుడైనా వివాదము ఏర్పడితే చూచుకొనుటకు వీలుగా ఉంటుంది.

వ్యాపారము చేయుటకు చేసుకొన్న ఒడంబడిక యొక్క షరతులను తెలుపు పత్రమే భాగస్వామ్య ఒడంబడిక. ఆ షరతులను ఒడంబడికలో క్లాజులుగా వ్రాసుకొంటారు. భాగస్వామ్య లెక్కలు ఒడంబడిక ప్రకారము వ్రాయబడాలి కనుక, సాధారణముగా ఒడంబడికలో ఉండవలసిన లెక్కలకు సంబంధించిన క్లాజులు యిలా ఉంటాయి.

a. సంస్థ యొక్క మూలధనము, భాగస్వాముల మూలధనము తీసుకురావలసిన నిష్పత్తి.

b. లాభనష్టాలను పంచుకొనవలసిన నిష్పత్తి.

BRAOU

c. మూలధన ఖాతాలు స్థిరమైనవా? అస్థిరముగా ఉండాలా?

d. భాగస్థులకు మూలధనంపై వడ్డీ యివ్వవలెనా? వారి సొంత వాడకాలపై వడ్డీ తీసుకొనవలెనా? అయితే ఏ రేటు ప్రకారము ?

e. లాభాలను ఆశిస్తూ, భాగస్వామి ఎంత మొత్తాన్ని వాడుకొనవచును.

f. భాగస్వాములకు ఏమైనా జీతాలు చెల్లించవలెనా?

g. సాంవత్సరిక లెక్కలు తయారుచేయుట, వాటిపై సంతకము చేయుట.

h. భాగస్వామి విరమణ/మరణము జరిగితే అతని వాటాను ఏవిధంగా లెక్కించాలి.

i. సంస్థ యొక్క గుడ్‌విల్‌ను ఎట్లు లెక్కించాలి.

j. భాగస్వామి మూలధనం కాకుండా యింకా కొంత మొత్తాన్ని సంస్థకు అడ్వాన్సు చేసినట్లయితే ఏమైనా లెక్కలు ఏ విధంగా పరిష్కారము చేసుకోవాలి.

k. భాగస్వామి దివాలా తీసినట్లయితే లెక్కలు ఏవిధంగా పరిష్కారము చేసుకోవాలి.

l. భాగస్వాముల మధ్య వివాదము ఏర్పడితే-మధ్యవర్తిత్వమునకు సంబంధించిన క్లాజు.

పైన వివరించినదే కాకుండా, ఒడంబడికలో యింకా, వ్యాపారం చక్కగా సాగేందుకు అవసరమైన విషయాలుండవచ్చు. చాలామటుకు, భాగస్థులు వ్యాపారాన్ని నడిపేటందుకు అవసరమైన ఏర్పాటులను తమకు తోచినట్లుగా చేసుకొనవచ్చును. వారి మధ్యలోగల పరస్పర హక్కులకు, లాభాలకు గూడా తమకు తోచిన ఏర్పాట్లు చేసుకొవచ్చు. అయితే, ఒప్పందము లేనప్పుడు మాత్రం భాగస్వామ్య చట్టం మొత్తం వర్తిస్తుంది. ఒప్పందము ఉన్న సంస్థకు మాత్రము చట్టములోని కొన్ని నియమాలు మాత్రమే వర్తిస్తాయి.

## 11.4 ఒప్పందము లేనప్పుడు వర్తించే నిబంధనలు

భాగస్థుల మధ్య ప్రత్యేకమైన ఒడంబడిక - వ్రాతపూర్వకమైన, నోటి మాటతో జరిగిన, ప్రచ్ఛన్నమైన, విస్పష్టమైన-ఏదీలేనప్పుడు, భాగస్వామ్య చట్టము ప్రకారము భాగస్వాముల మధ్య సంబంధములు ఈ దిగువ నుదహరించబడిన నిబంధనల ప్రకారము నిర్ణయించబడతాయి.

i. భాగస్థులు లాభనష్టాలను సమానంగా పంచుకొంటారు.

ii. మూలధనంపై వడ్డీ యివ్వబడదు. అదే విధంగా సొంత వాడకాలపై వడ్డీ తీసుకోరు.

iii. భాగస్థులు ఏ విధమైన జీతానికి, ప్రతిఫలానికి గాని అర్హులుకారు.

iv. సంస్థకు ఋణాలు యిచ్చే భాగస్థులు సంవత్సరానికి 6 శాతం చొ॥న వడ్డీకి అర్హులు.

v. భాగస్వామ్య పుస్తకాలు వ్యాపార సంస్థలలో ఉంచాలి. ప్రతీ భాగస్వామికి వాటిని పరిశీలించుటకు, అంతేకాకుండా వాటి నుండి ప్రతిలను తీసుకొనుటకు వీలు ఉంటుంది.

**ఉదాహరణ - 1**

బలరాం మరియు క్రిష్ణ జనవరి 1,1985న భాగస్వామ్య వ్యాపారం ప్రారంభించారు. వారి మధ్య భాగస్వామ్య ఒడంబడికలేదు. బలరాం రూ.80,0000లు, క్రిష్ణ రూ. 20,000 లు మూలధనంగా తీసుకువచ్చారు. బలరాం జూలై 1,1985 న రూ. 40,000 అడ్వాన్సుగా కూడా యిచ్చినాడు. బలరాం 3 నెలలు ఆసుపత్రిలో ఉండవలసివచ్చుటచే, ఆ కాలంలో వ్యాపారాన్ని చూడలేకపోయాడు. డిశంబరు 31,1985 తో అంతమగు సంవత్సరమునకు, సంస్థ యొక్క లాభాలు రూ.51,200 లాభాలను మూలధనాల నిష్పత్తిలో పంచాలని బలరాం క్లెయిము చేశాడు. అంతేకాకుండా అడ్వాన్సు చేసిన మొత్తముపై 12% వడ్డీ కూడా యివ్వాలంటున్నాడు. యిలా ఉండగా లాభాలను సమానంగా పంచాలని, బలరాం హాస్పిటలులో ఉన్న సమయంలో తను వుండే వ్యాపారాన్ని నడుపుటచే తనకు ప్రత్యేకంగా రూ. 5,000 పారితోషికమియ్యాలని క్రిష్ణ అంటున్నాడు.

భాగస్వాములు క్లయిములకు సమాధానము యిన్నూ చట్ట ప్రకారము లాభాలను పంచుము.

**జవాబు**

భాగస్వాముల మధ్య ఏ విధమైన ఒప్పందము లేనప్పుడు, భాగస్వామ్యచట్టం 1932 ప్రకారము :

a. లాభాలను బలరాం, క్రిష్ణలు సమానంగా పంచుకోవాలి.

b. తాను అడ్వాన్సుచేసిన మొత్తం పై బలరాంకు 6 శాతం వడ్డీ యివ్వాలి.

c. క్రిష్ణ ఏ విధమయిన పారితోషికానికి అర్హుడు కాదు.

లాభాలను ఈ విధంగా పంచుకోవాలి :

లెక్కకట్టిన లాభాలు

| | |
|---|---|
| | రూ. 51,200 |
| తీయుము : బలరాం అడ్వాన్సు రూ. 40,000 లపై 6 నెలలకు 6% చొప్పున వడ్డీ | 1,200 |
| నికరలాభం. | 50,000 |
| బలరాం వాటా | 25,000 |
| క్రిష్ణవాటా | 25,000 |

**అవగాహన ప్రశ్న – 1**

భాగస్థుల మధ్య ఒప్పందంలేనప్పుడు వర్తించే నిబంధన లేవి?

## 11.5 భాగస్వామ్యం-సహయాజమాన్యం

భాగస్వామ్యములో ఇద్దరు కాని అంతకంటే ఎక్కువకాని యజమానులు ఉంటారు. అయితే భాగస్వాములకు సహ యజమానులకు తేడా ఉంది. :

i) భాగస్వామ్యము సాధారణంగా వారిమధ్య ఒప్పందమువలన ఏర్పడేది. సహయాజమాన్యము అలా ఏర్పడేది కాదు. వారు చట్టప్రకారము ఏర్పడిన వారసులు కావచ్చు.

ii) భాగస్థులు వ్యాపారంలో లాభాలను పంచుకొంటారు. సహ యజమానులు, తమ స్వంత ఆస్థిపై వచ్చిన ఆదాయం ఏమైనా ఉంటే పంచుకొంటారు.

iii) సహ యజమాని ఆస్థి పంపకంచేసి ఆస్థిలో వాటా యివ్వమని కోరవచ్చు అయితే భాగస్థుడు సంస్థ ఆస్థుల పంపకాన్ని కోరలేడు.

iv) ఇతరుల ఒప్పందము లేకుండానే సహయజమాని ఆస్థిలో తన వాటాను బదిలీ చేయవచ్చు. అయితే భాగస్వాములు తమ వాటాను సులభంగా బదిలీ చేయలేరు.

v) ప్రతి భాగస్వామి, ఇతర భాగస్థులకు ఏజంటుగా వ్యవహరిస్తాడు. అయితే సహయజమాని అలా వ్యవహరించడు.

## 11.6 సంస్థ నమోదు

భాగస్వామ్య చట్టము ప్రకారము, భాగస్వామ్య సంస్థ తప్పనిసరిగా నమోదు చేసుకోవలసిన అవసరము లేదు. అయితే చట్టములో నమోదు చేసుకొనుటకు ఏర్పాటు ఉంది. సంస్థ కనుక నమోదు కాబడి యుండకపోతే,



BRAOU

a) సంస్థ మూడవ వ్యక్తులపై దావావేయ వీలులేదు.

b) ఏ భాగస్వామికూడా సంస్థపైగాని, యితర భాగస్థులపైగాని దావావేయవీలులేదు.

అందువలన సంస్థను భాగస్వామ్య చట్టముక్రింద నమోదు చేయించుకొనుట మంచిది. కాని అట్టి అప్పులకు అతడు మాత్రము వ్యక్తిగతంగా బాధ్యుడు కాడు. అట్టి మైనరు భాగస్థులు తాము మేజరు అయిన 6 నెలల కాలంలో తాము భాగస్వాములుగా ఉండదలచారో లేదో ప్రకటించవలసి ఉంటుంది.

## 11.7 భాగస్వామ్య లెక్కల్లో సాధారణముగా వచ్చే సర్దుబాట్లు

**మూలధనముపై వడ్డీ :** భాగస్థుల మధ్య ఒప్పందము ఉన్నట్లయితే మూలధనంపై అంగీకరించిన రేటుకు వడ్డీని చెల్లించవచ్చును. అయితే సంస్థ లాభాల నుండి మాత్రమే చెల్లించాలి. భాగస్వాములు మూలధనాలపై వడ్డీని వారిమధ్య హక్కులను పరిరక్షించే ఉద్దేశంతో వడ్డీని చెల్లిస్తారు. భాగస్థులు మూలధనంగా అసమానమైన మొత్తాలను తీసుకురావచ్చు. అయినా లాభాలను సమానంగా పంచుకొనుటకు నిర్ణయించుకొని ఉండవచ్చు. అలా కాకుండా లాభాలను అసమానంగా పంచుకొంటూ, సంస్థయొక్క మూలధనాన్ని సమానంగా తీసుకురావచ్చు. అట్టి పరిస్థితులలో భాగస్వాముల హక్కులను పరిరక్షించుటకు, మూలధనాలపై వడ్డీని యిస్తారు. దీనివలన వారు నష్టపోకుండా ఉండవచ్చును.

**సొంత వాడకాలపై వడ్డీ :** నియమిత కాలమంతా పొందే రాబోయే లాభాల నుండి భాగస్థులు కొంత సొంత వాడకాలు చేస్తారు. భాగస్వామ్య ఒడంబడిక అనుమతిస్తే వారి సొంతవాడకాలపై వడ్డీ చార్జి చేయవచ్చును. దీనిని కూడా వారిమధ్య ఉండే హక్కులను సర్దుబాటు చేయుటకు చేస్తారు. ఉదాహరణకు భాగస్థులు సంస్థకు మూలధనాన్ని సమానంగా తీసుకు రావచ్చును. లాభాలను సమానంగా పంచుకొనవచ్చును. కాని సంస్థనుండి అసమానంగా వాడుకోవచ్చు. తక్కువగా వాడుకొనేవారు. ఎక్కువగా వాడుకొనే వారితో పోల్చిచూస్తే నష్టపోతారు.

**భాగస్థులకు పారితోషికము :** భాగస్వామ్యపు చట్టము, సెక్షన్ 12 (b) ప్రకారము, ప్రతిభాగస్థుడు వ్యాపార నిర్వహణలో తమ బాధ్యతలను జాగురూకతతో నిర్వహించాలి. సెక్షన్ 13 (a) ప్రకారము, వ్యాపార నిర్వహణలో పాత్ర వహించినందులకు పారితోషికమునకు ఏ భాగస్థుడూ అర్హుడుకాడు. అయితే కొంతమంది భాగస్థులు తమపూర్తి కాలాన్ని వ్యాపారానికి వినియోగించినపుడు మిగతావారు ఏమీ చేయకపోయినపుడు, వారిలో కొంతమందికి జీతం చెల్లించవచ్చును.

అందువలన, లెక్కించిన నికరలాభాన్ని నేరుగా భాగస్వాముల మూలధనఖాతాలకు తరలించుటకు వీలులేదు. దానిని యింకా మూలధనాలపై వడ్డీకి, భాగస్థుల జీతాలకు, సొంతవాడకాలపై వడ్డీకి సర్దుబాటు చేయవలసి ఉంటుంది. అట్టి సర్దుబాటులను లాభనష్టాల ఖాతాలోనే చేయవచ్చు. లేదా లాభనష్టాలఖాతాలోని లాభాన్ని లాభనష్టాల వినియోగితఖాతాకు మరలించి, అవసరమైన సర్దుబాటులను అచటచేసి, అప్పుడు లాభాన్ని సభ్యుల మధ్య విభజించవచ్చు.

ఈ దిగువ ఉదాహరణలు ఈ సర్దుబాటులను వివరిస్తాయి.

**ఉదాహరణ – 2**

జనవరి 1, 1985 కమల్ మరియు విమల్ వరుసగా రూ. 60,000 మరియు రూ. 45,000 లను తీసుకువస్తూ భాగస్వాములుగా ఏర్పడ్డారు. వారు లాభనష్టాలను 3:2 నిష్పత్తిలో పంచుకొనుటకు అంగీకరించారు. విమల్ నెలకు రూ 2,000 జీతమునకు అర్హుడు. భాగస్థులు మూలధనాలపై సంవత్సరమునకు 6% వడ్డీకి అర్హులు. ఆ సంవత్సరము కమల్ మరియు విమల్ రూ 5,000లు, రూ 4,000 లు వరుసగా వాడుకొన్నారు. వాటిపై వడ్డీ వరుసగా రూ. 250 రూ.200 అయింది. 1985 సంవత్సరమునకు, పై సర్దుబాటులు చేయకముందు లాభాలు రూ. 13,000లు. భాగస్థులమధ్య లాభాల పంపిణీని చూపుము

BRAOU

జవాబు

డిసెంబరు 31 1985తో అంతమగు సంవత్సరమునకు

లాభనష్టాల వినియోగిత ఖాతా

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To మూలధనంపై వడ్డీ | | | By లాభనష్టాల ఖాతా | | 13,000 |
| కమల్ | 3,600 | | (నికర లాభము) | | |
| విమల్ | 2,700 | | " సొంతవాడకాలపై వడ్డీ | | |
| | | 6,300 | | | |
| " భాగస్వాముల | | | కమల్ | 250 | |
| జీతాలు : | | | విమల్ | 200 | |
| విమల్ | | 2,000 | | | 450 |
| " మూలధనఖాతాలు : | | | | | |
| కమల్ 3/5 లాభం | 3,090 | | | | |
| విమల్ 2/5 లాభం | 2,060 | 5,150 | | | |
| | | 13,450 | | | 13,450 |

ఉదాహరణ – 3

రాజా, రాము మరియు రవి ఒక సంస్థలో భాగస్వాములు 1-10-1984 న వారి మూలధనాలు, వరుసగా, రూ. 50,000, రూ. 40,000, రూ.45,000లు ఉన్నాయి. రాజా మరియు రవి వరుసగా రూ. 5,000 రు. 4,500 జీతాలు తీసుకొనుటకు అర్హులు అందరు భాగస్వాములు మూలధనాలపై సంగనకు 8% వడ్డీకి అర్హులు. సొంత వాడకాలపై వడ్డీని తీసుకోరు. ఒక్కొక్కరు రూ. 4,000 సొంత వాడకాలు తీసుకొన్నారు. మిగిలిన లాభాలతో రూ. 9,000లు భాగస్వాములు వరుసగా 40:30:20 నిష్పత్తిలో పంచుకొంటారు. యింకను మిగిలియున్న లాభాలను సమానంగా పంచుకొంటారు.

సెప్టెంబరు 30, 1985 తో అంతమగు సంవత్సరమునకు, మూలధనాలపై వడ్డీ లెక్కించిన తరువాత, కాని, భాగస్థుల జీతాలు లెక్కలోనికి తీసుకొనక ముందు, సంస్థ లాభాలు రు. 30,500 ఉన్నాయి. భాగస్థుల మధ్య లాభాల పంపిణీని చూపుము.

BRAOU

జవాబు :

సెప్టెంబరు 30, 1985 తో అంతమగు సంవత్సరమునకు

లాభనష్టాల వినియోగిత ఖాతా

| | | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To భాగస్వాముల జీతాలు : | | | By లాభము b/f | 30,500 |
| రాజా | 5,000 | | | |
| రవి | 4,500 | 9,500 | | |
| "మూలధన ఖాతాలు | | | | |
| (మళ్ళించిన నికర లాభం) | | | | |
| రాజా | 8,000 | | | |
| రాము | 7,000 | | | |
| రవి | 6,000 | | | |
| | | 21,000 | | |
| | | 30,500 | | 30,500 |

సమానంగా పంచవలసిన లాభాలు ఈ విధంగా లెక్కించబడినాయి :

రు. 21,000 -రు. 9,000=రూ. 12,000

రాజా లాభం: $\frac{40}{90}$ × 9000=రూ. 4,000; +రూ. 12,000లో 1/3 వంతు = రూ. 4,000

రాము లాభం : $\frac{30}{90}$ × 9000=రూ. 3,000; + రు. 12,000లో 1/3 వంతు = రూ. 4,000

రవి లాభం : $\frac{20}{90}$ × 9000=రూ. $\frac{2,000}{9.000}$ +రూ. 12,000లో 1/3 వంతు = రూ. 4,000

12,000

**సొంత వాడకాలపై వడ్డీ :** సొంత వాడకాలపై వడ్డీని, వాడుకొన్న తేదీనుండి సంవత్సరాంతము వరకు జరిగిన కాలాన్ని బట్టి లెక్కించవలసి ఉంటుంది. ఏ తేదీన వాడుకొన్నారో తెలియకపోతే, మొత్తం సొమ్ముపై అకౌంటింగు సంవత్సరంలో సగం కాలానికి వడ్డీని లెక్కించవచ్చు. ఉదాహరణకు, లెక్కలు సంవత్సర కాలానికి తయారు చేస్తున్నట్లయితే, వడ్డీని 6నెలలకు లెక్కిస్తారు.) యిది సంవత్సర కాలాంతము ఆ సొమ్మును సమముగా వాడుకొన్నారనే ఊహపై అలా చేస్తారు.

**ఉదాహరణ –4**

రాకేష్ అను ఒక భాగస్థుడు ఈ దిగువ మొత్తాలను వాడుకొన్నాడు.

| | | |
|---|---|---|
| ఫిబ్రవరి | 28,1985 | రూ. 500 |
| మార్చి | 31,1985 | " 400 |
| జూన్ | 30,1985 | " 600 |
| అక్టోబరు | 31,1985 | " 800 |

ప్రతి సంవత్సరం డిశంబరు 31న ముగింపు లెక్కలు తయారుచేస్తారు సంవత్సరమునకు 6% చొప్పున సొంత వాడకాలపై వడ్డీని లెక్కించాలి. వడ్డీ ఎంతయో లెక్కించుము.

**జవాబు**

రూ. 500పై 10 నెలలకు వడ్డీ లెక్కించాలి. అంటే 500 × $\frac{10}{12}$ × $\frac{6}{100}$ = రూ. 25

రూ. 400 పై 9 నెలలకు వడ్డీ లెక్కించాలి. అంటే 400 × $\frac{9}{12}$ × $\frac{6}{10}$ = రూ. 18

రూ. 600 పై 6 నెలలకు వడ్డీ లెక్కించాలి అంటే 600 × $\frac{6}{12}$ × $\frac{6}{100}$ = రూ. 18

రూ. 800పై 2 నెలలకు వడ్డీ లెక్కించాలి. అంటే 800 × $\frac{6}{12}$ × $\frac{6}{100}$ = రూ. 8

రూ. 69.

గుణిజాల పద్ధతిపై ఈ విధంగా కూడా వడ్డీని లెక్కించవచ్చును.

| మొత్తము | నెలలు | గుణిజాలు |
|---|---|---|
| రూ 500 | 10 | 5,000 |
| రూ 400 | 9 | 3,600 |
| రూ 600 | 6 | 3,600 |
| రూ 800 | 2 | 1,600 |
| | | 13,800 |

BRAOU

13, 800 గుణిజాల మొత్తంపై ఒక నెలకు వడ్డీ = $13800 \times \frac{1}{12} \times \frac{6}{100}$ = రూ. 69

దీనిని సరాసరి వాడకపు తేదీని కనుగొని కూడా లెక్కించవచ్చును.

**అవగాహనా ప్రశ్న – 2**

భాగస్తుల మూల ధనాలపైనా, సొంతవాడకాలపైనా వడ్డీని లెక్కగట్టడంలోని అంతర్యమేమిటి ?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

**గతమునకు సర్దుబాట్లు :** ఒక్కొక్కప్పుడు భాగస్వాములకు పొరబాటున జీతాలను, మూలధనంపై వడ్డీని చెల్లిం ఉండవచ్చును. అట్టి దోషాలు తరువాత ఎప్పుడో, అంటే నికర లాభాలను పంచిన తరువాత బయటపడవచ్చును వాటిని సరిచేయవలసిఉంటుంది. ఎంత ఎక్కువ సొమ్ము డెబిటు లేదా క్రెడిటు చేయబడినదో తెలుసుకుంటే దానిని యిప్పుడు సర్దుబాటు చేయవచ్చును.
ఈదిగువ ఉదాహరణ దీనిని విశదపరుస్తుంది.

**ఉదాహరణ–5**

1984, 1985 సం॥ లకు సత్యం, శివం, సుందరంల భాగస్వామ్యసంస్థ యొక్క ముగింపు లెక్కలు యిదివరకే తయారు చేయబడి మూసివేయబడ్డాయి. అయితే మూలధనంపై వడ్డీని చెల్లించుటకు భాగస్వామ్య ఒడంబడికలో ఏర్పాటు లేదని యిప్పుడు కనుగొనబడినది. అయితే భాగస్వాములకు 1984, 1985 వ సం॥లకు 5% చొప్పున మూలధనంపై వడ్డీని ఈ విధంగా యిచ్చారు.

| | 1984 | 1985 |
|---|---|---|
| | రూ. | రూ. |
| సత్యం | 700 | 720 |
| శివం | 400 | 420 |
| సుందరం | 220 | 220 |

BRAOU

భాగస్వాములు లాభాలను 2:2:1 నిష్పత్తిలో పంచుకొన్నారు. పై దోషాన్ని సవరించుటకు ఎంత మొత్తాన్ని సర్దుబాటు చేయవలెనో లెక్కించుము.

**జవాబు :**

సర్దుబాట్లను చూపు పట్టీ

| సం॥ము | భాగస్వామి | ఇచ్చిన వడ్డీ | ఇదివరలో ఇచ్చిన వడ్డీని ఇప్పుడు లాభంగా పంచితే | ఈ సం॥ రం సర్దుబాటుచేయవలసిన మొత్తం | సర్దుబాటు చేయవలసిన నికర మొత్తము |
|---|---|---|---|---|---|
| | | | రూ. | రూ. | రూ. |
| 1984 | సత్యం | 700 | 528 | –172 | |
| | శివం | 400 | 528 | +128 | |
| | సుందరం | 220 | 264 | + 44 | |
| | | 1,320 | 1,330 | | |
| 1985 | సత్యం | 720 | 544 | –176 | –348 |
| | శివం | 420 | 544 | +124 | +252 |
| | సుందరం | 220 | 272 | + 52 | + 96 |
| | | 1,360 | 1,360 | | |

విట్టా పద్దులు :
భాగస్వాముల జీతాలకు, మూలధనాలపై వడ్డీకి, సొంత వాడకాలపై వడ్డీకి మొదలగు వాటికి అవసరమైన చిట్టా పద్దులను తదుపరి భాగంలో ఇవ్వడం జరిగింది.

భాగస్వామ్య లెక్కలు :
సొంత వ్యాపారస్థుని లెక్కలకు, భాగస్వామ్య సంస్థ యొక్క లెక్కలకు ఎక్కువ తేడా ఏమీలేదు. వ్యాపార వ్యవహారాలను మామూలుగానే నమోదు చేస్తారు. అయితే ప్రతి భాగస్వామికి, వేర్వేరు వ్యక్తిగత ఖాతాలను నిర్వహించవలసి ఉంటుంది.

అకౌంటింగు కాలానంతరము సంస్థ యొక్క ముగింపు లెక్కలను మామూలుగానే అంటే, సొంత వ్యాపారస్థునికి చేసినట్లుగానే, తయారుచేస్తారు. అయితే లాభనష్టాలను భాగస్వాములందరికి పంచవలసి ఉంటుంది.

దీనిని రాబోయే భాగంలో వివరించడం జరిగింది.

## 11.8 సారాంశం

యిద్దరు లేక అంతకంటే ఎక్కువ వ్యక్తులు వారి సామర్థ్యమును, ఆస్తిని ఒక వ్యాపారములో పెట్టుబడి పెట్టి దాని ఫలితములను పంచుకొనుటకు నిర్ణయించుకొంటే దానిని భాగస్వామ్యము అనవచ్చును. వ్యక్తిగతంగా వారిని భాగస్థులు అంటారు. వారందరూ కలసిన దానిని సంస్థ అంటాము. భాగస్థుల మధ్య ఒడంబడిక మాటలో కూడినది కావచ్చు, యిమిడి ఉన్నది కావచ్చు లేదా వ్రాత పూర్వకమైనది కావచ్చు. అయితే వ్రాతపూర్వకమైన ఒడంబడిక ఉండుట మంచిది .దానిని "భాగస్థుల ఒడంబడిక" అంటారు. ఏదైనా వివాదము సంభవిస్తే దానిని చూచుకొనవచ్చు. భాగస్థుల లెక్కలను ఒడంబడిక ప్రకారము తయారుచేసుకోవాలి.

భారతదేశములో భాగస్వామ్యము, భాగస్వామ్య చట్టము, 1932 ప్రకారము చేసుకొనవలసి ఉంటుంది. భాగస్థుల మధ్య ఏ విధమైన ఒడంబడిక లేకపోతే భాగస్థుల మధ్య సంబంధమును భాగస్వామ్య చట్టపు నియమముల ననుసరించి నిర్ణయించు కొన వలసి ఉంటుంది.

సొంత వ్యాపారి లెక్కలు వ్రాయుటకు, భాగస్వామ్యపు లెక్కలు వ్రాయుటకు ఎక్కువ తేడా ఏమీ లేదు. వ్యవహారములను మామూలుగానే నమోదు చేసుకోవాలి. అయితే భాగస్థుల వ్యక్తిగత ఖాతాలను వేర్వేరుగా వ్రాయవలసి ఉంటుంది. మూలధనంపై వడ్డీకి, సొంత వాడకాలపై వడ్డీకి, భాగస్థుల పారితోషికమునకు మొదలగు వాటికి కొన్ని సర్దుబాట్లు అవసరం కావచ్చు.

BRAOU

## 11.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. (i) భాగస్థులంతా లాభనష్టాలను సమానంగా పంచుకోవాలి.
   (ii) భాగస్థుల మూలధనాలపై, సొంతవాడకాలపై వడ్డీని లెక్కలోకి తీసుకోరాదు.
   (iii) భాగస్థులలో ఎవ్వరికీ జీతంగాని, కమీషన్ గాని ఇవ్వడానికి వీలులేదు.
   (iv) భాగస్థులలో ఎవరైతే సంస్థకు అప్పు ఇస్తారో వారు ఆ అప్పుపై సంవత్సరానికి 6% చొప్పున వడ్డీని పొందడానికి అర్హులు.
   (v) భాగస్థులంతా ఖాతాలను పరిశీలించడానికి, అలా పరిశీలించిన ఖాతాల తాలూకు నకలును తీసుకోడానికి వారికి హక్కు ఉంటుంది.

2. కొన్ని సందర్భాలలో భాగస్థులు అసమానమూలధనాలను సంస్థలోకి తేవడం, సమానంగా లాభనష్టాలను పంచుకోవడం తటస్థపడుతుంది. అలాంటప్పుడు, ఏ భాగస్థులైతే తమ వంతు మూలధనం కంటే ఎక్కువగా సంస్థలోకి తెస్తారో వారికి దానివలన కలిగే ప్రయోజనం ఏమీ ఉండదు. కాబట్టి భాగస్థులమధ్య ధర్మాన్ని పాటించడానికి, భాగస్థులమూలధనాలపై వడ్డీని గణిస్తారు. దీనివలన ఎక్కువ మూలధనం తెచ్చిన వారికి ఎక్కువ వడ్డీ వస్తుంది.

అలాగే, ఎక్కువగా వ్యాపారం నుండి సొమ్మును వాడుకొనే భాగస్థులకు, తక్కువగా వ్యాపార సొమ్మును వాడుకొ భాగస్థుల మధ్య ధర్మాన్ని కల్పించడానికి సొంతవాడకాలపై వడ్డీని విధిస్తారు. దీనివలన ఎక్కువగా సొమ్ము వాడుకొన వారిపై ఎక్కువ వడ్డీని విధించడం జరుగుతుంది.

## 11.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

ఎ. కింది ప్రశ్నలలో ఒక్కొక్క దానికి 30పంక్తులలో జవాబు రాయండి.

1. భాగస్వామ్యం అంటే ఏమిటి? భాగస్వామ్య ఖాతాలలో సాధారణంగా వచ్చే సర్దుబాట్లను వివరించండి
2. భాగస్థుల మధ్య ఒప్పందం లేనప్పుడు వర్తించే భాగ స్వామ్య చట్ట నియమాలేవి?

బి. కింది ప్రశ్నలలో ఒక్కొక్క దానికి 15 పంక్తులలో జవాబు రాయండి

1. భాగస్వామ్య ఒడంబడికలోని అంశాలేవి?
2. భాగస్వామ్యాన్ని నిర్వచించి, దాని ప్రధాన లక్షణాలను వివరించండి.
3. భాగస్వామ్యానికి, సహయాజమాన్యానికి గల వ్యత్యాసమేమి?

## 11.11. సిఫారసు చేసిన పుస్తకాలు.


1. తెలుగు అకాడమి : ఉన్నత వ్యాపార గణక శాస్త్రం
2. Gupta, R.L & Radhaswamy, M : Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi.
3. Jain, S.P & Narang : Advanced Accountancy, Kalyani Publishing House, New Delhi


## 11.12 పదకోశం

సంస్థ : కొంత మంది భాగస్థుల భాగస్వామ్యం

భాగస్వామ్యము : అందరూ కాని, అందరి తరఫున ఎవరైనాగాని నడుపుతున్న వ్యాపారములో లాభాలను పంచుకొనుటకు అంగీకరించిన వ్యక్తుల మధ్య సంబంధము.

భాగస్వామ్య ఒడంబడిక : భాగస్వామ్య వ్యాపారము చేయుటకు భాగస్థుల మధ్య కుదిరిన అంగీకార షరతులు గల పత్రము.

భాగస్థులు : భాగస్వామ్య సంస్థలో లాభనష్టాలను పంచుకొనుటకు అంగీకరించి వ్యక్తులు.

BRAOU

# భాగం – 12 : మూలధన ఖాతాలను వ్రాసే పద్ధతులు

**విషయక్రమం**


12.0 ఉద్దేశాలు

12.1 పరిచయం

12.2 భాగస్థుల మూలధన ఖాతాలు

12.3 అస్థిర మూలధనాలు

12.4 స్థిర మూలధనాలు

12.5 సారాంశం

12.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

12.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

12.8 సిఫారసు చేసిన పుస్తకాలు

12.9 పదకోశం


## 12.0 ఉద్దేశాలు

భాగస్థుల మూలధనాలను నిర్వహించే పద్ధతులను వివరించడమే ఈ భాగం ఉద్దేశాలు.

ఈ భాగాన్ని అధ్యయనం చేసి, అవగాహన చేసుకొన్న తరువాత మీరు :

- అస్థిర మూలధనాల పద్ధతి ప్రకారం భాగస్థుల మూలధన ఖాతాలను తయారు చేయ గలగాలి
- స్థిర మూలధనాల పద్ధతి ప్రకారం భాగస్థుల మూలధన ఖాతాలను తయారు చేయ గలగాలి

## 12.1 పరిచయం

BRAOU

భాగస్వామ్యంలో ఇద్దరు కంటే ఎక్కువ భాగస్థులు ఉంటారని మనందరికి తెలుసు. ఈ భాగస్థులు సాధారణంగా మూలధనాన్ని సమకూరుస్తారు. అప్పుడప్పుడు వ్యాపారం నుండి నగదును వాడుకుంటారు. ఇలా వాడుకోవడమనేది భవిష్యత్తులో రాబోయే లాభాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తారు. భాగస్థుల మూలధనాలు కొన్ని అంశాల వలన సర్దుబాటుకు గురి అవుతాయి. అవి ఏమిటంటే, లాభం లేదా నష్టం, మూలధనంపై వడ్డీ, సొంత వాడకాలపై వడ్డీ మొదలైనవి. ఈ సర్దుబాటులన్నీ ఆస్తి అప్పుల పట్టీలోనే చూపించడం జరిగితే, ఆ ఆస్తి అప్పుల పట్టీ చాలా పొడవుగా తయారై కొన్ని పేజీలకు విస్తరిస్తుంది. కాబట్టి, ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోడానికి ప్రతి భాగస్థునికి ఒక మూలధన ఖాతాను ఏర్పాటు చేస్తాం. భాగస్థుల మూలధన ఖాతాలను ఏ విధంగా తయారు చేస్తారో ఈ భాగంలో నేర్చుకుందాం.

## 12.2 భాగస్థుల మూలధన ఖాతాలు

సొంత వ్యాపారంలో కావలసిన మూలధనాన్ని సొంత వ్యాపారస్థుడే తీసుకువస్తాడు. భాగస్వామ్య సంస్థ విషయంలో మూలధనాన్ని భాగస్వాములు తీసుకువస్తారు. అయితే ప్రతీ భాగస్వామి మూలధనాన్ని తీసుకురావలసిన అవసరము లేదు. అదే విధంగా వారంతా సమాన మొత్తాలను తీసుకురావలసిన అవసరం కూడా లేదు. భాగస్థులు తమ మూలధనాన్ని నగదు రూపంలోగాని, ఆస్తుల రూపంలోగాని తీసుకురావచ్చు. సంస్థ యొక్క మొత్తం మూలధనాన్ని, భాగస్థులు, పరస్పర అంగీకారముతో యింకను తీసుకువచ్చుట ద్వారా పెంచవచ్చును, లేదా వాపసు తీసుకొనుట ద్వారా తగ్గించవచ్చును. ఎంత మంది భాగస్వాములుంటారో అన్ని మూలధన ఖాతాలుంటాయి. అంతేకాకుండా ప్రతీ భాగస్వామికి ప్రత్యేకంగా సొంత వాడకాల ఖాతాయే కాకుండా, ప్రతీ భాగస్వామికి ఒక కరెంటు ఖాతాను కూడా నిర్వహించవచ్చును. ఈ కరెంటు ఖాతాకు భాగస్వామి ఆదాయలన్నింటినీ క్రెడిటుచేసి, భాగస్వామి తరపున చేసిన అన్ని ఖర్చులను డెబిటు చేస్తారు. పుస్తకాలను మూసి, ముగింపు లెక్కలు తయారు చేయునపుడు, మూలధన

ఖాతాలను ఏ పద్ధతిలో వ్రాస్తారో తెలుసుకోవాలి. ఎందుకంటే సొంత వాడకాల ఖాతాను మళ్ళించి నిల్వలు తేల్చవలసి ఉంటుంది.

మూలధన ఖాతాలను వ్రాయుటకు రెండు పద్ధతులున్నాయి. 1. అస్థిర మూలధనపద్ధతి, 2. స్థిర మూలధన పద్ధతి.

## 12.3 అస్థిర మూలధనాలు

ఈ పద్ధతిలో ప్రతీ భాగస్థునికి ఒక మూలధన ఖాతాను ఉంచి అందులో తీసుకువచ్చిన మూలధన మొత్తమునకు, మూలధనంపై వడ్డీకి, సొంత వాడకాలకు, సొంత వాడకాలపై వడ్డీకి, భాగస్వాముల జీతాలకు, లాభనష్టాలలో భాగానికి సంబంధించిన వ్యవహారాలన్నీ నమోదుచేసి ఆ వచ్చిన నిల్వను ఆస్థి అప్పుల పట్టీలో చూపిస్తారు. ఈ పద్దులన్నీ మూలధన ఖాతాలో వ్రాయుటవలన, ఆ కాలాంతపు మూలధన నిల్వ, ఆ కాల ప్రారంభంలోనున్న నిల్వతో సమానంగా ఉండదు. అందువలన ఈ పద్ధతిలో మూలధనం ఒక కాలము నండి మరొక కాలమునకు మారుతూ ఉంటుంది.

## 12.4 స్థిర మూలధనాలు

అయితే కొన్ని సంస్థలు మూలధన ఖాతాలో కేవలం తీసుకువచ్చిన మూలధనాన్ని వ్రాయటాన్ని మాత్రమే కోరుతాయి. అప్పుడు కేవలం మూలధనం తీసుకువచ్చినప్పుడు లేదా వాపసు తీసుకున్నప్పుడు మాత్రమే మూలధన ఖాతాలో పద్దులు వ్రాస్తారు. మిగతా అంశాలు అంటే సొంత వాడకాలు, సొంత వాడకాలపై వడ్డీ, మూలధనంపై వడ్డీ, భాగస్థుల జీతాల మొదలైనవి 'కరెంటు ఖాతా లేదా' సొంత వాడకాల ఖాతాలో నమోదు చేస్తారు. మూలధన ఖాతా నిల్వ, కరెంటు ఖాతా నిల్వ రెండింటినీ ఆస్థి అప్పుల పట్టీలో చూపిస్తారు. మూలధన ఖాతా స్థిరమైన మొత్తాన్ని (అదనంగా మూలధనం తీసుకువచ్చినపుడు, ప్రస్తుతం ఉన్న దానిని వాపసు తీసుకున్నప్పుడు తప్పం చూపుతుంది కాబట్టి దీనిని స్థిర మూలధన పద్ధతి అంటారు.

చిట్టా పద్దులు :

వివిధ వ్యవహారాలకు చిట్టా పద్దులు రెండు పద్ధతులలోనూ ఈ విధంగా ఉంటాయి.

| వ్యవహారము | అస్థిర మూలధన పద్ధతి | స్థిర మూలధన పద్ధతి |
|---|---|---|
| 1. మూలధనం తీసుకు వచ్చినందుకు : | | |
| (a) నగదుగా | బాంకు ఖాతా Dr.<br>To భాగస్వామి మూలధన ఖాతా | బాంకు ఖాతా Dr.<br>To భాగస్వామి మూలధనఖాతా |
| (B) వస్తురూపంగా : | ఆ ఆస్థి ఖాతా Dr.<br>To భాగస్వామి మూలధన ఖాతా | ఆ ఆస్థి ఖాతా Dr.<br>To భాగస్వామి మూలధన ఖాతా |
| 2. మూలధనంపై వడ్డీ | మూలధనంపై వడ్డీ ఖాతా Dr.<br>To భాగస్వామి మూలధన ఖాతా | మూలధనంపై వడ్డీ ఖాతా Dr.<br>To భాగస్వామి కరెంటు ఖాతా |
| 3. భాగస్వామికి చెల్లించ-వలసిన జీతం, కమీషనుకు | భాగస్వామి జీతాల ఖాతా Dr.<br>భాగస్వామి కమీషను ఖాతా Dr.<br>To భాగస్వామి మూలధనఖాతా | భాగస్వామి జీతాల ఖాతా Dr.<br>లేదా<br>భాగస్వామి కమీషను ఖాతా Dr.<br>To భాగస్వామి కరెంటు ఖాతా. |

BRAOU

| | | |
|---|---|---|
| 4. సొంత వాడకాలకు : | | |
| (a) నగదుగా | భాగస్వామి సొంత వాడకాల ఖాతా Dr.<br>To బ్యాంకు ఖాతా | ● భాగస్వామి సొంత వాడకాల ఖాతా Dr.<br>లేదా<br>భాగస్వామి కరెంటు ఖాతా Dr.<br>To బ్యాంకు ఖాతా |
| (b) సరుకులకు | భాగస్వామి సొంత వాడకాల ఖాతా Dr.<br>To కొనుగోలు ఖాతా | ● భాగస్వామి సొంత వాడకాల ఖాతా Dr.<br>లేదా<br>భాగస్వామి కరెంటుఖాతా Dr.<br>To కొనుగోలు ఖాతా<br>● భాగస్వామి సొంత వాడకాల ఖాతాకు డెబిటు చేసినపుడు దానిని తరువాత భాగస్వామి కరెంటు ఖాతాకు మళ్ళిస్తారు. |
| 5. సొంత వాడకాలపై వడ్డీ | భాగస్వామి మూలధన ఖాతా Dr.<br>To సొంత వాడకాలపై వడ్డీ ఖాతా | భాగస్వామి కరెంటు ఖాతా Dr.<br>To సొంత వాడకాలపై వడ్డీ ఖాతా |
| 6. లాభాన్ని పంచుటకు: | లాభనష్టాల ఖాతా Dr.<br>లేదా<br>లాభ నష్టాల వినియోగిత ఖాతా Dr.<br>To భాగస్వామి మూలధనఖాతా | లాభనష్టాల ఖాతా Dr.<br>లేదా<br>లాభ నష్టాల వినియోగిత ఖాతా Dr.<br>To భాగస్వామి కరెంటు ఖాతా |
| 7. నష్టాన్ని పంచుటకు : | భాగస్వామి మూలధనఖాతా Dr.<br>To లాభ నష్టాల ఖాతా<br>లేదా<br>" లాభ నష్టాల వినియోగితఖాతా | భాగస్వామి కరెంటు ఖాతా Dr.<br>To లాభనష్టాల ఖాతా<br>లేదా<br>" లాభనష్టాల వినియోగిత ఖాతా |

BRAOU

ఈ దిగువ ఉదాహరణలలో పై రెండు పద్ధతులలోనూ మూలధన ఖాతాలను వ్రాయుట విశదపరచడమైనది.

**ఉదాహరణ -1**

శ్యామ్ మరియు మధు భాగస్వామ్య సంస్థను ఏర్పరచారు. జనవరి 1, 1985న వారి మూలధనాలు వరుసగా రూ.15,200 రూ.32,000లు.జూన్ 30, 1985తో అంతమగు అర్ధ సంవత్సరమునకు, మూలధనంపై సంగనకు 5% వడ్డీ యిచ్చే ముందు, మరియు మధుకు రూ.6,000 జీతం యిచ్చే ముందు సంస్థ రూ.42,800 లాభాలు సంపాదించింది. శ్యామ్ రూ.24,800, మధు రూ.14,000లు సొంత వాడకాలను వాడుకున్నారు.

శ్యామ్, మధు 4:1 నిష్పత్తిలో లాభాలను పంచుకొంటారు. అస్థిర మూలధన పద్ధతిలోను, స్థిరమూలధన పద్ధతిలోను జూన్ 30, 85న ఉండే భాగస్వాముల మూలధన ఖాతాలు, లాభనష్టాల వినియోగిత ఖాతా తయారుచేయుము.

జవాబు

(a) అస్థిర మూలధన పద్ధతి :

జూన్ 30, 1985తో అంతమగు అర్ధ సంవత్సరమునకు
లాభనష్టాల వినియోగిత ఖాతా

Dr. Cr.

| | రూ. | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To మూలధనంపై వడ్డీఖాతా | | | By లాభనష్టాల ఖాతా | |
| శ్యామ్ | 3,800 | | (నికర లాభం B/f) | 42,800 |
| మధు | 800 | 4,600 | | |
| „ భాగస్వాముల జీతాలఖాతా | | | | |
| మధు | | 6,000 | | |
| „ శ్యాం మూలధనం ఖాతా | | | | |
| 4/5 లాభం | 25,760 | | | |
| „ మధు మూలధనం ఖాతా | | | | |
| 1/5 లాభం | 6,440 | | | |
| | | 32,200 | | |
| | | 42,800 | | 42,800 |

శ్యామ్ మూలధనం ఖాతా

Dr. Cr.

| | రూ | | రూ |
|---|---|---|---|
| To సొంతవాడకాల ఖాతా | 24,800 | By తెచ్చిన నిల్వ | 1,52,000 |
| „ తేల్చిన నిల్వ | 1,56,760 | „ మూలధనంపై వడ్డీ | 3,800 |
| | | „ లాభనష్టాల వినియోగిత ఖాతా 4/5 నికరలాభం | 25,760 |
| | 1,81,560 | | 1,81,560 |
| | | „ తెచ్చిన నిల్వ | 1,56,760 |

BRAOU

మధు మూలధనం ఖాతా

Dr. Cr.

| | రూ | | రూ |
|---|---|---|---|
| To సొంతవాడకాలు | 14,000 | By తెచ్చిన నిల్వ | 32,000 |
| „ తేల్చిన నిల్వ | 31,240 | „ మూలధనంపై వడ్డీ ఖాతా | 800 |
| | | „ భాగస్వాముల జీతం ఖాతా | 6,000 |
| | | „ లాభనష్టాల వినియోగిత ఖాతా 1/5 నికర లాభం | 6,440 |
| | 45,240 | | 45,240 |
| | | „ తెచ్చిన నిల్వ | 31,240 |

Dr. BRAOU LIBRARY Acc. No: CM-0499 Class No: 658 ఆ.శ్రీని

(b) స్థిర మూలధన పద్ధతి :

జూన్ 30, 1985తో అంతమగు అర్ధ సంవత్సరమునకు
లాభనష్టాల వినియోగిత ఖాతా

| Dr. | | | | Cr. |
|---|---|---|---|---|
| | రూ | రూ. | | రూ. |
| To మూలధనంపై వడ్డీఖాతా | | | By లాభనష్టాల ఖాతా (నికర లాభం B/f) | 42,800 |
| శ్యామ్ | 3,800 | | | |
| మధు | 800 | 4,600 | | |
| ,, భాగస్వాముల జీతం ఖాతా మధు | | 6,000 | | |
| ,, శ్యాం కరెంటు ఖాతా 4/5 లాభం | 25,760 | | | |
| ,, మధు కరెంటు ఖాతా 1/5 లాభం | 6,440 | | | |
| | | 32,200 | | |
| | | 42,800 | | 42,800 |

శ్యామ్ మూలధనం ఖాతా

| Dr. | | | Cr. |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To తేల్చిన నిల్వ | 1,52,000 | By తెచ్చిన నిల్వ | 1,52,000 |
| | 1,52,000 | | 1,52,000 |
| | | ,, తెచ్చిన నిల్వ | 1,52,000 |

BRAOU

మధు మూలధనం ఖాతా

| Dr. | | | Cr. |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To తేల్చిన నిల్వ | 32,000 | By తెచ్చిన నిల్వ | 32,000 |
| | 32,000 | | 32,000 |
| | | ,, తెచ్చిన నిల్వ | 32,000 |

శ్యామ్ కరెంటు ఖాతా

| Dr. | | | Cr. |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To సొంత వాడకాలు | 24,800 | By మూలధనంపై వడ్డీ ఖాతా | 3,800 |
| To తేల్చిన నిల్వ | 4,760 | ,, లాభనష్టాల వినియోగిత ఖాతా | 25,760 |
| | 29,560 | | 29,560 |
| | | ,, తెచ్చిన నిల్వ | 4,760 |

| Dr. | మధు కరెంటు ఖాతా | | Cr. |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To సొంత వాడకాలు | 14,000 | By మూలధనంపై వడ్డీ ఖాతా | 800 |
| | | „ భాగస్వాముల జీతం ఖాతా | 6,000 |
| | | „ లాభనష్టాల వినియోగిత ఖాతా 1/5 నికర లాభం | 6,440 |
| | | „ తెచ్చిన నిల్వ | 760 |
| | 14,000 | | 14,000 |
| „ తెచ్చిన నిల్వ | 760 | | |

అవగాహన ప్రశ్న – 1

(ఎ) అస్థిర మూలధన పద్ధతికీ, స్థిర మూలధన పద్ధతికీ గల వ్యత్యాసాన్ని తెల్పండి ?

(బి) ఒక భాగస్థుడు వ్యాపారంలో నుండి నగదు తీసుకొన్నప్పుడు స్థిర మూలధన పద్ధతిలో వ్రాయాల్సిన చిట్టా పద్దు ఏది ?

BRAOU

ఉదాహరణ – 2

జనవరి 1, 1985న అజయ్ మరియు భాస్కర్ 3 : 2 నిష్పత్తిలో లాభనష్టాలను పంచుకొనుటకు భాగస్వాములుగా చేరారు. వారు వరుసగా రూ.50,000,రూ.40,000 సంస్థ మూలధనముగా తీసుకువచ్చారు. భాగస్వామ్య ఒడంబడిక ప్రకారము మూలధనంపై సం॥నకు 6 శాతము వడ్డీ, సొంతవాడకాలపై 5 శాతము వడ్డీ లెక్కకట్టవలసి ఉంటుంది. అజయ్ సం॥నకు రూ. 6,000 ల జీతమునకు అర్హుడు. 1985 సం॥లో భాగస్థుల సొంత వాడకాలు యిలా ఉన్నాయి.

| | అజయ్ | భాస్కర్ |
|---|---|---|
| | రూ. | రూ. |
| మార్చి 31, 1985 | 2,000 | 1,200 |
| జూన్ 30, 1985 | 3,000 | 2,000 |
| సెప్టెంబరు 30, 1985 | 2,000 | 1,600 |
| డిశంబరు 31, 1985 | 2,400 | 1,800 |

1985వ సంవత్సరానికి సంస్థ, పై సర్దుబాటులను చేయకముందు రూ.61,110 ల లాభాన్ని గడించింది. లాభనష్టాల వినియోగిత ఖాతాను, భాగస్వాముల ఖాతాలను, అస్థిర మూలధన పద్ధతిలోను, స్థిర మూలధన పద్ధతిలోను చూపుము. అలాగే డిశంబరు 31, 1985న ఆస్థి అప్పుల పట్టీలో ఆయా అంశాలు ఎలా కనిపిస్తాయో చూపుము.

**జవాబు :**

1) అజయ్ యొక్క సొంత వాడకాలపై వడ్డీ :

| తేది | | మొత్తము | డిశంబరు 31 కి అయ్యే నెలలు | గుణిజాలు |
|---|---|---|---|---|
| | | రూ. | | రూ. |
| మార్చి | 31, 1985 | 2,000 | 9 | 18,000 |
| జూన్ | 30, 1985 | 3,000 | 6 | 18,000 |
| సెప్టెంబర్ | 30, 1985 | 2,000 | 3 | 6,000 |
| డిశంబరు | 31, 1985 | 2,400 | 0 | 0 |
| | | | మొత్తము | 42,000 |

$$\text{వడ్డీ} = 42{,}000 \times \frac{1}{12} \times \frac{5}{100} = \text{రూ. } 175/-$$

2) భాస్కర్ యొక్క సొంత వాడకాలపై వడ్డీ :

| తేది | | మొత్తము | డిశంబరు 31 కి అయ్యే నెలలు | గుణిజాలు |
|---|---|---|---|---|
| | | రూ. | | |
| మార్చి | 31, 1985 | 1,200 | 9 | 10,800 |
| జూన్ | 30, 1985 | 2,000 | 6 | 12,000 |
| సెప్టెంబర్ | 30, 1985 | 1,600 | 3 | 4,800 |
| డిశంబరు | 31, 1985 | 1,800 | 0 | 0 |
| | | | మొత్తము | 27,600 |

$$\text{వడ్డీ} = 27{,}600 \times \frac{1}{12} \times \frac{5}{100} = \text{రూ. } 115/-$$

BRAOU

A) అస్థిర మూలధన పద్ధతి :

డిశంబరు 31, 1985తో అంతమగు సంవత్సరాంతమునకు
లాభనష్టాల వినియోగిత ఖాతా

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | | | రూ. |
| To మూలధనంపై వడ్డీఖాతా | | | By లాభనష్టాల ఖాతా | | |
| అజయ్ | 3,800 | | (తెచ్చిన లాభం) | | 61,110 |
| భాస్కర్ | 2,400 | 5,400 | | | |
| „ భాగస్వాముల జీతాలఖాతా | | | „ సొంత వాడకాలపై వడ్డీ | | |
| అజయ్ | | 6,000 | అజయ్ | 175 | |
| „ అజయ్ మూలధనం ఖాతా | | | భాస్కర్ | 115 | |
| 3/5 లాభం | 30,000 | | | | 290 |
| „ భాస్కర్ మూలధనం ఖాతా | | | | | |
| 2/5 లాభం | 20,000 | | | | |
| | | 50,000 | | | |
| | | 61,400 | | | 61,400 |

| Dr. | అజయ్ మూలధనం ఖాతా | | Cr. |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To సొంతవాడకాల ఖాతా | 9,400 | By బ్యాంకు | 50,000 |
| „ సొంత వాడకాలపై వడ్డీ ఖాతా | 175 | „ భాగస్వాముల జీతాల ఖాతా | 6,000 |
| „ తేల్చిన నిల్వ | 79,425 | „ మూలధనంపై వడ్డీ ఖాతా | 3,000 |
| | | „ లాభనష్టాల వినియోగిత ఖాతా 3/5 నికరలాభం | 30,000 |
| | 89,000 | | 89,000 |
| | | „ తెచ్చిన నిల్వ | 79,425 |

| Dr. | భాస్కర్ మూలధనం ఖాతా | | Cr. |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To సొంతవాడకాల ఖాతా | 6,600 | By బ్యాంకు | 40,000 |
| „ సొంతవాడకాలపై వడ్డీ ఖాతా | 115 | „ మూలధనంపై వడ్డీ ఖాతా | 2,400 |
| „ తేల్చిన నిల్వ | 55,685 | „ లాభనష్టాల వినియోగిత ఖాతా 2/5 నికర లాభం | 20,000 |
| | 62,400 | | 62,400 |
| | | „ తెచ్చిన నిల్వ | 55,685 |

BRAOU

### డిశంబరు 31, 1985 నాటి ఆస్థి అప్పుల పట్టీ

| అప్పులు | | | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|---|---|
| అజయ్ మూలధన ఖాతా : | | | | | |
| తెచ్చిన మొత్తము | | 50,000 | | | |
| కూ : జీతము | | 6,000 | | | |
| మూలధనంపై వడ్డీ | | 3,000 | | | |
| 3/5 నికర లాభం | | 30,000 | | | |
| | | 89,000 | | | |
| తీ : సొంత వాడకాలు | 9,400 | | | | |
| సొంతవాడకాలపై వడ్డీ | 175 | 9,575 | 79,425 | | |
| భాస్కర్ మూలధన ఖాతా : | | | | | |
| తెచ్చిన మొత్తము | | 40,000 | | | |
| కూ : మూలధనంపై వడ్డీ | | 2,400 | | | |
| 2/5 నికర లాభం | | 20,000 | | | |
| | | 62,400 | | | |
| తీ : సొంత వాడకాలు | 6,600 | | | | |
| సొంత వాడకాలపై వడ్డీ | 115 | 6,715 | 55,685 | | |

(B) స్థిర మూలధన పద్ధతి :

### డిశంబరు 31, 1985 తో అంతమగు అర్ధ సంవత్సరమునకు లాభనష్టాల వినియోగిత ఖాతా

Dr. Cr.

| | రూ. | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To మూలధనంపై వడ్డీఖాతా | | | By లాభనష్టాల ఖాతా | | |
| అజయ్ | 3,000 | | (తెచ్చిన లాభం) | | 61,110 |
| భాస్కర్ | 2,400 | 5,400 | „ సొంత వాడకాలపై వడ్డీ | | |
| „ భాగస్వాముల జీతం ఖాతా | | | అజయ్ | 175 | |
| అజయ్ | | 6,000 | భాస్కర్ | 115 | 290 |
| „ అజయ్ కరెంటు ఖాతా | | | | | |
| 3/5 లాభం | 30,000 | | | | |
| „ భాస్కర్ కరెంటు ఖాతా | | | | | |
| 2/5 లాభం | 20,000 | | | | |
| | | 50,000 | | | |
| | | 61,400 | | | 61,400 |

BRAOU

Dr. **అజయ్ మూలధనం ఖాతా** Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1985 | | రూ. | 1985 | | రూ. |
| డిశం.31 | To తేల్చిన నిల్వ | 50,000 | జన.1 | By తెచ్చిన నిల్వ | 50,000 |
| | | 50,000 | | | 50,000 |
| | | | 1986 | | |
| | | | జూన్ 1 | „ తెచ్చిన నిల్వ | 50,000 |

Dr. **భాస్కర్ మూలధనం ఖాతా** Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1985 | | రూ. | 1985 | | రూ. |
| డిశం.31 | To తేల్చిన నిల్వ | 40,000 | జన.1 | By బ్యాంకు | 40,000 |
| | | 40,000 | | | 40,000 |
| | | | 1986 | | |
| | | | జన.1 | „ తెచ్చిన నిల్వ | 40,000 |

Dr. **అజయ్ కరెంటు ఖాతా** Cr.

| | | | |
|---|---|---|---|
| To | రూ. | By | రూ. |
| To సొంత వాడకాల ఖాతా | 9,400 | By భాగస్వాముల జీతాల ఖాతా | 6,000 |
| „ సొంతవాడకాలపై వడ్డీ ఖాతా | 175 | „ మూలధనంపై వడ్డీ ఖాతా | 3,000 |
| „ తేల్చిన నిల్వ | 29,425 | „ లాభనష్టాల వినియోగిత ఖాతా 3/5 లాభం | 30,000 |
| | 39,000 | | 39,000 |
| | | „ తెచ్చిన నిల్వ | 29,425 |

BRAOU

Dr. **భాస్కర్ కరెంటు ఖాతా** Cr.

| | | | |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To సొంత వాడకాల ఖాతా | 6,600 | By మూలధనంపై వడ్డీ ఖాతా | 3,000 |
| „ సొంతవాడకాలపై వడ్డీ ఖాతా | 115 | „ లాభనష్టాల వినియోగిత ఖాతా 2/5 లాభం | 20,000 |
| „ తేల్చిన నిల్వ | 15,685 | | |
| | 22,400 | | 22,400 |
| | | „ తెచ్చిన నిల్వ | 15,685 |

ఆస్థి అప్పుల పట్టీ

| అప్పులు | | | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|---|---|
| మూలధన ఖాతాలు : | | | | | |
| అజయ్ | | 50,000 | | | |
| భాస్కర్ | | 40,000 | 90,000 | | |
| అజయ్ కరెంటు ఖాతా : | | | | | |
| జీతము | | 6,000 | | | |
| మూలధనంపై వడ్డీ | | 3,000 | | | |
| 3/5 లాభం | | 30,000 | | | |
| | | 39,000 | | | |
| తీ : సొంత వాడకాలు | 9,400 | | | | |
| సొంతవాడకాలపై వడ్డీ | 175 | 9,575 | 29,425 | | |
| భాస్కర్ కరెంట్ ఖాతా : | | | | | |
| మూలధనంపై వడ్డీ | | 2,400 | | | |
| 2/5 లాభం | | 20,000 | | | |
| | | 22,400 | | | |
| తీ : సొంత వాడకాలు | 6,600 | | | | |
| సొంత వాడకాలపై వడ్డీ | 115 | 6,715 | 15,685 | | |

**గమనిక :** పై ఆస్తి అప్పుల పట్టీలో భాగస్థుల మూలధన ఖాతాల వివరాలను చూపించాం. అయితే భాగస్థుల మూలధన ఖాతాలను తయారు చేసినప్పుడు ఈ వివరాలను ఇవ్వాల్సిన పనిలేదు.

BRAOU

## 12.5 సారాంశం

భాగస్థుల మూలధన ఖాతాలను రెండు పద్ధతులలో తయారు చేయవచ్చు. అవి ఏమిటంటే : (i) అస్థిర మూలధన పద్ధతి, (ii) స్థిర మూలధన పద్ధతి. అస్థిర మూలధన పద్ధతి ప్రకారం ప్రతి భాగస్థునికి ఒక మూలధన ఖాతాను తెరవడం జరుగుతుంది. అయితే ఈ ఖాతా ఒక కాలానికీ మరొక కాలానికీ హెచ్చు తగ్గులకు గురి అవుతూ ఉంటుంది. స్థిర మూలధనం పద్ధతి ప్రకారం ప్రతి భాగస్థుని పేరు మీద, (i) మూలధనం ఖాతా, (ii) కరంటు ఖాతాలను తెరవడం జరుగుతుంది. మూలధనం ఖాతా భాగస్థులు సమకూర్చిన మూలధనాలను తెలుపుతుంది. కాగా, కరంటు ఖాతాలో మిగిలిన అంశాలు అంటే సొంత వాడకాలు, మూలదనంపై వడ్డీ మొదలైన వాటిని చూపుతాం. అయితే ఈ రెండు ఖాతాల నిల్వలను ఆస్తిఅప్పుల పట్టీలో విడివిడిగా చూపాలి.

## 12.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

(ఎ) అస్థిర మూలధన పద్ధతి ప్రకారం ప్రతి భాగస్థుడికి ఒక మూలధన ఖాతాను ఏర్పాటు చేసి, అతనికి సంబంధించిన వ్యవహారాలన్నింటిని ఆ ఖాతాలో వ్రాయడం జరుగుతుంది. ఇకపోతే, స్థిర మూలధన పద్ధతి ప్రకారం ప్రతి భాగస్థుడికి రెండు ఖాతాలను అంటే మూలధనం ఖాతా, కరంటు ఖాతా – తెరవడం

జరుగుతుంది. మూలధనం ఖాతాలో మూలధనాన్ని తెచ్చినప్పుడు, మూలధనాన్ని వ్యాపారం నుండి తీసుకొన్నప్పుడు, మాత్రమే పద్దులు రాస్తాం. మిగిలిన వ్యవహారాలన్నీ కరంటు ఖాతాలో వ్రాయడం జరుగుతుంది.

(బి) సంబంధిత భాగస్థుల సొంత వాడకాల ఖాతా Dr.

To బాంకు ఖాతా

గమనిక : సొంత వాడకాల మొత్తాన్ని, తర్వాత కరంటు ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది. ఒక వేళ సొంత వాడకాలకు సంబంధించిన వ్యవహారం ఒకటే ఉన్నట్లయితే, దానిని నేరుగా కరంటు ఖాతాకు డెబిట్ చేస్తాం.

## 12.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

ఎ. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. స్థిరమూలధనమూ, అస్థిరమూలధనమూ ప్రకారం భాగస్థుల మూలధనం ఖాతాలను ఏ విధంగా తయారు చేస్తారో వివరించండి.

### అభ్యాసాలు

1. డిశంబరు 31, 1985 న అమల్, బిమల్‌ల మూలధన ఖాతాల నిల్వలు వరుసగా రూ.80,000, రూ.60,000 చూపిస్తున్నాయి. (1985 వ సంవత్సరమునకు నికర లాభాలకు, సొంత వాడుకలకు సర్దుబాట్లు చేసిన తరువాత). ఆ తరువాత మూలధనాలపై వడ్డీ, సొంత వాడకాలపై వడ్డీ సం॥నకు 5 శాతము చొ॥న లెక్కలోనికి తీసుకొనలేదని తెలిసినది. ఆ సంవత్సరము ప్రతి మూడునెలల తరువాత రూ.2,400 చొ॥న అమల్ వాడుకోగా, బిమల్ ప్రతి అర్ధ సంవత్సరాంతాన రూ.3,600 వాడుకొన్నాడు. అమల్, బిమల్‌లు లాభనష్టాలను 3:2 నిష్పత్తిలో పంచుకుంటారు. 1985వ సంవత్సరమునకు సర్దుబాటు చేసిన లాభాలు రూ.40,000 మూలధన ఖాతాలలో అవసరమైన సర్దుబాటులను చూపుము.

   (జవాబు : మూలధనంపై వడ్డీ : అమల్ రూ.3,280, బిమల్ రూ. 2,560
   సొంత వాడకాలపై వడ్డీ : అమల్ రూ. 180, బిమల్ రూ.90
   మూలధన ఖాతానిల్వ : అమల్ రూ.79,758; బిమల్ రూ.60,242)

BRAOU

2. ఒక భాగస్వామ్య వ్యాపారములో చరణ్, భరణ్‌లు లాభనష్టాలను 3:1 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. వారిపద్ద సం॥నకు 18,000 జీతంపై కరణ్ అను ఆఫీసు మేనేజరు ఉన్నారు. జులై 1, 1984 నుండి వారు కరణ్‌ను, లాభాలలో 1/5 వాటాకు భాగస్వామ్యములోనికి తీసుకొనుటకు నిశ్చయించారు. అతని జీతానికి మరియు కమీషనుకు (అతడు అట్టి కమీషను డెబిటు చేసిన తరువాత వచ్చే నికర లాభాలపై 5 శాతం కమీషను తీసుకొనేవాడు) అధికముగా నున్న అతని వాటా లాభపు మొత్తాన్ని చరణ్ భరించవలసి ఉంటుంది. జూన్ 30, 1985 తో అంతమైన సంవత్సరానికి (కరణ్ జీతము, కమీషను తీసుకొనక ముందు) లాభాలు రూ. 2,62,440. లాభాలను ఎట్లు పంచుకొనెదరో చూపుము.

   (జవాబు : చరణ్ : రూ. 1,51,752; భరణ్ రూ.58,200; కరణ్ రూ.52,488)

## 12.8 సిఫారసు చేసిన పుస్తకాలు


1. తెలుగు అకాడమి : ఉన్నత వ్యాపార గణక శాస్త్రం
2. Gupta, R.L. : Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi

## 12.9 పదకోశం

స్థిర మూలధనం : మూలధన ఖాతాలో నిల్వ. అదనపు మూలధనాన్ని వ్యాపారంలోకి తెచ్చినప్పుడు, లేదా ఉన్న మూలధనాన్ని సంస్థ నుండి తీసినప్పుడు మాత్రమే ఖాతా నిల్వ మారుతుంది.

అస్థిర మూలధనం : మూలధన ఖాతాలో నిల్వ ఒక కాలానికి మరొక కాలానికి మారుతూ ఉంటుంది. దీనికి కారణం మూలధనంపై వడ్డీ, సొంత వాడకాలు లాంటి అంశాలు ఈ ఖాతాలో వ్రాయడమే.

BRAOU

## భాగం – 13 : భాగస్వామ్య సంస్థ ముగింపు లెక్కలు

విషయక్రమం

13.0 ఉద్దేశాలు
13.1 పరిచయం
13.2 భాగస్వామ్య సంస్థ ముగింపు లెక్కలు
13.3 ముగింపు లెక్కల ఉదాహరణలు
13.4 సారాంశం
13.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు
13.6 సిఫారసు చేసిన పుస్తకాలు

### 13.0 ఉద్దేశాలు

భాగస్వామ్య సంస్థ ముగింపు లెక్కలను వివిధ సర్దుబాట్లతో తయారు చేసే విధానాన్ని తెలియచేయడమే ఈ భాగం ఉద్దేశం.

ఈ భాగాన్ని చదివాక, మీరు :

- భాగస్వామ్య ముగింపు లెక్కలకూ, స్వంత వ్యాపార ముగింపు లెక్కలకు మధ్య వ్యత్యాసాలను గుర్తించ గలగాలి
- భాగస్వామ్య సంస్థ ముగింపు లెక్కలను తయారు చేయ గలగాలి.

### 13.1 పరిచయం

భాగస్థుల మూలధన ఖాతాలను ఎలా తయారు చేస్తారో దానిని 12 వ భాగంలో నేర్చుకున్నాం. ఈ భాగంలో భాగస్వామ్య సంస్థ ముగింపు లెక్కలను తయారు చేసే పద్ధతిని సమగ్రమైన ఉదాహరణల ద్వారా నేర్చుకుందాం భాగస్వామ్యపు ముగింపు లెక్కలలో వర్తకపు ఖాతా, లాభనష్టాల ఖాతా, లాభనష్టాల వినియోగిత ఖాతా, ఆస్తి అప్పు పట్టీ ఉంటాయి. ఈ ఖాతాలను ఎలా తయారు చేస్తారో ఇక చూద్దాం.

### 13.2 భాగస్వామ్య సంస్థ ముగింపు లెక్కలు

యిదివరలో చెప్పబడిన విధంగా, సొంత వ్యాపారస్థుని ముగింపు లెక్కలకు భాగస్వామ్యసంస్థయొక్క ముగింపులెక్కలకు ఎక్కువ తేడాలేదు. ప్రతీ భాగస్థునికి విడివిడిగా ఖాతాలు ఉంచవలసి ఉండుటచే, సంస్థలో ఎంతమంది యజమానులుంటే అన్ని మూలధన ఖాతాలు, అన్ని సొంతవాడకాల ఖాతాలు, అన్ని కరెంటుఖాతాలు ఉంచవలసి ఉంటుంది.

అస్థిర మూలధన పద్ధతిలో సంవత్సరాంతాన సొంత వాడకాలను భాగస్థుని మూలధన ఖాతాకు సర్దుబాటు చేస్తారు స్థిర మూలధన ఖాతాల పద్ధతిలో భాగస్థుని కరెంటు ఖాతాకు సర్దుబాటు చేస్తారు.

సాధారణంగా, భాగస్థుల ఒడంబడికలో, భాగస్థులకు జీతాల చెల్లింపుకు; మూలధనంపై వడ్డీకి, కమీషను మొ॥ వాటికి ఏర్పాటులు ఉంటాయి. వీనిని సంవత్సరాంతాన మూలధనఖాతాకు గాని, లేదా కరెంటు ఖాతాకు గాని సందర్భానుసారంగా, క్రెడిట్ చేస్తారు. అదేవిధంగా భాగస్థుల సొంతవాడకాలపై వడ్డీ ఛార్జి చేయవలసి ఉండవచ్చును దీనిని భాగస్థుని మూలధనఖాతాకు గాని, కరెంటుఖాతాకు గాని, సందర్భానుసారంగా, సంవత్సరాంతాన డెబిట్ చేస్తారు.



BRAOU

సంస్థ యొక్క వర్తకపు ఖాతాకు లాభనష్టాల ఖాతాను సొంత వ్యాపారస్థుని విషయంలో చేసిన రీతిలోనే తయారుచేస్తారు. లాభనష్టాల ఖాతాలో లెక్కించిన లాభాన్ని మూలధనంపై వడ్డీ, భాగస్థుల జీతాలు, సొంతవాడకాలపై వడ్డీ మొ॥ వాటిని లెక్కలోనికి తీసుకునేటందుకు-లాభనష్టాల వినియోగిత ఖాతాకు మళ్ళించి, అచ్చట నికరలాభాన్ని (లేదా నష్టాన్ని) తెలుసుకున్న తరువాత వారి లాభనష్టాల నిష్పత్తిలో భాగస్థులకు పంచుతారు. నికర లాభాన్ని భాగస్థుల మూలధన ఖాతాలకు (లేదా భాగస్థుల కరెంటుఖాతాలకు, సందర్భానుసారంగా) క్రెడిటుచేస్తారు. నికరనష్టం వచ్చినట్లయితే, సందర్భానుసారంగా, భాగస్థుల మూలధన ఖాతాలకు లేదా కరెంటు ఖాతాలకు డెబిట్ చేస్తారు. ఆ సర్దుబాటులను ఆస్థి అప్పుల పట్టీలో ఆయా భాగస్థుల మూలధన ఖాతాలలో లేదా కరెంటు ఖాతాలలో చూపిస్తారు. ఈ విషయం మనం యింతకుముందు భాగంలోనే తెలుసుకున్నాము.

యిప్పుడు మనం వీటిని అస్థిర మూలధన పద్ధతిలోను, స్థిరమూలధన పద్ధతిలో ఎట్లు వ్రాస్తారో చూద్దాము.

ఉదాహరణ – 1

రామ్, జనవరి 1, 1985న మేనేజర్ రఘును భాగస్వామ్యంలోనికి ఈ దిగువ షరతులపై చేర్చుకొనుటకు అంగీకరించాడు :

a. మూలధనంపై వడ్డీ (ఇద్దరు భాగస్థులకు 5% చొ॥న) లెక్కించిన తరువాత వచ్చే నికరలాభంలో 10% మేనేజరు-రఘుకు, క్రెడిట్ చేయవలసి ఉంటుంది.

b. రాబోయే లాభాలనుండి ప్రతి భాగస్థుడు వారానికి రూ. 120/- వాడుకొనవచ్చును.

c. లాభనష్టాలను రామ్ మరియు రఘు 2 : 1 నిష్పత్తిలో పంచుకోవాలి.

d. రఘు యొక్క అదనపు లాభాలను అతని మూలధన ఖాతాకు క్రెడిట్ చేయాలి.

డిశంబరు 31, 1985న సంస్థయొక్క పుస్తకాలలో ఈ దిగువ నిల్వలు కనిపించాయి.

BRAOU

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| రామ్ మూలధనము | 1,20,000 | అమ్మకపు వాపసులు | 1,070 |
| రామ్ సొంత వాడకాలు | 6,240 | వివిధ ఋణదాతలు | 85,440 |
| రఘు సొంత వాడకాలు | 6,240 | వివిధ ఋణగ్రస్థులు | 93,600 |
| ఉత్పత్తి ఖర్చులు | 20,000 | బాంకులో నగదు | 27,900 |
| వర్తకపు ఖర్చులు | 20,280 | రవాణా -బయటకు | 2,090 |
| వేతనాలు | 46,060 | అమ్మకాలు | 3,16,040 |
| రాని బాకీలు | 550 | కొనుగోళ్ళు | 1,86,030 |
| వచ్చిన డిస్కౌంటు | 420 | భవనాలు | 31,000 |
| ప్లాంటు, యంత్రాలు | 31,050 | జీతాలు | 12,500 |
| 1.1.85న సరుకు | 26,200 | అద్దె పన్నులు, భీమా | 3,900 |
| కొనుగోలు వాపసులు | 2,810 | గుడ్విల్ | 10,000 |

ఈ దిగువ విషయాలను దృష్టిలోనికి తీసుకొంటూ, 1985న సంవత్సరమునకు వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను డిశంబరు 31, 1985 నాటి ఆస్థిఅప్పుల పట్టీని తయారుచేయుము :

a. చెల్లించవలసిన వేతనాలు రూ.570 లకు ఏర్పాటు చేయుము.

b. సంశయాత్మక బాకీలకై 2.5% ఏర్పాటుచేయుము.

c. ప్లాంటు, యంత్రాల విలువ రూ.29,000

d. సమాప్తం కాని భీమా రూ.250

e. చివరలోనున్న సరుకు రూ.49,120

జవాబు

**డిశంబరు 31, 1985తో అంతమగు సంవత్సరమునకు**

**వర్తకపు లాభనష్టాల ఖాతా**

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | | రూ | | | రూ |
| To ప్రారంభపుసరుకు | | 26,200 | By అమ్మకాలు | 3,16,040 | |
| " కొనుగోళ్ళు | 1,86,030 | | తీ.వాపసులు | 1,070 | |
| తీ.వాపసులు | 2,810 | | | | 3,14,970 |
| | | 1,83,220 | " ముగింపు సరుకు | | 49,120 |
| " వేతనాలు | 46,060 | | | | |
| కూ. చెల్లించవలసినవి | 570 | | | | |
| | | 46,630 | | | |
| " ఉత్పత్తి ఖర్చులు | | 20,000 | | | |
| " తేల్చిన స్థూలలాభం | | 88,040 | | | |
| | | 3,64,090 | | | 3,64,090 |
| To వర్తకపు ఖర్చులు | | 20,220 | Byతెచ్చిన స్థూలలాభం | | 88,040 |
| " అద్దె, పన్నులు, భీమా | 3,900 | | " వచ్చిన డిస్కౌంట్లు | | 420 |
| తీ.సమాప్తం కానిది | 250 | | | | |
| | | 3,650 | | | |
| " జీతాలు | | 12,500 | | | |
| " రవాణా బయటకు | | 2,090 | | | |
| " రానిబాకీలు | | 550 | | | |
| "సంశయాత్మక బాకీలకై ఏర్పాటు | | 2,340 | | | |
| "ప్లాంటు యంత్రాలపై తరుగుదల | | 2,050 | | | |
| "నికరలాభం | | 45,000 | | | |
| | | 88,460 | | | 88,460 |

**డిశంబరు 31, 1985తో అంతమగు సంవత్సరమునకు లాభనష్టాల వినియోగిత ఖాతా**

| Dr. | | | Cr. |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To మూలధనంపై వడ్డీ రామ్ | 6,000 | By లాభనష్టాల ఖాతా (తెచ్చిన లాభం) | 45,000 |
| " రఘు కమీషన్ @ | 3,900 | | |
| " రామ్ మూలధనంఖాతా 2/3 లాభం | 23,400 | | |
| " రఘు మూలధనంఖాతా 1/3 లాభం | 11,700 | | |
| | 45,000 | | 45,000 |

BRAOU

| | |
|---|---|
| @ రఘు కమీషను లెక్కించుట : లాభనష్టాల ఖాతా ప్రకారము లాభం | 45,000 |
| తీ. మూలధనంపై వడ్డీ | 6,000 |
| మూలధనంపై వడ్డీ తరువాత నికర లాభం | 39,000 |

రూ 39,000 లలో 10% = రు. 3,900

**డిశంబరు 31, 1985 నాటి ఆస్థి అప్పుల పట్టీ**

| అప్పులు | | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|---|
| రామ్ మూలధనము | 1,20,000 | | | | |
| కూ. వడ్డీ | 6,000 | | గుడ్ విల్ | | 10,000 |
| 2/3లాభం | 23,400 | | భవనాలు | | 31,000 |
| | 1,49,400 | | ప్లాంటు యంత్రాలు | 31,050 | |
| తీ.సొంతవాడకాలు | 6,240 | 1,43,160 | తీ.తరుగుదల | 2,050 | 29,000 |
| రఘు మూలధనము: | | | సరుకు | | 49,120 |
| 1/3 లాభం | 11,700 | | వివిధ ఋణగ్రస్థులు | 93,600 | |
| కూ.కమీషను | 3,900 | | తీ.సంశయాత్మక | | |
| | 15,600 | | బాకీలకై ఏర్పాటు | 2,340 | 91,260 |
| తీ.సొంతవాడకాలు | 6,240 | 9,360 | సమాప్తంకాని భీమా | | 250 |
| వివిధ ఋణదాతలు | | 85,440 | బాంకులో నగదు | | 27,900 |
| చెల్లించవలసిన వేతనాలు | | 570 | | | |
| | | 2,38,530 | | | 2,38,530 |

BRAOU

**ఉదాహరణ – 2**

డిశంబరు 31, 1985 నాడు ఈ దిగువ నిల్వలు రామ్‌మోహన్ అండ్ కో వారి పుస్తకాల నుండి తీసుకొనబడ్డాయి.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| రామ్ మూలధనము | 45,000 | | |
| మోహన్ మూలధనము | 35,000 | వివిధ ఋణగ్రస్థులు | 15,000 |
| రామ్ కరెంటు ఖాతా | 5,000 | కొనుగోళ్ళు | 1,30,000 |
| మోహన్ కరెంటు ఖాతా | 5,000 | రవాణా – బయటకు | 2,800 |
| ఫర్నీచరు | 8,000 | అమ్మకం దారులకు కమీషను | 20,000 |
నూతన భాగస్వామి గుడ్ విల్ కొరకు నగదు తీసుకురానప్పుడు, పునర్మూల్యాంకన పద్ధతిలో వలెనే గుడ్ విల్ ఖాతాను తెరచి, తరువాత అందరి భాగస్థుల మూలధన ఖాతాలను (నూతన భాగస్వామి ఖాతా కూడా) నూతన లాభనష్టాల నిష్పత్తిలో డెబిటు చేసి, గుడ్ విల్ ఖాతాను క్రెడిటుచేసి, గుడ్ విల్ ఖాతా రద్దుచేస్తారు. దీని తుది ప్రభావము ఏమంటే, నూతన భాగస్వామి మూలధన ఖాతా, అతని వాటా గుడ్ విల్ మొత్తానికి డెబిటు చేయబడి, యింతకుముందు ఉన్న భాగస్వాముల మూలధన ఖాతాలు వారు వదలుకొన్న (లాభాలు) నిష్పత్తిలో క్రెడిటు చేయబడతాయి. అందుచేత, మొదట గుడ్ విల్ ఖాతాను పూర్తి విలువకు తెరచి, తరువాత దానిని రద్దు చేయుటకంటె, నేరుగా మూలధన ఖాతాలలో సర్దుబాటులు చేయవచ్చు. దీనిని ఈ దిగువ ఉదాహరణలో వివరించడం జరిగింది.

**ఉదాహరణ - 6**

అజయ్, బిజయ్ లాభాలను 4 : 1 నిష్పత్తిలో పంచుకొంటూ ఒక సంస్థలో భాగస్థులుగా ఉన్నారు. 1/6 వాటాకు వారు ఛటర్జీని చేర్చుకొనుటకు నిశ్చయించారు. ఛటర్జీ గుడ్ విల్ కొరకు నగదు తీసుకువచ్చే స్థితిలో లేడు సంస్థ గుడ్ విల్ రూ.36,000 ఉంటుందని దానిని పుస్తకాలలో తెరవాలని నిశ్చయించారు. వారి హక్కులను సర్దుబాటు చేయుటకవసరమైన చిట్టాపద్దు వ్రాయుము.

**జవాబు**

నికర ప్రభావమును లెక్కించుట :

| | అజయ్ | | బిజయ్ | | ఛటర్జీ | |
|---|---|---|---|---|---|---|
| | డెబిటు | క్రెడిటు | డెబిటు | క్రెడిటు | డెబిటు | క్రెడిటు |
| | రూ. | రూ. | రూ. | రూ. | రూ. | రూ. |
| a. గుడ్ విల్ ఖాతాను తెరచుటకు | | 28,800 | | 7,200 | | |
| b. గుడ్ విల్ ఖాతా రద్దుచేయుటకు | 24,000 | | 6,000 | | 6,000 | |
| c. నికర ప్రభావము (a – b) | | 4,800 | | 1,200 | 6,000 | |

చిట్టాపద్దు :

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| ఛటర్జీ మూలధన ఖాతా Dr. | | 6,000 | |
| To అజయ్ మూలధన ఖాతా | | | 4,800 |
| „ బిజయ్ మూలధన ఖాతా | | | 1,200 |
| (గుడ్ విల్‌ను మొదట తెరచి తదుపరి రద్దు చేయుటలో నికర ప్రభావమునకు చిట్టాపద్దు వ్రాయుటకు) | | | |

**నూతన భాగస్వామి తన వాటా గుడ్‌విల్ పూర్తి మొత్తాన్ని నగదులో తీసుకురాలేనప్పుడు :**

ఒక్కొక్కప్పుడు సంస్థ పుస్తకాలలో గుడ్ విల్ ఖాతా పూర్తి విలువకు కాకుండా కొంత విలువకు కనుపిస్తూ ఉండవచ్చును. నూతన భాగస్వామి కూడా కొంత నగదును గుడ్ విల్ కొరకు తీసుకొని వచ్చుటకు సంసిద్ధుడుగా ఉండవచ్చు కాని తన వాటా పూర్తి విలువను తీసుకురాలేకపోవచ్చును. అటువంటి సమయాలలో కేవలం పూర్తి వాటా మేరకు నగదు తీసుకురావల్లెనని, ఆ నగదును తిరస్కరించుట సరికాదు. ఈ దిగువ పద్ధతిని అవలంబించవచ్చును.

స్టెప్ 1. పుస్తకాలలో ఉన్న ప్రస్తుత గుడ్ విల్ ఖాతా మొత్తాన్ని దాని పూర్తి విలువకు గుడ్ విల్ ఖాతాను ఆ తేడా మొత్తానికి డెబిటుచేసి ప్రస్తుత భాగస్థుల మూలధన ఖాతాలకు (వారి గత లాభనష్టాల నిష్పత్తిలో) క్రెడిటుచేసి – పెంచవచ్చును.



BRAOU

2. తదుపరి అందరి భాగస్థుల మూలధన ఖాతాలకు (నూతన భాగస్వామి కూడా కలిపి) వారి నూతన లాభనష్టాల నిష్పత్తి డెబిటు చేసి, గుడ్‌విల్ ఖాతాకు క్రెడిటుచేసి, గుడ్‌విల్ ఖాతాను రద్దుచేయవచ్చును.

3. నూతన భాగస్వామి గుడ్‌విల్ కొరకు తీసుకువచ్చిన నగదును, బాంకు ఖాతాకు డెబిటుచేసి అతని మూలధన ఖాతాకు క్రెడిటు చేయవచ్చును.

## 14.5 నూతన లాభనష్టాల నిష్పత్తిని లెక్కించుట

భాగస్వామ్య సంస్థ నిర్మాణములో మార్పు ఎప్పుడైనా సంభవిస్తే నూతన లాభనష్టాల నిష్పత్తిని లెక్కించవలసిన అవసరం ఏర్పడవచ్చు. ఉదాహరణకు ఒక నూతన భాగస్థుని ప్రవేశపెట్టవచ్చు. లేదా ఎవరైనా భాగస్థుడు విరమణ చేయవచ్చు, చనిపోవచ్చు, అటువంటప్పుడు నూతన లాభనష్టాల నిష్పత్తిని లెక్కించవలసి ఉంటుంది. భాగస్వామ్యములోనికి నూతన భాగస్వామిని తీసుకున్నప్పుడు నూతన లాభనష్టాల నిష్పత్తి ఎలా లెక్క కట్టాలో ఈ దిగువ వివరించబడినది.

a) గత లాభనష్టాల నిష్పత్తి, నూతన లాభనష్టాల నిష్పత్తి రెండూ యిచ్చినపుడు :

అట్టి సందర్భాలలో నూతన భాగస్వామికి అతని వాటా యిచ్చిన తరువాత మిగిలిన లాభాన్ని యిదివరలో ఉన్న భాగస్వాములు వారి గత లాభనష్టాల నిష్పత్తిలో పంచుకొంటారని అనుకోవచ్చు. ఉదాహరణకు M,N లాభనష్టాలను 3 : 1 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. వారు P ను భవిష్యత్తులో 1/3 లాభాల వాటాకు తీసుకొనుటకు నిశ్చయించారు. అటువంటప్పుడు వారి నూతన లాభనష్టాల నిష్పత్తి యిలా ఉంటుంది.

మొత్తం లాభాల నుండి P కు 1/3 వాటా వస్తుంది.

మిగిలిన లాభాలు $= 1 - \frac{1}{3} = \frac{2}{3}$

ఈ 2/3 లాభాలను, M, N లు వారి గత లాభనష్టాల నిష్పత్తిలో పంచుకోవాలి.

M కు $= \frac{2}{3} \times \frac{3}{4} = \frac{6}{12}$ లభిస్తుంది.

N కు $= \frac{2}{3} \times \frac{1}{4} = \frac{2}{12}$ లభిస్తుంది.

అంటే M, N, P లకు $= \frac{6}{12} : \frac{2}{12} : \frac{1}{3}$

$= \frac{6}{12} : \frac{2}{12} : \frac{4}{12}$

$= 6 : 2 : 4$

b. నూతన భాగస్వామి, ప్రస్తుత భాగస్వాముల నుండి ఒక ప్రత్యేక నిష్పత్తిలో తన వాటాను పొందినపుడు :

సంస్థలోని భవిష్యత్తు లాభాలలో వాటాను నూతన భాగస్వామి, ప్రస్తుత భాగస్వామి నుండి ఒక ప్రత్యేక నిష్పత్తిలో పొందవచ్చు. ఉదాహరణకు A:B లు 3:2 నిష్పత్తిలో లాభనష్టాలను పంచుకొంటున్నారు. వారు C ను భాగస్వామ్యములో 6వ వాటాకు తీసుకోవాలని నిశ్చయించారు. అతడు దానిని A నుండి 1/8 వంతు, B నుండి 1/24 వంతు పొందుతాడు. వారి నిష్పత్తి ఈ విధంగా లెక్కించవచ్చును.



BRAOU

'C' 1/6 వంతు లాభాన్ని ; A నుండి 1/8, B నుండి 1/24 పొందుతాడు.

$$A \text{ కు మిగిలిన వాటా } = \frac{3}{5} - \frac{1}{8} = \frac{24-5}{40} = \frac{19}{40}$$

$$B \text{ కు మిగిలిన వాటా } = \frac{2}{5} - \frac{1}{24} = \frac{48-5}{120} = \frac{43}{120}$$

$$A\,B\,C \text{ లకు } = \frac{19}{40} : \frac{43}{120} : \frac{1}{6}$$

$$= \frac{57}{120} : \frac{43}{120} : \frac{20}{120}$$

$$= 57 : 43 : 20$$

### అవగాహన ప్రశ్న – 2

(a) వదలుకొన్న నిష్పత్తి, అనగానేమి ?

---

---

(b) ఒక భాగస్వామ్య సంస్థలో A,B మరియు C భాగస్థులుగా వుంటూ లాభ నష్టాలను 6 : 5 : 3 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. D ను భాగస్థునిగా చేర్చుకొని అతనికి భవిష్యత్తులో లాభాలలో 1/8 వ వంతు యివ్వడానికి అంగీకారం కుదిరినది. భాగస్థుల నూతన లాభనష్టాల నిష్పత్తిని కనుగొనండి ?

---

---

---

---

(c) A మరియు B లు భాగస్థులుగా వుంటూ లాభాలను 3/5 మరియు 2/5 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. C ని కొత్త భాగస్థునిగా చేర్చుకొన్నారు. వారి భవిష్యత్తు లాభనష్టాల నిష్పత్తి 8 : 7 : 5 గా వుండటానికి ఒప్పందం కుదిరింది. వదలుకొన్న నిష్పత్తిని కనుగొనండి ?

---

---

## 14.6 మూలధనములలో సర్దుబాట్లు

క్రొత్త భాగస్థుని సంస్థలోనికి తీసుకున్నప్పుడు, లాభనష్టాలు పంచుకొనే నూతన నిష్పత్తికి అనుపాతంగా తమ మూలధన ఖాతాలలో సర్దుబాట్లు చేసుకొనుటకు భాగస్థులు అంగీకరించవచ్చును. దీనిని ఈ రెండు పద్ధతులలో చేయవచ్చును.

a. క్రొత్త భాగస్వామి మూలధన ప్రాతిపదికపై పాత భాగస్వాముల మూలధనాలను సర్దుబాటు చేయుట.



BRAOU

b. క్రొత్త భాగస్వాముల మూలధనాలను లెక్కించి, దానిననుసరించి పాత భాగస్వాముల మూలధనాలు సర్దుబాటు చేసి, క్రొత్త భాగస్వామిని అవసరమైన మొత్తాన్ని మూలధనముగా తీసుకుని రమ్మనుట.

**ఎ) కొత్త భాగస్వామి మూలధన ప్రాతిపదికపై పాత భాగస్వాముల మూలధనాలకు సర్దుబాటు చేయుట**

క్రొత్త భాగస్వామి లాభపు నిష్పత్తి, అతడు తీసుకువచ్చిన మూలధనము ప్రాతిపదికపై ప్రతీ పాతభాగస్వామి ఉంచవలసిన మూలధనము (లాభనష్టాలు పంచుకొనే క్రొత్త నిష్పత్తిననుసరించి) లెక్కించాలి. ఈ మొత్తాన్ని అతని మూలధన ఖాతాలోనున్న నిల్వతో (గుడ్ విల్, సంచిత లాభాలు/నష్టాలు, ఆస్తుల అప్పుల పునర్మూల్యాంకనములకు అవసరమైన సర్దుబాటులు చేసిన తరువాత) పోల్చి చూడాలి. మూలధన ఖాతాలోనున్న నిల్వ తక్కువ ఉన్నట్లయితే

i) పాత భాగస్వామి అవసరమైన మొత్తాన్ని తీసుకువస్తాడు; లేదా

ii) పాత భాగస్వామి కరెంటు ఖాతాను డెబిటు చేసి అతని మూలధన ఖాతాను క్రెడిటు చేయాలి.

మూలధన ఖాతాలలోనున్న నిల్వ ఎక్కువ ఉన్నట్లయితే ;

iii) అధికంగా ఉన్న మొత్తాన్ని పాత భాగస్వామి వాపసు తీసుకుంటాడు ;

లేదా

iv) పాత భాగస్వామి మూలధన ఖాతాను డెబిటుచేసి, అతని కరెంటు ఖాతాను క్రెడిటు చేయాలి.

**బి) సంస్థ మొత్తము మూలధన ప్రాతిపదికపై భాగస్థుల మూలధనాలను లెక్కించుట**

క్రొత్తగా ఏర్పడిన సంస్థ యొక్క మొత్తము మూలధనము యిచ్చినచో, మొత్తము మూలధనము ప్రతీ భాగస్థుని వాటా (లాభాలు పంచుకునే నూతన నిష్పత్తిలో) ఆధారంతో ప్రతీ భాగస్థుని మూలధనాన్ని లెక్కించాలి. క్రొత్త భాగస్వామిని అతని వాటా మూలధనం తీసుకురమ్మనాలి. పాత భాగస్వాముల మూలధన ఖాతాలను వాటి నిల్వలు అధికంగా ఉన్నాయో తక్కువగా ఉన్నాయో చూచి పైన 1 (a) (i) నుండి (iv) వరకు వివరించిన విధంగా సర్దుబాటు చేయాలి.

BRAOU

**సి) కొత్త భాగస్థుని మూలధనం ఇవ్వనప్పుడు, దానిని లెక్కించడం**

ఒక్కొక్కప్పుడు క్రొత్త సంస్థ యొక్క మూలధనం యివ్వకపోవచ్చు. విద్యార్థులు క్రొత్త భాగస్వామి మూలధనంగా తీసుకురావలసిన మొత్తాన్ని లెక్కించవలసిరావచ్చు. అటువంటప్పుడు పాత భాగస్వాముల మొత్తము మూలధనము (గుడ్ విల్‌కు, సంచిత లాభాలకు / నష్టాలకు, పునర్మూల్యాంకనమునకు సర్దుబాట్లు చేసిన తరువాత), క్రొత్తగా ఏర్పడిన సంస్థలో వారి మొత్తము లాభపు నిష్పత్తిని లెక్కించాలి. ఉదాహరణకు క్రొత్త సంస్థలో క్రొత్త భాగస్థుని లాభనష్టాల వాటా 1/6 అనుకుందాము. అంటే పాత భాగస్థుల లాభాల వాటా మొత్తు 5/6 అన్నమాట (వారి పాత లాభనష్టాల నిష్పత్తిలో దానిని పంచుకోవాలి) పాత భాగస్థుల మొత్తము మూలధనం (సర్దుబాట్లు చేసిన తరువాత) రూ. 50,000 అనుకుందాము. 5/6 వంతు వాటాకు వారి మూలధనము రూ 50,000 అంటే 1/6 వాటాకు క్రొత్త భాగస్థుడు తీసుకురావలసిన మొత్తము =

$$1/6 \times 50{,}000 \times 6/5 = \text{రూ. } 10{,}000$$

పాత భాగస్థులు ఒక్కొక్కరు ఉంచవలసిన మూలధనాన్ని కూడా లెక్కించి, అధికంగా నున్న లేదా తక్కువగానున్న నిల్వను కూడా యిదివరలో చెప్పిన విధంగా సర్దుబాటు చేయవచ్చును.

దీనిని ఈ దిగువ ఉదాహరణంలో వివరించడమైనది.

## ఉదాహరణ – 7

భీమ, క్రిష్ణ లాభనష్టాలను 4 : 3 నిష్పత్తిలో పంచుకొంటూ ఒక సంస్థలో భాగస్థులుగా ఉన్నారు. వారి మూలధనాలు వరుసగా రూ. 60,000 లు రూ. 50,000 ఉన్నాయి. వారు బలరాంను భవిష్యత్ లాభాలలో 1/8 వాటా యిచ్చి రూ 16,000 ల మూలధనముతో తీసుకొన నిశ్చయించారు. వారు లాభనష్టాలను పంచుకొనే క్రొత్త నిష్పత్తి ప్రకారం, అదనపు మొత్తాన్ని తీసుకువస్తూగాని, తీసుకు వెలుతూగాని వారి మూలధనాలను కూడా సర్దుబాటుచేయ నిశ్చయించారు. మూలధన ఖాతాలలో అవసరమైన సర్దుబాట్లు చేయుము.

జవాబు

లాభనష్టాలు పంచుకొనే కొత్త నిష్పత్తిని లెక్కించుట

క్రొత్త సంస్థలో బలరాంకు 1/8 వాటా లభిస్తుంది.

మిగిలిన లాభాలు = 1 – 1/8 = 7/8

భీమా వాటా = 7/8 × 4/7 = 4/8 (లేదా 1/2)

భీమా వాటా = 7/8 × 4/7 = 4/8 (లేదా 1/2)

క్రిష్ణ వాటా = 7/8 × 3/7 = 3/8

భీమా, క్రిష్ణ, బలరాంల నిష్పత్తి = 4/8 : 3/8 : 1/8

= 4 : 3 : 1

BRAOU

ఉంచవలసిన మూలధనాలను లెక్కించుట

భీమా : 1/8 వంతు వాటాకు బలరాం తీసుకు వచ్చేది రూ. 16,000

4/8 వంతు వాటాకు భీమా ఉంచవలసినది ?

4/8 × 16,000 × 8/1 = రూ. 64,000

క్రిష్ణ : 1/8 వంతు వాటాకు బలరాం తీసుకువచ్చేది రూ. 16,000

3/8 వంతు వాటాకు క్రిష్ణ ఉంచవలసినది ?

3/8 × 16,000 × 8/1 = రూ. 48,000

అందువలన భీమ్ రూ 4,000 లను (64,000 – 60,000), తీసుకురావలసిన ఉండగా, క్రిష్ణ రూ. 2,000 లను (48,000 – 50,000) తీసుకొని వెళ్ళవచ్చును. ఈ క్రింది పద్దులు వ్రాయవలసి ఉంటుంది.

చిట్టా

| | | | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| | బాంకు ఖాతా | Dr. | | 4,000 | |
| | To భీమా మూలధనము ఖాతా<br>(ఒడంబడిక ప్రకారము అదనపు మొత్తాన్ని తీసుకువచ్చినందులకు) | | | | 4,000 |

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| క్రిష్ణ మూలధనం ఖాతా Dr. | | | 2,000 | |
| To బాంకు ఖాతా<br>(ఒడంబడిక ప్రకారము అదనపు మొత్తాన్ని తీసుకువచ్చినందులకు) | | | | 2,000 |

**ఉదాహరణ - 8**

అక్బరు, పాషా భాగస్వామ్య వ్యాపారాన్ని చేస్తున్నారు. డిశంబరు 31,1985 న వారి మూలధనాలు వరుసగా రూ.40,000, రూ.34,500 ఉన్నాయి. భవిష్యత్ లాభాలలో 1/5 వంతు వాటాకు, ఆ తేదీ నుండి బసీరును ప్రవేశపెట్టుటకు వారు నిశ్చయించారు. లాభనష్టాలు పంచుకొనే క్రొత్త నిష్పత్తి ప్రకారము బషీర్ మూలధనాన్ని తీసుకురావలసి ఉంటుంది. లాభనష్టాల క్రొత్త నిష్పత్తి ప్రకారము పాత భాగస్వాములు మూలధన ఖాతాలను కూడా సర్దుబాటు చేయవలసి ఉంటుంది. యిందుకొరకు వారు అవసరమైన మూలధనాన్ని అదనంగా తీసుకువస్తారు. క్రొత్త భాగస్వామి ప్రవేశమునకు, పాత భాగస్వాముల మూలధన ఖాతాల సర్దుబాటుకు అవసరమైన చిట్టా పద్దులు వ్రాయుము.

జవాబు

లాభనష్టాలు పంచుకొనే క్రొత్త నిష్పత్తిని లెక్కించుట

క్రొత్త సంస్థలో బషీర్‌కు 1/5 వంతు వాటా లభిస్తుంది.

మిగిలిన లాభాలు = 1 - 1/5 = 4/5.

4/5 లాభాలను, అక్బరు, పాషాలు సమానంగా పంచుకొనవలసిన ఉంటుంది.. (ఏ నిష్పత్తి ఇయ్యనపుడు వారు లాభాలను సమానంగా పంచుకోంటూ ఉండే వారని ఊహించుకోవాలి.)

అక్బరు వాటా = 4/5 × 1/2 = 4/10

పాషా వాటా = 4/5 × 1/2 = 4/10

బషీర్ వాటా = 1/5 × 2/10

అక్బరు, పాషా, బసీర్ వాటాలు = 4/10 : 4/10 : 2/10

= 4 : 4 : 2

మూలధనాన్ని లెక్కించుట

4/5 వంతు మిగిలిన లాభాలకు అక్బరు, పాషాల మొత్తము మూలధనం = రూ.74,500

1/5 వంతు వాటాకు బషీర్ తీసుకురావలసినది = 1/5 × 74,500 × 5/4 = రూ.18,625/-

| | | |
|---|---|---|
| సంస్థ యొక్క మొత్తం మూలధనం = 74,500 × 5/4 | = | రూ. 93,125/- |
| అక్బరుకు ఉండవలసిన మూలధనము = 93,125 × 4/10 | = | రూ. 37,250/- |
| పాషాకు ఉండవలసిన మూలధనము = 93,125 × 4/10 | = | రూ. 37,250/- |
| బసీరు మూలధనము | = | రూ. 18,625/- |
| మొత్తము | | రూ. 93,125/- |

BRAOU

అందువలన అక్బరు రూ. 2,750 లు తీసుకువెళ్తాడు. పాషా, బషీర్ లు వరుసగా రూ. 2,750 రు. 18,625 లను తీసుకువస్తారు. ఈ దిగువ చిట్టా పద్దులు వ్రాయాలి.

చిట్టా

| 1985 | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| డిశంబరు, 31 | బాంకు ఖాతా Dr.<br>To బషీర మూలధనము ఖాతా<br>„ పాషా మూలధనము ఖాతా<br>(బషీర్, పాషాలు మూలధనం తీసుకు వచ్చినందుకు) | | 21,375 | <br>18,625<br>2,750 |
| డిశంబరు, 31 | అక్బరు మూలధనము ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(మూలధనము ఖాతాలో అధికంగానున్న మొత్తాన్ని వాపసు తీసుకున్నందులకు) | | 2,750 | <br>2,750 |

## 14.7 ఆస్తులకు, అప్పులకు పూచీ యిచ్చుట

మనం యిదివరలో చెప్పుకున్నట్లుగా సంస్థలోనికి క్రొత్త భాగస్వామి ప్రవేశించేముందు ఆస్తులను, అప్పులను సాధారణంగా పునర్మూల్యాంకనము చేస్తారు. అయితే, క్రొత్త భాగస్వామి, ఒక్కొక్కప్పుడు, పాత భాగస్వాములను ఆస్తి అప్పుల పట్టీలో (తన ప్రవేశము ముందు తయారు చేసినది) చూపించిన ఆస్తుల, అప్పుల విలువలకు పూచీ యివ్వవలసినదని కోరవచ్చు. అట్టి పూచీని పాత భాగస్వామి (లు) ఇచ్చినట్లయితే, దానివలన సంభవించే నష్టాన్ని, పాత భాగస్వామి (లు) తమ పాత లాభనష్టాల నిష్పత్తిలో భరించవలసి ఉంటుంది. ఒక్కొక్కప్పుడు సంశయాత్మక బాకీలకై చేసిన ఏర్పాటు రాని బాకీలకు సరిపోకపోవచ్చు. అట్టి వాని బాకీలు ఏర్పాటుకంటె ఎక్కువగా ఉండవచ్చు. అటువంటి సమయాల్లో అధిక నష్టాన్ని పాత భాగస్వాములు భరించాలి.

యిక్కడ చేయవలసిన సర్దుబాటు దిగువ ఉదాహరణలో వివరించబడినది.

### ఉదాహరణ – 9

రాఘవ, భైరవలు లాభనష్టాలను 3 : 2 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. వారు మాధవను భవిష్యత్ లాభాలలో $\frac{1}{4}$ వంతు వాటాకు ప్రవేశము తీసుకొనుటకు నిశ్చయించారు. మాధవ రూ. 10,000 నగదు మూలధనముగా తీసుకురావాలి. పాత భాగస్వాములు ఆస్తి అప్పుల పట్టీలో చూపిన ఆస్తి అప్పులకు పూచీ యిచ్చారు.

ఆ తదుపరి, వాస్తవంగా జరిగిన రాని బాకీలు చేసిన ఏర్పాటుకు రూ. 500 ఎక్కువ అయ్యాయని, అతని ప్రవేశమునకు ముందు తయారుచేసిన ముగింపు లెక్కలలో చెల్లించవలసిన ఖర్చులు రూ. 500 లెక్కలోనికి తీసుకొనలేదని వెల్లడి అయింది.

అవసరమైన చిట్టా పద్దులు వ్రాయుము.

BRAOU

జవాబు

చిట్టా

| | | | రూ | రూ |
|---|---|---|---|---|
| | బాంకు ఖాతా Dr. | | 10,000 | |
| | To మాధవ్ మూలధనం ఖాతా | | | 10,000 |
| | (మాధవ్ తీసుకువచ్చిన మూలధనమునకు) | | | |
| | రాఘవ మూలధన ఖాతా Dr. | | 600 | |
| | భైరవ మూలధనము ఖాతా Dr. | | 400 | |
| | To సంశయాత్మక బాకీలకై ఏర్పాటు ఖాతా | | | 500 |
| | „ చెల్లించవలసిన ఖర్చుల ఖాతా | | | 500 |
| | (సంశయాత్మక బాకీలకు తక్కువ ఏర్పాటు చేసినందులకు, చెల్లించవలసిన ఖర్చులను లెక్కలోనికి తీసుకువచ్చుటకు) | | | |

## 14.8 కనీస లాభానికి పూచీ యిచ్చుట

BRAOU

ఒక్కొక్కప్పుడు భాగస్వామ్యములో వాటాను, సంస్థలోని ఉద్యోగికి యివ్వవచ్చును. అప్పుడు క్రొత్త భాగస్వామి, పాత భాగస్వాములకు, తనకు లభించే పారితోషికమును ప్రవేశము తరువాత తనకు కనీసం వచ్చే లాభంగా పూచీ యివ్వమని కోరవచ్చును. ఈ పూచీని పాత భాగస్వాములందరూ కాని కొంతమంది కాని యివ్వవచ్చు.

క్రొత్త భాగస్వామి యొక్క లాభపు వాటా పూచీ యిచ్చిన లాభం కంటె ఎక్కువగా ఉన్నంత కాలం (అంటే తనకు లభించే పారితోషికం కంటే ఎక్కువగా), ఆ కాలపు లాభాన్ని లాభనష్టాలు పంచుకునే క్రొత్త నిష్పత్తి ప్రకారమే పంచుతారు.

అతని లాభపు వాటా పూచీ యిచ్చిన లాభం కంటె తక్కువగా ఉన్నప్పుడు క్రొత్త భాగస్వామికి పూచీ యిచ్చిన లాభాన్ని క్రెడిటుచేసి, తరుగు మొత్తాన్ని (అంటే పూచీ యిచ్చిన లాభం నుండి లాభనష్టాల నిష్పత్తి ప్రకారం అతని వాటా లాభాన్ని తీయగా వచ్చిన మొత్తము), వారి లాభాలు పంచుకొనే నిష్పత్తిలో ఇతర భాగస్థు(లకు) నికి డెబిటు చేస్తారు. లేదా, మిగిలిన భాగస్థులందరూ కలసి పూచీ యిచ్చి ఉంటే, క్రొత్త భాగస్వామికి పూచీ యిచ్చిన లాభాన్ని యిచ్చి, సంస్థ యొక్క మిగిలిన లాభాలను మాత్రమే, మిగిలిన భాగస్థులు పంచుకొంటారు.

ఈ సర్దుబాటులను ఈ దిగువ ఉదాహరణలలో వివరించడమైనది.

### ఉదాహరణ – 10

రాకేష్, సతీష్ లాభనష్టాలను 3 : 2 నిష్పత్తిలో పంచుకుంటూ భాగస్వామ్య వ్యాపారం చేస్తున్నారు. వారు ఆఫీసు మేనేజరు ముకేష్‌ను భాగస్వామ్యములోనికి తీసుకొనదలచారు. అతడు రూ. 6,000 జీతంగానూ, కమీషనుగా లాభాలపై (అట్టి కమీషను డెబిటు చేయక ముందు) 5 శాతము పొందుతూ ఉండేవాడు. ముకేష్‌కు భవిష్యత్ లాభాలలో 1/6 వంతు వాటా లభిస్తుంది. పాత భాగస్థులు, క్రొత్త భాగస్వామికి, అతడు యిదివరలో వలె జీతంగానూ,

ఆ కమీషనుగానూ వచ్చే మొత్తం అతని వాటా లాభంగా కనీసం వస్తుందని హామీ యిచ్చారు. తరుగు మొత్తం ఏమైనా ఉంటే పాత భాగస్వాములు వారి లాభనష్టాల నిష్పత్తిలో పంచుకోవాలి.

తదుపరి 12 నెలల కాలంలో సంస్థ యొక్క లాభాలు (ముకేష్ జీతం కమీషను డెబిటు చేయక ముందు) రూ.42,000 ఉన్నాయి. ఆ లాభాలను ఎట్లు పంచవలెనో వివరించుము.

**జవాబు**

**ముకేష్ ఆఫీసు మేనేజరుగా కొనసాగితే అతనికి లభించి యుండే మొత్తము :**

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| | జీతము కమీషనులకు ముందులాభాలు | | 42,000 |
| | జీతము | 6,000 | |
| | కమీషను 36,000 లపై 5 శాతము | 1,800 | 7,800 |
| | నికర లాభం : | | 34,200 |

లాభాలను పంచితే ముకేష్‌కు లభించే మొత్తము :

రు.42,000 లలో 1/6 వాటా = రూ. 7,000

ముకేష్‌కు లాభాలను పంచినట్లయితే అతనికి రు. 800 (7800 - 7000) తను మేనేజరుగా కొనసాగినట్లయితే వచ్చే మొత్తం కంటే తక్కువ వస్తుంది. ఈ తరుగు మొత్తాన్ని రాకేష్, సతీష్‌లు 3 : 2 నిష్పత్తిలో అంటే రూ. 480, రూ. 320, వరుసగా భరించాలి. దీనిని ఈ విధంగా సర్దుబాటు చేస్తారు.

Dr. లాభనష్టాల వినియోగిత ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To ముకేష్ మూలధనం ఖాతా | 7,800 | By లాభము (b/f) | 42,000 |
| „ రాకేష్ మూలధనం ఖాతా | 20,520 | | |
| „ సతీష్ మూలధనం ఖాతా | 13,680 | | |
| | 42,000 | | 42,000 |

మరోవిధంగా, పంపిణీని ఈ క్రింద చూపబడినట్లుగా కూడా చేయవచ్చును.

Dr. లాభనష్టాల వినియోగిత ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To ముకేష్ మూలధనం ఖాతా | 7,800 | By లాభము (b/f) | 42,000 |
| „ రాకేష్ మూలధనం ఖాతా 3/6 నికర లాభం | 21,000 | „ రాకేష్ మూలధనం ఖాతా | 480 |
| „ సతీష్ మూలధనం ఖాతా 2/6 నికర లాభం | 14,000 | „ సతీష్ మూలధనం ఖాతా | 320 |
| | 42,800 | | 42,800 |

BRAOU

## 14.9 పాత భాగస్వాములకు లాభాన్ని రిజర్వు చేయుట

ఒక్కొక్కప్పుడు సంస్థలోనికి కొత్త భాగస్వామిని ప్రవేశపెట్టుటకు కొద్ది ముందు పాత భాగస్వాములు ఒక పెద్ద ఆర్డరును సంపాదించి దానిని ఇంచుమించు పూర్తిచేసి ఉండవచ్చు. పాత భాగస్వాములు ఆ ఆర్డరుపై వచ్చే లాభాన్ని వారికే పంచాలని కోరితే, క్రొత్త భాగస్వామి దానికి అంగీకరించవచ్చును. అటువంటి సందర్భాలలో, ఆ తరువాత కాలపు లాభాలనుండి మొదట, ఆ పూర్తి కావలసియున్న ఆర్డరుపై ఆశించే లాభాన్ని పంచి, తదుపరి మిగిలిన లాభాల్ని అందరు భాగస్థులు తమ లాభనష్టాల క్రొత్త నిష్పత్తిలో పంచుకొంటారు.

దీనిని ఈ దిగువ ఉదాహరణలో వివరించడం జరిగింది.

### ఉదాహరణ – 11

హర్ష, వర్షలు ఒక సంస్థలో భాగస్థులు, భవిష్యత్ లాభాలలో 1/3 వాటా యిచ్చి వారు కర్షను ప్రవేశపెట్టుకున్నారు. పాత భాగస్థులు, బాగా లాభంవచ్చే ఒక కంట్రాక్టును సంపాదించి దానిని యించుమించు పూర్తిచేసి ఉన్నారు. వచ్చే కాలపు లాభాల నుండి రూ. 5,000 లు అంచనా కట్టబడిన లాభాన్ని పాత భాగస్థులు తీసుకొనుటకు, క్రొత్త భాగస్వామి అంగీకరించాడు. ఆ తదుపరి కాలానికి లాభనష్టాల ఖాతా రూ. 23,000 లాభాలను చూపించింది. లాభాల పంపిణీకి చిట్టాపద్దులను యిచ్చి, లాభనష్టాల వినియోగిత ఖాతాను చూపుము.

**జవాబు**

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| | లాభనష్టాల వినియోగిత ఖాతా Dr. | | 5,000 | |
| | To హర్ష మూలధనం ఖాతా | | | 2,500 |
| | „ వర్ష మూలధనం ఖాతా | | | 2,500 |
| | (గత సంవత్సరపు కాంట్రాక్టుపై లాభాన్ని పంచుటకు) | | | |
| | లాభనష్టాల వినియోగిత ఖాతా Dr. | | 18,000 | |
| | To హర్ష మూలధనం ఖాతా | | | 6,000 |
| | „ వర్ష మూలధనం ఖాతా | | | 6,000 |
| | „ కర్ష మూలధనం ఖాతా | | | 6,000 |
| | (మిగిలిన లాభాలను, లాభనష్టాల నిష్పత్తిలో పంచుటకు) | | | |

BRAOU

**ఆవర్జా :**

Dr. లాభనష్టాల వినియోగిత ఖాతా Cr.

| | రూ | | రూ |
|---|---|---|---|
| To హర్ష మూలధనం ఖాతా 2,500 | | By లాభనష్టాల ఖాతా | 23,000 |
| „ వర్ష మూలధనం ఖాతా 2,500 | | (ముందు తీసుకువచ్చిన | |
| | 5,000 | నికర లాభం) | |
| „ హర్ష మూలధనం ఖాతా 1/3 లాభం | 6,000 | | |
| „ వర్ష మూలధనం ఖాతా 1/3 లాభం | 6,000 | | |
| „ కర్ష మూలధనం ఖాతా 1/3 లాభం | 6,000 | | |
| | 23,000 | | 23,000 |

### అవగాహన ప్రశ్న – 3

ఆనంద్, ముఖేష్ భాగస్వామ్య వ్యాపారం చేస్తూ లాభనష్టాలను సమానంగా పంచుకుంటున్నారు. ముకుంద్‌ను వారు కొత్త భాగస్వామిగా చేర్చుకొని అతనికి భవిష్యత్తు లాభాలలో 1/5 వ వంతు యివ్వదలవారు. అయితే ప్రతి సంవత్సరం లాభాలలో రూ. 10,000 ల మొత్తాన్ని పాత భాగస్థులకు రిజర్వు చేసిన ఆ తర్వాత మాత్రమే ముకుంద్‌కు ఆ వాటా లభిస్తుంది. ఈ మేరకు వారి మధ్య అంగీకారం కుదిరింది. 1990 వ సంవత్సరానికి లాభం రూ.40,000 లు. పై వ్యవహారాలకు అవసరమైన చిట్టాపద్దులు వ్రాయండి.

BRAOU

## 14.10 అకౌంటింగు సంవత్సర మధ్య కాలంలో భాగస్థుని చేర్చుట

సాధారణంగా క్రొత్త భాగస్థులను సంస్థలోనికి అకౌంటింగు సంవత్సర ప్రారంభంలో చేర్చుకుంటారు. యిందువలన అకౌంటింగు సంవత్సర ప్రారంభము నుండి ప్రవేశము తేది వరకు ఆర్జించిన లాభాల విషయంలో ఏ విధమైన వివాదాలు ఉండవు. దీని వలన ప్రవేశపు తేది నుండి అకౌంటింగు కాలానంతరము వరకు లాభాల పంపకం సులభం అవుతుంది. అయితే క్రొత్త భాగస్థుని అకౌంటింగు కాల ప్రారంభములో మాత్రమే చేర్చుకోవాలనే నియమము ఏమీలేదు.

ఒక్కొక్కప్పుడు అకౌంటింగు సంవత్సర కాలంలో ఎప్పుడైనా బాగస్థుని చేర్చుకోవచ్చు. అయితే లాబనష్టాల ఖాతాను ఆ తేదీ వరకు తయారుచేయలేరు. ఎందువలనంటే దానికి తిరిగి సరుకును లెక్కించుట మరియు యితరములు అవసరమవుతాయి. అందువలన లాభనష్టాల కాతాను అకౌంటింగు సంవత్సరాంతములోనే తయారుచేస్తారు. అయితే క్రొత్త భాగస్థుని ప్రవేశము తరువాత వచ్చిన లాభాలకు మాత్రం అందరు బాగస్థులు అర్హులు. అందువలన ప్రవేశమునకుముందు లాభాలను ప్రవేశము తరువాత లాభాలను అంచనా కట్టవలసి వస్తుంది. అకౌంటింగు కాల మొత్తం లాభాలను ప్రవేశముముందు కాలమునకు, ప్రవేశము తరువాత కాలమునకు ఆ రెండు

కాలములలో జరిగిన అమ్మకాలను బట్టిగాని, ఆ రెండు కాలములలోని వ్యవధినిబట్టిగాని (అంటే రోజులు లేదా నెలలనుబట్టి) విభజించవలసి ఉంటుంది.

దీనిని ఈ దిగువ ఉదాహరణలో వివరించడం జరిగింది.

## ఉదాహరణ – 12

అఖిల్ నిఖిల్ లాభనష్టాలను 2 : 1 నిష్పత్తిలో పంచుకొంటున్న భాగస్థులు. వారు వారి ముగింపు లెక్కలను కాలెండరు సంవత్సరాంతములో తయారుచేస్తారు. 1-5-1985న వారు సునీల్‌ను సంస్థ భవిష్యత్ లాభాలలో 1/4 వంతు వాటాకు చేర్చుకొంటారు. డిశంబరు 31,1985తో అంతమగు సంవత్సరమునకు ఆ సంస్థకు రూ.48,000 లాభం వచ్చింది. డిశంబరు 31,1985 తో అంతమైన సంవత్సరమునకు భాగస్థుల మధ్య లాభాలను పంపిణీ చేయుము.

**జవాబు**

సంవత్సరము మొత్తమునకు లాభాలు = రూ. 48,000
ప్రవేశమునకు ముందున్న కాలం = 4 నెలలు
ప్రవేశమునకు తరువాత కాలం = 8 నెలలు

అందువలన ప్రవేశము ముందు, ప్రవేశము తరువాత లాభాలు 4 : 8 నిష్పత్తిలో అంటే 1 : 2 నిష్పత్తిలో ఉంటాయి.

అంటే, ప్రవేశమునకు ముందు లాభాలు = 48,000 × 1/3 = రూ. 16,000
ప్రవేశమునకు తరువాత లాభాలు = 48,000 × 2/3 = రూ. 32,000

**లాభాల పంపిణీ :**

| లాభాలు | నిష్పత్తి | అఖిల్ రూ. | నిఖిల్ రూ. | సునీల్ రూ. | మొత్తం రూ. |
|---|---|---|---|---|---|
| ప్రవేశము ముందు | 2 : 1 | 10,667 | 5,333 | -- | 16,000 |
| ప్రవేశము తరువాత | 2 : 1 : 1 | 16,000 | 8,000 | 8,000 | 32,000 |
| మొత్తము | | 26,667 | 13,333 | 8,000 | 48,000 |

ఈ దిగువ భాగస్థుని ప్రవేశంపై మిగతా అంశాలతోబాటు, కొన్ని సమగ్రమైన ఉదాహరణలను యివ్వడం జరిగింది.

## ఉదాహరణ – 13

సుధాకర్, కరుణాకర్ లాభనష్టాలను 3 : 2 నిష్పత్తిలో పంచుకొంటూ భాగస్వామ్యములో ఉన్నారు. వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది :

డిశంబరు 31, 1985 నాటి ఆస్థి అప్పుల పట్టీ

| | రూ. | | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 4,000 | బాంకులో నగదు | | 6,500 |
| సుధాకర్ మూలధనము | 20,000 | ఋణగ్రస్థులు | 10,000 | |
| కరుణాకర్ మూలధనము | 10,000 | తీ.సం.బా.ఏర్పాటు | 4,000 | 6,000 |
| | | సరుకు | | 15,000 |
| | | ప్లాంటు, యంత్రాలు | | 6,500 |
| | 34,000 | | | 34,000 |



BRAOU

జనవరి, 1,1986 న వారు భాగస్వామ్యములోనికి భవిష్యత్ లాభంలో 1/2 వాటా యిచ్చి పాలేకర్‌ను చేర్చుకొనుటకు నిశ్చయించారు. పాలేకర్ వ్యాపారంలోనికి రూ.10,000 ల భవనాన్ని సంస్థ గుడ్ విల్ గాను, సంస్థ మొత్తము మూలధనంలో సగము వాటాకు అవసరమైన మొత్తాన్ని మూలధనంగానూ తీసుకురావాలి. ఇంకను సంశయాత్మక బాకీలకై ఏర్పాటును రూ. 1,000 లకు తగ్గించుటకు, సరుకును రూ. 20,000 లగా తీసుకొనుటకు, ప్లాంటును రూ. 5000లకు తగ్గించుటకు నిర్ణయించబడినది. పై అంశములకు అవసరమైన చిట్టా పద్దులు యిచ్చి క్రొత్తగా ఏర్పడిన సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయుము.

**జవాబు**

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr. | | 1,500 | |
| To ప్లాంటు యంత్రాల ఖాతా | | | | 1,500 |
| (ప్లాంటు యంత్రాల విలువను తగ్గించుటకు) | | | | |
| సంశయాత్మక బాకీలకై ఏర్పాటు ఖాతా | Dr. | | 3,000 | |
| సరుకు ఖాతా | | | 5,000 | |
| To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | | 8,000 |
| (పునర్మూల్యాంకనములో వచ్చిన లాభానికి) | | | | |
| లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr. | | 6,500 | |
| To సుధాకర్ మూలధనము ఖాతా | | | | 3,900 |
| „ కరుణాకర్ మూలధనము ఖాతా | | | | 2,600 |
| (పునర్మూల్యాంకనమువలన వచ్చిన నికర లాభాన్ని పంచుటకు) | | | | |
| భవనము ఖాతా | Dr. | | 10,000 | |
| To గుడ్ విల్ ఖాతా | | | | 10,000 |
| (గుడ్‌విల్‌గా భవనాన్ని తీసుకువచ్చినందులకు) | | | | |
| గుడ్ విల్ ఖాతా | Dr. | | 10,000 | |
| To సుధాకర్ మూలధనము ఖాతా | | | | 6,000 |
| „ కరుణాకర్ మూలధనము ఖాతా | | | | 4,000 |
| (గుడ్ విల్ మొత్తాన్ని పాత భాగస్థుల మధ్య పంచుటకు) | | | | |
| బాంకు ఖాతా | Dr. | | 46,500 | |
| To పాలేకర్ మూలధనం ఖాతా | | | | 46,500 |
| (మొత్తం భాగస్వామి తెచ్చిన మూలధనమునకు) | | | | |

BRAOU

Dr. లాభనష్టాల సర్దుబాటు ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To ప్లాంటు, యంత్రం ఖాతా | 1,500 | By రాని బాకీల నిధి ఖాతా | 3,000 |
| „ సుధాకర్ మూలధనం ఖాతా | 3,900 | „ సరుకు ఖాతా | 5,000 |
| „ కరుణాకర్ మూలధనం ఖాతా | 6,500 | | |
| | 8,000 | | 8,000 |

క్రొత్త భాగస్వామి తీసుకురావలసిన మూలధనము ఈ విధంగా లెక్కించడమైనది.

| | | రూ. |
|---|---|---|
| సుధాకర్ యింతకుముందు మూలధనము | | 20,000 |
| కరుణాకర్ యింతకుముందు మూలధనము | | 10,000 |
| పునర్మూల్యాంకన లాభము | | 6,500 |
| గుడ్ విల్ | | 10,000 |
| సుధాకర్ కరుణాకర్ ల మొత్తం మూలధనము | | 46,500 |
| సుధాకర్ కరుణాకర్ ల మొత్తం వాటా | 1/2 | |
| వారి మొత్తము మూలధనము | రూ. 46,500 | |
| క్రొత్త భాగస్తుని వాటా | 1/2 | |
| క్రొత్త భాగస్థుడు తీసుకురావలసిన మొత్తము | రూ. 46,500 | |

BRAOU

Dr. బాంకు ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 6,500 | By తేల్చిన నిల్వ | 53,000 |
| „ హాలేకర్ మూలధనం ఖాతా | 46,500 | | |
| | 53,500 | | 53,000 |
| To తెచ్చిన నిల్వ | 53,000 | | |

జనవరి 1, 1986 నాటి ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| సుధాకర్ మూలధనం | 29,900 | భవనాలు | | 10,000 |
| కరుణాకర్ మూలధనము | 16,600 | ప్లాంటు యంత్రాలు | | 5,000 |
| హాలేకర్ మూలధనము | 46,500 | సరుకు | | 20,000 |
| ఋణదాతలు | 4,000 | ఋణగ్రస్తులు | 10,000 | |
| | | శీ. సం. బా. ఏర్పాటు | 1,000 | |
| | | | | 9,000 |
| | | బాంకులో నిల్వ | | 53,000 |
| | 97,000 | | | 97,000 |

## ఉదాహరణ – 14

ఆనంద్, భార్గవలు లాభనష్టాలను 2 : 1 నిష్పత్తిలో పంచుకొంటున్న భాగస్థులు. డిశంబరు 31, 1985న వారి ఆస్తి అప్పుల పట్టీ యిలా ఉంది.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| ఆనంద్ మూలధనము | 1,50,000 | ప్లాంటు యంత్రాలు | 40,000 |
| భార్గవ మూలధనము | 1,00,000 | సరుకు | 2,20,000 |
| ఋుణదాతలు | 20,000 | ఋణగ్రస్తులు | 1,50,000 |
| బాంకు ఓవరుడ్రాఫ్టు | 1,50,000 | నగదు | 10,000 |
| | 4,20,000 | | 4,20,000 |

జనవరి 1, 1986 న వారు చతుర్వేదిని భాగస్వామ్యములోనికి తీసుకుని భవిష్యత్ లాభాలలో 1/4 వాటా యివ్వుటకు అంగీకరించారు. క్రొత్త భాగస్వామి తన వాటా గుడ్‌విల్‌గా రూ. 30,000 ; మూలధనంగా రూ. 1,00,000 తీసుకురావాలి. ప్లాంటు యంత్రాలను రూ. 4,000 తో తగ్గించుటకు, సరుకును రూ.2,49,400 లకు పెంచుటకు సంశయాత్మక బాకీలకై రూ. 5,000 ల ఏర్పాటును చేయుటకు అంగీకరించడమైనది. అంతే కాకుండా మూలధనాలు, చతుర్వేది అనుపాతంలో ఉండాలని, యిందుకుగానూ, అదనంగా నగదును తీసుకురావటం గాని తీసుకు వెళ్ళటంగాని చేయాలని నిశ్చయించారు.

అవసరమైన చిట్టాపద్దులను, మూలధన ఖాతాలను, క్రొత్తగా ఏర్పడిన సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయుము.

BRAOU

జవాబు

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| లాభనష్టాల సర్దుబాటు ఖాతా Dr. | | | 9,000 | |
| To ప్లాంటు యంత్రాల ఖాతా | | | | 4,000 |
| „ సంశయాత్మక బాకీలకై ఏర్పాటు ఖాతా | | | | 5,000 |
| (పునర్మూల్యాంకనముపై వచ్చిన నష్టానికి) | | | | |
| సరుకు ఖాతా Dr. | | | 29,400 | |
| To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | | 29,400 |
| (సరుకు విలువను పెంచుటకు) | | | | |
| లాభనష్టాల సర్దుబాటు ఖాతా Dr. | | | 20,400 | |
| To ఆనంద్ మూలధనం ఖాతా | | | | 13,600 |
| „ భార్గవ మూలధనం ఖాతా | | | | 6,800 |
| (పునర్మూల్యాంకనము వలన వచ్చిన లాభాన్ని పంచుటకు) | | | | |
| బ్యాంకు ఖాతా Dr. | | | 30,000 | |
| To గుడ్‌విల్ ఖాతా | | | | 30,000 |
| (కొత్త భాగస్వామి గుడ్‌విల్ కొరకు నగదు తీసుకువచ్చినందుకు) | | | | |
| గుడ్‌విల్ ఖాతా Dr. | | | 30,000 | |
| To ఆనంద్ మూలధనము ఖాతా | | | | 20,000 |
| „ భార్గవ మూలధనము ఖాతా | | | | 10,000 |
| (గుడీల పంచుటకు) | | | | |
| బ్యాంకు ఖాతా Dr. | | | 1,00,000 | |
| To చతుర్వేది మూలధనము ఖాతా | | | | 1,00,000 |
| (కొత్త భాగస్వామి నగదు తీసుకువచ్చినందులకు) | | | | |
| బ్యాంకు ఖాతా Dr. | | | 16,400 | |
| To ఆనంద్ మూలధనము ఖాతా | | | | 16,400 |
| (అదనంగా తీసుకువచ్చిన మూలధనమునకు) | | | | |
| భార్గవ మూలధనము ఖాతా Dr. | | | 16,800 | |
| To బ్యాంకు ఖాతా | | | | 16,800 |
| (అదనంగా ఉన్న మూలధనాన్ని వాపసు తీసుకున్నందున) | | | | |

BRAOU

ఆవర్జా :

Dr. ఆనంద్ మూలధనము ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To నిల్వ (తేల్చినది) | 2,00,000 | By నిల్వ (b/f) | 1,50,000 |
| | | ,, లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 13,600 |
| | | ,, గుడ్‌విల్ ఖాతా | 20,000 |
| | | ,, బాంకు | 16,400 |
| | 2,00,000 | | 2,00,000 |
| | | ,, తెచ్చిన నిల్వ | 2,00,000 |

Dr. భార్గవ్ మూలధనము ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To బాంకు ఖాతా | 16,800 | By నిల్వ (b/f) | 1,00,000 |
| ,, తేల్చిన నిల్వ | 1,00,000 | ,, లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 6,800 |
| | | ,, గుడ్‌విల్ ఖాతా | 10,000 |
| | 1,16,800 | | 1,16,800 |
| | | ,, తెచ్చిన నిల్వ | 1,00,000 |

Dr. చతుర్వేది మూలధనము ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 1,00,000 | By బాంకు | 1,00,000 |
| | 1,00,000 | | 1,00,000 |
| | | ,, తెచ్చిన నిల్వ | 1,00,000 |

BRAOU

జనవరి 1, 1986 నాటి (కొత్త సంస్థ యొక్క) ఆస్థి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్థులు | | రూ. |
|---|---|---|---|---|
| ఆనంద్ మూలధనము | 2,00,000 | ప్లాంటు యంత్రాలు | | 36,000 |
| భార్గవ మూలధనము | 1,00,000 | సరుకు | | 2,49,400 |
| చతుర్వేది మూలధనము | 1,00,000 | ఋణగ్రస్థులు | 1,50,000 | |
| ఋణదాతలు | 20,000 | తీ. సం. బాకీల | | |
| | | ఏర్పాటు | 5,000 | |
| బాంకు ఓవరు డ్రాఫ్టు | 20,400 | | | 1,45,000 |
| | | నగదు | | 10,000 |
| | 4,40,400 | | | 4,40,000 |

గమనిక : మూలధన సర్దుబాటుకు సంబంధించిన వర్కింగ్ 1/4 వ వంతు వాటాకు చతుర్వేది మూలధనం. రూ.1,00,000. మిగతా మూలధనం : రూ. 3,00,000 లు (1 - 1/4 = 3/4) ఈ మొత్తాన్ని ఆనంద్ మరియు భార్గవ కల్పి 2 : 1 నిష్పత్తిలో తీసుకురావలె.

ఆనంద్ వాటా మూలధనం : రూ. 2,00,000

భార్గవ వాటా మూలధనం : రూ. 1,00,000

BRAOU

## 14.11 సారాంశం

కొనసాగుతున్న భాగస్వామ్య సంస్థలోనికి ఒక కొత్త భాగస్థుడు చేరినపుడు, అతనికి సంస్థ భవిష్యత్తు లాభాల్లో వాటాను కోరే హక్కు వుంటుంది. అలాంటపుడు సంస్థ ఆస్తి అప్పులకు, సంచిత లాభనష్టాలకు మరియు గుడ్‌విల్‌కు సంబంధించి కొన్ని సర్దుబాట్లు చేయవల్సి వుంటుంది. గుడ్‌విల్‌ను సాధారణంగా సగటు లాభాల పద్ధతి లేదా అత్యధిక లాభాల పద్ధతి లేదా మూల ధనీ కరణ పద్ధతి ద్వారా విలువ కట్టడం జరుగుతుంది.

కొత్త భాగస్థుడు సంస్థలోనికి చేరినపుడు అతను కొంత మూలధనాన్ని, మరియు పాత భాగస్థులను సంతృప్తి చేయడానికి గుడ్‌విల్ రూపంలో కొంత మొత్తాన్ని చెల్లించడం జరుగుతుంది. సంస్థ పుస్తకాల్లో గుడ్‌విల్ అక్కౌంటింగ్ విధానాన్ని అనేక విధాలుగా చేస్తారు. ఎప్పుడైతే భాగస్వామ్య ఒప్పందంలో మార్పు వస్తుందో అప్పుడు భాగస్థుల నూతన లాభనష్టాల నిష్పత్తిని లెక్కగట్టవలె.

సంస్థలోనికి కొత్త భాగస్థుడు చేరినపుడు పాత భాగస్థులు వారి మూల ధనాలను ఒక్కొసారి కొత్త లాభనష్టాల నిష్పత్తిలో సర్దుబాటు చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో కొత్త భాగస్థునికి కొంత మొత్తం లాభాన్ని పూచీ యివ్వవచ్చు. చాలాసార్లు కొత్త భాగస్థుడు అక్కౌంటింగ్ సంవత్సరం మధ్యలో సంస్థలోనికి చేరుతుండవచ్చు. అలాంటపుడు భాగస్థుడు చేరడానికి ముందు లాభాన్ని వేరుగా లెక్కించి పాత భాగస్థులకు, చేరిన తర్వాత లాభాన్ని వేరుగా లెక్కగట్టి అందరి భాగస్థులకు పంచవలె.

## 14.12 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. చిట్టాపద్దులు

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| i | పునర్మూల్యంకన ఖాతా Dr. | 900 | |
| | To యంత్రం ఖాతా | | 400 |
| | To రాని బాకీల కొరకు ఏర్పాటు ఖాతా | | 500 |
| | (యంత్రం మరియు ఋణగ్రస్తుల విలువలో తగ్గుదలకు) | | |
| ii | భూమి, భవనాల ఖాతా Dr. | 4,000 | |
| | To పునర్మూల్యాంకన ఖాతా | | 4,000 |
| | (భూమి, భవనాల విలువలో పెరుగుదలకు) | | |
| iii | పునర్మూల్యంకనా ఖాతా Dr. | 3,100 | |
| | To A మూలధనం ఖాతా | | 1,860 |
| | To B మూలధనం ఖాతా | | 1,240 |
| | (పునర్మూల్యంకనా లాభాన్ని పంపిణీ చేసినందుకు) | | |
| iv | బ్యాంకు ఖాతా Dr. | 5,000 | |
| | To C మూలధనం ఖాతా | | 5,000 |
| | (తన వాటా మూలధనం నగదు రూపంలో తెచ్చినందు) | | |

BRAOU

Dr. పునర్మూల్యాంకన ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To యంత్రం ఖాతా | 400 | By భూమి, భవనాల ఖాతా | 4,000 |
| „ రాని సంశయాత్మక బాకీల కొరకు ఏర్పాటు ఖాతా | 500 | | |
| „ A మూల ధనం ఖాతా | 1,860 | | |
| „ B మూల ధనం ఖాతా | 1,240 | | |
| | 4,000 | | 4,000 |

2. (a) పాత మరియు కొత్త నిష్పత్తుల మధ్యగల తేడా

(b) A : B : C : 6 : 5 : 3

వాటా : 1/8

మిగిలిన వాటా : 1 – 1/8 = 7/8 =

ఇప్పుడు,

A వాటా = 7/8 × 6/14 = 6/16

B వాటా = 7/8 × 5/14 = 5/16

C వాటా = 7/8 × 3/14 = 3/16

D వాటా = 1/8 = 2/16

కాబట్టి కొత్త లాభనష్టాల నిష్పత్తి = 6 : 5 : 3 : 2.

(c) వదులుకొన్న నిష్పత్తి : పాత నిష్పత్తి – కొత్త నిష్పత్తి

A, B ల పాత నిష్పత్తి = 3 : 2

A, B మరియు C ల కొత్త నిష్పత్తి : 8 : 7 : 5

A యొక్క వదులుకొన్న వాటా : 3/5 – 8/20 = 4/20

B యొక్క వదులుకొన్నవాటా : 2/5 – 7/20 = 1/20

వదులుకొన్న నిష్పత్తి : 4 : 1

BRAOU

3.

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| (i) | లాభనష్టాల వినియోగిత ఖాతా Dr. | 10,000 | |
| | To ఆనంద్ మూలధనం ఖాతా | | 5,000 |
| | „ ముఖేష్ మూలధనం ఖాతా | | 5,000 |
| | (కనీస లాభాన్ని పాత భాగస్థులకు పంపిణీ చేసినందుకు) | | |
| (ii) | లాభనష్టాల వినియోగిత ఖాతా Dr. | 30,000 | |
| | To ఆనంద్ మూలధనం ఖాతా | | 12,000 |
| | „ ముఖేష్ మూలధనం ఖాతా | | 12,000 |
| | „ ముకుంద్ మూలధనం ఖాతా | | 6,000 |
| | (మిగిలిన లాభాన్ని అందరి భాగస్థులకు కొత్త నిష్పత్తిలో (2 : 2 : 1) పంచినందుకు) | | |

## 14.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. గుడ్‌విల్‌ను విలువ కట్టే వివిధ పద్ధతులను గూర్చి వ్రాయుము.
2. గుడ్‌విల్ అకౌంటింగ్ విధానంలో ఉన్న పద్ధతులేవి .

II కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. కొత్త భాగస్థుడు చేరడానికి ముందు సంస్థ ఆస్తి అప్పులను ఎందుకు తిరిగి విలువ కట్టాలి ?
2. 'ప్రీమియం పద్ధతి' లో గుడ్‌విల్‌ను ఏ విధంగా లెక్క కడతావు ?
3. కొత్త భాగస్థుడు చేరినపుడు కొత్త లాభ నష్టాల నిష్పత్తిని ఏవిధంగా లెక్క కడతావు ?
4. కొత్త భాగస్థుడు చేరినపుడు మూలధన ఖాతాలను ఎలా సర్దుబాటు చేస్తావు .

### అభ్యాసాలు

1. లాభనష్టాలను వరుసగా 3/5, 2/5 నిష్పత్తిలో పంచుకొంటూ అశ్విని, భరణిలు భాగస్వామ్యములో ఉన్నారు. వారి మూలధన నిల్వలు వరుసగా రూ.1,00,000 రూ.75,000 లు. భవిష్యత్ లాభాలలో 1/3 వాటాకు వారు కార్తీక్‌ను చేర్చుకొనుటకు నిశ్చయించారు. కార్తీక్ రూ.1,00,000 తీసుకువచ్చాడు. అతడు గుడ్‌విల్‌కై యింక ఏమీ తీసుకురాలేని స్థితిలో ఉండుటవలన సంస్థ పుస్తకాలలో గుడ్‌విల్ ఖాతాను రూ.75,000 లకు తెరచుటకు అంగీకరించబడినది.

   చిట్టాపద్దులను యిచ్చి, భాగస్థుల మూలధన ఖాతాలను చూపుము.

   భవిష్యత్తులో లాభాలను ఎట్లు పంచుకొందురో నిష్పత్తిని కనుగొనుము.

   జవాబు : మూలధనాలు : అశ్విని రూ. 1,45,000, భరణి రూ. 1,50,000

   కార్తీక్ రు. 1,00,000 నిష్పత్తి : (6 : 4 : 5)

2. రాధ, రమణిలు ఒక సంస్థలో భాగస్థులు. డిసెంబరు 31, 1985 న వారి ఆస్తి అప్పుల పట్టీ యిలా ఉంది :

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| రాధ మూలధనము | 30,000 | బాంకులో నగదు | 10,000 |
| రాణి మూలధనము | 20,000 | వివిధ ఋణగ్రస్థులు | 32,000 |
| రిజర్వు నిధి | 8,000 | సరుకు | 25,000 |
| ఋణదాతలు | 35,000 | ఫర్నిచర్ | 11,000 |
| చెల్లించవలసిన ఖర్చులు | 5,000 | ప్లాంటు, యంత్రాలు | 20,000 |
| | 98,000 | | 98,000 |



BRAOU
Dr. BRAOU LIBRARY Acc. No: CM-0499
Class No: 658

ఈ దిగువ సర్దుబాటులపై రజనిని భాగస్వామ్యములోనికి తీసుకొనుటకు వారు నిశ్చయించారు :

ఎ. సంశయాత్మక బాకీలకై రూ. 6,000 ఏర్పాటు చేయాలి.

బి. పుస్తకాలలో అగుపించని పెట్టుబడులు రూ. 8,000 ఉన్నాయి.

సి. ఫర్నిచరును రూ 8,000 లకు తగ్గిస్తూ తరుగుదల కట్టాలి.

డి. రజని మూలధనముగా రూ 20,000 గుడ్ విల్‌గా రూ 20,000 లు (పాత భాగస్థులు దీనిని వాడుకున్నారు) తీసుకురావాలి.

చిట్టా పద్దులను, అవసరమైన ఆవర్జా ఖాతాలను యిచ్చి, భాగస్థుని ప్రవేశము తరువాత ఆస్థి అప్పుల పట్టీని తయారు చేయుము.

జవాబు : నష్టము రూ 1,000 ; ఆస్థి అప్పుల పట్టీ రూ 1,17,000)

3. ఆత్మారాం, రాజారాంలు లాభనష్టాలను 3 : 2 నిష్పత్తిలో పంచుకొంటూ భాగస్థులుగా ఉన్నారు. వారు ధరణీరాంను చేర్చుకొనుటకు నిశ్చయించారు. అతడు మూలధనముగా రూ.80,000 గుడ్ విల్‌గా రూ.20,000 తీసుకురావాలి. వారి నూతన లాభనష్టాల నిష్పత్తి 2 : 2 : 1. భాగస్థుని ప్రవేశము ముందు వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది :

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| మూలధనము : ఆత్మారాం | 80,000 | గుడ్ విల్ | 25,000 |
| రాజారాం | 80,000 | ప్లాంటు యంత్రాలు | 1,55,000 |
| సాధారణ రిజర్వు | 40,000 | ఋణగ్రస్థులు | 20,000 |
| వివిధ ఋణదాతలు | 20,000 | బాంకులో నగదు | 20,000 |
| | 2,20,000 | | 2,20,000 |

గుడ్ విల్ ఖాతా పుస్తకాలలో రూ. 60,000 లకు చూపుటకు వారు అంగీకరించారు.

చిట్టాపద్దులను, అవసరమైన ఆవర్జా ఖాతాలను యిచ్చి, ధరణీరాం ప్రవేశము తరువాత ఆస్థి అప్పుల పట్టీ తయారు చేయుము.

జవాబు : ఆస్థి అప్పుల పట్టీ మొత్తము రూ. 3,55,000

4. అమర్, అక్బర్‌లు 2 : 1 నిష్పత్తిలో లాభాలను పంచుకొంటూ భాగస్వామ్యములో ఉన్నారు. జనవరి, 1, 1985 న వారు ఆంథోనీను భవిష్యత్ లాభాలలో 1/6 వాటాకు చేర్చుకొనుటకు నిశ్చయించారు. ఆంథోనీ మూలధనముగా రూ.1,00,000, గుడ్ విల్‌గా రూ. 8,000 తీసుకురావాలి. ఆంథోని ప్రవేశము తరువాత, అమర్, అక్బర్‌లు లాభాలను సమానముగా పంచుకొనుటకు నిశ్చయించారు. డిశంబరు 31, 1984 న వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| మూలధనము : అమర్ | 1,25,000 | నగదు | 10,000 |
| అక్బర్ | 75,000 | సరుకు | 1,00,000 |
| ఋణదాతలు | 80,000 | ఋణగ్రస్థులు | 64,000 |
| చెల్లింపు హుండీలు | 20,000 | యంత్రాలు | 50,000 |
| | | ఫర్నీచరు | 76,000 |
| | 3,00,000 | | 3,00,000 |

ప్రవేశము కొరకు ఈ దిగువ సర్దుబాటులకు అంగీకారము కుదిరింది.

ఎ. సరుకు, యంత్రాలు, ఫర్నీచరులను వరుసగా రూ. 1,10,000, రూ. 40,000, రూ. 70,000 లుగా తీసుకోవాలి.

బి. సంశయాత్మక బాకీలకై రూ. 3,000 ఏర్పాటు చేయాలి.

ఈ సర్దుబాటులపై వచ్చే నష్టాన్నంతటినీ అమర్ భరించుటకు అంగీకరించాడు.

డిశంబరు 31, 1985 తో అంతమైన సంవత్సరమునకు సంస్థ రు. 2,40,000 లాభాలను గడించింది. వారి సొంత వాడకాలు వరుసగా రూ. 80,000, 80,000, 20,000 లు.

జనవరి 1, 1985 నాటి సర్దుబాటులకు చిట్టా పద్దులు వ్రాసి, భాగస్థుల మూలదన ఖాతాలు యిమ్ము, మొత్తం లాభమంతా నగదు రూపంలో ఉందని బావించి 31 డిశంబరు 85 నాటి సంస్థ ఆస్థి అప్పుల పట్టీని తయారుచేయుము.

జవాబు : మూలధనం : అమర్ రూ. 1,48,000, అక్బర్ రూ. 91,000, ఆంథోని రూ. 1,20,000, ఆస్థి అప్పుల పట్టీ మొత్తము రూ. 4,59,000).

5. డిశంబరు 31, 1985 న "అరుణ మరియు కుమార్తెల" ఆస్థి అప్పుల పట్టీలో యిలా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| మూలధనము : అరుణ | 21,700 | గుడ్ విల్ | 11,900 |
| కరుణ | 16,600 | భవనాలు | 19,500 |
| వరుణ | 9,000 | ఫర్నీచర్ | 2,400 |
| ఋణదాతలు | 9,300 | సరుకు | 11,000 |
| | | ఋణగ్రస్థులు | 11,800 |
| | 56,600 | | 56,600 |

BRAOU

ఈ దిగువ షరతులపై తరుణను భాగస్వామ్యములోనికి చేర్చుకొనుటకు వారు అంగీకరించారు.

1. తరుణ మూలధనముగా రూ. 15,000, గుడ్ విల్ రూ. 5,000 తీసుకురావాలి.

2. గుడ్ విల్ ఖాతా పుస్తకాలలో ఉండకూడదు.

3. సరుకు, ఋణగ్రస్థులను వరుసగా రూ. 1140, రూ. 540 ల తక్కువగా తీసుకోవాలి. భవనాలను రూ. 7,500 లతో పెంచాలి.

4. సంస్థ మొత్తం మూలధనం రూ. 40,000 ఉండాలి. ఎక్కువ ఉన్న మొత్తాలను కరెంటు ఖాతాలకు మళ్ళిస్తూ తక్కువ ఉన్న మొత్తాలకు నగదు తీసుకు వచ్చారని ఊహించుకుంటూ, మూలధనాల ఖాతాల నిల్వలను సవరించాలి.

అవసరమైన ఆవర్జా ఖాతాలు వ్రాసి, ఆస్థి అప్పుల పట్టీ తయారుచేయుము.

జవాబు : ఆస్థి అప్పుల పట్టీ మొత్తము రూ. 66,880

6. 3 : 1 నిష్పత్తిలో లాభనష్టాలను పంచుకుంటూ శివ, విష్ణులు ఒక భాగస్వామ్య వ్యాపారాన్ని నడుపుతున్నారు. 31-12-1989 న వారి ఆస్తి అప్పుల పట్టీ కింది విధంగా వున్నది.

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 33,200 | బాంకులో నగదు | 18,000 |
| మూలధన ఖాతాలు | | వసూలు బిల్లులు | 2,400 |
| శివ : 24,000 | | ఋణగ్రస్థులు | 12,800 |
| విష్ణు : 12,800 | 36,800 | సరుకు | 16,000 |
| | | ఫర్నీచర్ | 800 |
| | | భవనాలు | 20,000 |
| | 70,000 | | 70,000 |

1-1-1990 న వారు బ్రహ్మను యీ దిగువ షరతులకు లోబడి భాగస్థునిగా చేర్చుకొన్నారు.

i) బ్రహ్మ లాభాల్లో 1/5 వ వంతు కొరకు రూ. 5,000 లను మూలధనంగా తేవాలి.

ii) సరుకు మరియు ఫర్నీచర్‌ను 10% తగ్గించాలి.

iii) రాని బాకీల నిధి కొరకు ఋణగ్రస్థులపై 5% మరియు వసూలు బిల్లులపై 5% తగ్గింపును అనుమతించవలె.

iv) భవనాల విలువను 20% పెంచవలె.

v) రూ. 800లను సంస్థ చెల్లించవల్సిన బాధ్యతగా లెక్కలోనికి తీసుకోవలె.

vi) ఋణదాతలలో కల్సివున్న రూ. 400 ల అంశాన్ని చెల్లించనవసరంలేదు.



BRAOU

పునర్మూల్యాంకన ఖాతాను, భాగస్థుల మూలధన ఖాతాలను మరియు కొత్త ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

జవాబు :పునర్మూల్యాంకన ఖాతాలాభం. రూ. 1,280 ; ఆస్తి అప్పుల పట్టీ మొత్తం : రూ. 79,560.

7. A, B లు లాభాలను 3 : 2 నిష్పత్తిలో పంచుకుంటూ ఒక భాగస్వామ్య సంస్థలో భాగస్థులుగా వున్నారు. 31-12-1986 న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా వున్నది.

| అప్పులు | | రూ. | ఆస్థులు | | రూ. |
|---|---|---|---|---|---|
| మూలధనాలు : | | | భవనాలు | | 20,000 |
| A : | 30,000 | | యంత్రాలు | | 16,000 |
| B : | 20,000 | 50,000 | ఫర్నీచర్ | | 6,000 |
| సాధారణ రిజర్వు | | 10,000 | ఋణగ్రస్తుడు | 21,200 | |
| ఋణదాతలు | | 12,000 | తీ. రిజర్వు | 1,200 | 20,000 |
| చెల్లింపు బిల్లులు | | 6,000 | సరుకు | | 10,000 |
| లాభనష్టాల ఖాతా | | 2,000 | బాంకులో నగదు | | 8,000 |
| | | 80,000 | | | 80,000 |

1-1-1987 న 'C' ని భాగస్థునిగా చేర్చుకుంటూ అతనికి భవిష్యత్తు లాభాల్లో 1/3 వ వంతు యివ్వడానికి నిర్ణయించారు. ఇంకా అతని ప్రవేశంతో యీ దిగువ సర్దుబాట్లు చేయవలెను.

i) భవనాలను రూ. 40,000 ల గా విలువ కట్టాలి.

ii) యంత్రాల విలువను 10% తగ్గించాలి.

iii) రాని బాకీల నిధి రూ. 1,600 లుగా అంచనా వేశారు.

iv) సంస్థ యొక్క గుడ్ విల్ రూ. 30,000 లుగా విలువ కట్టారు.

v) తన వాటా గుడ్ విల్‌ను నగదు రూపంలో తేవలె.

vi) మూలధనం ఆధారంతో కొత్త నిష్పత్తి కనుగుణంగా పాత భాగస్థుల మూలధనాలను సర్దుబాటు చేయవలెను.

vii) 'C' ప్రవేశంతో A, B లు సమాన భాగస్థులవుతారు.

viii) 'C' తన మూలధనం క్రింద నగదు రూపంలో రూ. 6,000, భవనాలు రూ. 8,000 ల విలువ కలవి తీసుక వస్తాడు.

గమనిక : గుడ్ విల్‌ను వదలుకొన్న నిష్పత్తిలో (4 : 1) పంచవలె. అవసరమైన చిట్టాపద్దులు వ్రాసి, మూలధన ఖాతాలను, ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయుము.

జవాబు : లాభం రూ. 20,000 ; ఆస్తి అప్పుల పట్టీ రూ. 1,08,000



BRAOU

## 14.15 సిఫార్సు చేసిన పుస్తకాలు


Gupta, R. L. and Radha Swamy, M., : Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi.

Jain, S. P. and Narang, K. L. : Advanced Accountancy, Kalyani Publishers, New Delhi & Ludhiana.

Maheshwari, S. N. : Advanced Accountancy, Vikas Publishing House, New Delhi.


## 14.16 పదకోశం

సంచిత లాభనష్టాలు : పంపిణీ చేయని లాభనష్టాలు సంచితం చేయబడినవి.

ఆస్తి అప్పులను సర్దుబాటు చేయుట : ఆస్తులను, అప్పులను వాటి నిజమైన విలువలతో సర్దుబాటు చేయుట.

గుడ్ విల్ : భవిష్యత్తులో అంచనా వేసిన అత్యధిక లాభాల ప్రస్తు విలువ.

లబ్ధి నిష్పత్తి : కొత్త పాత నిష్పత్తి మధ్య గల తేడా.

కొత్త భాగస్థుడు : కొనసాగుతున్న భాగస్వామ్యంలోనికి చేర్చుకున్న వ్యక్తి.

పాత భాగస్థులు : కొత్త భాగస్థుడు చేరకముందు కొనసాగుతున్న భాగస్థులు.

పునర్మూల్యాంకనా ఖాతా : కొత్త భాగస్థుడు చేరినపుడు సంస్థ ఆస్తి అప్పుల విలువలలో హెచ్చు తగ్గులను లెక్కలోకి తీసుకుంటూ తయారుచేసే ఖాతా.

వదులుకొన్న నిష్పత్తి : ఏ మేరకు పాత భాగస్థులు తమ వాటాలను వదులుకోవడానికి అంగీకరిస్తారో ఆ నిష్పత్తి.

BRAOU

# భాగం – 15 : భాగస్థుని విరమణ లేదా మరణం

విషయక్రమం


15.0 ఉద్దేశాలు

15.1 పరిచయం

15.2 ఆస్తి అప్పుల పునర్మూల్యాంకనం

15.3 సంచిత లాభనష్టాల సర్దుబాటు

15.4 గుడ్‌విల్ సర్దుబాటు

15.5 మిగిలిన భాగస్థుల లబ్ధి నిష్పత్తిని లెక్కించుట

15.6 విరమణ చెందే లేదా మరణించిన భాగస్థునికి చెల్లించాల్సిన మొత్తాన్ని కనుగొనడం

15.7 వ్యాపారాన్ని కొనసాగించే భాగస్థుల మూలధనాల సర్దుబాటు

15.8 విరమణ చెందే లేదా మరణించిన భాగస్థునికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించే విధానం

15.9 సారాంశం

15.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

15.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

15.12 సిఫారసు చేసిన పుస్తకాలు

15.13 పదకోశం


## 15.0 ఉద్దేశాలు

భాగస్వామ్య సంస్థలోని భాగస్థుడు విరమణచెందిన లేక మరణించిన సదర్భంలో ఖాతాలను పరిష్కరించే విధానాన్ని ఈ భాగంలో తెలియజేయడమైనది.

BRAOU

ఈ భాగాన్ని అధ్యయనం చేశాక, మీరు :

- భాగస్వామ్య ఒప్పందం ప్రకారం ఆస్తి అప్పులను సర్దుబాటు చేయ గలగాలి.
- భాగస్థుడి విరమణ లేదా మరణం తర్వాత ప్రయోజనం పొందే మిగిలిన భాగస్థుల మధ్య నిష్పత్తిని కనుక్కోగలగాలి
- విరమణ చెందిన లేదా మరణించిన భాగస్థునికి చెల్లించాల్సిన మొత్తాన్ని కనుక్కో గలగాలి
- వ్యాపారాన్ని కొనసాగించే భాగస్థుల మూల ధనాలను సర్దుబాటు చేయగలగాలి.

## 15.1 పరిచయం

ఒక్కొక్కప్పుడు సంస్థలోని భాగస్థుడు వ్యక్తిగత కారణములకైనా, వ్యాపార కారణాలచేతనైనా, విరమణచేయ నిశ్చయించవచ్చు. భాగస్వామ్య చట్ట ప్రకారము ఈ దిగువ మూడు పద్ధతుల ప్రకారము అతడు విరమణ చేయవచ్చును.

ఎ. మిగిలిన అందరు భాగస్థులు అందుకు అంగీకరిస్తే, సంస్థనుండి అతడు విరమణ చేయవచ్చును.

బి. భాగస్థుల మధ్య అందుకు స్పష్టమైన ఒడంబడిక ఉంటే, భాగస్థుడు ఆ విధంగా విరమణ చేయవచ్చును.

సి. స్వేచ్ఛాభాగస్వామ్యమైతే, సంస్థ నుండి విరమణ చేయాలనే తన కోరికను యితరులకు వ్రాత పూర్వకంగా తెలియచేసి, విరమణ చేయవచ్చును.

భాగస్థుని విరమణ తన స్వేచ్ఛ ప్రకారమైతే, సంస్థ నుండి అతని నిష్క్రమణ, అతను భాగస్వామ్యములో ఉండగా మరణిస్తే, తప్పనిసరి అవుతుంది.

పై రెండు సందర్భాలలోనూ అంటే భాగస్థుడు విరమణ చేసినపుడు, మరణించినపుడు, అట్టి విరమణ చేసిన లేదా మరణించిన భాగస్థునికి ఎంత మొత్తము యివ్వాలో అది ఏ విధంగా చెల్లించాలో తెలుసుకోవలసి ఉంటుంది. మనము 14వ భాగంలో కొత్త భాగస్థుని చేర్చుకొనేముందు కొన్ని సర్దుబాటులు చేయాలని తెలుసుకొన్నాము. అదే విధంగా విరమణ చేసిన / మరణించిన భాగస్థునికి యివ్వవలసిన మొత్తాన్ని తెలుసుకొనేటందుకు కూడా సంచిత లాభాలకు, గుడ్‌విల్‌కు, ఆస్థులు, బాధ్యతలకు సంబంధించి సర్దుబాట్లు చేయవలసి ఉంటుంది. యిప్పుడు మనము ఏ సర్దుబాట్లు అవసరమో తెలుసుకుందాము.

## 15.2 ఆస్థుల, అప్పుల పునర్మూల్యాంకనం

భాగస్థుని ప్రవేశము సమయంలో చేసినట్లుగానే, విరమణ/మరణము సమయంలో కూడా ఆస్థులను, అప్పులను పునర్మూల్యాంకనము చేస్తారు. అయితే పునర్మూల్యాంకనము వలన కలిగే నికరనష్టాన్ని లేదా లాభాన్ని అందరు భాగస్థులకు, అంటే విరమణ చేయుచున్న/మరణించిన భాగస్వామితో సహా, పంపిణీ చేస్తారు.

## 15.3 సంచిత లాభనష్టాల సర్దుబాటు

పంపిణీ చేయకుండా ఉన్న లాభాలు/నష్టాలు, విరమణ చేయుచున్న లేదా మరణించిన భాగస్వామితో సహా, అందరి భాగస్వాములవీను. అందువలన వారికి యివ్వవలసిన మొత్తాన్ని తెలుసుకొనేటందుకు, అట్టి సంచితమైన లాభనష్టాలను అందరు భాగస్వాములకూ పంచాలి. యిక్కడ అవలంబించవలసిన పద్ధతి మనము యిదివరలో భాగస్థుని ప్రవేశ సందర్భంలో తెలుసుకొన్నటువంటిదే. అయితే మిగిలిన భాగస్థులు, వారి మధ్య లాభనష్టాల నిష్పత్తిలో తేడా ఏమీ లేకుండా, వ్యాపారాన్ని కొనసాగించుటకు నిశ్చయించినట్లయితే, సంచితమైన లాభనష్టాలను అందరు భాగస్థులకు కాకుండా కేవలం విరమణ చేయుచున్న/మరణించిన భాగస్థుని పంచవచ్చును.

## 4. గుడ్‌విల్ సర్దుబాటు

గుడ్‌విల్‌ని 14వ భాగంలో వివరించిన విధంగానే అంటే సగటు లాభాలపద్ధతి, అత్యధిక లాభాల పద్ధతి, మూలధనీకరణ పద్ధతుల ప్రకారమే విలువ కడతారు.

విరమణ చేయుచున్న/మరణించిన భాగస్వామికి కూడా సంస్థ గుడ్‌విల్‌లో భాగము ఉంటుంది. దానిని అతనికి ఈ విధంగా క్రెడిటు చేస్తారు :

ఎ. పుస్తకాలలో గుడ్‌విల్ ఖాతా లేకపోతే, దానిని పూర్తి విలువకు తెరువవలసి ఉంటే ఈ దిగువ చిట్టా పద్దును వ్రాస్తారు.

| | |
|---|---|
| గుడ్‌విల్ ఖాతా | Dr. (దాని పూర్తి విలువకు) |
| To అందరు భాగస్థుల మూలధన ఖాతాలు | (వారి లాభనష్టాల నిష్పత్తిలో) |

బి. పుస్తకాలలో గుడ్‌విల్ యిదివరకే ఉండియుండి దాని విలువ పూర్తి విలువకు తక్కువగా ఉంటే :

పుస్తకాలలో గుడ్‌విల్ మొత్తము దాని పూర్తి విలువ కంటే తక్కువ ఉన్నప్పుడు ఆ తేడా మొత్తాన్ని లెక్కించి పైన (ఎ) లో చూపించిన చిట్టా పద్దును ఆ తేడా మొత్తానికి వ్రాస్తారు.

సి. పుస్తకాలలో గుడ్‌విల్ ఖాతా యిదివరలోనే ఉండి దాని విలువ పూర్తి విలువకంటె ఎక్కువ ఉన్నప్పుడు.

అట్టి పరిస్థితులలో తేడా మొత్తాన్ని లెక్కించి ఈ దిగువ చిట్టా పద్దును తేడా మొత్తానికి వ్రాస్తారు.

| | |
|---|---|
| అందరు భాగస్థుల మూలధన ఖాతాలు | Dr. (వారి లాభనష్టాల నిష్పత్తిలో) |
| To గుడ్‌విల్ ఖాతా | (తేడా మొత్తానికి) |

డి. గుడ్‌విల్ ఖాతాను తెరచి తిరిగి దానిని రద్దు చేసినట్లయితే :

పై (ఎ) (బి) మరియు (సి) పరిస్థితులలో గుడ్‌విల్ ఖాతాను దాని పూర్తి విలువను తీసుకురావడం జరిగింది. అయితే వ్యాపారాన్ని కొనసాగిస్తున్న భాగస్వాములు ఆ గుడ్‌విల్ ఖాతాను రద్దుచేసి, ఆస్థి అప్పుల పట్టీలో చూపించకుండా ఉండేటందుకు నిశ్చయించవచ్చు. ఆ ఖాతాను రద్దుచేయుటకు అదనంగా ఈ దిగువ చిట్టా పద్దు అవసరమౌతుంది.

కొనసాగిస్తున్న భాగస్థుల మూలధన ఖాతాలు Dr. (వారి సవరింపబడిన నిష్పత్తిలో)

To గుడ్‌విల్ ఖాతా

ఇ. గుడ్‌విల్ ఖాతాను విరమణచేసిన/మరణించిన భాగస్వామికి చెందవలసిన వాటాకు మాత్రమే తెరువవలసివస్తే:

ఒక్కొక్కప్పుడు పూర్తి విలువకు కాకుండా, కేవలం విరమణచేసిన / మరణించిన భాగస్వామికి చెందవలసిన వాటా మొత్తానికి మాత్రమే తెరువవచ్చును. ఈ దిగువ పద్దు అవసరమవుతుంది.

గుడ్‌విల్ ఖాతా Dr. (విరమణచేసిన/మరణించిన భాగస్వామి వాటా మేరకు)

To విరమణచేసిన / మరణించిన భాగస్థుని మూలధన ఖాతా.

ఆ తదుపరి గుడ్‌విల్ ఖాతా, రద్దుచేయదలిస్తే ఈ దిగువ చిట్టాపద్దు అవసరమవుతుంది.

కొనసాగుతున్న భాగస్థుల మూలధన ఖాతాలు Dr. (భాగస్థుల లబ్ధి నిష్పత్తిలో)

To గుడ్‌విల్ ఖాతా.

ఈ విధానం పాత భాగస్థుల మధ్య లాభనష్టాల నిష్పత్తిలో మార్పులేనప్పుడు మాత్రమే వర్తిస్తుంది.

## 15.5 మిగిలిన భాగస్థుల లబ్ధి నిష్పత్తిని లెక్కించుట

సాధారణంగా ఎవరైనా ఒక భాగస్థుడు సంస్థ నుండి మరణించినా/విరమణచేసినా మిగిలిన భాగస్థులు ఆ వ్యాపారాన్ని కొనసాగించి లాభనష్టాలను వారి మధ్యనున్న లాభాల నిష్పత్తిలో పంచుకొంటారు. అంటే వారు విరమణచేసిన/ మరణించిన భాగస్థుని లాభనష్టాల భాగాన్ని వారి యిదివరకు నిష్పత్తిలో లబ్ధి పొందుతారు. అయితే ఒక్కొక్కప్పుడు కొనసాగిస్తున్న భాగస్థుల క్రొత్త నిష్పత్తిని యివ్వవచ్చు. అప్పుడు వారికి క్రొత్తగా వచ్చే భాగాన్నుండి యిదివరకు లభించే భాగం తీస్తే వారు పొందిన లబ్ధి తెలుస్తుంది. ఈ లబ్ధి నిష్పత్తిని లెక్కించే అవసరం ఉంది ఎందుకంటె మరణించిన / విరమణచేసినత భాగస్థునికి యివ్వవలసిన ప్రతిఫలాన్ని కొనసాగిస్తున్న భాగస్థులు ఈ లబ్ధి నిష్పత్తిలో చెల్లించాలి. యిది మనం భాగస్థుని ప్రవేశం గురించి 14వ భాగంలో తెలుసుకొన్న 'వదలుకొన్న నిష్పతికి' వ్యతిరేకం.

BRAOU

## 15.6 విరమణ చేందే లేదా మరణించిన భాగస్వామికి చెల్లించాల్సిన మొత్తాన్ని కనుగొనడం

విరమణచేసిన / మరణించిన భాగస్వామికి చెల్లించవలసిన మొత్తము ఈ దిగువ అంశములతోకూడి ఉంటుంది.

i. మూలధన ఖాతా నిల్వ

ii. విరమణచేసిన/మరణించిన తేదీవరకు మూలధనముపై వడ్డీ, జీతం, ఏమైనా ఉంటే.

iii. సంచిత లాభనష్టాలలో భాగం.

iv. పునర్మూల్యాంకనముపై వచ్చిన లాభనష్టాలలో వాటా.

v. గుడ్‌విల్‌లో వాటా.

vi. యిదివరలో ముగింపు లెక్కలు తయారుచేసినప్పటినుండి విరమణచేసిన/మరణించిన తేదీవరకు జరిగిన కాలంలో వచ్చిన లాభనష్టాలలో వాటా.

దీనిని గత సంవత్సరంలో వచ్చిన లాభాలనుబట్టి అనుపాతంగా తీసుకోవచ్చు. అయితే ఏదైనా పద్ధతిని పంచుకొనేముందు ఒడంబడికను ఒకసారి చూడటం మంచిది.

పైన లెక్కించిన స్థూల మొత్తమునుండి, భాగస్థుని సొంత వాడకాలను, దానిపై అతడు చెల్లించవలసిన వడ్డీ ఏమైనా చెల్లించవలసి ఉంటే ఆ వడ్డీ మొత్తాన్ని తీసివేయాలి. అట్లు తీసివేయగా వచ్చిన మొత్తము విరమణచేసిన/మరణించిన భాగస్థునికి చెల్లించవలసిన మొత్తమై ఉంటుంది.

అవగాహన ప్రశ్న - 1

a) లబ్ధి నిష్పత్తి అంటే ఏమిటి?

---

---

b) విరమణ చెందిన లేదా మరణించిన భాగస్థునికి చెల్లించాల్సిన మొత్తాన్ని ఎలా కనుక్కుంటావు?

---

---

---

---

## 15.7 వ్యాపారాన్ని కొనసాగించే భాగస్థుల మూలధనాల సర్దుబాటు

BRAOU

ఒక్కొక్కప్పుడు కొనసాగిస్తున్న భాగస్థులు తమ మూలధనాల నిల్వలను క్రొత్త లాభనష్టాల నిష్పత్తి ప్రకారము సర్దుబాటు చేసుకొనుటకు నిశ్చయించవచ్చు. మొత్తము అందరి భాగస్థుల మూలధనాలను కూడగా వచ్చిన మొత్తాన్ని సంస్థ మూలధనంగా తీసుకొని, ప్రతీ భాగస్థుడు ఎంత మూలధనాన్ని ఉంచాలో కొత్త లాభనష్టాల నిష్పత్తి ప్రకారము లెక్కించాలి. (a) ఆ విధంగా లెక్కించిన మొత్తము ప్రస్తుత నిల్వకంటె తక్కువ ఉన్నట్లయితే, ఆ తేడా మొత్తాన్ని అతనికి వాపసు చేస్తారు లేదా అతని కరెంటు ఖాతాకు మళ్ళిస్తారు. (b) లేదా ఆ విధంగా లెక్కించిన మొత్తము ప్రస్తుత నిల్వకంటె ఎక్కువగా ఉన్నట్లయితే, తేడా మొత్తాన్ని తీసుకురమ్మనమని ఆ భాగస్థుని కోరతారు. లేదా అతని కరెంటు ఖాతాకు డెబిటుచేసి మూలధన ఖాతాకు క్రెడిటు చేస్తారు.

## 15.8 విరమరణ చెందే లేదా/మరణించిన భాగస్థునికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించే విధానం

విరమణచేసిన / మరణించిన భాగస్థునికి ఈ దిగువ పద్ధతుల ప్రకారము చెల్లిస్తారు :

a) ఒకే మొత్తం చెల్లింపు

యివ్వవలసిన మొత్తాన్నంతా విరమణచేసిన భాగస్థునికి లేదా మరణించిన భాగస్థుని వారసులకు ఒకేసారి చెల్లించవచ్చు. దీనికి కావలసిన ధనాన్ని బాంకు నుండి అప్పుగా సేకరించవచ్చు లేదా ఉమ్మడి భీమాపాలసీ ఉండే భాగస్థులలో ఒకరు మరణించినపుడు పాలసీపై వచ్చే మొత్తం ఉపకరిస్తుంది. అయితే హఠాతుగా పెద్ద మొత్తాలను చెల్లించడం కష్టం అందువలన సాధారణంగా ఈ పద్ధతిని పాటించారు.

b) వాయిదాల పద్ధతి

యివ్వవలసిన మొత్తాన్నంతా 'అతని నుండి అప్పు' ఖాతాకు మళ్ళిస్తారు. భాగస్థుడు మరణించి ఉన్నట్లయితే "అతని వారసుల అప్పు ఖాతా"కు మళ్ళిస్తారు. ఆ మొత్తాన్ని వడ్డీతో కలిపి కొన్ని స్థిర వాయిదాలలో చెల్లిస్తారు.

ఏదైనా ఒక పద్ధతిని ఎంచుకొనేముందు దానికి సంబంధించిన నిబంధనలేమైనా ఉన్నాయేమో ఒకసారి భాగస్థుల ఒడంబడికను విచారించడం మంచిది.

ఈ దిగువ ఉదాహరణలుపై సర్దుబాటులను విశదపరుస్తాయి.

**ఉదాహరణ : 1**

అజిత్, బిస్వాస్ మరియు చటర్జీ లాభాలను సమానంగా పంచుకొంటూ ఒక సంస్థలో భాగస్థులుగా ఉన్నారు. డిసెంబరు 31, 1985 న వారి ఆస్తి అప్పుల పట్టీ యిలా ఉంది.

| | రూ. | | | రూ. |
|---|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 16,900 | బాంకులో నగదు | | 3,000 |
| పెట్టుబడుల నిధి : | 1,200 | ఋణగ్రస్థులు | 12,000 | |
| అజిత్ మూలధనము | 30,000 | తీ.సం.బాకీలకూ ఏర్పాటు | 800 | 11,200 |
| బిస్వాస్ మూలధనము | 20,000 | సరుకు | | 10,000 |
| చటర్జీ మూలధనము | 20,000 | పెట్టుబడులు (కొన్నధరకు) | | 5,000 |
| | | ఆస్తులు | | 20,000 |
| | | గుడ్ విల్ | | 38,900 |
| | 88,100 | | | 88,100 |

జనవరి 31, 1986 చటర్జీ విరమణచేయ నిశ్చయించాడు. భాగస్వామ్య ఒడంబడిక ప్రకారము (i) గుడ్ విల్ విలువ గత 3 సంవత్సరాల సగటు లాభాల యొక్క 2 సంవత్సరాల కొనుగోలుగా తీసుకోవాలి. (ii) విరమణ తేదీ వరకు లాభాలను గత మూడు సంవత్సరాల లాభాల సగటు ప్రాతిపదికపై లెక్కించాలి.

ఆస్థిని రూ. 30,000 లు గానూ, పెట్టుబడులను రూ. 4,700 గానూ, అందరు ఋణగ్రస్థులు చెల్లించువారే గనుక, సంశయాత్మక బాకీలకై ఏర్పాటుకు అవసరం లేదని అంగీకరించారు.

గత మూడు సంవత్సరాల లాభాలు యిలా ఉన్నాయి.

1985 – రూ.12,000; 1984 – రూ.10,500; 1983 – రూ.9,000.

చిట్టా పద్దులు వ్రాసి, విరమణ చేసిన భాగస్థుని ఖాతాను, చటర్జీ విరమణ తరువాత ఆస్తి అప్పుల పట్టీని చూపుము.

**జవాబు**

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| అజిత్ మూలధనము ఖాతా | Dr. | | 5,967 | |
| బిస్వాస్ మూలధనము ఖాతా | Dr. | | 5,967 | |
| చటర్జీ మూలధనము ఖాతా | Dr. | | 5,966 | |
| To గుడ్ విల్ ఖాతా | | | | 17,900 |
| (గుడ్ విల్ ఖాతా నిల్వను దాని విలువకు తగ్గించుట) | | | | |

B R A O U

| | | | | |
|---|---|---|---|---|
| లాభనష్టాల ఖాతా | Dr. | | 292 | |
| To ఛటర్జీ మూలధనము ఖాతా | | | | 292 |
| (ఒక నెలకు ఛటర్జీ యొక్క లాభానికి గాను) | | | | |
| ఆస్తి ఖాతా | Dr. | | 10,000 | |
| సంశయాత్మక బాకీలకై ఏర్పాటు ఖాతా | Dr. | | 800 | |
| పెట్టుబడుల నిధి ఖాతా | Dr. | | 900 | |
| To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | | 11,700 |
| (ఆ అంశాలను పునర్మూల్యాంకనము చేసినందులకు) | | | | |
| లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr. | | 11,700 | |
| To అజిత్ మూలధనము ఖాతా | | | | 3,900 |
| " బిస్వాస్ మూలధనము ఖాతా | | | | 3,900 |
| " ఛటర్జీ మూలధనము ఖాతా | | | | 3,900 |
| (పునర్మూల్యాంకన లాభాన్ని మళ్ళించుటకు) | | | | |
| ఛటర్జీ మూలధనము ఖాతా | Dr. | | 18,226 | |
| To ఛటర్జీ అప్పు ఖాతా | | | | 18,226 |
| (ఛటర్జీకు యివ్వవలసిన మొత్తాన్ని అతని అప్పు ఖాతాకు మళ్ళించుటకు) | | | | |

Dr. **ఛటర్జీ మూలధనము ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To గుడ్‌విల్ ఖాతా | 5,966 | By నిల్వ | 20,000 |
| " ఛటర్జీ అప్పు ఖాతా | 18,226 | " లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 3,900 |
| | | " లాభనష్టాల ఖాతా | 292 |
| | 24,192 | | 24,192 |

జనవరి 31, 1986 నాటి ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| అజిత్ మూలధనము | 27,933 | గుడ్‌విల్ | | 21,000 |
| బిస్వాస్ మూలధనము | 17,933 | ఆస్తి | | 30,000 |
| ఛటర్జీ అప్పు ఖాతా | 18,226 | పెట్టుబడులు | 5,000 | |
| వివిధ ఋణదాతలు | 16,900 | తీ. పెట్టుబడుల నిధి | 300 | 4,700 |
| | | సరుకు | | 10,000 |
| | | వివిధ ఋణగ్రస్తులు | | 12,000 |
| | | బ్యాంకులో నగదు | | 3,000 |
| | | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | 292 |
| | 80,992 | | | 80,992 |

BRAOU

లెక్కింపు వివరణలు :

సగటు లాభము = $\frac{12,000 + 10,500 + 9,000}{3} = \frac{31,500}{3}$ = రూ.10,500

గుడ్‌విల్ = 2 × రు.10,500 = రూ.21,000

ఒక నెలకు లాభము = $\frac{10,500}{12}$ = రూ.875

లాభంలో ఛటర్జీ భాగము = $\frac{875}{3}$ = రూ. 292

ఉదాహరణ – 2

P, Q, Rలు లాభనష్టాలను సమానంగా పంచుకొంటున్నారు. 1.1.1986న P విరమణ చెందాడు. ఆ రోజున సంస్థ ఆస్తి అప్పుల పట్టీ కింది విధంగా ఉంది.

| అప్పులు | | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|---|
| మూలధనాలు : | | | భూమి, భవనాలు | 8,400 |
| P | 16,000 | | ప్లాంటు, యంత్రాలు | 13,960 |
| Q | 13,600 | | ఋణగ్రస్తులు | 17,830 |
| R | 15,600 | 45,200 | పెట్టుబడులు | 16,000 |
| | | | నగదు | 14,860 |
| రిజర్వునిధి | | 12,000 | | |
| ఋణదాతలు | | 13,850 | | |
| | | 71,050 | | 71,050 |

BRAOU

విరమణ సందర్భంగా సంస్థ ఆస్తులను కింది విధంగా పునర్మూల్యాంకనం చేయదలిచారు.

| | |
|---|---|
| భూమి, భవనాలు | రూ.11,600 |
| ప్లాంటు, యంత్రాలు | రూ.13,128 |
| పెట్టుబడులు | రూ.16,800 |

గుడ్‌విల్‌ను రూ.19,200గా విలువ కట్టడమైంది. P ఖాతాను రూ.16,800ల పెట్టుబడులను ఇచ్చి పరిష్కారం చేసుకోవడమైనది. దీనికి గాను Q అదనంగా రూ.8,000 నగదును వ్యాపారంలోకి తెచ్చాడు.

పునర్మూల్యాంకన ఖాతా, భాగస్థుల మూలధన ఖాతాలను, సవరించిన ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయండి. గుడ్‌విల్‌ను పుస్తకాలలో సృష్టించలేదని భావించండి.

జవాబు

Dr. పునర్మూల్యాంకన ఖాతా Cr.

| | | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To ప్లాంటు, యంత్రాలు | | 832 | By భూమి, భవనాలు | 3,200 |
| " పునర్మూల్యాంకన లాభం : | | | " పెట్టుబడులు | 800 |
| P | 1056 | | | |
| Q | 1056 | | | |
| R | 1056 | 3,168 | | |
| | | 4,000 | | 4,000 |

## మూలధన ఖాతాలు

Dr. Cr.

| | P | Q | R | | P | Q | R |
|---|---|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. | | రూ. | రూ. | రూ. |
| To P మూలధనం | – | 3,200 | – | By తెచ్చిన నిల్వ | 16,000 | 13,600 | 15,600 |
| " పెట్టుబడులు | 16,800 | – | – | " పునర్మూల్యాంకన ఖాతా | 1,056 | 1,056 | 1,056 |
| " నగదు | 10,656 | – | – | " Q మూలధనం | 3,200 | – | – |
| " తేల్చిన నిల్వ | – | 23,456 | 17,456 | " R మూలధనం | 3,200 | – | – |
| | | | | " రిజర్వునిధి | 4,000 | 4,000 | 4,000 |
| | | | | " నగదు | – | 8,000 | – |
| | 27,456 | 26,656 | 20,656 | | 27,456 | 26,656 | 20,656 |

Dr **నగదు ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 14,860 | By P మూలధనం ఖాతా | 10,656 |
| To Q మూలధనం ఖాతా | 8,000 | " తేల్చిన నిల్వ | 12,204 |
| | 22,860 | | 22,860 |

BRAOU

### ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|---|
| మూలధనాలు | | | భూమి, భవనాలు | 11,600 |
| Q | 23,456 | | ప్లాంటు, యంత్రాలు | 13,128 |
| R | 17,456 | 40,912 | ఋణగ్రస్తులు | 17,830 |
| ఋణదాతలు | | 13,850 | బాంకులో నగదు | 12,204 |
| | | 54,762 | | 54,762 |

**ఉదాహరణ – 3**

లక్ష్మయ్య, ఒబయ్య, నందయ్య భాగస్వామ్య వ్యాపారం చేస్తూ, లాభనష్టాలను 2 : 2 : 1 నిష్పత్తిలో పంచుకొంటున్నారు, వారు మూలధనంపై 5 శాతము వడ్డీకి, వరుసగా నెలకు రూ.600, రూ.500, రు.400ల జీతానికి అర్హులు. డిశంబరు 31, 1984న వారి ఆస్తి అప్పుల పట్టీ ఈ విధంగా ఉంది.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| లక్ష్మయ్య మూలధనము | 70,000 | వివిధ ఆస్తులు | 80,000 |
| ఓబయ్య మూలధనము | 60,000 | వివిధ ఋణగ్రస్తులు | 50,000 |
| నందయ్య మూలధనము | 30,000 | బాంకులో నగదు | 30,000 |
| ఓబయ్య కరెంటు ఖాతా | 7,000 | లక్ష్మయ్య కరెంటు ఖాతా | 20,000 |
| నందయ్య కరెంటు ఖాతా | 3,000 | | |
| వివిధ ఋణదాతలు | 10,000 | | |
| | 1,80,000 | | 1,80,000 |

జూన్ 30, 1985న లక్ష్మయ్య మరణించాడు. భాగస్థుల ఒడంబడిక ప్రకారము మూలధనపు నిల్వ, 5 శాతముమూలధనంపై వడ్డీ, జీతము కాకుండా యింకను మరణించిన భాగస్థునికి యియ్యవలసినవి.

గత రెండు సంవత్సరాల సగటు లాభాల ప్రాతిపదికపై మరణించిన తేదీవరకు లాభంలో భాగము ;

గత మూడు సంవత్సరాల లాభాల సగటుకు ఒక సంవత్సరపు కొనుగోలుగా గుడ్ విల్ విలువలో భాగము ;

లాభాలు ఈ విధంగా ఉన్నాయి.

1984 - రూ.60,000; 1983 - రూ. 50,000; 1982 - రూ. 40,000.

మిగిలిన భాగస్థులు వ్యాపారాన్ని కొనసాగించుటకు, బాంకు నుండి ఋణము తీసుకొని లక్ష్మయ్య వారసులకు చెల్లించుటకు నిశ్చయించారు.

చిట్టాపద్దులను, లక్ష్మయ్య మూలధన ఖాతాను, కొనసాగిస్తున్న భాగస్థుల ఆస్తి అప్పుల పట్టీని చూపుము.

**జవాబు:**

BRAOU

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| లాభనష్టాల ఖాతా | Dr. | | 11,000 | |
| మూలధనంపై వడ్డీ ఖాతా | Dr. | | 1,750 | |
| భాగస్థుల జీతాల ఖాతా | Dr. | | 3,600 | |
| To లక్ష్మయ్య మూలధనం ఖాతా | | | | 16,350 |
| (మరణించిన తేదీవరకు లాభంలో భాగము, జీతం, మూలధనంపై వడ్డీ యిచ్చుటకు) | | | | |
| గుడ్ విల్ ఖాతా | Dr. | | 50,000 | |
| To లక్ష్మయ్య మూలధనం ఖాతా | | | | 20,000 |
| " ఓబయ్య మూలధనం ఖాతా | | | | 20,000 |
| " నందయ్య మూలధనం ఖాతా | | | | 10,000 |
| (గుడ్ విల్ ఖాతాను తెరచుటకు) | | | | |

| | | | |
|---|---|---|---|
| లక్ష్మయ్య మూలధనం ఖాతా Dr. | | 20,000 | |
| To లక్ష్మయ్య కరెంటు ఖాతా | | | 20,000 |
| (అతని కరెంటు ఖాతా నిల్వను మళ్ళించుటకు) | | | |
| లక్ష్మయ్య మూలధనం ఖాతా Dr. | | 86,350 | |
| To లక్ష్మయ్య వారసుల అప్పు ఖాతా | | | 86,350 |
| (యివ్వవలసిన మొత్తాన్ని వారసుల అప్పు ఖాతాకు మళ్ళించుటకు) | | | |
| బ్యాంకు ఖాతా Dr. | | 80,000 | |
| To బ్యాంకు అప్పు ఖాతా | | | 80,000 |
| (బ్యాంకు నుండి అప్పు తెచ్చుటకు) | | | |
| లక్ష్మయ్య వారసుల అప్పు ఖాతా Dr. | | 86,350 | |
| To బ్యాంకు ఖాతా | | | 86,350 |
| (సొమ్ము చెల్లించినందుకు) | | | |

**ఆవర్జా**

Dr. లక్ష్మయ్య మూలధనము ఖాతా Cr

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To లక్ష్మయ్య కరెంటు ఖాతా | 20,000 | By నిల్వ | 70,000 |
| " లక్ష్మయ్య వారసుల అప్పు ఖాతా | 86,350 | " మూలధనంపై వడ్డీ ఖాతా | 1,750 |
| | | " భాగస్థుల జీతం ఖాతా | 3,600 |
| | | " లాభనష్టాల ఖాతా | 11,000 |
| | | " గుడ్‌విల్ ఖాతా | 20,000 |
| | 1,06,350 | | 1,06,350 |

Dr. నగదు ఖాతా Cr

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 30,000 | By లక్ష్మయ్య వారసుల ఖాతా | 86,350 |
| " బ్యాంకు అప్పు ఖాతా | 80,000 | " తేల్చిన నిల్వ | 23,650 |
| | 1,10,000 | | 1,10,000 |



BRAOU

Dr. లక్ష్మయ్య వారసుల అప్పు ఖాతా Cr

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To బాంకు ఖాతా | 86,350 | By లక్ష్మయ్య మూలధనంఖాతా | 86,350 |

**లెక్కింపు వివరాలు :**

**మరణించిన తేదీవరకు లాభం :**

$$\text{గత రెండు సంవత్సరాల లాభాల సగటు} = \frac{60{,}000 + 50{,}000}{2} = \text{రూ. } 55{,}000$$

$$\text{లక్ష్మయ్య వాటా} = 55{,}000 \times \frac{6}{12} \times \frac{2}{5} = \text{రూ. } 11{,}000$$

**సంస్థ గుడ్‌విల్ :**

$$\text{గత మూడు సంవత్సరాల లాభాల సగటు} = \frac{60{,}000+50{,}000+40{,}000}{3} = \frac{1{,}50{,}000}{3}$$

$$= \text{రూ. } 50{,}000$$

ఒక సంవత్సరపు కొనుగోలు = 1 × 50,000 = రూ.. 50,000

**జూలై 1, 1985 నాటి ఆస్థి అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్థులు | | రూ. |
|---|---|---|---|---|
| ఓబయ్య మూలధనము | 80,000 | గుడ్ విల్ | | 50,000 |
| నందయ్య మూలధనము | 40,000 | వివిధ ఆస్తులు | | 80,000 |
| బాంకు అప్పులు | 80,000 | వివిధ ఋణగ్రస్థులు | | 50,000 |
| ఓబయ్య కరెంటు ఖాతా | 7,000 | లాభనష్టాల ఖాతా | 11,000 | |
| నందయ్య కరెంటు ఖాతా | 3,000 | మూలధనంపై వడ్డీ | 1,750 | |
| వివిధ ఋణదాతలు | 10,000 | భాగస్థుల జీతం | 3,600 | |
| | | | | 16,350 |
| | 2,20,00 | | | 2,20,000 |

**ఉదాహరణ – 4**

బాసు, సేన్, గుప్తలు లాభ నష్టాలను సమానంగా పంచుకొంటున్న భాగస్థులు. జనవరి 1,1983న బాసు సంస్థ నుండి విరమణ చేసుకున్నాడు. ఆ తేదీన వారి ఆస్థి అప్పుల పట్టీ ఈ విధంగా ఉంది.

BRAOU

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| బాసు మూల ధనము | 20,000 | ఆస్థి | 40,000 |
| సేన్ మూలధనము | 20,000 | వివిధ ఋణగ్రస్థులు | 20,000 |
| గుప్త మూలధనము | 20,000 | వసూలు హుండీలు | 10,000 |
| రిజర్వు | 15,000 | బ్యాంకులో నగదు | 5,000 |
| | 75,000 | | 75,000 |

సంస్థ మూలధనం రూ. 15,000గా విలువ కట్టారు. సేన్, గుప్తలు వ్యాపారాన్ని కొనసాగించుటకు నిశ్చయించారు. కొనసాగించు భాగస్థుల మధ్య, బాసు మధ్య, యివ్వవలసిన మొత్తాన్ని, నిల్వలపై 5 శాతము వడ్డీతోబాటు, ఒక్కొక్కరు రూ. 11,016/- చొ॥న మూడు సమాన సంవత్సర వాయిదాలలో చెల్లించుటకు అంగీకారము అయినది. బాసు ఖాతాను చూపుము.

**జవాబు.**

Dr. **బాసు మూలధనము ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To బాసు అప్పు ఖాతా | 30,000 | By నిల్వ | 20,000 |
| | | " గుడ్ విల్ | 5,000 |
| | | " రిజర్వు ఖాతా | 5,000 |
| | 30,000 | | 30,000 |

Dr. బాసు అప్పుల ఖాతా Cr.

| | | రు | | | రు. |
|---|---|---|---|---|---|
| 1983 | | | 1983 | | |
| డిశం 31 | To బ్యాంకు | 11,016 | జన 1 | By బాసు మూల ధనం ఖాతా | 30,000 |
| " 31 | " తేల్చిన నిల్వ | 20,484 | డిశం 31 | " వడ్డీ 5% చొ॥న | 1,500 |
| | | 31,500 | | | 31,500 |
| 1984 | | | 1984 | | |
| డిశం 31 | To బ్యాంకు | 11,016 | జన 1 | By తెచ్చిన నిల్వ | 20,484 |
| " 31 | " తేల్చిన నిల్వ | 10,492 | డిశం 31 | " వడ్డీ 5% చొ॥న | 1,024 |
| | | 21,508 | | | 21,508 |
| 1985 | | | 1985 | | |
| డిశం 31 | To బ్యాంకు | 11,016 | జన 1 | By తెచ్చిన నిల్వ | 10,492 |
| | | | డిశం 31 | " వడ్డీ 5% చొ॥న | 524 |
| | | 11,016 | | | 11,016 |

గమనిక : వడ్డీ దగ్గర రూపాయికి సవరించబడినది.

**ఉదాహరణ – 5**

చాంద్, బాలు, మరియు సూరజ్ లు లాభనష్టాలను 4 : 3 : 2 నిష్పత్తిలో పంచుకొంటూ భాగస్వామ్యంలో ఉన్నారు. డిశంబరు 31,1984 న వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 40,000 | చేతిలో నగదు | 20,000 |
| తనఖా అప్పు | 50,000 | బాంకులో నగదు | 10,000 |
| చాంద్ మూలధనము | 2,00,000 | వివిధ ఋణగ్రస్తులు | 1,30,000 |
| బాలు మూలధనము | 1,50,000 | సరుకు | 1,80,000 |
| సూరజ్ మూలధనము | 1,00,000 | ప్లాంటు యంత్రాలు | 2,00,000 |
| | 5,40,000 | | 5,40,000 |

మార్చి 31, 1985న చాంద్ విరమణ చేయుటకు నిశ్చయించాడు. భాగస్వామ్య ఒడంబడిక ప్రకారము భాగస్థుడు విరమణచేసినచో గత 5 సంవత్సరాల లాభాల సగటుకు రెండు సంవత్సరాల కొనుగోలుగా గుడ్ విల్ కూ; గత సంవత్సరపు లాభము ప్రాతిపదికపై విరమణ తేదీవరకు లాభానికి అర్హుడు. గత సంవత్సరపు లాభాలు రూ. 1,44,000, గత 5 సంవత్సరాల మొత్తం లాభాలు రూ. 4,50,000 అయి ఉన్నాయి.

చాంద్ మూలధన ఖాతాను, కొనసాగిస్తున్న భాగస్థులు గుడ్ విల్ ఖాతాను రద్దు చేయ నిశ్చయించారని ఊహించుకొంటూ వారి ఆస్థి అప్పుల పట్టీని చూపుము.

BRAOU

**జవాబు :**

చాంద్ మూలధనము ఖాతా

| Dr. | | Cr. | |
|---|---|---|---|
| To చాంద్ అప్పు ఖాతా | 2,96,000 | By తీసుకువచ్చిన నిల్వ | 2,00,000 |
| | | ” గుడ్ విల్ | 80,000 |
| | | ” లాభనష్టాల ఖాతా | 16,000 |
| | 2,96,000 | | 2,96,000 |

**లెక్కింపు వివరాలు**

**గుడ్‌విల్ :** గత 5 సంవత్సరాల మొత్తం లాభాలు = రూ. 4,50,000

$$\text{సం॥నకు సగటు లాభం} = \frac{4,50,000}{5} = \text{రూ. } 90,000$$

రెండు సంవత్సరాల కొనుగోలు = 2 × 90,000 = రూ. 1,80,000

$$\text{చాంద్ భాగము} = 1,80,000 \times \frac{4}{9} = \text{రూ. } 80,000$$

**లాభము :** గత సంవత్సరపు లాభము = 1,44,000

$$\text{మూడు నెలల లాభము} = 1,44,000 \times \frac{3}{12} = 36,000$$

$$\text{చాంద్ భాగము} = 36,000 \times \frac{4}{9} = \text{రూ. } 16,000$$

ఏప్రిల్ 1,1985 నాటి ఆస్థి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 40,000 | చేతిలో నగదు | 20,000 |
| తనఖాతాపై అప్పు | 50,000 | బాంకులో నగదు | 10,000 |
| చాంద్ అప్పు ఖాతా | 2,96,000 | వివిధ ఋణగ్రస్థులు | 1,30,000 |
| బాలు మూలధనము | 1,02,000 | సరుకు | 1,80,000 |
| సూరజ్ మూలధనము | 68,000 | ప్లాంటు యంత్రాలు | 2,00,000 |
| | | లాభనష్టాల ఖాతా | 16,000 |
| | 5,56,000 | | 5,56,000 |

**అవగాహన ప్రశ్న – 2**

(a) విరమణ పొందిన భాగస్థునికి చెల్లించాల్సిన మొత్తాన్ని అతని ఖాతాకు మళ్ళించడానికి వ్రాయాల్సిన చిట్టా పద్దు ఏది?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

(b) మరణం పొందిన భాగస్థునికి చెల్లించాల్సిన మొత్తాన్ని అతని వారసుల ఖాతాకు మళ్ళించడానికి చిట్టా పద్దు ఏది?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## 15.9 సారాంశం

ఒక భాగస్థుడు విరమణ చేసినా, మరణించినా అతనికి రావలసిన మొత్తాన్ని లెక్కించుటకు, (భాగస్థుని ప్రవేశ సమయంలో చేసిన రీతిగనే) సంచిత లాభాలకు, గుడ్ విల్ కు, ఆస్థి అప్పులకు, విరమణ చేసిన/మరణించిన తేదీవరకు లాభానికి సర్దు బాటులు అవసరం కావచ్చు.

విరమణ చేసిన/మరణించిన భాగస్థునికి యివ్వవలసిన మొత్తాన్ని ఒకేసారి చెల్లించవచ్చు. లేదా దానిని అప్పు ఖాతాకు మళ్ళించి, వడ్డీతో బాటు కొన్ని వాయిదాలలో చెల్లించవచ్చును.



BRAOU

## 15.10 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

I (a) భాగస్థుని కొత్త నిష్పత్తికీ, పాత నిష్పత్తికి మధ్య వ్యత్యాసం.

(b) (i) మూల ధన ఖాతాలో నిల్వ

(ii) మూల ధనంపై వడ్డీ, జీతం మొదలైనవి విరమణ చెందే లేదా మరణించే తేదీ నాటికి

(iii) సుచిత లాభ,నష్టాలలో భాగం

(iv) పునర్ మూల్యాంకన లాభం, గుడ్ విల్ లో భాగం.

(v) గత ముగింపు లెక్కలతుది తేదీ నుండి విరమణ లేదా మరణం చెందే తేదీ నాటికి వచ్చిన లాభంలోభాగం.

పై అంశాల మొత్తం విరమణ చెందే లేదా మరణం చెందిన భాగస్థునికి చెల్లించాల్సిన మొత్తం అవుతుంది.

2 (a) విరమణ చెందిన భాగస్థుని మూలధనం ఖాతా Dr.

To విరమణ చెందిన భాగస్థుని అప్పు ఖాతా

(విరమణ చెందిన భాగస్థునికి చెల్లించాల్సిన మొత్తాన్ని అతని అప్పు ఖాతాకుమళ్ళించినందు వల్ల)

(b) మరణించిన భాగస్థుని మూలధనం ఖాతా Dr.

To మరణించిన భాగస్థుని వారసుల ఖాతా

(మరణించిన భాగస్థునికి చెల్లించాల్సి ఉన్న మొత్తాన్ని అతని వారసుల ఖాతాకు మళ్ళించినందువల్ల)

## 15.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

ఎ. కింది ప్రశ్నకు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. మరణించిన లేదా విరమణ చెందిన భాగస్థుని ఖాతాను ఎలా పరిష్కరిస్తారు ?

బి. కింది ప్రశ్నలలో ఒక్కొక్క దానికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. భాగస్థుని విరమణ/మరణం సందర్భంలో సాధారణంగా అవసరమయ్యే సర్దుబాట్లు ఏవి?

2. విరమణ చెందే మరణించే తేదీ నాటికి లాభాలను ఏ విధంగా కనుగొంటారు?

**అభ్యాసాలు**

1. 4 : 3 : 2 నిష్పత్తిలో లాభాలను పంచుకొంటున్న, ఆల్ కేష్, దినేష్, మోడిల ఆస్థి అప్పుల పట్టీ డిశంబరు 31, 1985న ఈ విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 8.280 | నగదు | 6,600 |
| మూల ధనం : ఆల్ కేష్ | 24,000 | ఋణగ్రస్థులు | 5,880 |
| దినేష్ | 18,000 | సరుకు | 9,600 |
| మోడి | 12,000 | యంత్రాలు | 10,200 |
| | | భవనాలు | 30,000 |
| | 62,280 | | 62,280 |

BRAOU

దినేష్ సంస్థ నుండి వైదొలగదలచాడు. భాగస్థులు ఈ దిగువ విషయాలకు అంగీకరించారు.

ఎ. భవనాలను రూ. 33,000 లకు తీసుకోవాలి.

బి. ఒక ఋణగ్రస్తుని ఖాతా రూ. 210పై వానిలో కలుపబడలేదు.

సి. సరుకు విలువను రూ. 1920తో పెంచాలి.

డి. దినేష్ రు. 840, రు. 780 లను వరుసగా ఆల్‌కేష్, మోడిలకు చెల్లించాలి. ఖాతాలలో సర్దుబాటు చేయాలి.

ఇ. సంస్థ గుడ్‌విల్ రు. 10,818లో దినేష్ వాటా గుడ్‌విల్‌ను, ఆల్‌కేష్, మోడిలకు డెబిటుచేసి (వారు భవిష్యత్తులో లాభాలను 2:1 నిష్పత్తిలో పంచుకొంటున్నారు) దినేష్ ఖాతాకు క్రెడిటు చేయాలి.

దినేష్ విరమణ తరువాత, సంస్థ మొత్తము మూలధనాన్ని, కొనసాగిస్తున్న భాగస్థుల భవిష్యత్ లాభనష్టాల నిష్పత్తిలో సర్దుబాటు చేయాలి. అవసరమైన నగదు తీసుకురావాలి. లేదా తీసుకుపోవాలి. చిట్టాపద్దులను వ్రాసి, కొనసాగిస్తున్న భాగస్థుల ఆస్థి అప్పుల పట్టీని తయారుచేయుము.

(జవాబు లాభం : రూ. 5130, ఆస్థి అప్పుల పట్టీ మొత్తము 67,410)

2. అజయ్, బిస్వాస్, కమలేష్‌లు లాభనష్టాలను వరుసగా 1/2, 1/3, 1/6లలో పంచుకొంటూ భాగస్వామ్యములో ఉన్నారు. డిశంబరు 31,1985 న వారి ఆస్థి అప్పుల పట్టీ ఈ విధంగా ఉంది.

| అప్పులు | రు. | ఆస్థులు | రు. |
|---|---|---|---|
| ఋణదాతలు | 20,000 | గుడ్‌విల్ | 1,00,000 |
| చెల్లింపు హుండీలు | 10,000 | స్థిరాస్థులు | 1,00,000 |
| మూలధనం : అజయ్ | 140,000 | చరాస్థులు | 1,30,000 |
| బిస్వాస్ | 1,00,000 | | |
| కమలేష్ | 60,000 | | |
| | 3,30,000 | | 3,30,000 |

BRAOU

జనవరి 1,1986న కమలేష్ విరమణ చేశాడు. సంస్థలో అతని ఆసక్తి రూ. 80,000లుగా నిర్ణయించబడినది. అజయ్, బిస్వాస్‌లు అవసరమైన మొత్తాన్ని తమ లాభనష్టాల నిష్పత్తిలో తీసుకువచ్చి కమలేష్‌కు చెల్లించారు. రమేష్‌ను అదే తేదీన భవిష్యత్ లాభాలలో 1/6 వాటాకు సంస్థలో చేర్చుకున్నారు. గుడ్‌విల్‌కై రూ. 60,000లు అజయ్, బిస్వాస్‌లకు క్రెడిటు చేయుటకు రమేష్ ఒప్పుకున్నాడు. అన్ని సర్దుబాట్లు జరిగిన తరువాత అజయ్ బిస్వాస్‌ల మొత్తం మూలధనంలో 20% మొత్తము తీసుకురావటానికి రమేష్ అంగీకరించాడు.

భాగస్థుల మూలధన ఖాతాలను తయారుచేసి, రమేష్ ప్రవేశము తరువాత సంస్థ యొక్క ఆస్థి అప్పుల పట్టీని తయారుచేయుము.

(జవాబు : ఆస్థి అప్పుల పట్టీ మొత్తము రూ. 3,42,000)

3. అమర్, బషీర్, ఖాన్‌లు లాభనష్టాలను 3:2:1 నిష్పత్తిలో పంచుకొంటున్న భాగస్థులు. ఆగస్టు 31, 1985న బషీర్ మరణించాడు. భాగస్వామ్య ఒడంబడిక ప్రకారము మరణించిన భాగస్వామి యొక్క వారసులు ఈ క్రింది వానికి అర్హులు.

1. చనిపోయిన తేదీన ఉన్న మూలధన నిల్వ
2. చనిపోయిన తేదీవరకు మూలధనంపై వడ్డీ సంగనకు 6% చొన
3. ఆ సంవత్సరం చనిపోయిన తేదీవరకు లాభంలో భాగం గత సంవత్సరలాభం ఆధారంగా లెక్కించాలి.

4. గత మూడు సంవత్సరాల సగటు లాభాల రెండు సంవత్సరాల కొనుగోలుగాసంస్థ గుడ్‌విల్‌ను తీసుకొని, అందులో గుడ్‌విల్ భాగం ఇవ్వాలి.

సంస్థ ముగింపు లెక్కలను ఆఖరుసారిగా జూన్ 30,1985 వరకు తయారు చేశారు. ఆ తేదీన బషీర్ మూలధనం రు. 6,000 ఉన్నది. జూన్ 30తో అంతమైన 1983, 84, 85, సంవత్సరాలు అనగా గత మూడు సంవత్సరాల లాభాలు, వరుసగా రూ. 7,800, రు.9,000, రూ.9,600. కొనసాగించిన మిగిలిన భాగస్థులు అవసరమైన మొత్తాన్ని బాంకు నుండి అప్పు తీసుకొని వారసులకు చెల్లించారు.

అవసరమైన చిట్టా పద్దులను వ్రాసి, బషీర్ ఖాతాను చూపుము.

(జవాబు : రు.12,460)

4. అజయ్, బోస్, ఛటర్జీలు భాగస్వాములుగా ఉన్నారు. మార్చి 31,1985న ఛటర్జీ మరణించాడు. డిశంబరు 31, 1984న వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 31,200 | బాంకులో నగదు | 8,000 |
| రిజర్వు | 12,000 | వివిధ ఋణగ్రస్థులు | 36,000 |
| పెట్టుబడుల రిజర్వు | 4,200 | సరుకు | 56,000 |
| సంశయాత్మక బాకీలకై ఏర్పాటు | 3,600 | పెట్టుబడులు | 16,000 |
| మూలధనం : అజయ్ | 60,000 | స్వాధీన ఆస్థి | 60,000 |
| బోస్ | 50,000 | గుడ్‌విల్ | 27,000 |
| ఛటర్జీ | 42,000 | | |
| | 2,03,000 | | 2,03,000 |

ఒడంబడిక ప్రకారము, చనిపోయిన భాగస్థునికి గుడ్‌విల్‌లో భాగం ఉంటుంది. సంస్థ గుడ్‌విల్‌ను గత 5సంవత్సర లాభాల సగటు యొక్క ఒక సం॥రపు కొనుగోలుగా తీసుకోవాలి. అతడు చనిపోయిన తేదీవరకు, గత సంవత్సర లాభపు ఆధారంగా, లాభంలో వాటాకు కూడా అర్హుడు. చనిపోయిన తేదీన ఆస్థి అప్పులను కూడా మూల్యాంకనము చేయించాలి.

1980 నుండి 1984 వరకు లాభాలు వరుసగా రు. 23,000, రూ. 25,000, రు. 16,000, రూ.20,000, రూ.24,000. 31 మార్చి 1985న మూల్యాంకనము యిలా ఉంది.

1. స్వాధీన ఆస్థి రూ 114,000
2. వివిధ ఋణగ్రస్థులు – అన్నీ వసూలయ్యేవే
3. సరుకు రూ. 50,000
4. పెట్టుబడులు రూ.15,000
5. కార్మికుల పరిహారపు బాధ్యత రూ 6,000

చటర్జీ ఖాతాను చూపి, కొనసాగిస్తున్న భాగస్థుల ఆస్థి అప్పుల పట్టీని యిమ్ము.

(జవాబు : చటర్జీ వారసులకు ఇవ్వవలసిన మొత్తము రూ 62,467 ఆస్థి అప్పుల పట్టీ మొత్తము రూ: 2,46,600)



BRAOU

## 15.12 సిఫారసు చేసిన పుస్తకాలు

1. తెలుగు అకాడమి : ఉన్నత వ్యాపార గణకశాస్త్రం
2. Gupta, R.L. & Radhaswamy.M : Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi

## 15.13 పదకోశం

మరణించిన భాగస్థుడు : సంస్థలో ఉన్న భాగస్థుడి మరణం

విరమణ చెందే భాగస్థుడు : సంస్థ వ్యాపారం నుండి విరమించుకోవాలని నిర్ణయించుకున్న భాగస్థుడు

BRAOU

# భాగం–16 : భాగస్వామ్య సంస్థ రద్దు

విషయక్రమం


16.0 ఉద్దేశాలు
16.1 పరిచయం
16.2 సంస్థను రద్దుచేసే పద్ధతులు
16.3 ఖాతాల పరిష్కారం
16.4 సంస్థ అప్పులు Vs. భాగస్థుల స్వంత అప్పులు
16.5 సంస్థ రద్దుకు సంబంధించి గణక విధానం
16.6 సారాంశం
16.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
16.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
16.9 సిఫారసు చేసిన పుస్తకాలు


## 16.0 ఉద్దేశాలు

ఒక భాగస్వామ్య సంస్థను ఏయే సందర్భాలలో మూసి వేస్తారో తెలియచేయడమే గాక, దానికి సంబంధించిన గణక విధానాన్ని వివరించటమే ఈ భాగం ఉద్దేశం.

ఈ భాగాన్ని నిశితంగా అధ్యయనం చేసిన తరువాత, మీరు :

- భాగ స్వామ్య సంస్థను ఏయే విధాలుగా రద్దుచేయవచ్చునో పేర్కొన గలగాలి
- సంస్థను రద్దు చేసిన సందర్భంలో సంస్థ అప్పులను, భాగస్థుల వ్యక్తిగత అప్పులను ఏ విధంగా పరిష్కరిస్తారో వివరించిగలగాలి
- సంస్థ రద్దుకు సంబంధించిన లెక్కలను చేయ గలగాలి

BRAOU

## 16.1 పరిచయం

మనము క్రిందట భాగములో భాగస్థుడు విరమణ చేసినపుడు, మరణించినపుడు ఖాతాలను ఎట్లు పరిష్కారము చేసుకోవాలో తెలుసుకున్నాము. అప్పుడు మిగిలిన భాగస్థు లు వ్యాపారాన్ని కొనసాగిస్తారని అనుకున్నాము. అంటే సంస్థ కొనసాగుతూనే ఉన్నదన్న మాట. కాని మిగిలిన భాగస్థులు వ్యాపారాన్ని కొనసాగించుటకు నిశ్చయించకపోతే సంస్థ ముగుస్తుందన్నమాట. సంస్థ పుస్తకాలను మూయుటకు వేరే అకౌంటింగు విధానము అవలంబించాలి. అట్టి ముగింపును సంస్థ రద్దు అని అంటారు.

## 16.2 సంస్థను రద్దు చేసే పద్ధతులు

భాగస్వామ్య సంస్థ రద్దుకు సంబంధించిన నియమములు భాగస్వామ్య చట్టము 1932 లోని, 39 నుండి 55 సెక్షనులలో పొందుపరచబడ్డాయి. చట్టము ప్రకారము సంస్థ ఈ క్రింది ఏ పద్ధతిలోనైనా రద్దు కావచ్చును.

a. **ఒప్పందము ప్రకారము రద్దు (సెక్షను 40) :** ఇద్దరు లేక అంతకు మించి వ్యక్తుల మధ్య ఒప్పందము ద్వారా భాగస్వామ్యము ఏర్పడుతుంది. అదే విధంగా అందరు భాగస్థులు దానిని రద్దుచేయుటకు అంగీకరించినపుడు అది ముగుస్తుంది.

b. **నిర్బంధముగా రద్దు (సెక్షను 41):** అందరు భాగస్థులు దివాలా తీసినట్లయితే సంస్థ రద్దు అవుతుంది. ఒకరు తప్ప మిగతా వారు దివాలా తీయుటవలన కూడా అది రద్దవుతుంది. ఎందుకంటే ఒకే ఒక వ్యక్తి వ్యాపారాన్ని నడుపరాదు. (ఒకే ఒక వ్యక్తిచేసే వ్యాపారాన్ని సొంత వ్యాపారము అంటారు) ఒక్కొక్కప్పుడు సంస్థ చేసే వ్యాపారము

చట్ట విరుద్ధముగా ప్రకటించబడవచ్చును. అప్పుడు సంస్థ తప్పనిసరిగా రద్దు కావలసి ఉంటుంది.

c. **ఒక సంఘటన జరుగుటవలన (సెక్షను 42) :** దానికి విరుద్ధముగా ఏమి ఒప్పందములేకపోతే, ఈ దిగువ సందర్భాలలో కూడా సంస్థ రద్దు అవుతుంది.

i) సంస్థ యొక్క వ్యవధి ఏమైనా ఉన్నట్లయితే అది ముగిసినపుడు;

ii) ఏ కార్యమునకైతే సంస్థ ప్రత్యేకముగా ఏర్పడినదో, ఆ కార్యము పూర్తి అయినపుడు;

iii) భాగస్వాములలో ఒకరు మరణించినపుడు.

d. **నోటీసు ద్వారా (సెక్షను 43) :** ఇష్టముతో కూడిన భాగస్వామ్యమైతే, భాగస్థుడు ఇతర భాగస్థులకు, సంస్థను రద్దుచేయాలనే తన సంకల్పాన్ని నోటీసు ద్వారా తెలియపరిస్తే సంస్థ రద్దు అవుతుంది.

e. **కోర్టు ఉత్తరువు ప్రకారము (సెక్షను 44) :** కోర్టు, తనకు పెట్టుకున్న దరఖాస్తుపై ఈ దిగువ సందర్భాలలో సంస్థను రద్దు చేయాలని ఉత్తరువు జారీచేయవచ్చు.

i) భాగస్థులలో ఒకనికి మతి చలించినట్లయితే;

ii) ఒక భాగస్థునికి, భాగస్థునిగా తన విధులను నిర్వర్తించలేకపోయిన పరిస్థితులు ఏర్పడినపుడు;

iii) భాగస్థుని ప్రవర్తన సరిగా లేక దానివలన సంస్థయొక్క వ్యాపారముపై ప్రభావమున్నట్లయితే;

iv) భాగస్థుడు వ్యాపార నిర్వహణలో బుద్ధిపూర్వకముగా పలుమార్లు, భాగస్థుల మధ్యనున్న ఒప్పందాన్ని భంగము కలుగచేయుచున్నట్లయితే;

v) సంస్థలోని తన ఆసక్తిని భాగస్థుడు బదిలీ చేసినట్లయితే;

vi) నష్టానికి తప్ప వ్యాపారము చేయలేకపోయినట్లయితే,

vii) తన ముందుంచబడిన ఆధారాలను బట్టి, సంస్థను రద్దుచేయుట న్యాయము, ధర్మము అని కోర్టు అభిప్రాయపడినట్లయితే;

ఒక్కొక్కప్పుడు భాగస్థులు తమ సంస్థను కంపెనీగా మార్చుటకు గాని లేదా జాయింటు స్టాకు కంపెనీకి అమ్ముటకుగాని నిశ్చయించవచ్చును. అట్టి సందర్భాలలో కూడా సంస్థ రద్దు అవుతుంది.

## 16.3 ఖాతాల పరిష్కారం

సంస్థ రద్దు అయినపుడు ఖాతాలను ఎట్లు పరిష్కారము చేసుకోవలెనో భాగస్థుల మధ్య ప్రత్యేకమైన ఒడంబడిక ఏమీ లేనప్పుడు సెక్షనులు 48 నుండి 50 లలో గల నియమములను పాటించవలసి ఉంటుంది. అవి ఏమనగా

**నష్టాలు :** నష్టాలను, మూలధనములో లోటులను మొదట లాభాలనుండి చెల్లించి, తరువాత మూలధనము నుండి చెల్లించాలి. అవసరమైతే భాగస్థులు తమ లాభనష్టాల నిష్పత్తిలో తీసుకునిరావలసి ఉంటుంది.

**ఆస్థులు :** సంస్థలోని ఆస్థులను, మూలధనములోని లోటులను భర్తీచేయుటకు భాగస్థులు తీసుకువచ్చిన మొత్తములతో కలిపి, ఈ దిగువ పద్ధతి, క్రమము ప్రకారము ఉపయోగించాలి.

i) సంస్థ మూడవ వ్యక్తులకు చెల్లించవలసిన బాకీలను చెల్లించుటకు;

ii) మూలధనము కాక, భాగస్థులు యిచ్చిన అడ్వాన్సులను ప్రతీ భాగస్థునికి నిష్పత్తి ప్రకారము చెల్లించుటకు;

iii) ప్రతీ భాగస్థునికి సంస్థ నుండి రావలసిన మూలధనమునకుగాను, నిష్పత్తి ప్రకారము చెల్లించుటకు;

iv) మిగిలిన మొత్తాన్ని భాగస్థులమధ్య, లాభనష్టాల నిష్పత్తిలో పంచుకొనుటకు;

## 16.4 సంస్థ అప్పులు Vs. భాగస్థుల అప్పులు

సంస్థ రద్దు అయినపుడు సంస్థ అప్పులు ఉండవచ్చును. భాగస్థుల వ్యక్తిగత అప్పులూ ఉండవచ్చు (వారి వ్యక్తిగత



BRAOU

హోదాలలో) రెండు రకముల అప్పులూ ఉన్నప్పుడు, వాటిని ఈ దిగువ పద్ధతిలో పరిష్కరించాలి.

a. సంస్థ ఆస్థి నుండి మొదట సంస్థ అప్పులను తీర్చాలి. మిగిలిన మొత్తాన్ని భాగస్థుల మధ్య ("ఖాతాలను పరిష్కారము చేయుట" క్రింద చెప్పబడిన విధంగా)పంచాలి.

b. భాగస్థుల ప్రైవేటు అప్పులను మొదట భాగస్థుల ప్రైవేటు ఆస్థుల నుండి చెల్లించాలి. ప్రైవేటు బాకీలను చెల్లించిన తరువాత, ప్రైవేటు ఆస్థిలో ఏమైన మిగిలి ఉన్నట్లయితే ఆ మొత్తాన్ని సంస్థ అప్పులను తీర్చుటకు ఉపయోగిస్తారు. (సంస్థ ఆస్థులపై వసూలైన మొత్తము సరిపోకపోయినట్లయితే).

## 16.5 సంస్థ రద్దుకు సంబంధించిన గణక విధానం

సంస్థ రద్దు అయినపుడు దాని అన్ని ఖాతాలు ముగియబడాలి. రద్దు అయిన తేదీ నాటికి కొన్ని ఆస్థులు, అప్పులు ఉండి ఉంటాయి. ఆ ఆస్తులను అమ్మి ఆ అప్పులను చెల్లించాలి. సాధారణంగా ఈ దిగువ ఖాతాలను తెరుస్తారు.

**పరిష్కార ఖాతా :** వ్యక్తిగత ఆస్తులను అమ్మి, అప్పులను చెల్లించిన తరువాత, అట్టి ఖాతాలలో యింకా కొన్ని నిల్వలు (లాభనష్టాలను సూచిస్తూ) ఉండిపోతాయి. రద్దుచేయుటవలన వచ్చిన నికర లాభం/నష్టం వాటినన్నిటినీ కలిపితేనే కాని తెలియదు. ఆ లాభనష్టాన్ని భాగస్తులకు మళ్ళించవలసి ఉంటుంది. అందువలన అన్ని ఆస్తులను, అప్పులను, "పరిష్కార ఖాతా" అనే ఒక ఖాతాకు మళ్ళిస్తారు. ఆస్తులపై వసూళ్ళను ఆ ఖాతాకు క్రెడిటు చేసి, అప్పులను దానినుండి చెల్లిస్తారు. ఈ ఖాతా చివరకు, రద్దు చేయుట వలన జరిగిన లాభాన్ని లేదా నష్టాన్ని తెలుపుతుంది.

**మూలధన ఖాతాలు :** బయటి అప్పులను భాగస్వాములు యిచ్చిన అడ్వాన్సులేమైనా ఉంటే వాటినీ చెల్లించిన తరువాత భాగస్వాములకు చెల్లించాలి. ఒక్కొక్కప్పుడు భాగస్తులే కొంత మొత్తాన్ని తీసుకురావలసిరావచ్చు. అందువలన వారి స్థితిని తెలుసుకొనుటకు భాగస్తుల అందరి మూలధన ఖాతాలను తెరుస్తారు.

**నగదు/బాంకు ఖాతా :** నగదును తీసుకొనవలసి, చెల్లించవలసి ఉండుటచే సాధారణముగా ఈ ఖాతాను పరిష్కార ఖాతాకు మళ్ళించారు. నగదుకు సంబంధించి అన్ని వసూళ్ళను చెల్లింపులను ఈ ఖాతాలోనే వ్రాస్తారు.

సంస్థ రద్దు అయినపుడు సాధారణముగా ఈ దిగువ పద్దులను వ్రాస్తారు :

1. ఆస్తులను (నగదు తప్ప), పరిష్కార ఖాతాకు మళ్ళించుటకు :

   పరిష్కార ఖాతా Dr.

   To ఆస్తుల ఖాతాలు (విడివిడిగా) (పుస్తక విలువకు)

2. బయటి అప్పులను, ఆస్తులపై చేసిన ఏర్పాటులను, పరిష్కార ఖాతాను మళ్ళించుటకు :

   అప్పుల ఖాతాలు (విడివిడిగా) Dr. (పుస్తక విలువకు)

   ఏర్పాటు లేదా నిధి ఖాతా Dr.

   To పరిష్కార ఖాతా

3. మూలధన ఖాతాలు, భాగస్తుల అడ్వాన్సు ఖాతా, నగదు/బాంకు ఖాతా (నగదు, బాంకు రెండూ ఉన్నట్లయితే ఒక దానిని రెండవ దానికి మళ్ళిస్తూ మూసివేస్తారు. ఆ రెండవ దాని ద్వారానే చివరవరకు పద్దులు వ్రాస్తారు.) లను యిప్పుడు తెరుస్తారు. (పుస్తకాలలో ఈ ఖాతాలు యిదివరకే ఉంటాయి. కాని పరీక్షలలో ఆ ఖాతాలను రద్దు తేదీన ఉన్న నిల్వలతో తెరుస్తారు.)

BRAOU

4. సంచిత లాభాలను మళ్ళించుటకు :

రిజర్వు ఖాతా Dr.

లాభనష్టాల ఖాతా (క్రెడిటు నిల్వకు) Dr.

To భాగస్తుల మూలధన ఖాతాలు (వారి లాభనష్టాల నిష్పత్తిలో)

5. సంచిత నష్టాలను మళ్ళించుటకు :

భాగస్తుల మూలధన ఖాతాలు Dr. (వారి లాభనష్టాల నిష్పత్తిలో)

To లాభనష్టాల ఖాతా (డెబిటు నిల్వకు)

6. ఆస్తులపై నగదు వసూలుకు :

బ్యాంకు ఖాతా Dr. (వాస్తవంగా వసూలైన మొత్తమునకు)

To పరిష్కార ఖాతా

7. భాగస్తులు ఆస్తులను తీసుకొన్నట్లయితే :

భాగస్తులు మూలధన ఖాతాలు Dr. (అంగీకరించిన విలువలకు)

To పరిష్కార ఖాతా

8. బయటి అప్పులను చెల్లించినచో :

పరిష్కార ఖాతా Dr. (వాస్తవంగా చెల్లించిన మొత్తానికి)

To బ్యాంకు ఖాతా

9. భాగస్తులు అప్పులను తీసుకొన్నట్లయితే :

పరిష్కార ఖాతా Dr. (అంగీకరించిన మొత్తమునకు)

To భాగస్తుల మూలధన ఖాతా

10. సంస్థ రద్దుకై కొన్ని ఖర్చులను చేసినచో :

పరిష్కార ఖాతా Dr.

To బ్యాంకు ఖాతా

11. రద్దు ఖర్చులను భాగస్తులు చెల్లించినచో :

పరిష్కార ఖాతా Dr.

To భాగస్తుల మూలధన ఖాతా

12. రద్దుపై వచ్చిన లాభాన్నిగాని, నష్టాన్నిగాని సూచిస్తూ పరిష్కార ఖాతా కొంత నిల్వను చూపించవచ్చు. దీనిని భాగస్తుల మూలధన ఖాతాలకు వారి లాభనష్టాల నిష్పత్తిలో పంచాలి.

లాభం ఉన్నట్లయితే (అంటె క్రెడిటు వైపు ఎక్కువ ఉన్నట్లయితే) :

పరిష్కార ఖాతా Dr.

To భాగస్తుల మూలధన ఖాతాలు

BRAOU

నష్టం వచ్చినట్లయితే (అంటె డెబిటు వైపు ఎక్కువ ఉన్నట్లయితే) :

భాగస్తుల మూలధన ఖాతాలు Dr.

To పరిష్కార ఖాతా

13. భాగస్తులు ఇచ్చిన అడ్వాన్సులను చెల్లించుటకు :

భాగస్తుల అప్పు ఖాతా Dr.

To బాంకు ఖాతా

14. పై చిట్టా పద్దులను, మూలధన ఖాతాలు అస్థిర మూలధన పద్ధతిలో ఉంచుతారని ఊహించుకొని యివ్వడమైనది. స్థిర మూలధన పద్ధతి అమలులో ఉంటే యింతవరకు (భాగస్తుల మూలధన ఖాతాలకు) వ్రాసిన పద్దులను, మూలధన ఖాతాలకుగాక, భాగస్తుల కరెంటు ఖాతాలకు వ్రాస్తారు. కరెంటు ఖాతాలలోని నిల్వలను యిపుడు మూలధన ఖాతాలకు మళ్ళిస్తారు.

కరెంటు ఖాతాలో క్రెడిటు వైపు ఎక్కువ ఉంటె పద్దు :

భాగస్థుని కరెంటు ఖాతా Dr.

To భాగస్థుని మూలధనం ఖాతా

కరెంటు ఖాతా డెబిటు వైపు ఎక్కువ ఉంటె పద్దు :

భాగస్థుని మూలధన ఖాతా Dr.

To భాగస్థుని కరెంటు ఖాతా

15. ఈ దశలో యింక భాగస్థులకు మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. ఒక్కొక్కప్పుడు భాగస్థుని మూలధనం ఖాతా డెబిటు నిల్వను చూపిస్తూ ఉండవచ్చు. అంటే అతని నుండి సంస్థకు డబ్బురావలసి ఉన్నదన్నమాట. అట్టి భాగస్థులు అవసరమైన మొత్తాన్ని తీసుకువస్తారు. మిగిలిన భాగస్థులకు (క్రెడిటు నిల్వ చూపిస్తున్న ఖాతా) వారికి యివ్వవలసిన మొత్తము చెల్లిస్తారు. భాగస్థుని మూలధన ఖాతా డెబిటు నిల్వను చూపిస్తుంటే, అతని నుండి వచ్చిన నగదుకు:

బాంకు ఖాతా Dr.

To ఆ సంబంధించిన భాగస్థుని మూలధన ఖాతా

భాగస్థుని మూలధన ఖాతా క్రెడటు నిల్వను చూపిస్తుంటె, అతనికి నగదు చెల్లింపుకు:

అసంబంధిత భాగస్థుని మూలధన ఖాతా Dr.

To బాంకు ఖాతా

ఈ దశలో అన్ని ఖాతాలు మూసివేయబడతాయి.

ఒక్కొక్కప్పుడు, ఒక ఆస్తిపై (ఉదాహరణకు గుడ్ విల్) కొంత మొత్తం వసూలైందని ప్రశ్నలలో యివ్వవచ్చు. సంస్థ రద్దుకాక ముందున్న ఆస్థి అప్పుల పట్టీలో అటువంటి అంశమే ఉండి ఉండకపోవచ్చు. అదే విధంగా రద్దుకాకముందున్న ఆస్థి అప్పుల పట్టీలో అటువంటి అప్పు కనుపించకపోయినా, ఆ అప్పుపై కొంత మొత్తం చెల్లించినట్లుగా యివ్వవచ్చు. అట్టి సందర్భాలలో రద్దుకాకముందున్న ఆస్థి అప్పుల పట్టీలో అటువంటి ఆస్థి అప్పుల అంశాలు "సున్న" నిల్వలతో ఉన్నాయని, పరిష్కార ఖాతాకు మళ్ళించబడి ఉన్నాయని అనుకోవచ్చు. అందువలన పైన ఉదాహరించిన అకౌంటింగు విధానము సరిపోతుంది. వేరే సర్దుబాట్లు ఏమీ అవసరం లేదు.

భాగస్వామి ప్రవేశము, విరమణ, మరణములలోవలె గుడ్ విల్ కు ప్రత్యేకమైన పద్దులు ఏమీ అవసరంలేదు. దానిని యితర ఆస్థులవలెనే (ఉంటే) భావించి, ఇతర ఆస్థులతోబాటు పరిష్కార ఖాతాకు మళ్లిస్తారు.

పై పద్ధతిని ఈ దిగువ ఉదాహరణలలో వివరించడము జరిగింది.



BRAOU

**ఉదాహరణ – 1**

శ్యాం, సుందర్ లు భాగస్వామ్యంలో ఉంటూ లాభనష్టాలను 3 : 2 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. డిశంబరు 31, 1985 న వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 10,560 | బాంకులో నగదు | 7,260 |
| ఆగంతుకాలకై రిజర్వు | 10,000 | పెట్టుబడులు | 41,600 |
| బాంకు ఓవరు డ్రాఫ్టు | 20,000 | ఋణగ్రస్థులు | 39,200 |
| శ్యాం మూలధనము | 1,20,000 | సరుకు | 17,500 |
| సుందర్ మూలధనము | 40,000 | ఫర్నీచరు | 5,000 |
| | | భవనాలు | 90,000 |
| | 2,00,560 | | 2,00,560 |

వారు పై తేదీన భాగస్వామ్యాన్ని రద్దు చేయదలచారు. నగదు, పెట్టుబడులు తప్ప మిగతా ఆస్థులను జనవరి 15, 1986న రూ. 1,38,000 లకు అమ్మారు. పెట్టుబడులను రు. 44,000 లకు సుందర్ తీసుకున్నాడు. అతడు బాంకు ఓవరు డ్రాఫ్టును చెల్లించుటకు అంగీకరించాడు. పరిష్కార ఖర్చులు రూ. 2,200 అయినాయి. ఋణదాతలకు పూర్తి పరిష్కారముగా రూ. 10,060 చెల్లించారు.

జనవరి 20,1986 న పూర్తి అయిన రద్దుకు, చిట్టా పద్దులను, ఆవర్జా ఖాతాలను చూపండి.

**జవాబు**

BRAOU

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1985 | పరిష్కార ఖాతా | Dr. | 1,93,300 | |
| డిశం.31 | To భవనాల ఖాతా | | | 90,000 |
| | To ఫర్నీచరు ఖాతా | | | 5,000 |
| | To సరుకు ఖాతా | | | 17,500 |
| | To ఋణగ్రస్థుల ఖాతా | | | 39,200 |
| | To పెట్టుబడుల ఖాతా | | | 41,600 |
| | (ఆస్థులను పరిష్కార ఖాతాకు మళ్ళించుటకు) | | | |
| డిశం.31 | ఋణదాతల ఖాతా | Dr. | 10,560 | |
| | బాంకు ఓవరు డ్రాఫ్టు ఖాతా | Dr. | 20,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 30,560 |
| | (అప్పులను పరిష్కార ఖాతాకు మళ్ళించుటకు) | | | |

| | | | |
|---|---|---|---|
| 1986 | బాంకు ఖాతా Dr. | 1,38,000 | |
| జన. 15 | To పరిష్కార ఖాతా | | 1,38,000 |
| | (ఆస్తులపై వసూలైన మొత్తమునకు) | | |
| „ 20 | సుందర్ మూలధనము ఖాతా Dr. | 44,000 | |
| | To పరిష్కార ఖాతా | | 44,000 |
| | (పెట్టుబడులను సుందర్ తీసుకున్నందుకు) | | |
| „ 20 | పరిష్కార ఖాతా Dr. | 20,000 | |
| | To సుందర్ మూలధనము ఖాతా | | 20,000 |
| | (బాంకు ఓవరుడ్రాఫ్టును సుందర్ తీసుకున్నందులకు) | | |
| „ 20 | పరిష్కార ఖాతా Dr. | 2,200 | |
| | To బాంకు ఖాతా | | |
| | (చెల్లించిన పరిష్కార ఖర్చులకు) | | |
| „ 20 | పరిష్కార ఖాతా Dr. | 10,060 | |
| | To బాంకు ఖాతా | | 10,060 |
| | (ఋణదాతలకు పూర్తిగా పరిష్కారము చేసినందులకు) | | |
| „ 20 | ఆగంతుకాలకై రిజర్వు ఖాతా Dr. | 10,000 | |
| | To శ్యాం మూలధనము ఖాతా | | 6,000 |
| | To సుందర్ మూలధనము ఖాతా | | 4,000 |
| | (భాగస్థులకు రిజర్వు మళ్ళించినందులకు) | | |
| „ 20 | శ్యాం మూలధనము ఖాతా Dr. | 7,800 | |
| | సుందర్ మూలధనము ఖాతా Dr. | 5,200 | |
| | To పరిష్కార ఖాతా | | 13,000 |
| | (పరిష్కారముపై వచ్చిన నష్టాన్ని మళ్ళించుటకు) | | |
| „ 20 | శ్యాం మూలధనము ఖాతా Dr. | 1,18,200 | |
| | సుందర్ మూలధనము ఖాతా Dr. | 14,800 | |
| | To బాంకు ఖాతా | | 1,33,000 |
| | (భాగస్థులకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించినందులకు) | | |

BRAOU

ఆవర్జా

పరిష్కార ఖాతా

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| 1985 డిశం. 31 | To వివిధ ఆస్తులు | 1,93,300 | 1985 డిశం.31 | By వివిధ అప్పులు | 30,560 |
| 1986 జన. 20 | బాంకు ఖాతా (ఖర్చులు) | 2,200 | 1986 జన.15 | „ బాంకు (ఆస్తుల అమ్మకం) | 1,38,000 |
| „ 20 | బాంకు ఖాతా (ఋణదాతలు) | 10,060 | „ 20 | „ సుందర్ మూల ధనం ఖాతా (పెట్టుబడులు) | 44,000 |
| „ 20 | „ సుందర్ మూలధనం ఖాతా (బాంకు ఓవరు డ్రాఫ్టు) | 20,000 | „ 20 | „ శ్యాం మూలధనం ఖాతా (3/5 నష్టము) | 7,800 |
| | | | " 20 | „ సుందర్ మూలధనం ఖాతా (2/5 నష్టము) | 5,200 |
| | | 2,25,560 | | | 2,25,560 |

బాంకు ఖాతా

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| 1985 డిశం.31 | To తెచ్చిన నిల్వ | 7,260 | 1986 జన. 20 | By పరిష్కార ఖాతా (ఖర్చులు) | 2,200 |
| 1986 జన. 15 | „ పరిష్కార ఖాతా | 1,38,000 | జన. 20 | „ పరిష్కార ఖాతా (ఋణదాతలు) | 10,060 |
| | | | „ 20 | „ శ్యాం మూల ధనం ఖాతా | 1,18,200 |
| | | | „ 20 | „ సుందరం మూలధన ఖాతా | 14,800 |
| | | 1,45,260 | | | 1,45,260 |

శ్యాం మూలధనం ఖాతా

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| 1986 జన. 20 | To పరిష్కార ఖాతా (నష్టం) | 7,800 | 1985 డిశం.31 | By తెచ్చిన నిల్వ ఆగంతుకాలపై | 1,20,000 |
| " 20 | " బాంకు ఖాతా | 1,18,200 | 1986 జన. 20 | రిజర్వు ఖాతా | 6,000 |
| | | 1,26,000 | | | 1,26,000 |



BRAOU

| Dr. | | సుందర్ మూలధనం ఖాతా | | | Cr. |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| 1986<br>జన. 20 | To పరిష్కార ఖాతా (పెట్టుబడులు) | 44,000 | 1985<br>డిసెం. 31 | By తెచ్చిన నిల్వ | 40,000 |
| " 20 | To పరిష్కార ఖాతా (నష్టం) | 5,200 | 1986<br>జన. 20 | " ఆగంతుకాలపై రిజర్వు ఖాతా | 400 |
| " 20 | " బాంకు ఖాతా | 14,000 | " 20 | " బాంకు ఓవరు డ్రాఫ్టు ఖాతా | 20,000 |
| | | 64,000 | | | 64,000 |

**అవగాహన ప్రశ్న -1**

a) పరిష్కార ఖాతాను ఎందుకు తయారు చేస్తారు?

b) పరిష్కార ఖాతాకు మళ్ళించిన ఆస్తులపై సొమ్ము వసూలైనప్పుడు రాయాల్సిన చిట్టా పద్దు ఏది?

c) సంస్థ అప్పులను భాగస్థుడు తీసుకొన్నప్పుడు రాయాల్సిన పద్దు ఏది?

BRAOU

**ఉదాహరణ - 2**

డిశంబరు 31,1985న అర్జున్, భీమ్‌ల యొక్క ఆస్తి అప్పుల పట్టీ ఈ విధంగా ఉంది. ఆ తేదీన వారు సంస్థను రద్దు చేయ నిశ్చయించారు.

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 60,000 | బాంకులో నగదు | | 17,000 |
| చెల్లింపు హుండీలు | 16,000 | సరుకు | | 10,000 |
| శ్రీమతి అర్జున్ అప్పు | 10,000 | పెట్టుబడులు | | 20,000 |
| శ్రీమతి భీమ్ అప్పు | 20,000 | ఋణగ్రస్థులు | 40,000 | |
| రిజర్వు నిధి | 20,000 | తీ. రానిబాకీలకై ఏర్పాటు | 4,000 | 36,000 |
| పెట్టుబడుల హెచ్చుతగ్గుల నిధి | 2,000 | భవనాలు | | 70,000 |
| అర్జున్ మూలధనము | 30,000 | గుడ్ విల్ | | 8,000 |
| భీమ్ మూలధనము | 10,000 | లాభనష్టాల ఖాతా | | 7,000 |
| | 1,68,000 | | | 1,68,000 |

a. భీమ్ పెట్టుబడులలో సగాన్ని, 10 శాతము తగ్గింపుకు తీసుకోగా, మిగిలినవి రూ. 9,000 వసూలయాయి.

b. అర్జున్, శ్రీమతి అర్జున్ అప్పును తాను చెల్లిస్తానని, సరుకును రూ.8,000 లకు తీసుకున్నాడు.

c. ఋణగ్రస్థులు, భవనాలు, గుడ్‌విల్ లపై 1,80,000 వసూలయింది.

d. ఋణదాతలను, చెల్లింపు హుండీలను రూ.75,620 లను పూర్తిగా పరిష్కారము చేసుకున్నారు.

e. ఆఫీసులో ఉన్న పాత టైపురైటరును, భీమ్ రూ.600 లకు తీసుకున్నాడు.

f. పరిష్కార ఖర్చులు రూ. 2,000 అయ్యాయి.

రద్దును నమోదు చేయుటకు అవసరమైన చిట్టా పద్దులను, ఆవర్జా ఖాతాలను యిమ్ము.

**జవాబు :**

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| పరిష్కార ఖాతా | Dr. | | 1,48,000 | |
| To సరుకు ఖాతా | | | | 10,000 |
| " పెట్టుబడుల ఖాతా | | | | 20,000 |
| " ఋణగ్రస్థుల ఖాతా | | | | 40,000 |
| " భవనాల ఖాతా | | | | 70,000 |
| " గుడ్‌విల్ ఖాతా | | | | 8,000 |
| (ఆస్తులను పరిష్కారఖాతాకు మళ్ళించుటకు) | | | | |
| వివిధ ఋణగ్రస్తుల ఖాతా | Dr. | | 60,000 | |
| చెల్లింపు హుండీల ఖాతా | Dr. | | 16,000 | |
| రాని బాకీలకై ఏర్పాటు ఖాతా | Dr. | | 4,000 | |
| పెట్టుబడుల హెచ్చు తగ్గులనిధి | Dr. | | 2,000 | |
| To పరిష్కార ఖాతా | | | | 82,000 |
| (బాధ్యతలను మళ్ళించుటకు చిట్టాపద్దు) | | | | |
| శ్రీమతి అర్జున్ అప్పుఖాతా | Dr. | | 10,000 | |
| To అర్జున్ మూలధనము ఖాతా | | | | 10,000 |
| (శ్రీమతి అర్జున్ అప్పును మళ్ళించుటకు) | | | | |
| అర్జున్ మూలధనము ఖాతా | Dr. | | 8,000 | |
| To పరిష్కార ఖాతా | | | | 8,000 |
| (సరుకుని తీసుకున్నందుకు) | | | | |
| భీమ్ మూలధనము ఖాతా | Dr. | | 9,600 | |
| To పరిష్కార ఖాతా | | | | 9,600 |
| (పెట్టుబడులలో సగాన్ని రూ. 9,000 లకు టైపురైటరును రూ. 600 లకు తీసుకున్నందుకు) | | | | |
| బాంకు ఖాతా | Dr. | | 1,89,000 | |
| To పరిష్కార ఖాతా | | | | 1,89,000 |
| (పెట్టు బడులపై రూ.9,000 ఇతర ఆస్తులపై రూ.18,000లు వసూలైనందుకు) | | | | |

BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| | పరిష్కార ఖాతా Dr.<br>To బ్యాంకు ఖాతా<br>(ఋణదాతలను, చెల్లింపు హుండీలను పూర్తిగా పరిష్కారము చేసుకున్నందుకు) | | 75,620 | 75,620 |
| | పరిష్కార ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(పరిష్కారపు ఖర్చులు చెల్లించినందుకు) | | 2,000 | 2,000 |
| | పరిష్కార ఖాతా Dr.<br>To అర్జున్ మూలధన ఖాతా<br>" భీమ్ మూలధన ఖాతా<br>(పరిష్కార లాభాన్ని మళ్ళించుటకు) | | 62,980 | 31,490<br>31,490 |
| | రిజర్వునిధి ఖాతా Dr.<br>To అర్జున్ మూలధన ఖాతా<br>" భీమ్ మూలధన ఖాతా<br>(సాధారణ రిజర్వు పంచినందుకు) | | 20,000 | 10,000<br>10,000 |
| | అర్జున్ మూలధన ఖాతా Dr.<br>భీమ్ మూలధన ఖాతా Dr.<br>To లాభనష్టాల ఖాతా<br>(లాభనష్టాల ఖాతా డెబిటు నిల్వను పంచినందులకు) | | 3,500<br>3,500 | 7,000 |
| | శ్రీమతి భీమ్ అప్పుఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(శ్రీమతి భీమ్ అప్పు చెల్లించినందులకు) | | 10,000 | 10,000 |
| | అర్జున్ మూలధన ఖాతా Dr.<br>భీమ్ మూలధన ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(చెల్లించవలసిన మొత్తములను చెల్లించినందున) | | 69,990<br>38,390 | 1,08,380 |

BRAOU

ఆవర్జా

Dr. **పరిష్కార ఖాతా** Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1985<br>డిశం. 31 | To వివిధ ఋణ గ్రస్తులు | 1,48,000 | 1985<br>డిసెం.31 | By వివిధ అప్పులు | 82,000 |
| | " బాంకు (అప్పులు) | 75,620 | | " అర్జున్ మూలధన ఖాతా (సరుకు) | 8,000 |
| | " బాంకు (ఖర్చులు) | 2,000 | | " బాంకు (ఆస్థుల అమ్మకం) | 1,89,000 |
| | " అర్జున్ మూలధన ఖాతా | 31,490 | | " భీమ్ మూలధన ఖాతా | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | " భీమ్ మూలధన ఖాతా | 31,490 | | (పెట్టుబడులు) | 9,600 |
| | | 2,88,600 | | | 2,88,600 |

Dr. **బ్యాంకు ఖాతా** Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1985 డిశం.31 | To తెచ్చిన నిల్వ | 17,000 | 1985 డిశం.31 | By పరిష్కార ఖాతా (అప్పులు) | 75,620 |
| | " పరిష్కార ఖాతా (ఆస్థుల అమ్మకం) | 1,89,000 | | " పరిష్కార ఖాతా (ఖర్చులు) | 2,000 |
| | | | | " శ్రీమతి బీమ్ (అప్పుల ఖాతా) | 20,000 |
| | | | | " అర్జున్ మూలధన ఖాతా | 69,990 |
| | | | | " హీమ్ మూలధన ఖాతా | 38,390 |
| | | 2,06,000 | | | 2,06,000 |

Dr. అర్జున్ మూలధనం ఖాతా Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| | To లాభనష్టాల ఖాతా | 3,500 | 1985 డిసెం.31 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| | " పరిష్కార ఖాతా(సరుకు) | 8,000 | | " రిజర్వు నిధి ఖాతా | 10,000 |
| | " బాంకు ఖాతా | 69,990 | | " శ్రీమతి అర్జున్ అప్పు ఖాతా | 10,000 |
| | | | | " పరిష్కార ఖాతా (లాభం) | 31,490 |
| | | 81,490 | | | 81,490 |

Dr. **భీమ్ మూలధనం ఖాతా** Cr.

| | | రూ. | 1985 | | రూ. |
|---|---|---|---|---|---|
| | To లాభనష్టాలఖాతా | 3,500 | డిసెం.31 | By తెచ్చిన నిల్వ | 10,000 |
| | " పరిష్కారఖాతా (పెట్టుబడులు, బైపు రైటరు) | 9,600 | | " రిజర్వునిధి ఖాతా | 10,000 |
| | " బాంకు ఖాతా | 38,390 | | " పరిష్కార ఖాతా (లాభం) | 31,490 |
| | | 51,490 | | | 51,490 |

BRAOU

ఉదాహరణ-3

అమర్, భారత్, చాంద్ లు 5:3:2 నిష్పత్తిలో లాభనష్టాలను పంచుకుంటూ ఒక సంస్థలో భాగస్థులుగా ఉన్నారు. వారికి వ్యాపారము రెండు పట్టణాలలో అంటే హైదరాబాదు, మద్రాసు పట్టణాలలో ఉంది. సెప్టెంబరు 30, 1985న వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 9,830 | బాంకులో నగదు | 11,400 |
| అమర్ మూలధనము | 30,000 | చేతిలో నగదు | 1,150 |
| భారత్ మూలధనము | 24,000 | గుడ్ విల్ | 10,000 |
| చాంద్ మూలధనము | 12,000 | వివిధ ఋణగ్రస్థులు: హైదరాబాదు | 41,250 |
| | | మద్రాసు | 19,750 |
| అమర్ కరెంటు ఖాతా | 15,100 | | |
| | | భారత్ కరెంటు ఖాతా | 5,150 |
| | | చాంద్ కరెంటు ఖాతా | 2,230 |
| | 90,930 | | 90,930 |

వారు సంస్థను రద్దు చేయ నిశ్చ యించారు. భారత్ హైదరాబాదు వ్యాపారాన్ని, చాంద్ మద్రాసు వ్యాపారాన్ని వాటి ఆస్థి అప్పులతో తీసుకొనుటకు అంగీకరించారు. భారత్ , చాంద్ లు వారు తీసుకున్న వ్యాపారపు గుడ్ విల్ కు గాను అమర్ కు రూ 30,000 చెల్లించాలి. (హైదరాబాదు వ్యాపారానికి రూ. 18,000 మద్రాసు వ్యాపారానికి రూ. 12,000). మద్రాసు కార్యాలయము యొక్క అద్దె, నెలకు రూ. 500 చొ॥న రెండు నెలలకు చెల్లించవలసి ఉన్నది. ఈ మొత్తము ఋణదాతలలో కలసి ఉన్నది. మిగిలిన ఋణదాతలు హైదరాబాదు వ్యాపారమునకు సంబంధించినవారు. ఋణగ్రస్థులను 2 శాతము డిస్కౌంటుతో తీసుకోవాలి.

జవాబు

బాంకు ఖాతా

| Dr. | రూ. | Cr. | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 11,400 | By అమర్ మూలధన ఖాతా | 69,490 |
| " నగదు ఖాతా | 1,150 | | |
| " భారత్ మూలధన ఖాతా | 34,111 | | |
| " చాంద్ మూలధన ఖాతా | 22,829 | | |
| | 69,490 | | 69,490 |

పరిష్కార ఖాతా

| Dr. | రూ. | Cr. | రూ. |
|---|---|---|---|
| To వివిధ ఆస్థులు | 71,000 | By ఋణదాతలు | 9,830 |
| | | " భారత్ కరెంటు ఖాతా (హైదరాబాదు వ్యాపారపు విలువ) | 31,595 |
| | | " చాంద్ కరెంటు ఖాతా (మద్రాసు వ్యాపారపు విలువ) | 18,355 |
| | | " అమర్ కరెంటు ఖాతా $\frac{5}{10}$ నష్టం | 5,610 |



BRAOU

| | | | |
|---|---|---|---|
| | | " భరత్ కరెంటు ఖాతా $\frac{3}{10}$ నష్టం | 3,366 |
| | | " చాంద్ కరెంటు ఖాతా 2/10 నష్టం | 2,244 |
| | 71,000 | | 71,000 |

Dr. **అమర్ కరెంటు ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా (నష్టం) | 5,610 | By తెచ్చిన నిల్వ | 15,100 |
| " అమర్ మూలధనం ఖాతా | 39,490 | " గుడ్ విల్ ఖాతా | 30,000 |
| | 45,100 | | 45,100 |

Dr. **భారత్ కరెంటు ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 5,150 | By భారత్ మూలధనం ఖాతా | 58,111 |
| " పరిష్కార ఖాతా (వ్యాపార విలువ) | 31,595 | | |
| " పరిష్కార ఖాతా (నష్టం) | 3,366 | | |
| " గుడ్ విల్ ఖాతా | 18,000 | | |
| | 58,111 | | 58,111 |

BRAOU

Dr. **చాంద్ మూలధన ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 2,230 | By చాంద్ మూలధన ఖాతా | 34,829 |
| " పరిష్కార ఖాతా (వ్యాపార విలువ) | 18,355 | | |
| " పరిష్కార ఖాతా (నష్టం) | 2,244 | | |
| " గుడ్ విల్ ఖాతా | 12,000 | | |
| | 34,829 | | 34,829 |

Dr. అమర్ మూలధన ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To బాంకు ఖాతా (నగదు చెల్లింపు) | 69,490 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| | | " అమర్ కరెంటు ఖాతా | 39,490 |
| | 69,490 | | 69,490 |

| Dr. | భారత్ మూలధన ఖాతా | | Cr. |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To భారత్ కరెంటు ఖాతా | 58,111 | By తెచ్చిన విల్వ | 24,000 |
| | | " బాంకు ఖాతా (తీసుకువచ్చిన నగదు) | 34,111 |
| | 58,111 | | 58,111 |

| Dr. | చాంద్ మూలధన ఖాతా | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To చాంద్ కరెంటు ఖాతా | 34,829 | By తెచ్చిన విల్వ | 12,000 |
| | | " బాంకు ఖాతా (తీసుకువచ్చిన నగదు) | 22,829 |
| | 34,829 | | 34,829 |

నోటు

తీసుకున్న వ్యాపార విలువను ఈ విధంగా లెక్కించడమైనది

| | భారత్ | | చాంద్ | |
|---|---|---|---|---|
| | రూ. | | రూ. | |
| వివిధ ఋణగ్రస్థులు | 41,250 | | 19,750 | |
| తీ: 2% డిస్కౌంటు | 825 | 40,425 | 395 | 19,355 |
| తీ: చెల్లించవలసిన అద్దె | – | | 1,000 | |
| ఇతర ఋణదాతలు | 8,830 | 8,830 | – | 1,000 |
| | | 31,595 | | 18,355 |

## 16.6 సారాంశం

భాగస్థుడు విరమణ చేసినపుడు/మరణించినపుడు, సాధారణంగా మిగిలిన భాగస్థులు వ్యాపారాన్ని, కొనసాగిస్తారు. అయితే మిగిలిన భాగస్థులు కొనసాగించుటకు నిశ్చయించకపోతే సంస్థ రద్దు అవుతుంది. సంస్థ యితర కారణాలకు కూడా రద్దు కావచ్చును.

రద్దు అయినపుడు భాగస్థుల ఖాతాలు ఒడంబడిక ప్రకారము పరిష్కరించవలసి ఉంటుంది. అయితే ప్రత్యేకమైన ఒడంబడిక ఏమీ లేకపోయినట్లయితే భాగస్వామ్య చట్టము సెక్షనులు 48 నుండి 50 లలో గల నియమములననుసరించి చేయవలసి ఉంటుంది.

సంస్థ రద్దు అయినపుడు ఆస్థులను అమ్మి అప్పులను చెల్లించవలసి ఉంటుంది. అంతా పూర్తి అయినపుడు అన్ని ఖాతాలు మూసుకుంటాయి.

ఒక్కొక్కప్పుడు, సంస్థ రద్దు జరిగితే భాగస్థుల ఖాతాలు డెబిట్ నిల్వను చూపించవచ్చు, అట్టి భాగస్థుడు అవసరమైన నగదును తీసుకువస్తే మిగిలిన భాగస్థుల ఖాతాలు పరిష్కరించవచ్చును.

BRAOU

## 16.7 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1.సంస్థను రద్దు చేస్తున్నపుడు దానికి కలిగిన లాభాన్ని లేదా నష్టాన్ని తెలుసుకోవడం కోసం.

(b) బ్యాంకు ఖాతా Dr.
To పరిష్కార ఖాతా
(ఆస్తులపై సొమ్ము వసూలైనందువల్ల)

(c) పరిష్కార ఖాతా Dr.
To భాగస్తుని మూలధనం ఖాతా
(అప్పులను భాగస్థుడు స్వీకరించినందువల్ల)

## 16.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

ఎ. క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. ఏ పరిస్థితులలో సంస్థ రద్దు అవుతుంది?
2. సంస్థ పుస్తకాలలో వ్రాయని ఆస్తులను, అప్పులను రద్దు సమయంలో ఏ విధంగా పరిగణిస్తారు.?
3. సంస్థను రద్దు చేసినప్పుడు ఆస్తులను అమ్మగా వచ్చిన మొత్తాన్ని ఏవిధంగా వినియోగిస్తారు?
4. పరిష్కార నష్టం అంటే ఏమిటి? దానిని ఎలా పంచుతారు?

**అభ్యాసాలు**

1. క్రిష్ణ, బలరాంల ఆస్థి అప్పుల పట్టీ డిశంబరు 31, 1985న యిలా ఉంది. ఆ తేదీన వారు సంస్థను రద్దు చేయుటకు నిశ్చయించారు.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| మూలధనము : క్రిష్ణ | 30,000 | బాంకులో నగదు | 7,000 |
| బలరాం | 40,000 | సరుకు | 35,600 |
| వివిధ ఋణదాతలు | 26,000 | ఋణగ్రస్థులు | 24,800 |
| క్రిష్ణ నుండి అప్పు | 10,000 | ఫర్నీచరు | 5,600 |
| రిజర్వు | 12,000 | యంత్రాలు | 45,000 |
| | 1,18,000 | | 1,18,000 |

నగదు కాక ఇతర ఆస్థులనుండి రూ. 99,200 వసూలైనది. ఋణదాతలు రూ. 448 డిస్కౌంటు యిచ్చారు. పరిష్కార ఖర్చులు 1,088 అయినాయి.

చిట్టా పద్దులను యిచ్చి, పరిష్కారమునకు సమోదు చేయుటకు అవసరమైన ఆవర్జా ఖాతాలను యిమ్ము. (జవాబు: పరిష్కార నష్టము రూ. 12,440: (క్రిష్ణ, బలరాంలకు వరుసగా రూ. 28,780 రూ. 39,780 చెల్లించాలి)

2. ధర్మ, శర్మ, కర్మలు లాభనష్టాలను 3:2:1 నిష్పత్తిలో పంచుకొంటున్న భాగస్తులు. వారు డిశంబరు 31, 1985 సంస్థను రద్దు చేయ నిశ్చయించారు. వ్యాపారాన్ని శర్మ తీసుకున్నాడు. ఆ తేదీన వారి ఆస్థి అప్పుల పట్టీ యీ విధంగా ఉంది.



BRAOU

| అప్పులు | | | ఆస్తులు | |
|---|---|---|---|---|
| | | రూ. | | రూ. |
| వివిధ ఋణదాతలు | | 28,000 | గుడ్ విల్ | 12,000 |
| మూలధనము : | ధర్మ | 68,000 | వివిధ ఋణగ్రస్థులు | 57,200 |
| | శర్మ | 80,000 | పెట్టుబడులు | 25,200 |
| | కర్మ | 38,400 | యంత్రాలు | 30,000 |
| | | | మోటారు వాహనము | 26,000 |
| | | | సరుకు | 49,200 |
| | | | నగదు | 14,800 |
| | | 2,14,400 | | 2,14,400 |

ధర్మ పెట్టుబడులను రూ. 22,000 లకు, మోటారు వాహనాన్ని రూ. 28,000లకు తీసుకున్నాడు. యితర ఆస్థులను, అప్పులను శర్మ పుస్తకము విలువలకు తీసుకున్నాడు. యంత్రాలు, సరుకుని మాత్రం వరుసగా రూ. 32,800 లకు, రూ. 42,000 లకు తీసుకున్నాడు.

అవసరమైన మొత్తంభాగస్థులుతీసుకువచ్చారని ఊహించి భాగస్థుల మూలధన ఖాతాలను యివ్వుు.

**జవాబు:** పరిష్కార లాభం : రూ. 2,400 శర్మ రూ. 43,200 తీసుకువస్తాడు. ధర్మ, కర్మలకు వరుసగా రూ. 19,200, రూ. 38,800 చెల్లించాలి).

## 16.8 సిఫారసు చేసిన పుస్తకాలు

1. తెలుగు అకాడమి : ఉన్నత వ్యాపార గణక శాస్త్రం.
2. Gupta . R.L. Radhaswamy. M. : Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi.

BRAOU

# భాగం – 17 : భాగస్థుని దివాలా

విషయక్రమం

17.0 ఉద్దేశాలు
17.1 పరిచయం
17.2 దివాలా పర్యవసానాలు
17.3 దివాలా వల్ల కలిగిన నష్టం
17.4 గార్నర్ Vs. ముర్రే కేసులోని తీర్పు
17.5 మూలధన నిష్పత్తి
17.6 భాగస్థులలో కొంత మంది భాగస్థులు దివాలా తీసినప్పుడు అనుసరించే విధానం
17.7 అందరు భాగస్థులు దివాల తీసినప్పుడు అవలంబించే విధానం
17.8 సారాంశం
17.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
17.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
17.11 సిఫారసు చేసిన పుస్తకాలు
17.12 పదకోశం

## 17.0 ఉద్దేశాలు

BRAOU

భాగస్థులలో ఒకరు లేదా కొందరు లేదా అందరూ దివాలా తీసినప్పుడు దానిని సంస్థ పుస్తకాలలో రాయాల్సి ఉంటుంది. ఒక భాగస్థుడు దివాలా తీసినప్పుడు పాటించాల్సిన గణక విధానాన్ని ఈ భాగంలో వివరించడమైనది.

ఈ భాగాన్ని పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత, మీరు :

- భాగస్థుని దివాలా వల్ల కలిగే పరిణామాలను వివరించ గలగాలి
- దివాలా వల్ల ఏర్పడిన నష్టాన్ని ఆర్థికస్థోమత గల భాగస్థులకు పంచ గలగాలి
- గార్నర్ Vs. ముర్రే కేసులో ఇచ్చిన తీర్పు ప్రకారం భాగస్థుల మూలధన నిష్పత్తిని గణనచేయ గలగాలి.

## 17.1 పరిచయం

సంస్థ రద్దు అయినపుడు భాగస్థుల మూలధన ఖాతాలు ఎలా పరిష్కారమవుతాయో క్రిందటి భాగంలో తెలుసుకున్నాము. మనం తెలుసుకున్న పద్ధతి సంస్థ అప్పులు తీర్చగల స్థితిలో ఉన్నప్పుడు, దాని భాగస్థులందరూ కూడా అప్పు తీర్చగల స్థితిలో ఉన్నప్పుడు మాత్రమే వర్తిస్తుంది. ఒకొక్కొక్కప్పుడు కొంతమంది భాగస్థుల మూలధన ఖాతాలు డెబిటు నిల్వను చూపించవచ్చు. వారు అప్పులు తీర్చగల శక్తి కలిగి ఉన్నప్పుడు, అవసరమైన నగదును తీసుకువస్తారు. అటువంటప్పుడు మిగిలిన భాగస్థుని (ల) ఖాతా (ల) ను పరిష్కారం చేయటంలో కష్టం ఏమీ ఉండదు.

ఉదాహరణకు, ఒక భాగస్థుని ఖాతా డెబిటు నిల్వను చూపిస్తోందని, అతను దివాలా తీయుటవలన సంస్థకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించే స్థితిలోలేడని అనుకుందాము. ఆ మొత్తము సంస్థకు నష్టము అవుతుంది.

యింతవరకు మనము వ్యాపార నష్టాలను, రద్దువలన వచ్చే నష్టాలను మాత్రమే చూశాము. అట్టి నష్టాలను అందరు భాగస్థులు వారి లాభనష్టాల నిష్పత్తిలో పంచుకున్నారు. యిప్పుడు, భాగస్థుడు దివాలా తీయుటవలన వచ్చిన నష్టాన్ని యితర భాగస్థులు ఎలా భరించాలి అనే ప్రశ్న ఉదయిస్తుంది. దీనిని ఈ భాగంలో తెలుసుకుందాము.

## 17.2 దివాలా పర్యవసానాలు

ఒక భాగస్థుడు దివాలా తీసినట్టుగా కోర్టు నిర్ణయించినట్లయితే, కోర్టు నిర్ణయపు తేదీ నుండి, అతడు ఆ సంస్థలో భాగస్థుడు కాడు. భాగస్థుల ఒడంబడికలో వేరే నిబంధన లేమైనా ఉంటే తప్ప కోర్టు నిర్ణయపు తేదీ నుండి భాగస్వామ్య సంస్థ కూడా రద్దవుతుంది. ఆ తేదీ నుండి సంస్థ చర్యలవలన కలిగే బాధ్యతలకు దివాలా తీసిన భాగస్థుని ఆస్తి బాధ్యత వహించదు. అదే విధంగా కోర్టు నిర్ణయపు తేదీనుండి దివాలా తీసిన భాగస్థుని చర్యలకు సంస్థ కూడా బాధ్యత వహించదు.

## 17.3 దివాలావలన కలిగే నష్టం

దివాలా తీసిన భాగస్థుని మూలధన ఖాతాలో ఉన్న డెబిటు నిల్వను, సంస్థకు చెల్లించనంతమేరకు, దివాలావలన కలిగిన నష్టం అని అంటారు. అట్టి నష్టాన్ని యితర భాగస్థులు గార్నర్ Vs. ముర్రే కేసులోని నిర్ణయం ప్రకారం భరించవలసి ఉంటుంది.

## 17.4 గార్నర్ Vs. ముర్రే కేసులోని తీర్పు

ఒక భాగస్థుడు దివాలా తీయుటవలన కలిగే నష్టాన్ని, అప్పు తీర్చగల యితర భాగస్థులు ఎలా భరించాలన్నది గార్నర్ Vs. ముర్రే ప్రముఖ కేసులో ఉదయించింది. ఆ కేసులోని న్యాయాధిపతి, ఆస్తులపై వసూళ్ళవలన కలిగే నష్టానికి, ఒక భాగస్థుని మూలధనపు లోటువలన కలిగే నష్టానికి తేడా ఉండాలని అభిప్రాయపడ్డారు. భాగస్థుల మధ్య వేరే ఒప్పందము ఏమీలేకపోయినట్లయితే, దివాలా తీసిన భాగస్థుని మూలధన ఖాతాలో లోటును, అప్పు తీర్చే శక్తిగల యితర భాగస్థులు సంస్థ రద్దుకు ముందున్న తమ మూలధనాల నిష్పత్తిలో పంచుకోవాలని తీర్పు యిచ్చారు.

BRAOU

ఇండియాలో యింతవరకు దీనికి వ్యతిరేకముగా ఏ న్యాయ నిర్ణయము రాలేదు. అయినా, భాగస్వామ్య చట్టము సెక్షను 48 ప్రకారము, సంస్థ ఆస్తులను (భాగస్థులు, నష్టాలను లేదా మూలధనాలలో లోటులను భర్తీచేసేందుకు తీసుకువచ్చిన మొత్తాలు ఏమైనా ఉంటే వాటితో కలిపి) ఋణదాతలకు, భాగస్థుల అప్పులకు చెల్లించిన తరువాత; ప్రతీ భాగస్థునికి మూలధనాలపై నిష్పత్తి ప్రకారము చెల్లించుటకు వినియోగించాలి. యిది గార్నర్ Vs. ముర్రే తీర్పువలెనే ఉంది. ఆ తీర్పు ప్రకారము అప్పు తీర్చే శక్తిగల భాగస్థులు ఆస్తుల వసూళ్ళపై కలిగిన నష్టాన్ని నగదుగా తీసుకువచ్చి, దివాలా తీసిన భాగస్థుని మూలధన ఖాతాలోని లోటును వారి మూలధనాల నిష్పత్తిలో పంచుకోవాలి. అందువలన ఈ నిబంధన ఇండియాలో కూడా వర్తిస్తుంది.

## 17.5 మూలధన నిష్పత్తి

గార్నర్ Vs. ముర్రే తీర్పు ప్రకారము దివాలా తీసిన భాగస్థుని మూలధన ఖాతాలోని నష్టాన్ని అప్పు తీర్చగల ఇతర భాగస్థులు, రద్దుకు ముందున్న తమ మూలధనాల నిష్పత్తిలో భరించాలి. అందువలన వారి మూలధనాల నిష్పత్తిని లెక్కించవలసి ఉంటుంది.

మూలధన ఖాతాలను స్థిర మూలధన పద్ధతిలోగాని, అస్థిర మూలధన పద్ధతిలోను ఉంచవచ్చునని మనం యింతకు ముందు తెలుసుకున్నాము.

### స్థిర మూలధన పద్ధతిలో మూలధన నిష్పత్తి

ఈ పద్ధతి ప్రకారము, వర్తక లాభనష్టాలను, సొంతవాడకాలకు, సొంత వాడకాలపై వడ్డీకి, మూలధనంపై వడ్డీకి, జీతాలు మొ॥ వాటికి సంబంధించిన సర్దుబాటులన్నీ కరెంటు ఖాతాలోనే చేస్తారు కనుక, మూలధన ఖాతాలోనున్న నిల్వయే, రద్దుకు ముందున్న మూలధనాన్ని సూచిస్తుంది. అందువలన దివాలా తీసిన భాగస్థుని మూలధన ఖాతాలోని నష్టాన్ని (అతని కరెంటు ఖాతాలోని నిల్వను అతని మూలధన ఖాతాకు మళ్ళించిన పిదప) అప్పు తీర్చే శక్తిగల ఇతర భాగస్థుల మూలధన ఖాతాలలోని నిల్వల నిష్పత్తిలో పంచుతారు.

### అస్థిర మూలధన పద్ధతిలో మూలధన నిష్పత్తి

ఈ పద్ధతి ప్రకారము, లాభాలకు, సొంతవాడకాలకు మొ॥ వాటికి సంబంధించిన అన్ని సర్దుబాటులను మూలధన ఖాతాలోనే చేస్తారు. అందువలన రద్దుకు ముందున్న మూల ధనం తెలుసుకోవటానికి, పంపిణీచేయని లాభనష్టాలను రద్దు తేదీ వరకు మూలధనంపై వడ్డీని, సొంతవాడకాలను, సొంతవాడకాలపై వడ్డీని మొ॥ వాటిని (ఆస్థి వసూళ్ళపై వచ్చిన నష్టాన్ని మాత్రం తీసుకోకూడదు) దివాలా తీసిన భాగస్థునితో కలిపి, అందరు భాగస్థుల మూలధన ఖాతాలకు నమోదు చేస్తారు. ఆ తరువాత ఉండే మూలధనాల నిల్వల నిష్పత్తిలో, దివాలా తీసిన భాగస్థుని మూలధన ఖాతాలో వచ్చిన నష్టాన్ని భరించాలి.

రద్దుకు ముందున్న మూలధనాలను మాత్రమే లెక్కలోనికి తీసుకొనాలి కనుక, ఆస్థి అప్పుల వసూళ్ళ చెల్లింపులపై వచ్చిన లాభనష్టాలను ఈ లెక్కలోనికి తీసుకొనకూడదు.

గార్నర్ Vs. ముర్రే కేసులోని తీర్పు ప్రకారము అప్పు తీర్చే శక్తిగల యితర భాగస్థులు, వసూళ్ళు చెల్లింపులపై వచ్చిన నష్టాన్ని నగదు రూపంలో తీసుక్కురావాలి. దీని ఉద్దేశం అప్పు తీర్చే శక్తిగల యతర భాస్థుల ఖాతాలను రద్దుకు పూర్వం ఉండే స్థితికి తీసుక్కురావడమే. ఆచరణలో అప్పు తీర్చే శక్తిగల యితర భాగస్థులు నిజంగా నగదును తీసుక్కురాకపోయినా, వారు తీసుకువచ్చినట్లుగా భావించి పద్దులు వ్రాస్తారు. అందుచేత పరిష్కార ఖాతానుండి దివాలా తీయని భాగస్థుల ఖాతాలకు చేసిన అన్ని నమోదులనూ, నగదు ఖాతాకు డెబిటు చేస్తూగాని లేదా క్రెడిటు చేస్తూగాని త్రిప్పి వ్రాస్తారు. అప్పుడు దివాలా తీయని భాగస్థుల మూలధన ఖాతాల నిల్వలను తేల్చి, ఆ తరువాత వచ్చే నిల్వల ప్రాతిపదికపై నిష్పత్తిని లెక్కిస్తారు.

BRAOU

**అవగాహన ప్రశ్న –1**

ఒక భాగస్థుడి దివాలా వల్ల కలిగిన నష్టాన్ని మిగిలిన భాగస్థులకు ఏ విధంగా పంచాలి?

## 17.6 భాగస్థులలో కొంతమంది భాగస్థులు దివాలా తీసినపుడు అనుసరించే విధానం

స్థిర మూలధన పద్ధతిలోను, అస్థిర మూలధన పద్ధతిలోను, కొంతమంది భాగస్థులు దివాలా తీసినపుడు ఏ విధంగా సర్దుబాట్లు చేయాలో ఈ దిగువ ఉదాహరణలలో వివరించడం జరిగింది.

**ఉదాహరణ – 1**

అమల్, బిమల్, కమల్ లు 2:2:1 నిష్పత్తిలో లాభనష్టాలను పంచుకొంటున్న భాగస్థులు. డిశంబరు 31, 1985న వారి ఆస్తి అప్పుల పట్టీ ఈ విధంగా ఉంది. ఆ తేదీన వారు సంస్థను రద్దుచేయదలచారు.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 50,000 | గుడ్ విల్ | 40,000 |
| రిజర్వు | 10,000 | భవనాలు | 40,000 |
| అమల్ మూలధనము | 35,000 | ప్లాంటు, యంత్రాలు | 25,000 |
| బిమల్ మూలధనము | 15,000 | ఋణగ్రస్థులు | 10,000 |
| కమల్ మూలధనము | 5,000 | కమల్ కరెంటు ఖాతా | 15,000 |
| అమర్ కరెంటు ఖాతా | 10,000 | | |
| బిమల్ కరెంటు ఖాతా | 5,000 | | |
| | 1,30,000 | | 1,30,000 |

ఆస్థుల నుండి రు. 42,500 వసూలైంది. రద్దు తేదీన డిస్కౌంటు చేసిన హుండీపై రూ. 3,000 మేరకు బాధ్యత ఉన్నట్లుగా తెలిసింది. రద్దు ఖర్చులు రు. 500 అయ్యాయి. కమల్ దివాలా తీసాడు. అతని నుండి ఏమీ వసూలు కాలేదు.

చిట్టా పద్దులు యిచ్చి ఆవర్జా ఖాతాలను తయారుచేయుము.

జవాబు

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1985<br>డిశం. 31 | పరిష్కార ఖాతా | Dr. | 1,15,000 | |
| | To గుడ్ విల్ ఖాతా | | | 40,000 |
| | " భవనాల ఖాతా | | | 40,000 |
| | " ప్లాంటు యంత్రాల ఖాతా | | | 25,000 |
| | " వివిధ ఋణగ్రస్థుల ఖాతా | | | 10,000 |
| | (ఆస్థులను మళ్ళించుటకు) | | | |

BRAOU

| | | | |
|---|---|---|---|
| " | ఋణదాతల ఖాతా Dr. | 50,000 | |
| | To పరిష్కార ఖాతా | | 50,000 |
| | (ఋణదాతలను మళ్ళించుటకు) | | |
| " | రిజర్వు ఖాతా Dr. | 10,000 | |
| | To అమల్ కరెంటు ఖాతా | | 4,000 |
| | " బిమల్ కరెంటు ఖాతా | | 4,000 |
| | " కమల్ కరెంటు ఖాతా | | 2,000 |
| | (రిజర్వును పంచుటకు) | | |
| " | బాంకు ఖాతా Dr. | 42,500 | |
| | To పరిష్కార ఖాతా | | 42,500 |
| | (ఆస్తులపై వసూలైన మొత్తమునకు) | | |
| " | పరిష్కార ఖాతా Dr. | 500 | |
| | To బాంకు ఖాతా | | 500 |
| | (పరిష్కార ఖర్చులు చెల్లించినందులకు) | | |
| 1985 | | | |
| డిశం. 31 | పరిష్కార ఖాతా Dr. | 53,000 | |
| | To బాంకు ఖాతా | | 53,000 |
| | (ఋణదాతలకు, డిస్కౌంటు చేసిన హుండీలపై బాధ్యతను చెల్లించినందున) | | |
| " | అమల్ కరెంటు ఖాతా Dr. | 30,400 | |
| | బిమల్ కరెంటు ఖాతా Dr. | 30,400 | |
| | కమల్ కరెంటు ఖాతా Dr. | 15,200 | |
| | To పరిష్కార ఖాతా | | 76,000 |
| | (పరిష్కారముపై నష్టాన్ని మళ్ళించుటకు) | | |
| " | కమల్ మూలధనము ఖాతా Dr. | 28,200 | |
| | To కమల్ కరెంటు ఖాతా | | 28,200 |
| | (కమల్ కరెంటు ఖాతా నిల్వను అతని మూలధన ఖాతాకు మళ్ళించుటకు) | | |
| " | అమర్ కరెంటు ఖాతా Dr. | 16,240 | |
| | బిమల్ కరెంటు ఖాతా Dr. | 6,960 | |
| | To కమల్ మూలధనము ఖాతా | | 23,200 |
| | (కమల్ దివాలా తీయుటవలన వచ్చిన నష్టాన్ని అమల్, బిమల్‌లకు వారి మూలధన నిష్పత్తిలో పంచినందున) | | |

BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| " | బిమల్ మూలధన ఖాతా Dr.<br>To బిమల్ కరెంటు ఖాతా<br>(బిమల్ కరెంటు ఖాతా నిల్వను అతని మూలధన ఖాతాకు మళ్ళించినందున) | | 28,360 | 28,360 |
| " | అమల్ మూలధన ఖాతా Dr.<br>To అమర్ కరెంటు ఖాతా<br>(అమర్ కరెంటు ఖాతా నిల్వను అతని మూలధన ఖాతాకు మళ్ళించినందుకు) | | 32,640 | 32,640 |
| 1985<br>డిశం. 31 | బాంకు ఖాతా Dr.<br>To బిమల్ మూలధన ఖాతా<br>(అతని నుండి రావలసిన మొత్తము వచ్చినందులకు) | | 13,360 | 13,360 |
| " | అమల్ మూలధనం ఖాతా Dr.<br>బాంకు ఖాతా<br>(అతనికి చెల్లించవలసిన ధనము చెల్లించినందున) | | 2,360 | 2,360 |

ఆవర్జా :

Dr. పరిష్కార ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To వివిధ ఆస్తులు | 1,15,000 | By ఋణదాతల ఖాతా | 50,000 |
| " బాంకు ఖాతా (ఖర్చులు) | 550 | " బాంకు ఖాతా (ఆస్తులపై వసూలు) | 42,500 |
| " బాంకు ఖాతా (ఋణదాతలు, హుండీలపై బాధ్యత) | 53,000 | " అమల్ కరెంటు ఖాతా $\frac{2}{5}$ నష్టం | 30,400 |
| | | " బిమల్ కరెంటు ఖాతా $\frac{2}{5}$ నష్టం | 30,400 |
| | | " కమల్ కరెంటు ఖాతా $\frac{1}{5}$ నష్టం | 15,200 |
| | 1,68,500 | | 1,68,500 |

BRAOU

Dr. **అమల్ మూలధన ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To అమల్ కరెంటు ఖాతా | 32,640 | By తెచ్చిన నిల్వ | 35,000 |
| " బాంకు ఖాతా | 2,360 | | |
| | 35,000 | | 35,000 |

Dr. **బిమల్ మూలధన ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To బిమల్ కరెంటు ఖాతా | 28,360 | By తెచ్చిన నిల్వ | 15,000 |
| | | " బాంకు ఖాతా | 13,360 |
| | 28,360 | | 28,360 |

Dr. **కమల్ మూలధన ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To కమల్ కరెంటు ఖాతా | 28,200 | By తెచ్చిన నిల్వ | 5,000 |
| | | " అమర్ కరెంటు ఖాతా $\frac{7}{10}$ నష్టం | 16,240 |
| | | " బిమల్ కరెంటు ఖాతా $\frac{3}{10}$ నష్టం | 6,960 |
| | 28,200 | | 28,200 |

BRAOU

Dr. **అమల్ మూలధన ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా $\frac{2}{5}$ నష్టం | 30,400 | By తెచ్చిన నిల్వ | 10,000 |
| " కమల్ మూలధనం ఖాతా $\frac{7}{10}$ నష్టం | 16,240 | " రిజర్వు ఖాతా | 4,000 |
| | | " అమర్ మూలధన ఖాతా | 32,640 |
| | 46,640 | | 46,640 |

Dr. **బిమల్ కరెంటు ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా $\frac{2}{5}$ నష్టం | 30,400 | By తెచ్చిన నిల్వ | 5,000 |
| " కమల్ మూలధన ఖాతా $\frac{3}{10}$ నష్టం | 6,960 | " రిజర్వు ఖాతా | 4,000 |
| | | " బిమల్ మూలధనము ఖాతా | 28,360 |
| | 37,360 | | 37,360 |

Dr. **కమల్ కరెంటు ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 15,000 | By రిజర్వు ఖాతా | 2,000 |
| " పరిష్కార ఖాతా $\frac{1}{5}$ నష్టం | 15,200 | " కమల్ మూలధన ఖాతా | 28,200 |
| | 30,200 | | 30,200 |

Dr. **బ్యాంకు ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా (ఆస్తులపై వసూలు) | 42,500 | By పరిష్కార ఖాతా (ఖర్చులు) | 500 |
| " బిమల్ మూలధన ఖాతా | 13,360 | " పరిష్కార ఖాతా (ఋణ దాతలు, హుండీలపై బాధ్యత) | 53,000 |
| | | " అమల్ మూలధనఖాతా | 2,360 |
| | 55,860 | | 55,860 |

**ఉదాహరణ – 2**

అభిరాం, బల్‌రాం, కుశల్‌రాం మరియు దౌలత్‌రాంలు ఒక సంస్థలో లాభనష్టాలను 4 : 3 : 2 : 1 నిష్పత్తిలో పంచుకుంటూ భాగస్థులుగా ఉన్నారు. సెప్టెంబరు 30, 1985న వారి ఆస్తి అప్పుల పట్టీ ఈ విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 60,000 | చేతిలో నగదు | 3,000 |
| అభిరాం మూలధనము | 1,80,000 | సరుకు | 69,000 |
| బలరాం మూలధనము | 1,20,000 | ప్లాంటు యంత్రాలు | 2,40,000 |
| కుశల్‌రాం మూలధనము | 18,000 | గుడ్‌విల్ | 60,000 |
| | | దౌలత్‌రాం మూలధన ఖాతా | 6,000 |
| | 3,78,000 | | 3,78,000 |

BRAOU

కుశల్‌రాం, దౌలత్‌రాంలు దివాలా తీశారు. కుశల్‌రాం నుండి రూ.3,000 వసూలు కాగా దౌలత్‌రాం ప్రవేటు ఆస్తుల నుండి ఏమీ వసూలు కాలేదు. భాగస్థులు సంస్థను రద్దుచేయ నిశ్చయించారు. సరుకు, ప్లాంటు యంత్రాలు రూ. 1,89,000 వసూలు కాగా, గుడ్‌విల్ నుండి ఏమీ వసూలు కాలేదు. ఋణదాతలపై వాస్తవిక బాధ్యత రు. 72,000 అయింది. పరిష్కారము కొరకు రూ. 18,000 ఖర్చు చేయవలసి వచ్చింది.

రద్దును చూపించుటకు అవసరమైన చిట్టాపద్దులను, అవర్జా ఖాతాలను యిమ్ము.

జవాబు :

చిట్టా

| | | | రూ. | రు. |
|---|---|---|---|---|
| 1) | పరిష్కార ఖాతా | Dr. | 3,69,000 | |
| | To సరుకు ఖాతా | | | 69,000 |
| | " ప్లాంటు యంత్రాల ఖాతా | | | 2,40,000 |
| | " గుడ్‌విల్ ఖాతా | | | 60,000 |
| | (ఆస్థులను మళ్ళించినందుకు) | | | |
| 2) | వివిధ ఋణదాతల ఖాతా | Dr. | 60,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 60,000 |
| | (ఋణదాతలను మళ్ళించినందుకు) | | | |
| 3) | బాంకు ఖాతా | Dr. | 1,89,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 1,89,000 |
| | (ఆస్థులపై వసూలుకు) | | | |
| 4) | పరిష్కార ఖాతా | Dr. | 72,000 | |
| | To బాంకు ఖాతా | | | 72,000 |
| | (ఋణదాతలకు చెల్లించినది) | | | |
| 5) | పరిష్కార ఖాతా | Dr. | 18,000 | |
| | To బాంకు ఖాతా | | | 18,000 |
| | (పరిష్కార ఖర్చులు చెల్లించినందులకు) | | | |
| 6) | అభిరాం మూలధన ఖాతా | Dr. | 84,000 | |
| | బలరాం మూలధన ఖాతా | Dr. | 63,000 | |
| | కుశల్‌రాం మూలధన ఖాతా | Dr. | 42,000 | |
| | దౌలత్‌రాం మూలధన ఖాతా | Dr. | 21,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 2,10,000 |
| | (పరిష్కార నష్టాన్ని పంచుటకు) | | | |
| 7) | బాంకు ఖాతా | Dr. | 3,000 | |
| | To కుశల్‌రాం మూలధన ఖాతా | | | 3,000 |
| | (కుశల్‌రాం నుండి వసూలైన మొత్తమునకు) | | | |
| 8) | బాంకు ఖాతా | Dr. | 1,47,000 | |
| | To అభిరాం మూలధన ఖాతా | | | 84,000 |
| | " బలరాం మూలధన ఖాతా | | | 63,000 |
| | (పరిష్కార నష్టానికి నగదు తీసుకువచ్చినందుకు) | | | |

BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| 9) | అభిరాం మూలధన ఖాతా Dr.<br>బలరాం మూలధన ఖాతా Dr.<br>To కుశల్‌రాం మూలధన ఖాతా<br>(కుశల్‌రాం దివాలాపై నష్టాన్ని - (దివాలా తీయని) ఇతర భాగస్థులకు మూలధన నిష్పత్తిలో పంచుటకు) | | 12,600<br>8,400 | <br><br>21,000 |
| 10) | అభిరాం మూలధన ఖాతా Dr.<br>బలరాం మూలధన ఖాతా Dr.<br>To దౌలత్‌రాం మూలధన ఖాతా<br>(దౌలత్‌రాం దివాలపై నష్టాన్ని - దివాలా తీయని ఇతర భాగస్థులకు మూలధన నిష్పత్తి 3:2లో పంచుటకు) | | 16,200<br>10,800 | <br><br>27,000 |
| 11) | అభిరాం మూలధన ఖాతా Dr.<br>బలరాం మూలధన ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(వారికి చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించినందులకు) | | 1,51,200<br>1,00,800 | <br><br>2,52,200 |

అవర్జా :

Dr. పరిష్కార ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To వివిధ ఆస్థులు | 3,69,000 | By వివిధ ఋణదాతలు | 60,000 |
| " బాంకు ఖాతా (ఖర్చులు) | 1,800 | " బాంకు ఖాతా (ఆస్థులు అమ్మకం) | 1,89,000 |
| " బాంకు ఖాతా (ఋణదాతలు) | 72,000 | " అభిరాం మూలధన ఖాతా $\frac{2}{10}$ నష్టం | 84,000 |
| | | " బలరాం మూలధన ఖాతా $\frac{3}{10}$ నష్టం | 63,000 |
| | | " కుశల్‌రాం మూలధన ఖాతా $\frac{2}{10}$ నష్టం | 42,000 |
| | | " దౌలత్ రాం మూలధన ఖాతా $\frac{1}{10}$ నష్టం | 21,000 |
| | 4,59,000 | | 4,59,000 |

BRAOU

Dr. **అభిరాం మూలధనఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా (నష్టం) | 84,000 | By తెచ్చిన నిల్వ | 1,80,000 |
| " తేల్చిన నిల్వ | 1,80,000 | " బాకు ఖాతా | 84,000 |
| | 2,64,000 | | 2,64,000 |
| " కుశల్ రాం మూలధన ఖాతా $\frac{3}{5}$ నష్టం | 12,600 | " తెచ్చిన నిల్వ | 1,80,000 |
| " దౌలత్ రాం మూలధన ఖాతా $\frac{3}{5}$ నష్టం | 16,200 | | |
| " బాంకు ఖాతా | 1,51,200 | | |
| | 1,80,000 | | 1,80,000 |

Dr. **బలరాం మూలధనఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా నష్టం | 63,000 | By తెచ్చిన నిల్వ | 1,20,000 |
| " తేల్చిన నిల్వ | 1,20,000 | " బాంకు ఖాతా | 63,000 |
| | 1,83,000 | | 1,83,000 |
| " కుశల్ రాం మూలధన ఖాతా $\frac{2}{5}$ నష్టం | 8,400 | " తెచ్చిన నిల్వ | 1,20,000 |
| " దౌలత్ రాం మూలధన ఖాతా $\frac{2}{5}$ నష్టం | 10,800 | | |
| " బాంకు ఖాతా | 1,00,800 | | |
| | 1,20,000 | | 1,20,000 |

BRAOU

Dr. **కుశల్ రాం మూలధనఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా (నష్టం) | 42,000 | By తెచ్చిన నిల్వ | 18,000 |
| | | " బాంకు ఖాతా | 3,000 |
| | | " అభిరాం మూలధనఖాతా $\frac{3}{5}$ నష్టం | 12,600 |
| | | " జయరాం మూలధనఖాతా $\frac{2}{5}$ నష్టం | 8,400 |
| | 42,000 | | 42,000 |

Dr. దౌలత్‌రాం మూలధనఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 6,000 | By అభిరాంమూలధన ఖాతా $\frac{3}{5}$ నష్టం | 16,200 |
| " పరిష్కార ఖాతా | 21,000 | " బలరాం మూలధన ఖాతా $\frac{2}{5}$ నష్టం | 10,800 |
| | 27,000 | | 27,000 |

Dr. కుశల్‌రాం మూలధనఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 3,000 | By పరిష్కార ఖాతా (ఖర్చులు) | 18,000 |
| " పరిష్కార ఖాతా (ఆస్తులపై వసూలు) | 1,89,000 | " పరిష్కార ఖాతా (ఋణదాతలు) | 72,000 |
| " కుశల్‌రాం మూలధనఖాతా | 3.000 | " అభిరాం మూలధన ఖాతా | 1,51,200 |
| " అభిరాం మూలధన ఖాతా | 84,000 | " బలరాం మూలధన ఖాతా | 1,00,800 |
| " బలరాం మూలధన ఖాతా | 63,000 | | |
| | 3,42,000 | | 3,42,000 |

BRAOU

సూచన : 1. చిట్టాపద్దు నెం. 8ని భావిత (నోషనల్) పద్దుగా వ్రాస్తారు. దీని తరువాత మూలధన ఖాతాల నిల్వలు తేల్చితే, దివాలా నష్టాన్ని ఏ నిష్పత్తిలో పంచాలో తెలుస్తుంది.

2. 8వ చిట్టా పద్దులో చూపిన మొత్తాన్ని అభిరాం, బలరాంలు తీసుకురాకపోయి నట్లయితే, వారికి చివరలో చెల్లించబడే మొత్తము యిలా ఉంటుంది.

అభిరాం : రూ. 1,51,200 – రూ 84,000 = రూ. 67,200

బలరాం : రూ. 1,00,800 – రు. 63,000 = రూ. 37,800

## 17.7 అందరు భాగస్థులు దివాలా తీసినపుడు అవలంభించే విధానం

సంస్థ యొక్క ఆస్థులను అమ్మగా వచ్చిన మొత్తం సంస్థ అప్పులను పూర్తిగా చెల్లించుటకు సరిపోకపోతే భాగస్థులు కూడా తాము యియ్యవలసిన మొత్తాన్ని దీసుకురాలేని స్థితిలో ఉంటే, అందరు భాగస్థులు దివాలా తీసారని అనవచ్చును. అట్టి సమయంలో సంస్థ ఋణదాతలకు పూర్తి చెల్లింపు జరుగదు, పాక్షికంగానే జరుగుతుంది. సంస్థలో ఎంత నగదు ఉంటే అంత (పరిష్కార ఖర్చులు ఏమైనా ఉంటే చెల్లించి) భాగస్థులు తీసుకువచ్చిన నగదుతో కూడా కలిపి ఋణదాతలకు చెల్లించవలసి ఉంటుంది. వారికి పూర్తి చెల్లింపు జరుగదు కనుక, యింతకుముందు (కొంత మంది భాగస్థులు మాత్రమే దివాలా తీసినపుడు) అవలంభించిన పద్ధతి కాక, ఈ దిగువ పద్ధతిని అవలంభించవచ్చును.

ఋణదాతలను పరిష్కార ఖాతాకు మళ్ళించరు. వారి ఖాతా ప్రత్యేకముగా తెరచి, నగదు ఉన్నంతమేరకు (దివాలా తీసిన భాగస్థులు ఏమైనా నగదు తీసుకువస్తే అది కూడా కలిపి) వారికి చెల్లిస్తారు. ఋణదాతల ఖాతాలో చెల్లించని భాగాన్ని (సంతృప్తిపరచని భాగాన్ని) లోటు ఖాతాకు మళ్ళిస్తారు. భాగస్థుల మూలధన నిల్వలను కూడా ఈ లోటు ఖాతాకు మళ్ళిస్తారు. లోటు ఖాతా దానంతట అదే మూసుకుని, అన్ని ఖాతాలు దానితో మూసుకుంటాయి.

దీనిని ఈ దిగువ ఉదాహరణలో వివరించడం జరిగింది.

**ఉదాహరణ – 3**

మధు, సుమన్ మరియు రావులు, ఒక సంస్థలో లాభనష్టాలను సమానంగా పంచుకొంటూ భాగస్థులుగా ఉన్నారు. డిశంబరు 31 1985న వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 1,80,000 | స్థిరాస్తులు | 1,65,000 |
| మధు మూలధనము | 66,000 | లాభనష్టాల ఖాతా | 36,000 |
| రావు మూలధనము | 30,000 | సుమన్ మూలధనఖాతా | 75,000 |
| | 2,76,000 | | 2,76,000 |

ముగ్గురు భాగస్థులు దివాలా తీసారు. మధు, సుమన్‌ల ప్రైవేటు ఆస్తులు ప్రవేటు అప్పులను చెల్లించుటకే సరిపోలేదు. రావు ప్రైవేటు అప్పులను చెల్లించిన తరువాత అతని ప్రేవేటు ఆస్థిలో రు. 6,000 మిగులు ఉంది. సంస్థ యొక్క స్థిరాస్తులనుండి రూ. 1,20,000 వసూలు కాగా, దానికి సంబంధించిన ఖర్చులు రూ. 3,000 అయ్యాయి.

సంస్థ రద్దు చేయబడింది. చిట్టా పద్దులను, ఆవర్జా ఖాతాలను యిమ్ము.

BRAOU

| | | | రూ | రూ. |
|---|---|---|---|---|
| 1) | పరిష్కార ఖాతా | Dr. | 1,65,000 | |
| | To స్థిరాస్తుల ఖాతా | | | 1,65,000 |
| | (స్థిరాస్తులను మళ్ళించినందుకు) | | | |
| 2) | బాంకు ఖాతా | Dr. | 1,20,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 1,20,000 |
| | (ఆస్తులపై వసూలైన మొత్తమునకు) | | | |
| 3) | పరిష్కార ఖాతా | Dr. | 3,000 | |
| | To బాంకు ఖాతా | | | 3,000 |
| | (చెల్లించిన ఖర్చులకు) | | | |
| 4) | మధు మూలధనము ఖాతా | Dr. | 16,000 | |
| | సుమన్ మూలధనము ఖాతా | Dr. | 16,000 | |
| | రావు మూలధనము ఖాతా | Dr. | 16,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 48,000 |
| | (పరిష్కార నష్టాన్ని మళ్ళించుటకు) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 5) | మధు మూలధనము ఖాతా Dr. | | 12,000 | |
| | సుమన్ మూలధనము ఖాతా Dr. | | 12,000 | |
| | రావు మూలధనము ఖాతా Dr. | | 12,000 | |
| | To లాభనష్టాల ఖాతా | | | 36,000 |
| | (లాభనష్టాల ఖాతా డెబిటు నిల్వను మళ్లించుటకు) | | | |
| 6) | బాంకు ఖాతా Dr. | | 6,000 | |
| | To రావు మూలధన ఖాతా | | | 6,000 |
| | (రావు ప్రైవేటు ఆస్తినుండి వసూలైన మొత్తమునకు) | | | |
| 7) | వివిధ ఋణదాతల ఖాతా Dr. | | 1,23,000 | |
| | To బాంకు ఖాతా | | | 1,23,000 |
| | (ఉన్న నగదును చెల్లించుటకు) | | | |
| 8) | మధు మూలధన ఖాతా Dr. | | 38,000 | |
| | రావు మూలధన ఖాతా Dr. | | 8,000 | |
| | To లోటు ఖాతా | | | 46,000 |
| | (నిల్వలను లోటుఖాతాకు మళ్ళించినందుకు) | | | |
| 9) | వివిధ ఋణదాతల ఖాతా Dr. | | 57,000 | |
| | To లోటు ఖాతా | | | 57,000 |
| | (మిగిలినబిలోటు ఖాతాకు మళ్ళించినందుకు) | | | |
| 10) | లోటు ఖాతా Dr. | | 1,03,000 | |
| | To సుమన్ మూలధన ఖాతా | | | 1,03,000 |
| | (అతని మూలధన ఖాతాలో నిల్వను లోటు ఖాతాకు మళ్ళించుటకు) | | | |

ఆవర్జా :

Dr. పరిష్కార ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To స్థిరాస్థుల ఖాతా | 1,65,000 | By బాంకు (ఆస్థుల అమ్మకం) | 1,20,000 |
| " బాంకు ఖాతా (ఖర్చులు) | 3,000 | " మధు మూలధన ఖాతా $\frac{1}{3}$ నష్టం | 16,000 |
| | | " సుమన్ మూలధన ఖాతా $\frac{1}{3}$ నష్టం | 16,000 |
| | | " రావు మూలధన ఖాతా $\frac{1}{3}$ నష్టం | 16,000 |
| | 1,68,000 | | 1,68,000 |

BRAOU

Dr. బాంకు ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా (ఆస్తుల అమ్మకం) | 1,20,000 | By పరిష్కారఖాతా (ఖర్చులు) | 3,000 |
| " రావు మూలధనము ఖాతా | 6,000 | " వివిధ ఋణదాతల ఖాతా | 1,23,000 |
| | 1,26,000 | | 1,26,000 |

Dr. వివిధ ఋణదాతల ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To బాంకు ఖాతా | 1,23,000 | By తెచ్చిన నిల్వ | 1,70,000 |
| " లోటు ఖాతా | 57,000 | | |
| | 1,70,000 | | 1,70,000 |

Dr. మధు మూలధనం ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా (నష్టం) | 16,000 | By తెచ్చిన నిల్వ | 66,000 |
| " లాభనష్టాల ఖాతా | 12,000 | | |
| " లోటు ఖాతా | 38,000 | | |
| | 66,000 | | 66,000 |

Dr. సుమన్ మూలధనం ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 75,000 | By తెచ్చిన నిల్వ | 1,03,000 |
| " పరిష్కార ఖాతా (నష్టం) | 16,000 | | |
| " లాభనష్టాల ఖాతా | 12,000 | | |
| | 1,03,000 | | 1,03,000 |

Dr. రావు మూలధన ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా (నష్టం) | 16,000 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| " లాభనష్టాల ఖాతా | 12,000 | " బాంకు ఖాతా | 6,000 |
| " లోటు ఖాతా | 8,000 | | |
| | 36,000 | | 36,000 |

| Dr. | లోటు ఖాతా | | Cr. |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To సుమన్ మూలధన ఖాతా | 1,03,000 | By వివిధ ఋణదాతల ఖాతా | 57,000 |
| | | " మధు మూలధన ఖాతా | 38,000 |
| | | " రావు మూలధన ఖాతా | 8,000 |
| | 1,03,000 | | 1,03,000 |

## 17.8 సారాంశం

ఒక భాగస్తుని ఖాతా డెబిటు నిల్వ చూపిస్తూ ఉండగా, అతడు తాను యివ్వవలసిన మొత్తాన్ని చెల్లించలేని స్థితిలో ఉంటే అతను దివాలా తీసినట్టన్నమాట. అట్టి మొత్తము సంస్థకు దివాలా వలన వచ్చిన నష్టము.

దివాలా తీసిన భాగస్థుని మూలధన లోటువలన వచ్చిన నష్టానికి, ఇతర వ్యాపార నష్టాలకు మరియు రద్దు వలన వచ్చిన నష్టానికి తేడా ఉంది.

గార్నర్ Vs. ముర్రే కేసులో నిర్ణయము ప్రకారము, భాగస్వామ్య ఒడంబడిక వేరేలా లేకపోయినట్లయితే, దివాలా తీసిన భాగస్థుని మూలధన ఖాతా లోని లోటును ఇతర దివాలా తీయని భాగస్థులు సంస్థ రద్దుకు ముందున్న వారి మూలధన నిష్పత్తిలో భరించాలి.

స్థిరమూలధన పద్ధతిలో, భాగస్థుల మూలధన ఖాతాలలోని నిల్వ, రద్దుకు ముందున్న మూలధనాలను సూచిస్తాయి.

అస్థిర మూలధన పద్ధతిలో, మూలధన ఖాతాలకు పంపిణీ చేయని అన్ని లాభాలను, నష్టాలను, మూలధనముపై వడ్డీని, సొంతవాడకాలను, సొంతవాడకాలపై వడ్డీని (రద్దు తేదీ వరకు) నమోదు చేస్తారు. కాని రద్దువలన వచ్చిన నష్టాన్ని మాత్రం నమోదు చేయకూడదు. ఆ స్థితిలో మూలధన ఖాతాలలో ఉన్న నిల్వలను రద్దుకు ముందున్న మూలధనాల నిష్పత్తిగా తీసుకోవాలి.

ఒక్కొక్కప్పుడు అందరు భాగస్థులు దివాలా తీసి, సంస్థ ఆస్తులు దాని అప్పులను చెల్లించుటకు సరిపోకపోవచ్చు. అప్పుడు ఋణదాతలకు నగదు ఉన్నంతవరకు మాత్రమే అంటే పాక్షికంగా చెల్లిస్తారు.

## 17.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. ఒక భాగస్థుడి దివాలా వల్ల కలిగిన నష్టాన్ని, భాగస్థుల మూలధన ఖాతాలను నిర్వహించే పద్ధతి ఆధారంగా మిగిలిన భాగస్థులకు పంచాలి.

   భాగస్థుల మూలధన ఖాతాలను స్థిర పద్ధతిలో నిర్వహించడం జరిగితే, ఆ నష్టాన్ని భాగస్థులకు వారి స్థిర మూలధన నిష్పత్తిలో పంచాలి.
   మూలధనాల ఖాతాలను అస్థిర పద్ధతిలో నిర్వహిస్తూ ఉన్నట్లయితే, సంచితలాభాలు లేదా నష్టాలు ఏవైనా ఉన్నట్లయితే వాటిని భాగస్థుల మూలధనఖాతాలకు బదిలీ చేసి తర్వాత వారి వారి ఖాతాలలో ఉన్న ముగింపు



BRAOU

నిష్పలనిష్పత్తి ఆధారంగా భాగస్థుడి దివాలా వల్ల ఏర్పడిన నష్టాన్ని మిగిలిన భాగస్థులకు పంచాలి. అయితే ఈ నిష్పత్తిని నిర్ణయించే ముందు, పరిష్కార లాభాన్ని లేదా నష్టాన్ని భాగస్థుల ఖాతాలకు బదిలీ చేయరాదు.

## 17.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

ఎ కింది ప్రశ్నలలో ఒక్కొక్క దానికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. గార్నర్ Vs. ముర్రే కేసును చర్చించి, దానిలోని తీర్పును ఏ విధంగా అమలు చేస్తారో తెల్పండి.
2. సంస్థ దివాలా తీసినప్పుడు ఖాతాలను ఏ విధంగా పరిష్కరిస్తారో వివరించండి.
3. సంస్థ దివాలా తీసే పరిస్థితులను వివరించండి.

బి కింది ప్రశ్నలలో ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. సంస్థ దివాలా, భాగస్థుడి దివాలాను వివరించండి.
2. గార్నర్ Vs. ముర్రే కేసులోని తీర్పు ఏమిటి?
3. భాగస్థుడి దివాలా వల్ల వచ్చిన లోటును మిగిలిన భాగస్థులకు పంచే నిష్పత్తిని ఏ విధంగా కనుక్కొంటారు?

**అభ్యాసాలు**

నవీన్, నిశ్చల్ మరియు నిర్మల్ లు లాభనష్టాలను 3:2:1 నిష్పత్తిలో పంచుకొంటున్న భాగస్థులు. డిశంబరు 31, 1985న వారి ఆస్తి అప్పుల పట్టీ యిలా ఉంది.

BRAOU

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 3,500 | సరుకు | 4,750 |
| నవీన్ అప్పులు | 600 | నగదు | 950 |
| రిజర్వు | 1,200 | ఫర్నిచరు | 500 |
| లాభనష్టాల ఖాతా | 600 | యంత్రాలు | 2,100 |
| మూలధనం : నవీన్ | 2,000 | నిర్మల్ మూలధనం | 600 |
| నిశ్చల్ | 1,500 | సొంత వాడకాలు : నవీన్ | 400 |
| | | నిశ్చల్ | 100 |
| | 9,400 | | 9,400 |

వారు సంస్థ రద్దు చేయ నిశ్చయించారు. సరుకు, ఫర్నిచరుల నుండి రూ. 4650 వసూలైంది. నవీన్ యంత్రాలను రూ. 1800లకు తీసుకున్నాడు. డిస్కౌంటు చేసిన హుండీపై రూ 60 బాధ్యత ఉన్నది. పరిష్కార ఖర్చులు రూ. 60 అయాయి. నిర్మల్ దివాలాతీయుట వలన అతని ఆస్తి నుండి రూ. 190 మాత్రమే వసూలైంది.

చిట్టాపద్దులను, అవసరమైన ఆవర్జా ఖాతాలను, మూలధన ఖాతాలు (1) స్థిరంగా ఉన్నప్పుడు (2) అస్థిరంగా ఉన్నప్పుడు చూపుము.

(జవాబు : పరిష్కార నష్టము రూ. 1020, నవీన్, నిశ్చల్ లకు చెల్లింపు :
స్థిరంగా ఉన్నప్పుడు – రూ. 540, రు. 1880.
అస్థిరంగా ఉన్నప్పుడు – రూ. 544, రు. 1876)

2. పవన్, పూర్, రాజులు భాగస్థులు. సెప్టెంబరు 30, 1985 వారి ఆస్థి అప్పులు పట్టీ ఈ విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| మూలధనం : పవన్ | 5,000 | భవనము | 2,000 |
| రాజు | 3,000 | ఫర్నిచరు | 1,000 |
| కరెంటు ఖాతా : పవన్ | 200 | సరుకు ఋణగ్రస్థులు | 10,620 |
| రాజు | 100 | నగదు | 500 |
| ఋణదాతలు | 6,000 | కరెంటు ఖాతా : పూర్ | 980 |
| భవనము తనఖా పై ఋణము | 800 | | |
| | 15,100 | | 15,100 |

వారు లాభనష్టాలను 6:3:5 నిష్పత్తిలో పంచుకొనేవారు. సంస్థను మూసివేయాలని నిశ్చయించారు. భవనము, ఫర్నిచరు, సరుకు మరియు ఋణగ్రస్థుల నుండి వరుసగా రూ 1,200, రూ. 4,00 రు. 7,000 వసూలైంది. ఖర్చులు రు. 400 అయాయి. ఋణదాతలకు పూర్తి పరిష్కారముగా రు. 4,500 చెల్లించారు, పూర్ దివాలా తీయుటవలన అతని ఎస్టేటు నుండి రూపాయికి 50 పైసలు తుది డివిడెండు చెల్లించారు.

రద్దును నమోదు చేయుటకు అవసరమైన ఆవర్జా ఖాతాలను యిమ్ము.

జవాబు : పరిష్కార నష్టము రూ. 3,920; పవన్,రాజులకు రూ. 4,631 రు. 2,759 చెల్లించాలి)

## 17.11 సిఫారసు చేసిన పుస్తకాలు

1. తెలుగు అకాడమి : ఉన్నత వ్యాపార గణకశాస్త్రం
2. Gupta, R.L,Radhaswamy,M: Advanced Accountancy,Sultan Chand & Sons, New Delhi

## 17.12 పదకోశం

దివాలా సంస్థ : అప్పులను తీర్చలేని స్థితిలో ఉండి, కోర్టు చేత దివాలాగా ప్రకటింపబడిన సంస్థ.

దివాలా భాగస్థుడు : భాగస్థుడు తన అప్పులను తీర్చలేని స్థితిలో ఉండి, దివాలా దారుగా ప్రకటించబడిన వ్యక్తి.

ఆర్థిక స్థోమతగల భాగస్థుడు : అప్పులను తీర్చగల్గిన స్థితిలో ఉన్న భాగస్థుడు.

BRAOU

6. కంపెనీ తీసుకోని అప్పులను చెల్లించుటకు/భాగస్థులు తీసుకొనుటకు :

పరిష్కార ఖాతా Dr.

To భాగస్థుని మూలధన లేదా కరెంటు ఖాతా (భాగస్థుడు తీసుకొని ఉంటే తీసుకున్న మొత్తమునకు)

„ బాంకు ఖాతా (నగదు చెల్లింపుకు)

7. పరిష్కార ఖాతా నుండి లాభనష్టాన్ని వారి లాభనష్టాల నిష్పత్తిలో మూలధన ఖాతాలకు మళ్ళించాలి.

లాభముంటే (క్రెడిటు వైపు ఎక్కువ ఉన్నపుడు)

పరిష్కార ఖాతా Dr.

To భాగస్థుల మూలధన లేదా కరెంటు ఖాతా

నష్టముంటే (డెబిటు వైపు ఎక్కువ ఉన్నపుడు)

భాగస్థుల మూలధన/కరెంటు ఖాతా Dr.

To పరిష్కార ఖాతా

కంపెనీ తీసుకోని ఆస్థి/అప్పుపై ఏమైనా నష్టముంటే దానికి ప్రతేక పద్దు ఏమీ అవసరము లేదు. పరిష్కార ఖాతాలోని, పరిష్కార లాభం/నష్టంలో అది కలిసి ఉంటుంది.

8. పంపిణీ చేయని లాభాలను/నష్టాలను భాగస్థులకు మళ్ళించాలి.

లాభాలకు :

రిజర్వు ఖాతా Dr.

లాభనష్టాల ఖాతా (క్రెడిటు నిల్వ) Dr.

To భాగస్థుల మూలధన/కరెంటు ఖాతాలు (వారి లాభనష్టాల నిష్పత్తిలో)

నష్టాలకు :

భాగస్థుల మూలధన/కరెంటు ఖాతాలు Dr. (వారి నష్టాల నిష్పత్తిలో)

To లాభనష్టాల ఖాతా (డెబిటు నిల్వ)

9. భాగస్థుల కరెంటు ఖాతాకేమైనా ఉంటే వాటిని వారి మూలధన ఖాతాలకు మళ్ళించాలి.

కరెంటు ఖాతాలో డెబిటు నిల్వ ఉంటే :

భాగస్థుని మూలధన ఖాతా Dr.

To భాగస్థుని కరెంటు ఖాతా

కరెంటు ఖాతాలో క్రెడిటు నిల్వ ఉంటే :

భాగస్థుని కరెంటు ఖాతా Dr.

To భాగస్థుని మూలధన ఖాతా

10. కొనుగోలు కంపెనీ నుండి వచ్చి, మిగిలి ఉన్న నగదు, డిబెంచర్లు, వాటాలను భాగస్థులకు వారి తుది నిల్వల నిష్పత్తిలో పంచాలి.

భాగస్థుల మూలధన ఖాతాలు Dr.

To కంపెనీలో డిబెంచర్లు ఖాతా

„ కంపెనీలో వాటాల ఖాతా

„ బాంకు ఖాతా



B R A O U

సూచన : 1. స్థిర మూలధన పద్ధతి అమలులో ఉన్నప్పుడే కరెంటు ఖాతాలు తెరవాలి.

2. ఈ దశలో సంస్థ పుస్తకాలలో అన్ని ఖాతాలు మూసుకుంటాయి.

అకౌంటింగు విధానము ఈ దిగువ ఉదాహరణలలో వివరించబడింది.

**ఉదాహరణ – 1**

రామయ్య, సోమయ్యలు ఒక సంస్థలో లాభనష్టాలను 2:1 నిష్పత్తిలో పంచుకుంటున్న భాగస్థులు. డిశంబరు 31, 1985న వారు వారి సంస్థను లిమిటెడ్ కంపెనీగా మార్చాలని నిశ్చయించారు. ఆ తేదీన వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్థులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 4,200 | బాంకులో నగదు | 9,000 |
| చెల్లింపు హుండీలు | 8,100 | సరుకు | 36,600 |
| రామయ్య మూలధనము | 60,000 | ఋణగ్రస్థులు | 11,700 |
| సోమయ్య మూలధనము | 30,000 | భవనాలు | 45,000 |
| | 1,02,300 | | 1,02,300 |

కంపెనీ, నగదును, చెల్లింపు హుండీలు మినహా వ్యాపారాన్ని తీసుకొంది. ఒక్కొక్కటి రు.10ల, రూ.1,35,000 ల ఈక్విటీ వాటాలకు కంపెనీ కేటాయింపు చేసింది. పరిష్కార ఖర్చులు రూ.900 అయ్యాయి. సంస్థ పుస్తకాలను మూయుటకు చిట్టాపద్దులను వ్రాసి ముఖ్యమైన ఆవర్జా ఖాతాలను చూపుము.

జవాబు :

చిట్టా

| | | | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| 1. | పరిష్కార ఖాతా | Dr. | | 93,300 | |
| | To సరుకు ఖాతా | | | | 36,600 |
| | „ ఋణగ్రస్థుల ఖాతా | | | | 11,700 |
| | „ భవనాల ఖాతా | | | | 45,000 |
| | (ఆస్థులకు మళ్ళించుటకు) | | | | |
| 2. | వివిధ ఋణదాతల ఖాతా | Dr. | | 4,200 | |
| | చెల్లింపు హుండీల ఖాతా | Dr. | | 8,100 | |
| | To పరిష్కార ఖాతా | | | | 12,300 |
| | (అప్పులను మళ్ళించుటకు) | | | | |
| 3. | లిమిటెడ్ కంపెనీ ఖాతా | Dr. | | 1,35,000 | |
| | To పరిష్కార ఖాతా | | | | 1,35,000 |
| | (అంగీకరించిన కొనుగోలు ప్రతిఫలమునకు) | | | | |

BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| 4. | లిమిటెడ్ కంపెనీలో ఈక్విటీ వాటాల ఖాతా Dr. | | 1,35,000 | |
| | To లిమిటెడ్ కంపెనీ ఖాతా | | | 1,35,000 |
| | (వచ్చిన కొనుగోలు ప్రతిఫలమునకు) | | | |
| 5. | పరిష్కార ఖాతా Dr. | | 9,000 | |
| | To బ్యాంకు ఖాతా | | | 9,000 |
| | (చెల్లింపు హుండీలు రు.8100/-, పరిష్కార ఖర్చులు రు. 900 చెల్లించినందుకు) | | | |
| 6. | పరిష్కార ఖాతా Dr. | | 45,000 | |
| | To రామయ్య మూలధన ఖాతా | | | 30,000 |
| | To సోమయ్య మూలధన ఖాతా | | | 15,000 |
| | (పరిష్కార లాభాన్ని మళ్ళించుటకు) | | | |
| 7. | రామయ్య మూలధన ఖాతా Dr. | | 90,000 | |
| | సోమయ్య మూలధన ఖాతా | | 45,000 | |
| | To లిమిటెడ్ కంపెనీలో ఈక్విటీ వాటాల ఖాతా | | | 1,35,000 |
| | (ఈక్విటీ వాటాలను భాగస్థులకు యిచ్చుటకు) | | | |

ఆవర్జా :

Dr. పరిష్కార ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To వివిధ ఆస్థుల ఖాతా | 93,300 | By వివిధ ఋణదాతల ఖాతా | 12,300 |
| „ బ్యాంకు (చెల్లింపు హుండీలు | | „ లిమిటెడ్ కంపెనీ | 1,35,000 |
| 8100. ఖర్చులు 900) | 9,000 | | |
| „ రామయ్య మూలధన ఖాతా | | | |
| 2/3 లాభం | 30,000 | | |
| „ సోమయ్య మూలధన ఖాతా | | | |
| 1/3 లాభం | 15,000 | | |
| | 1,47,300 | | 1,47,300 |

BRAOU

Dr. లిమిటెడ్ కంపెనీ ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా | 1,35,000 | By లిమిటెడ్ కంపెనీలో ఈక్విటీ వాటాల ఖాతా | 1,35,000 |
| | 1,35,000 | | 1,35,000 |

Dr. లిమిటెడ్ కంపెనీలో ఈక్విటీ వాటాల ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To లిమిటెడ్ కంపెనీ ఖాతా | 1,35,000 | By రామయ్య మూలధన ఖాతా | 90,000 |
| | | „ సోమయ్య మూలధన ఖాతా | 45,000 |
| | 1,35,000 | | 1,35,000 |

Dr. రామయ్య మూలధన ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To లిమిటెడ్ కంపెనీలో ఈక్విటీ వాటాల ఖాతా | 90,000 | By తెచ్చిన నిల్వ | 60,000 |
| | | „ పరిష్కార ఖాతా 2/3 లాభం | 30,000 |
| | 90,000 | | 90,000 |

Dr. సోమయ్య మూలధన ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To లిమిటెడ్ కంపెనీలో ఈక్విటీ వాటాల ఖాతా | 45,000 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| | | „ పరిష్కార ఖాతా 1/3 లాభం | 15,000 |
| | 45,000 | | 45,000 |

BRAOU

**అవగాహన ప్రశ్న – 1**

ఎ) కొనుగోలు ప్రతిఫలాన్ని వాటాలు, డిబెంచర్ల రూపంలో భాగస్థులు పొందినప్పుడు ఎలాంటి పద్దు రాస్తారు?

బి) భాగస్థుల కరంటు ఖాతాల డెబిట్ నిల్వలను ఎలా ముగిస్తారు? చిట్టా పద్దు రాయండి ?

**ఉదాహరణ – 2**

ఆనంద్, భాస్కర్‌లు, లాభనష్టాలకు 2:1 నిష్పత్తిలో పంచుకొంటున్న భాగస్తులు డిశంబరు 31, 1985న వారి ఆస్తి అప్పులు పట్టీ యిలా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 1,10,000 | ప్లాంటు, యంత్రాలు | 1,40,000 |
| చెల్లింపు హుండీలు | 60,000 | సరుకు | 70,000 |
| ఆనంద్ కరెంటు ఖాతా | 40,000 | ఋణగ్రస్థులు | 1,30,000 |
| ఆనంద్ మూలధన ఖాతా | 1,00,000 | నగదు (బాంకులో) | 30,000 |
| భాస్కర్ మూలధన ఖాతా | 80,000 | భాస్కర్ కరెంటు ఖాతా | 20,000 |
| | 3,90,000 | | 3,90,000 |

వారు వారి సంస్థను విజయ్ ఇంజనీరింగు కంపెనీ లి.కు అమ్మ నిశ్చయించారు. ఆ కంపెనీ ప్లాంటు యంత్రాలను, సరుకును రు.3,48,000 లకు తీసుకొని, రూ.1,40,000 నగదుగా చెల్లించుటకు, మిగిలిన మొత్తాన్ని ఒక్కొక్కటి రు.100 లకు, 2,600 ఈక్విటీ వాటాలలో ఒక్కొక్కటి రు.80ల అంగీకరింపబడిన విలువకు యిచ్చుటకు సమ్మతించింది. ఋణ గ్రస్థులనుండి రూ.1,22,000 వసూలు కాగా పూర్తి తీర్మానముగా ఋణదాతలకు రూ.1,02,000 చెల్లించారు. చెల్లింపు హుండీలను పూర్తిగా చెల్లించారు. వారు ఆ వాటాలను తమ స్థిర మూలధన నిష్పత్తిలో తీసుకొనుటకు అంగీకరించారు.

సంస్థ పుస్తకాలలో చిట్టా పద్దులు వ్రాసి ఆవర్జా ఖాతాలను చూపుము.

జవాబు

BRAOU

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | పరిష్కార ఖాతా Dr. | | 3,40,000 | |
| | To ప్లాంటు యంత్రాల ఖాతా | | | 1,40,000 |
| | „ సరుకు ఖాతా | | | 70,000 |
| | „ ఋణగ్రస్థుల ఖాతా | | | 1,30,000 |
| | (ఆస్తులను మళ్ళించుటకు) | | | |
| 2. | వివిధ ఋణదాతల ఖాతా Dr. | | 1,10,000 | |
| | చెల్లింపు హుండీల ఖాతా Dr. | | 60,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 1,70,000 |
| | (అప్పులను మళ్ళించుటకు) | | | |
| 3. | విజయ్ ఇంజనీరింగు కంపెనీ లిమిటెడ్ ఖాతా Dr. | | 3,48,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 3,48,000 |
| | (అంగీకరించిన కొనుగోలు ప్రతిఫలమునకు) | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 4. | బాంకు ఖాతా | Dr. | | 1,40,000 | |
| | విజయ్ ఇంజనీరింగు కంపెనీ లిమిటెడ్‌లో ఈక్విటీ వాటాల ఖాతా | Dr. | | 2,08,000 | |
| | To విజయ్ ఇంజనీరింగు కంపెనీ లిమిటెడ్ ఖాతా | | | | 3,48,000 |
| | (కొనుగోలు ప్రతిఫలము వచ్చినందులకు) | | | | |
| 5. | బాంకు ఖాతా | Dr. | | 1,62,000 | |
| | To పరిష్కార ఖాతా | | | | 1,22,000 |
| | (ఋణగ్రస్తులపై వసూలుకు) | | | | |
| 6. | పరిష్కార ఖాతా | Dr. | | 1,62,000 | |
| | To బాంకు ఖాతా | | | | 1,22,000 |
| | (ఋణదాతలకు, చెల్లింపు హుండీలకు చెల్లించుటకు) | | | | |
| 7. | పరిష్కార ఖాతా | Dr. | | 1,38,000 | |
| | To ఆనంద్ కరెంటు ఖాతా | | | | 92,000 |
| | „ భాస్కర్ కరెంటు ఖాతా | | | | 46,000 |
| | (పరిష్కారముపై లాభాన్ని పంచినందులకు) | | | | |
| 8. | ఆనంద్ కరెంటు ఖాతా | Dr. | | 1,32,000 | |
| | భాస్కర్ కరెంటు ఖాతా | Dr. | | 26,000 | |
| | To ఆనంద్ మూలధన ఖాతా | | | | 1,32,000 |
| | „ భాస్కర్ మూలధన ఖాతా | | | | 26,000 |
| | (కరెంటు ఖాతాల నిల్వలను మళ్ళించుటకు) | | | | |
| 9. | ఆనంద్ మూలధన ఖాతా | Dr. | | 1,15,520 | |
| | భాస్కర్ మూలధన ఖాతా | Dr. | | 92,480 | |
| | To విజయ్ ఇంజనీరింగు కంపెనీలో వాటాల ఖాతా | | | | 2,80,000 |
| | (వాటాలను, స్థిరమూల ధననిష్పత్తిలో అంటే 5:4 నిష్పత్తిలో పంచినందున) | | | | |
| 10. | ఆనంద్ మూలధన ఖాతా | Dr. | | 1,16,480 | |
| | భాస్కర్ మూలధన ఖాతా | Dr. | | 13,520 | |
| | To బాంకు ఖాతా | | | | 1,30,000 |
| | (మిగిలిన నగదును భాగస్థులకు వారి ఖాతాల తీర్మానముగా చెల్లించుటకు) | | | | |

BRAOU

ఆవర్జా :

Dr. పరిష్కార ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To వివిధ ఆస్థుల ఖాతా | 3,40,000 | By వివిధ అప్పులు | 1,70,000 |
| „ బాంకు ఖాతా (ఋణ దాతలు, చెల్లింపు హుండీలు) | 1,62,000 | „ విజయ్ ఇంజనీరింగు కం. లి. ఖాతా | 3,48,000 |
| „ ఆనంద్ కరెంటు ఖాతా 2/3 లాభం | 92,000 | „ బాంకు ఖాతా (ఋణగ్రస్థులు) | 1,22,000 |
| „ భాస్కర్ కరెంటు ఖాతా 1/3 లాభం | 46,000 | | |
| | 6,40,000 | | 6,40,000 |

Dr. బాంకు ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 30,000 | By పరిష్కార ఖాతా (ఋణదాతలు చెల్లింపు హుండీలు) | 1,62,000 |
| „ విజయ్ ఇంజనీరింగు కం. లి. ఖాతా | 1,40,000 | „ ఆనంద్ మూలధన ఖాతా | 1,16,480 |
| „ పరిష్కార ఖాతా (ఋణగ్రస్థులు) | 1,22,000 | „ భాస్కర్ మూలధన ఖాతా | 13,520 |
| | 2,92,000 | | 2,92,000 |

BRAOU

Dr. విజయ్ ఇంజనీరింగు కంపెనీ లిమిటెడ్ ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా | 3,48,000 | By బాంకు ఖాతా | 1,40,000 |
| | | „ విజయ్ ఇంజనీరింగు కం. లి. లో ఈక్విటీ వాటాల ఖాతా | 2,08,000 |
| | 3,48,000 | | 3,48,000 |

Dr. **విజయ్ ఇంజనీరింగు కంపెనీ లి॥లో ఈక్విటీ వాటాల ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To విజయ్ ఇంజనీరింగు కం.లి. ఖాతా | 2,08,000 | By ఆనంద్ మూలధన ఖాతా 5/9 వంతు | 1,15,520 |
| | | „ భాస్కర్ మూలధన ఖాతా 4/9 వంతు | 92,480 |
| | 2,08,000 | | 2,08,000 |

Dr. **ఆనంద్ మూలధన ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To విజయ్ ఇంజనీరింగు కం.లి. లో ఈక్విటీ వాటాల ఖాతా | 1,15,520 | By తెచ్చిన నిల్వ | 1,00,000 |
| „ బాంకు ఖాతా | 1,16,480 | „ ఆనంద్ కరెంటు ఖాతా | 1,32,000 |
| | 2,32,000 | | 2,32,000 |

Dr. **ఆనంద్ కరెంటు ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To ఆనంద్ మూలధన ఖాతా | 1,32,000 | By తెచ్చిన నిల్వ | 40,000 |
| | | „ పరిష్కార ఖాతా 2/3 లాభం | 92,000 |
| | 1,32,000 | | 1,32,000 |

BRAOU

Dr. **భాస్కర్ మూలధన ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To విజయ్ ఇంజనీరింగు కం.లి. లో ఈక్విటీ వాటాల ఖాతా | 92,480 | By తెచ్చిన నిల్వ | 80,000 |
| „ బాంకు ఖాతా | 13,520 | „ భాస్కర్ కరెంటు ఖాతా | 26,000 |
| | 1,06,000 | | 1,06,000 |

Dr. **భాస్కర్ కరెంటు ఖాతా** Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 20,000 | By పరిష్కార ఖాతా 1/3 లాభం | 46,000 |
| „ భాస్కర్ మూలధన ఖాతా | 26,000 | | |
| | 46,000 | | 46,000 |

## 18.4 సారాంశం

ఒక్కొక్కప్పుడు భాగస్వామ్య సంస్థను కంపెనీ రకపు వ్యవస్థగా మార్చవచ్చు లేదా ఒక కంపెనీకి అమ్మవచ్చును.

సంస్థ రద్దు సమయంలో అవలంబించే లెక్కలు వ్రాయు పద్ధతికి, సంస్థ కంపెనీగా మార్చుటకు లేదా కంపెనీకి అమ్మినపుడు వ్రాయు పద్ధతికికి తేడా ఏమీ లేదు.

కొనుగోలు చేయు కంపెనీ, సాధారణంగా కొనుగోలు ప్రతిఫలాన్ని నగదు, డిబెంచర్లు, వాటాల రూపంలో చెల్లిస్తుంది. వీటిని భాగస్థుల మధ్య పంచాలి.

## 18.5 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

(ఎ) భాగస్థులు మూలధనాల ఖాతా Dr.

To లిమిటెడ్ కంపెనీలోని ఈక్విటీ వాటాల ఖాతా
To లిమిటెడ్ కంపెనీలోని డిబెంచర్ల ఖాతా

(బి) భాగస్థుల మూలధనాల ఖాతా Dr.

To భాగస్థుల కరంటు ఖాతా
(భాగస్థుల కరంటు ఖాతా డెబిట్ నిల్వలను ముగించినందువల్ల)

## 18.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

BRAOU

I. కింది ప్రశ్నలలో ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1) సంస్థను పరిమిత కంపెనీకి అమ్మేటప్పుడు దృష్టిలో ఉంచుకోవాల్సిన విషయాలేవి ?
2) సంస్థ రద్దుకూ, సంస్థను కంపెనీగా మార్చే ప్రక్రియలో అకౌంటింగ్ విషయంలో తేడా ఏమిటి ?

II. కింది ప్రశ్నలలో ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1) కొనుగోలు ప్రతిఫలం అంటే ఏమిటి ? దానిని భాగస్థులకు ఎలా పంచుతారు ?
2) సంస్థను కంపెనీగా మార్చడాన్ని గురించి నీకేమి తెలుసు ?
3) సంస్థను కంపెనీకి అమ్మినప్పుడు అనుసరించే అకౌంటింగు విధానాన్ని వివరించండి

### అభ్యాసాలు

1. లాభనష్టాలను 2:1 నిష్పత్తిలో పంచుకొంటూ రామ్, శ్యాంలు భాగస్థులుగా ఉన్నారు. వారు డిశంబరు 31, 1985 న వారి సంస్థను కంపెనీగా మార్చదలచారు. ఆ తేదీన వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 6,000 | నగదు | 1,400 |
| బాంకు అప్పు | 2,000 | ఋణగ్రస్థులు | 5,200 |
| మూలధనము : రాం | 4,000 | సరుకు | 3,200 |
| శ్యాం | 2,000 | యంత్రాలు | 1,000 |
| | | భవనము | 3,200 |
| | 14,000 | | 14,000 |

బాంకు అప్పు తప్ప, మిగిలిన ఆస్తులను అప్పులను కంపెనీకు బదిలీ చేశారు. కొనుగోలు ప్రతిఫలం రూ.12,000 గా నిర్ణయించడమైనది. కంపెనీ రూ.2400 నగదు, రూ4800 డిబెంచర్లు, మిగిలిన మొత్తం కంపెనీ వాటాల రూపం గాను యిచ్చి పరిష్కారము చేసింది. సంస్థ బాంకు అప్పును తీర్చింది. డిబెంచర్లను వాటాలను భాగస్థులు 2:1 నిష్పత్తిలో పంచుకొన్నారు. రద్దును చూపుము.

(పరిష్కార లాభం రూ.4,000)

2. అమర్, బెనర్జీలు లాభనష్టాలను 2:1 నిష్పత్తిలో పంచుకొంటూ భాగస్థులుగా ఉన్నారు. డిశంబరు 31, 1985 న వారి ఆస్థి అప్పుల పట్టీ యిలా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 2,500 | నగదు | | 65 |
| అమర్ అప్పులు | 1,000 | వసూలు హుండీలు | | 200 |
| సాధారణ రిజర్వు | 300 | ఋణగ్రస్తులు | 3,000 | |
| | | తీ. సంశయాత్మక | | |
| మూలధనము : అమర్ | 1,500 | బాకీల ఏర్పాటు | 150 | 2,850 |
| బెనర్జీ | 1,000 | సరుకు | | 1,185 |
| | | యంత్రాలు | | 2,300 |
| | 6,300 | | | 6,300 |

వారు వ్యాపారాన్ని ఒక లిమిటెడ్ కంపెనీకు అమ్మ నిశ్చయించారు. ఆ కంపెనీ ఆస్థి అప్పులను ఈ విధంగా తీసుకుంది.

యంత్రాలు రూ.800, సరుకు రూ1,750, ఋణగ్రస్థులు రూ.2,535, వసూలు హుండీలు రు.200, గుడ్‌విల్ రు.300, ఋణదాతలు రూ.1,950 (పూర్తి పరిష్కారముగా).

పరిష్కార ఖర్చులు రు.15 అయ్యాయి. కంపెనీ రు.2000 లను పూర్తిగా చెల్లింపబడిన ఈక్విటీ వాటాలగాను, రూ.1685 ను నగదుగాను చెల్లించింది.

అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపుము.

(జవాబు : పరిష్కార నష్టము రూ615, అమర్‌కు రూ.109 నగదు, రూ.1181 వాటాలు వస్తాయి. బెనర్జీకి రూ.76 నగదు, రూ.819 వాటాలు వస్తాయి)

BRAOU

## 18.7 సిఫారసు చేసిన పుస్తకాలు


1. తెలుగు అకాడమి : ఉన్నత వ్యాపార గణక శాస్త్రం
2. Gupta, R. L., : Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi.


## 18.8 పదకోశం

కంపెనీగా మార్చడం : ప్రస్తుతమున్న వ్యాపార స్వరూపాన్ని కంపెనీగా మార్చడం.

కొనుగోలు ప్రతిఫలం : భాగస్వామ్య సంస్థను తీసుకొన్నందుకుగాను భాగస్థులకు చెల్లించడానికి అంగీకరించిన మొత్తం.

# ఖండం–VI : విభాగ వ్యవస్థల ఖాతాలు

## భాగం–19 : విభాగ వ్యవస్థల ఖాతాలు – I

విషయక్రమం


19.0 ఉద్దేశాలు
19.1 పరిచయం
19.2 విభాగ వ్యవస్థల ఖాతాల అర్థం
19.3 విభాగ వ్యవస్థల ఖాతాల ప్రయోజనాలు
19.4 విభాగ వ్యవస్థల ఖాతాలను నిర్వహించే పద్ధతులు
19.5 ఖర్చుల కేటాయింపు
19.6 అంతర్విభాగపు సరకు తరలింపులు – ఖరీదుకు – లాభానికి
19.7 సారాంశం
19.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
19.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
19.10 సిఫారసు చేసిన పుస్తకాలు
19.11 పదకోశం


## 19.0 ఉద్దేశాలు

BRAOU

విభాగ వ్యవస్థల ఖాతాల అర్థాన్ని, వాటిని నిర్వహించే పద్ధతులను వివరించడమే ఈ భాగం ఉద్దేశం.

ఈ భాగాన్ని అభ్యసించిన తరువాత, మీరు :

- విభాగ వ్యవస్థల ఖాతాల అర్థాన్ని వివరించ గలగాలి
- విభాగ వ్యవస్థల ఖాతాలను నిర్వహించడం వల్ల కలిగే ప్రయోజనాలను పేర్కొనగలగాలి
- వివిధ విభాగాల మధ్య ఖర్చులను కేటాయించే ప్రాతిపదికలను గుర్తించగలగాలి
- వివిధ విభాగాల మధ్య ఏ విధంగా సరుకుల తరలింపు ఎలా జరుగుతుందో వివరించగలగాలి.

## 19.1 పరిచయం

పెద్ద వ్యాపార సంస్థలలో అనేక విభాగాలు ఉంటాయి. ఒక్కొక్క విభాగం ఒక ప్రత్యేక తరహా వస్తువులతో వ్యవహరిస్తూ ఉంటుంది. ఈ భాగంలో విభాగ వ్యవస్థల ఖాతాల అర్థాన్ని, ప్రయోజనాలను, ఆ ఖాతాలను నిర్వహించే పద్ధతుల గురించి వివరించడం జరిగింది. అయితే ఈ భాగంలో కేవలం విభాగ వ్యవస్థల ఖాతాల విషయ పూర్వక వివరణను ఇచ్చినాం.

## 19.2 విభాగ వ్యవస్థల ఖాతాల అర్థం

వ్యాపారస్థుడు అనేక రకాలైన వస్తు సేవలతో వ్యవహరిస్తూ ఉండవచ్చు. వ్యాపారాన్ని చిన్న స్థాయిలో నిర్వహించ దలచుకున్నట్లయితే, ఒకే దుకాణంలో సరకులను అమ్మడానికి గాని, సేవలను అందించడానికి గాని వీలుపడుతుంది. కాని వ్యాపారాన్ని పెద్దయెత్తున చేపట్టాలనుకుంటే, అతడు తన వ్యాపారాన్ని కొన్ని శాఖలుగా విభజించాల్సి

ఉంటుంది. ఈ శాఖలనే విభాగాలు (Departments) అని అంటారు. ప్రతి విభాగంలో ఒక ప్రత్యేక తరహా వస్తు సేవల్ని అమ్మడం జరుగుతుంది. ఉదాహరణకు, ఒక విభాగం వస్త్రాలతో, మరొక విభాగం ఔషధాలతో, ఇంకొక విభాగం పాదరక్షలు మొదలైన వాటితో వ్యవహరిస్తూ ఉండవచ్చు. ఈ విభాగాలన్నీ, సాధారణంగా ఒకే కప్పు కింద ఉంటాయి. ప్రతి విభాగాన్ని ఒక ప్రత్యేక మేనేజరు నిర్వహిస్తాడు. అన్ని విభాగాల కార్యకలాపాలను జనరల్ మేనేజర్ సమన్వయం చేస్తూ వాటిపై తన నియంత్రణను చలాయిస్తాడు. విభాగాల నిర్వహణకు సంబంధించి జనరల్ మేనేజర్ సాధారణ విధానాన్ని, మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తాడు. విభాగపు మేనేజర్ తన విభాగపు కార్యకలాపాలను నిర్వహిస్తూ దాని శ్రేయస్సుకై పాటుపడతాడు. ఈ విషయంలో మార్గదర్శక సూత్రాలను పాటిస్తాడు. ఈ రకమైన విభాగ వ్యవస్థలు పెద్ద చిల్లర వర్తక సంస్థలకు అనువుగా ఉంటాయి.

వ్యాపారాన్ని అనేక విభాగాలుగా విభజించినపుడు నిర్వహించే వ్యాపార ఖాతాలు మొత్తం వ్యాపారం యొక్క వర్తక ఫలితాన్ని తెలియజేయడమే గాక,ప్రతి విభాగపు వర్తక ఫలితాన్ని ప్రత్యేకంగా తెలియజేయాలి. ఈ ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికై నిర్వహించే ఖాతాలను విభాగ వ్యవస్థల ఖాతాలు అని అంటారు. విభాగ వ్యవస్థల వర్తక లాభనష్టాల ఖాతాను వరుసల పద్ధతిలో తయారుచేస్తాం. ఈ ఖాతా ప్రతి విభాగపు వర్తక ఫలితాన్ని ప్రత్యేకంగా తెలియజేయడమే గాక, అన్ని విభాగాల సమిష్టి ఫలితాన్ని కూడా తెలుపుతుంది.

## 19.3 విభాగ వ్యవస్థల ఖాతాల ప్రయోజనాలు

1) ఒక విభాగపు పనితీరును మరొక విభాగపు పనితీరుతో పోల్చడానికి వీలుపడుటయే గాక, కొంది సంవత్సరాలుగా ఒక విభాగపు అభివృద్ధి ఎలా ఉన్నదో కూడా తెలుసుకోవచ్చు.

2) వ్యాపార విస్తరణ, అభివృద్ధికి సంబంధించి నిర్వాహకులు సరియైన విధానాలను రూపొందించుటకు ఈ ఖాతాలు ఎంతో సహాయపడతాయి. కొన్ని విభాగాలు లాభాలనార్జిస్తూ ఉండగా, మరికొన్ని విభాగాలు నష్టాలు చవిచూస్తూ ఉండవచ్చు. అందుకు కొన్ని విభాగాలు నష్టాల పాలవుతున్నాయనే విషయాన్ని తెలుసుకొనడానికి అవసరమైన శోధన నిర్వహించబడుతుంది. అసమర్ధతకు కారణాలను కనుగొని, వాటిని నివారించడానికి తగిన చర్యలు తీసికొనుటకు వీలుపడుతుంది. నష్టాలను తగ్గించడానికి వీలుపడనట్లయితే, మొత్తం మీద లాభాలను పెంచడానికై నష్టాలకు గురి అవుతున్న విభాగాన్ని మూసివేయడం జరుగుతుంది. లాభాలను గడిస్తున్న విభాగాలపై అత్యంత శ్రద్ధ చూపడమే గాక, లాభాలను పెంపొందించుకోవడానికి ఆ విభాగాలను విస్తరించుకోవడం కూడా జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న విభాగాలకు లాభదాయకమైన కొత్త వ్యాపారాలను జోడించడానికి వీలుబడుతుంది.

BRAOU

3) మంచి ఫలితాలను చూపిస్తున్న విభాగాల సిబ్బందికి తగిన ప్రోత్సాహకాలను యివ్వడానికి కూడ విభాగాల ఖాతాలు ఉపయోగపడతాయి. ఇది విభాగాల మధ్య ఒక ఆరోగ్యవంతమైన పోటీని నెలకొల్పడానికి తద్వారా ప్రతి విభాగం దాని లాభాలను పెంపొందించుకోడానికి అవకాశం ఏర్పడుతుంది.

## 19.4 విభాగ వ్యవస్థల ఖాతాలను నిర్వహించే పద్ధతులు

విభాగ వ్యవస్థ ఖాతాలను రెండు పద్ధతుల్లో నిర్వహిస్తారు.

1) ప్రతి విభాగాన్ని ఒక ప్రత్యేక యూనిట్‌గా భావించి ప్రత్యేకంగా రికార్డులను నిర్వహించడం జరుగుతుంది. అయితే ప్రతి విభాగానికి సంవత్సరాంతాన వర్తక లాభనష్టాల ఖాతాలను విడివిడిగా తయారుచేస్తారు. మొత్తం వ్యాపార సంస్థ ఫలితాన్ని తెలుసుకోడానికై అన్ని విభాగాల వర్తక ఫలితాలను కలుపుతారు. ఈ పద్ధతిలో చాలా ఖర్చు అవుతుంది. అంతేకాక ఒకేరకమైన లెక్కలను వేరువేరు విభాగాలలో వ్రాయడంవల్ల కాలహరణం కూడ జరుగుతుంది. ఈ పరిమితుల వల్ల ఈ పద్ధతిని చాలా అరుదుగా ఉపయోగిస్తారు.

2) రెండవ పద్ధతిలో ఖాతాలను వరుసల ప్రాతిపదికపై నిర్వహిస్తారు. దీనికిగాను, కొనుగోలు పుస్తకం, అమ్మకాల పుస్తకం, కొనుగోలు వాపసుల పుస్తకం, అమ్మకాల వాపసుల పుస్తకం మొదలైన వాటిలో ప్రత్యేక వరుసలను ఏర్పాటు

చేసి, ప్రతి విభాగానికి సంబంధించి ప్రత్యేక సమాచారాన్ని అందించడానికి వీలు కల్పిస్తారు. ఉదాహరణకు, కొనుగోలు పుస్తకాన్ని కింది విధంగా రూపొందిస్తారు.

కొనుగోలు పుస్తకం

| తేది | వివరాలు | ఆ.పు. సం. | మొత్తం | విభాగం A | విభాగం B | విభాగం C |
|---|---|---|---|---|---|---|
| | | | రూ. | రూ. | రూ. | రూ. |

ఈ విధమైన వరుసలనే అమ్మకాల పుస్తకానికి, అమ్మకాల వాపసుల పుస్తకానికి, కొనుగోలు వాపసుల పుస్తకానికి ఏర్పాటు చేస్తారు. నగదు కొనుగోళ్లు, నగదు అమ్మకాలు అధిక సంఖ్యలో ఉన్నట్లయితే నగదు పుస్తకంలో ప్రతి డిపార్టుమెంటుకు అదనపు వరుసను ఏర్పాటు చేస్తారు.

BRAOU

## 19.5 ఖర్చుల కేటాయింపు

విభాగ వ్యవస్థల వర్తకపు ఖాతాను వరుసల ప్రాతిపదికపై సులభంగా తయారు చేయవచ్చు. ఎందుకంటే, కొనుగోళ్ళు, అమ్మకాలు, ప్రారంభసరుకు, ముగింపు సరుకు, ప్రత్యక్ష ఖర్చులు మొదలైన వాటిని వరుసల రూపంలో నిర్వహించిన ఖాతాల నుండి సులభంగా కనుగొనడానికి వీలున్నందువల్ల. కాని, పరోక్ష ఖర్చుల విషయంలో ఏ డిపార్టుమెంటుకు ఎంత ఖర్చు అయ్యిందో తెలుసుకోవడం చాలాకష్టం. ఎందుకంటే ఈ ఖర్చులను ప్రతి విభాగానికి వేరువేరుగా గాక, సంస్థ అంతటికి ఖర్చు చేయడం జరుగుతుంది. అయితే ఈ ఖర్చులను వివిధ విభాగాలకు న్యాయంగా, ధర్మంగా పంచాలి. దానికిగాను ఒక ప్రాతిపదిక అంటూ ఉండాలి. అలాంటి ప్రాతిపదిక లేనట్లయితే విభాగాల ఫలితాలు తప్పుదారిని పట్టించేవిలా ఉంటాయి. ఈ ఖర్చులను కేటాయించడానికి కింది మార్గదర్శక సూత్రాలను పాటించాలి.

1. ఒక ప్రత్యేక డిపార్టుమెంటుకు అయిన ఖర్చులను నేరుగా ఆ డిపార్టుమెంటుకే చార్జి చేయాలి. ఉదాహరణకు, ఒక డిపార్టుమెంటులో పనిచేస్తున్న ఉద్యోగులకు చెల్లించిన జీతాలను ఆ డిపార్టుమెంటుకే చార్జి చేయాలి.

2. భవనాలకు సంబంధించే అద్దె, రేట్లు, మరమ్మత్తులు, భీమా మొదలైన వాటిని ఆయా విభాగాలు ఆక్రమించిన స్థలాన్ని బట్టి చార్జి చేయాలి.

3. ప్రతి విభాగానికి ప్రత్యేకంగా మీటరు ఉన్నట్లయితే, వెలుతురు ఖర్చులను సౌకర్యవంతంగా కేటాయించవచ్చు. ఈ ఖర్చులను ప్రతి విభాగంలోని పాయింట్ల సంఖ్యను బట్టి కూడా పంచవచ్చు. ఈ సమాచారం లభించని పక్షంలో ప్రతి విభాగం ఆక్రమించిన స్థల వైశాల్యాన్ని బట్టి ఖర్చులను పంచాలి.

4. అమ్మకాలతో సంబంధం కల్గినటువంటి అమ్మకపు రవాణా, అమ్మకపు కమీషన్, రాని బాకీలు, అమ్మకాలపై డిస్కౌంటు మొదలైన వాటిని ఆయా విభాగాల 'టర్నోవర్' ప్రాతిపదికపై పంచాలి.

'టర్నోవర్' అనే పదానికి సంబంధించి గణకుల మధ్య భేదాభిప్రాయాలున్నాయి. కొంతమంది అభిప్రాయం ప్రకారం 'టర్నోవర్'లో యితర డిపార్టుమెంటులకు చేసిన బదిలీలు చేర్చాలని, మరికొందరు చేర్చరాదని అన్నారు. ఏ పద్ధతిని పాటించినప్పటికి దీనికి సంబంధించి ఒక సూచనను యివ్వడం మంచిది.

6. ప్రకటన ఖర్చులను విభాగాలను ఆక్రమించిన స్థలాన్ని బట్టి కేటాయించాలి. ఒకవేళ ఈ సమాచారం లభించనట్లయితే, టర్నోవర్ ప్రాతిపదికపై కేటాయించాలి.

6. సరుకు నిల్వపై భీమాను, ప్రతి డిపార్టుమెంటు యొక్క సగటు సరుకు నిల్వ ఆధారంగా చార్జి చేయాలి.

7. శ్రామిక సంక్షేమ ఖర్చులను ప్రతి విభాగానికి ఆయా విభాగాలలో ఉన్న ఉద్యోగుల సంఖ్య ఆధారంగా కేటాయించాలి.

8. ప్రతి యంత్రంపై తరుగుదలను లెక్కగట్టి, ఏ విభాగమైతే ఆ యంత్రాన్ని ఉపయోగిస్తున్నదో ఆ విభాగానికి ఆ మొత్తాన్ని చార్జి చేయాలి. ఒకవేళ, ప్రతి విభాగం ఉపయోగించే యంత్రం విలువ తెలియని యెడల, అమ్మకాల నిష్పత్తిలో చార్జి చేయాలి.

9. ఆదాయం పన్నును వివిధ విభాగాల నికర లాభం (పన్నుకు ముందు) ఆధారంగా చార్జి చేయాలి.

10. కొన్ని ఖర్చులను ప్రతి డిపార్టుమెంటుకు న్యాయంగా, ధర్మంగా పంచడానికి వీలుపడదు. అవి డిబెంచర్లపై వడ్డీ, డైరెక్టర్ల ఫీజు, ఆడిటర్ల ఫీజు, జనరల్ మేనేజరుకు జీతం, వాటాల బదలాయింపు ఫీజు, ఆఫీసు ఖర్చులు మొదలైనవి. ఇష్టం వచ్చినట్లు చేసిన పంపిణీ వల్ల ప్రయోజనం ఉండదు. కావున, అన్ని విభాగాలు ఆర్జించిన లాభాలను ఒక ఖాతాలోకి తేవాలి. దీనినే సాధారణ లాభనష్టాల ఖాతా అంటారు. అలాగే ఏ ఖర్చులనైతే న్యాయంగా, ధర్మంగా పంచడానికి వీలుపడదో, ఆ ఖర్చులన్నింటిని ఈ ఖాతాకు డెబిట్ చేయాలి. అలాగే, విభాగేతర ఆదాయాలు (Non–departmental Incomes) ఉదాహరణకు, పెట్టుబడులపై వడ్డీ, ఆస్తి అమ్మకంపై లాభం మొదలైన వాటిని ఈ ఖాతాకు క్రెడిట్ చేయాలి. ఆ తర్వాత వ్యాపార సంస్థ అంతటికి నికర లాభం లేదా నికర నష్టాన్ని కనుగొనాలి.

BRAOU

### అవగాహన ప్రశ్న – 1

కింది ఖర్చులను దేని ఆధారంగా కేటాయిస్తారో తెల్పండి.

(ఎ) అద్దె, రేట్లు, పన్నులు, భవన మరమ్మతులు

---

(బి) అమ్మకం ఖర్చులు, ప్రకటన ఖర్చులు, ఇచ్చిన డిస్కౌంటు, రాని బాకీలు

---

(సి) క్యాంటీను ఖర్చులు, వైద్య ఖర్చులు, సంక్షేమ ఖర్చులు

---

(డి) మూలధనంపై వడ్డీ, డిబెంచర్లపై వడ్డీ

---

## 19.6 అంతర్విభాగపు సరుకు తరలింపులు

సాధారణంగా ఒక విభాగం నుండి మరొక విభాగానికి వస్తు సేవలను తరలించడం జరుగుతుంది. విభాగ వ్యవస్థపు వర్తకపు, లాభనష్టాల ఖాతాను తయారుచేసేటప్పుడు, వస్తు సేవల విలువను పొందుతున్న విభాగాన్ని డెబిట్ చేసి, వాటిని సప్లయ్ చేస్తున్న విభాగాన్ని క్రెడిట్ చేయాలి.

సాధారణంగా విభాగాల మధ్య సరుకు తరలింపులు ఉత్పత్తి వ్యయానికి జరుగుతాయి. ఒకవేళ అలాంటి తరలింపు లాభంతో కలిపి జరిగినట్లయితే, ప్రతి డిపార్టుమెంట్ లాభనష్టాలను బదిలీ ధర ఆధారంగానే కనుక్కోవాలి. ఒక విభాగం మరొక విభాగానికి వస్తువులను సప్లయ్ చేసినప్పుడు, అలా సప్లయ్ చేసిన వస్తువులను బదిలీ ద్వారా పొందిన విభాగం వాటన్నింటిని తిరిగి అమ్మినట్లయితే సంపాదించని లాభము లేదా వసూలు కాని లాభం (unrealised Profit) అంటూ ఏది ఉండదు. ఎందుకంటే కొన్నవ స్తువులను మూడవ వ్యక్తికి అమ్మడం జరిగి, ఆ వస్తువులపై బదిలీ చేసిన విభాగం చార్జి చేసిన లాభాన్ని పొందినందువల్ల. కాని, బదిలీ చేసిన సరుకులో కొంతభాగం అమ్మడం జరిగి మరికొంతభాగం అలాగే పడి ఉన్నట్లయితే వ్యాపార సంస్థ దృష్ట్యా వసూలు కాని లాభం ఉంటుంది. ఈ సందర్భంలో బదిలీ పొందిన డిపార్ట్‌మెంట్ ముగింపుసరకు విలువలో అమ్మకపు డిపార్టుమెంట్ చార్జి చేసిన లాభం కూడ చేరి ఉంటుంది. కాగా ఈ లాభాన్ని ఆర్జించలేదు. కారణం ఆ సరుకును యింకా అమ్మకపోవడమే. అలాంటప్పుడు ముగింపు సరుకు విలువలో చేర్చబడిన లాభం మేరకు లేదా లోడింగ్ (Loading) మేరకు ఈ కింది పద్దును వ్రాస్తూ ఒక రిజర్వు సృష్టించాలి.

సాధారణ లాభనష్టాల ఖాతా Dr.

To స్టాక్ రిజర్వు ఖాతా

(బదిలీ పొందిన విభాగపు ముగింపు సరుకు విలువలో బదిలీ చేసిన విభాగం చార్జి చేసిన లాభం చేరి ఉన్నందువల్ల)

ఒకవేళ సరకు బదిలీని పొందిన విభాగం యొక్క ప్రారంభసరకులో సరకును బదిలీ చేసిన విభాగం యొక్క లాభం చేరి ఉన్నట్లయితే స్టాక్ రిజర్వు ఖాతా గత సంవత్సరంలోనే సృష్టించబడి ఉంటుంది. కావున ఈ రిజర్వును ప్రస్తుత సంవత్సరపు సాధారణ లాభనష్టాల ఖాతాకు ఈ కింది పద్దు ద్వారా మళ్ళించాలి.

స్టాక్ రిజర్వు ఖాతా Dr.

To సాధారణ లాభనష్టాల ఖాతా

(బదిలీ పొందిన విభాగపు ప్రారంభసరకులో బదిలీ చేసిన డిపార్టుమెంటు లాభం చేరి ఉన్నందున దానిని సర్దుబాటు చేయడానికి)

BRAOU

మరొక విధంగా, ఈ రెండు పద్దులకు బదులుగా ప్రారంభపు, ముగింపు సరకులలో ఉన్న వసూలుకాని లాభాల మధ్య వ్యత్యాసంతో ఒకే పద్దును కూడా వ్రాయవచ్చు.

## అవగాహన ప్రశ్న – 2

ఒక విభాగం నుండి మరొక విభాగానికి తరలించిన సరుకులో కొంతభాగం అమ్ముడుపోకుండా ఉన్నప్పుడు, వ్రాయాల్సిన సర్దుబాటు పద్దు ఏది ?

## 19.7 సారాంశం

1. వ్యాపార సంస్థను కొన్ని శాఖలుగా విభజించవచ్చు. వీటిని విభాగాలు అంటారు. మొత్తం వ్యాపార సంస్థ లాభాలనే గాక, ప్రతి విభాగపు వర్తక ఫలితాలను వేరువేరుగా తెలుసుకోడానికి వీలుగా నిర్వహించే ఖాతాలను విభాగ వ్యవస్థల ఖాతాలని అంటారు.

2. ప్రతి విభాగానికి అయిన ఖర్చులు, పొందిన ఆదాయం, నికరలాభం లేదా నికర నష్టం మొదలైన వాటికి వేరువేరుగా చూపడానికి విభాగపు వర్తక లాభనష్టాల ఖాతాను వరుసల పద్ధతిలో తయారుచేస్తారు.

3. ఖర్చులు ప్రత్యక్షమైనవైనా ఉండవచ్చు, లేదా పరోక్షమైనవైనా అయి ఉండవచ్చు. ప్రత్యక్ష ఖర్చులనేవి ఒక ప్రత్యేక విభాగానికి అయిన ఖర్చులు. కావున ఆ ఖర్చులను సంబంధిత విభాగానికి కేటాయించవచ్చు లేదా చార్జి చేయవచ్చు.

4. పరోక్ష ఖర్చులనేవి, అన్ని విభాగాల లాభానికై వెచ్చించినవి. కావున వీటిని స్పష్టంగా, ఖచ్చితంగా కేటాయించలేము. ఇలాంటి ఖర్చులను వివిధ విభాగాలకు న్యాయంగా, ధర్మంగా చార్జి చేయాలి. ఉదాహరణకు, భవనానికి సంబంధించిన ఖర్చులను ప్రతి విభాగం ఆక్రమించిన స్థలాన్ని బట్టి కేటాయించవచ్చు. అలాగే, అమ్మకాలపై ప్రభావం గలిగిన ఖర్చులను 'టర్నోవర్' ప్రాతిపదికపై కేటాయించవచ్చు.

5. ఏ ఖర్చులనైతే విభాగాలకు న్యాయంగా పంచడానికి వీలుపడదో, అలాంటి ఖర్చులను సాధారణ లాభనష్టాల ఖాతాకు చార్జి చేయాలి.

6. ఒక విభాగం, మరొక విభాగానికి వస్తువులను బదిలీ చేయడంగాని, సేవలను అందించడం గాని చేయవచ్చు. వాటి విలువను గిట్టుబాటు ధరకు గాని లేదా లాభాన్ని కలుపుకుని కాని రికార్డు చేయవచ్చు. అలాంటి వస్తు సేవలను పుచ్చుకొనే విభాగాలను డెబిట్ చేసి, యిచ్చే వాటిని క్రెడిట్ చేయాలి.

7. ఒక విభాగం తన సరుకులను మరొక విభాగానికి లాభాన్ని చేర్చి అమ్మినట్లయితే అలా అమ్మిన సరుకుల్లో కొంతభాగం అమ్ముడు పోకుండా ఉన్నట్లయితే, గడించని లాభం మేరకు లేదా సంపాదించని లాభం మేరకు రిజర్వును సృష్టించాలి.

BRAOU

## 19.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. (ఎ) ఆక్రమించిన స్థల వైశాల్యం ఆధారంగా

   (బి) టర్నోవర్ ఆధారంగా

   (సి) ఉద్యోగుల సంఖ్యను బట్టి

   (డి) ఈ ఖర్చులకు ఎలాంటి ప్రాతిపదిక లేదు. కాబట్టి వీటిని సాధారణ లాభనష్టాల ఖాతాకు చార్చి చేయాలి.

2. సాధారణ లాభ నష్టాల ఖాతా Dr.

   To స్టాకు రిజర్వు ఖాతా

## 19.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

ఎ. కింది వాటికి 30 పంక్తులలో సమాధానం వ్రాయండి.

1. విభాగ వ్యవస్థల ఖాతాలంటే ఏమిటి ? వాటి ప్రయోజనాలను తెల్పండి.

2. ఖర్చులను వివిధ విభాగాల మధ్య కేటాయించడానికి గల ప్రాతిపదికలను వివరించండి.

బి. కింది ప్రశ్నలలో ఒక్కొక్క దానికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. అంతర్విభాగపు సరకు తరలింపులను గిట్టుబాటు ధరకు, లాభానికి చేసినపుడు, అనుసరించే గణక విధానాన్ని వివరించండి. ?

2. కింది అంశాలను విభాగాల మధ్య ఎలా పంచుతారో వివరించండి.
   (i) అద్దె (ii) ప్రకటన ఖర్చులు (iii) వచ్చిన డిస్కౌంట్

3. కింది వాటి గురించి క్లుప్తంగా రాయండి.
   (i) విభాగ వ్యవస్థల వర్తకపు ఖాతా (ii) ప్రత్యక్ష, పరోక్ష ఖర్చులు

4. కింది ఖర్చులను పంచడానికి తగిన ప్రాతిపదిక లేవి?
   (i) తరుగుదల (ii) వెలుతురు (iii)ఆదాయం పన్ను

5. ఈ కింది ఖర్చులను విభాగ వ్యవస్థల ఖాతాలలో ఎలా చూపుతారు.
   (i) పెట్టుబడులపై వడ్డీ (ii) బాంకు అప్పుపై వడ్డీ
   (iii) ఆడిట్ ఫీజు (iv) జనరల్ మేనేజర్ జీతం

## 19.10 సిఫారసు చేసిన పుస్తకాలు


1. తెలుగు అకాడమి : ఉన్నత వ్యాపార గణక శాస్త్రం
2. Gupta, R. L., Radhaswamy, M : Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi.


## 19.11 పదకోశం

విభాగ వ్యవస్థల ఖాతాలు : ఒక్కొక్క విభాగపు వర్తక ఫలితాలను వేరువేరుగా చూపడానికి, మరియు వ్యాపారసంస్థ నికర లాభాన్ని చూపడానికి వరుసల పద్ధతిలో తయారుచేసిన ఖాతాలను విభాగ వ్యవస్థల ఖాతాలంటారు.

ప్రత్యక్ష ఖర్చులు : వివిధ విభాగాలకు స్పష్టంగా కేటాయించడానికి వీలున్న ఖర్చులను ప్రత్యక్ష ఖర్చులంటారు.

పరోక్ష ఖర్చులు : ఏ ఒక్క విభాగానికో గాక వ్యాపార సంస్థ మొత్తానికి లాభం కలిగే విధంగాపెట్టే ఖర్చులను పరోక్ష ఖర్చులంటారు. ఈ ఖర్చులను ప్రత్యేకంగా ఒక విభాగానికి అంటూ కేటాయించలేము.

BRAOU

| | | |
|---|---|---|
| అంతర్విభాగపు తరలింపులు | : | ఒక విభాగం నుండి మరొక విభాగానికి తరలించిన సరుకులను అంతర్విభాగపు తరలింపులంటారు . |
| స్టాక్ రిజర్వు | : | ఒక విభాగం మరొక విభాగానికి సరుకులను తరలించేటప్పుడు ఆ సరుకుల విలువలో లాభాన్ని చేర్చి తరలించినట్లయితే, అలా తరలింపు ద్వారా పొందిన సరకులలో కొంతభాగం అమ్ముడు పోకుండా ఉన్నట్లయితే, ముగింపుసరుకు విలువలో వసూలుకాని లాభంచేరి ఉంటుంది. దీనికై సృష్టించే రిజర్వును స్టాక్ రిజర్వు అంటారు. |

BRAOU

# భాగం – 20 : విభాగ వ్యవస్థల ఖాతాలు – II

విషయక్రమం

20.0 ఉద్దేశాలు
20.1 పరిచయం
20.2 ఉదాహరణలు
20.3 సారాంశం
20.4 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
20.5 మాదిరిక పరీక్షా ప్రశ్నలు
20.7 పదకోశం

## 20. 0 ఉద్దేశాలు

ఆచరణాత్మక దృక్పథాన్ని కల్పించడమే ఈ భాగం ఉద్దేశం.

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తరువాత, మీరు :

- విభాగ వ్యవస్థల వర్తక, లాభనష్టాల ఖాతాను తయారు చేయగలగాలి
- విభాగ వ్యవస్థల సాధారణ లాభ నష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయగలగాలి.

## 20.1 పరిచయం

19వ భాగంలో విభాగ వ్యవస్థల ఖాతాల తాలూకు విషయ పూర్వక పరిధిని చర్చించాం. ఈ భాగంలో వాస్తవంగా విభాగ వ్యవస్థల ఖాతాలను ఎలా తయారు చేస్తారో నేర్చుకుందాం.

ఏదో ఒక ప్రాతిపదికగా ఖర్చులను వివిధ విభాగాలకు ఇంతింత మొత్తం అని గుర్తించగలుగుతామో, ఆ ఖర్చులను కేటాయిస్తాం. అలా గుర్తించలేని ఖర్చులను సాధారణ లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేస్తాం. ఇక వివరాలకు వద్దాం.

BRAOU

## 20.2 ఉదాహరణలు

ఉదాహరణ – 1

ఒక సంస్థలో A, B అనే రెండు విభాగాలున్నాయి. కింది సమాచారం ఆధారంగా 31 డిశంబర్ 1985 నాటికి అంతమయ్యే సంవత్సరానికి విభాగపు వర్తకపు లాభనష్టాల ఖాతాను, సాధారణ లాభనష్టాల ఖాతాలను తయారు చేయండి.

| | | రూ. |
|---|---|---|
| 1-1-1985న సరుకు నిల్వ : | | |
| | A విభాగం | 25,000 |
| | B విభాగం | 30,000 |
| కొనుగోళ్ళు : | | |
| | A విభాగం | 1,00,000 |
| | B విభాగం | 1,50,000 |

| | |
|---|---|
| అమ్మకాలు : | |
| A విభాగం | 2,00,000 |
| B విభాగం | 3,00,000 |
| కొనుగోలు రవాణా | 2,500 |
| జీతాలు | 20,000 |
| అద్దె, రేట్లు | 9,000 |
| ప్రకటన ఖర్చులు | 8,000 |
| భీమా | 2,000 |
| సాధారణ ఖర్చులు | 6,000 |
| ఇచ్చిన డిస్కౌంట్ | 4,000 |
| అమ్మకపు రవాణా | 5,000 |
| వచ్చిన డిస్కౌంట్ | 1,250 |
| ఆడిట్ ఫీజు | 600 |
| తీసుకున్న అప్పుమీద వడ్డీ | 7,000 |
| పెట్టుబడులపై వడ్డీ | 800 |

కింది అదనపు సమాచారాన్ని పొందుపరచడమైనది.

(1) 31 డిసెంబర్ 1985 నాటి సరుకునిల్వ :

| | |
|---|---|
| A విభాగం | రూ. 10,000 |
| B విభాగం | రూ. 20,000 |

(2) A విభాగం నుంచి B విభాగానికి తరలించిన సరుకుల విలువ రూ. 6,000. ఈ సరుకులనుగిట్టుబాటు ధరకే తరలించడమైనది.

(3) జీతాలు, సాధారణ ఖర్చులను రెండు విభాగాలకు సమానంగా పంచాలి.

(4) రెండు విభాగాలు ఆక్రమించినస్థలపు నిష్పత్తి, వరుసగా 1:2

(5) భీమా ప్రీమియంను రెండు విభాగాల మధ్య పంచడానికి వీలుపడదు. ఎందుకంటే తీసుకున్న పాలసీ సమగ్రమైన పాలసీ (Comprehensive Policy)

BRAOU

జవాబు

### 31 డిసెంబర్, 1985 నాటికి అంతమయ్యే సంవత్సరానికి విభాగపు వర్తక లాభనష్టాల ఖాతా

| | విభాగం A | విభాగం B | మొత్తం | | విభాగం A | విభాగం B | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. | | రూ. | రూ. | రూ. |
| To ప్రారంభపు సరుకు | 25,000 | 30,000 | 55,000 | By అమ్మకాలు | 2,00,000 | 3,00,000 | 5,00,000 |
| " కొనుగోళ్ళు | 1,00,000 | 1,50,000 | 2,50,000 | " విభాగం B కి సరుకు తరలింపు | 6,000 | - | 6,000 |
| " విభాగం A నుంచి సరుకు తరలింపు | - | 6,000 | 6,000 | " ముగింపు సరుకు | 10,000 | 20,000 | 30,000 |
| " కొనుగోలు రవాణ | 1,000 | 1,500 | 2,500 | | | | |
| " తేల్చిన స్థూల లాభం | 90,000 | 1,32,500 | 2,22,500 | | | | |
| | 21,16,000 | 3,20,000 | 5,36,000 | | 2,16,000 | 3,20,000 | 5,36,000 |
| To జీతాలు | 10,000 | 10,000 | 20,000 | By తెచ్చిన స్థూల లాభం | 90,000 | 1,32,500 | 2,22,500 |
| " అద్దె, రేట్లు | 3,000 | 6,000 | 9,000 | " తెచ్చిన డిస్కౌంటు | 500 | 750 | 1,250 |
| " ప్రకటన ఖర్చులు | 3,200 | 4,800 | 8,000 | | | | |
| " సాధారణ ఖర్చులు | 3,000 | 3,000 | 6,000 | | | | |
| " ఇచ్చిన డిస్కౌంటు | 1,600 | 2,400 | 4,000 | | | | |
| " అమ్మకపు రవాణ | 2,000 | 3,000 | 5,000 | | | | |
| " నికర లాభం (సాధారణ లాభ నష్టాల ఖతాకు మళ్ళింపు | 67,700 | 1,04,050 | 1,71,750 | | | | |
| | 90,500 | 1,33,250 | 2,23,750 | | 90,500 | 1,33,250 | 2,23,750 |

BRAOU

31 డిసెంబర్, 1985 నాటికి అంతమయ్యే సంవత్సరానికి
సాధారణ లాభనష్టాల ఖాతా

| Dr. | రూ. | | Cr. రూ. |
|---|---|---|---|
| To భీమా | 2,000 | By నికరలాభం (విభాగపు లాభనష్టాల ఖాతా నుంచి మళ్ళింపు) | 1,71,750 |
| " ఆడిట్ ఫీజు | 600 | " పెట్టుబడులపై వడ్డీ | 800 |
| " అప్పుమీద వడ్డీ | 7,000 | | |
| " నికరలాభం (మూలధన ఖాతాకు మళ్ళింపు) | 1,62,950 | | |
| | 1,72,550 | | 1,72,550 |

వివరణలు

1. కొనుగోలు రవాణ, వచ్చిన డిస్కౌంటులను కొనుగోళ్ళ నిష్పత్తిలో కేటాయించడం జరిగింది.
2. అమ్మకపు రవాణ, ప్రకటన ఖర్చులు, ఇచ్చిన డిస్కౌంటులను అమ్మకాల నిష్పత్తిలో కేటాయించడమైనది.
3. అద్దె, రేట్లు ఆక్రమిత స్థల వైశాల్యపు నిష్పత్తిలో కేటాయించడమైనది.
4. లెక్కలో పేర్కొన్నట్లుగా భీమా ప్రీమియం సమగ్రమైన పాలసీకి చెందినది అగుటవల్ల మరియు దానిని విభాగాల మధ్య పంచడానికి వీలు పడనందువల్ల, ఆ మొత్తాన్ని సాధారణ లాభనష్టాల ఖాతాకు చార్జి చేయడమైనది. ఆడిట్ ఫీజు, అప్పు మీద వడ్డీలను విభాగాలమధ్య న్యాయంగా కేటాయించడానికి వీలుపడదు కాబట్టి, వాటిని సాధారణ లాభనష్టాల ఖాతాకు చార్జి చేయడమైనది.
5. పెట్టుబడులకు వడ్డీ విభాగేతర ఆదాయమైనందువల్ల, దానిని సాధారణ లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేయడమైనది.

BRAOU

ఉదాహరణ – 2

కింద ఇచ్చిన సమాచారం మరియు సూచనల ఆధారంగా వరుసల పద్ధతిలో మూడు విభాగాల వర్తక లాభనష్టాల ఖాతాను తయారుచేయండి.

| | విభాగం A | విభాగం B | విభాగం C |
|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. |
| జనవరి 1, 1984న సరుకు నిల్వ | 40,000 | 30,000 | 90,000 |
| డిసెంబర్ 31, 1984 న సరుకు నిల్వ | 45,000 | 40,200 | 82,400 |
| కొనుగోళ్ళు | 2,05,300 | 2,40,600 | 3,40,600 |
| కొనుగోలు వాపసులు | 2,100 | 3,200 | 3,300 |
| అమ్మకాలు | 3,08,600 | 4,03,400 | 5,09,800 |
| అమ్మకపు వాపసులు | 8,600 | 3,400 | 9,800 |
| కొనుగోలు రవాణా | 3,400 | 3,800 | 4,300 |
| వేతనాలు | 14,000 | 13,000 | 16,000 |

కింది చూపినట్లుగా సరుకులను ఒక విభాగంనుండి మరొక విభాగానికి గిట్టు బాటు ధర (Cost Price) కు బదిలీ చేశారు.

i. A విభాగం నుండి B కి రూ. 8,000, C కి రూ. 5,000

ii. B విభాగం నుండి A కి రూ. 3,000 C కి రూ. 4,000

iii. C విభాగం నుండి A కి రూ. 3,000 B కి రూ. 2,000

ముద్రణ స్టేషనరీ రూ. 2,100; సాధారణ ఖర్చులు రూ. 1,800; బీమా రూ. 600; పోస్టేజి రూ. 300; తరుగుదల రూ. 3,000 లను విభాగాల మధ్య సమానంగా కేటాయించండి.

ఈ కింది ఖర్చులను మీకు న్యాయమని తోచిన విధంగా పంపిణీ చేయండి.

స్థాపన ఖర్చులు రూ. 18,000; రాని బాకీలు రూ. 2,400; ప్రకటన ఖర్చులు రూ. 6,000; ఆదాయంపన్ను రూ. 67,000; అద్దెపన్నులు రూ. 6,000 లను విభాగాలు ఆక్రమించిన స్థలవిస్తృత్తిలో పంచాలి.A విభాగం 3, B విభాగం 2, C విభాగం 3, ఇతర విభాగాలు 2 స్థలాన్ని ఆక్రమించాయి

BRAOU

జవాబు

జవాబు : 31 డిసెంబర్, 1984 నాటికి అంతమయ్యే సంవత్సరానికి విభాగపు వర్తక , **లాభనష్టాల ఖాతా**

| | విభాగం A | విభాగం B | భాగం C | మొత్తం | | విభాగం A | విభాగం B | విభాగం C | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. | రూ. | | రూ. | రూ. | రూ. | రూ. |
| To ప్రారంభంపు సరుకు | 40,000 | 30,000 | 90,000 | 1,60,000 | By అమ్మకాలు (వాపసులు పోగా) | 3,00,000 | 4,00,000 | 5,00,000 | 12,000 |
| " కొనుగోళ్ళు (వపసులు పోగా) | 2,03,200 | 2,37,400 | 3,37,300 | 7,77,900 | " ఇతర విభాగాలకు సప్లయ్ చేసిన సరుకులు | 13,000 | 7,000 | 5,000 | 25,000 |
| " ఇతర విభాగాల నుండి పొందిన సరుకులు | 6,000 | 10,000 | 9,000 | 25,000 | " ముగింపు సరుకులు | 45,000 | 40,200 | 82,400 | 1,67,600 |
| " కొనుగోలు రవాణా | 3,400 | 3,800 | 4,300 | 11,500 | | | | | |
| " వేతనాలు | 14,000 | 13,000 | 16,000 | 43,000 | | | | | |
| " తేల్చిన స్థూల లాభం | 91,400 | 1,53,000 | 1,30,800 | 3,75,200 | | | | | |
| | 3,58,000 | 4,47,200 | 5,87,400 | 13,92,600 | | 3,58,000 | 4,47,200 | 5,87,400 | 13,92,600 |

BRAOU

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| To స్థాపన ఖర్చులు | 4,500 | 6,000 | 7,500 | 18,000 | By తెచ్చిన స్థూల లాభం | 91,400 | 1,53,000 | 1,30,800 | 3,75,200 |
| " ముద్రణ, స్టేషనరీ | 700 | 700 | 700 | 2,100 | | | | | |
| " సాధారణ ఖర్చులు | 600 | 600 | 600 | 1,800 | | | | | |
| " బీమా | 200 | 200 | 200 | 600 | | | | | |
| " పోస్టేజి | 100 | 100 | 100 | 300 | | | | | |
| " అద్దె, రేట్లు | 2,200 | 1,600 | 2,200 | 6,000 | | | | | |
| " రాని బాకీలు | 600 | 800 | 1,000 | 2,400 | | | | | |
| " ప్రకటన ఖర్చులు | 1,500 | 2,000 | 2,500 | 6,000 | | | | | |
| " తరుగుదల | 1,000 | 1,000 | 1,000 | 3,000 | | | | | |
| " నికర లాభం (పన్నుకు ముందు) | 80,000 | 1,40,000 | 1,15,000 | 3,35,000 | | | | | |
| | 91,400 | 1,53,000 | 1,30,800 | 3,75,200 | | 91,400 | 1,53,000 | 1,30,800 | 3,75,200 |
| To ఆదాయం పన్ను | 16,000 | 28,000 | 23,000 | 67,000 | By నికర లాభం (పన్నుకు ముందు) | 80,000 | 1,40,000 | 1,15,000 | 3,35,000 |
| " నికర లాభం | 64,000 | 1,12,000 | 92,000 | 2,68,000 | | | | | |
| | 80,000 | 1,40,000 | 1,15,000 | 3,35,000 | | 80,000 | 1,40,000 | 1,15,000 | 3,35,000 |

BRAOU

వివరణలు

1) విభాగాల నుండి పొందిన సరుకులను, తరలించిన సరుకులను కింది విధంగా కొనుక్కోవాలి.

A విభాగం

ఇతర విభాగాల నుండి పొందిన సరుకులు :

| | |
|---|---|
| B విభాగం నుండి | 3,000 |
| C విభాగం నుండి | 3,000 |
| | 6,000 |

ఇతర విభాగాలకు తరలించిన సరుకులు :

| | |
|---|---|
| B విభాగానికి | 8,000 |
| C విభాగానికి | 5,000 |
| | 13,000 |

B విభాగం

ఇతర విభాగాల నుండి పొందిన సరుకులు :

| | |
|---|---|
| A విభాగం నుండి | 8,000 |
| C విభాగం నుండి | 2,000 |
| | 10,000 |

ఇతర విభాగాల నుండి పొందిన సరుకులు :

| | |
|---|---|
| A విభానికి | 3,000 |
| C విభాగానికి | 4,000 |
| | 7,000 |

C విభాగం

ఇతర విభాగాల నుండి పొందిన సరుకులు :

| | |
|---|---|
| A విభాగం నుండి | 5,000 |
| B విభాగం నుండి | 4,000 |
| | 9,000 |

ఇతర విభాగాలకు తరలించిన సరుకులు :

| | |
|---|---|
| A విభాగానికి | 3,000 |
| B విభాగానికి | 2,000 |
| | 5,000 |

2) స్థాపన ఖర్చులు, రానిబాకీలు, ప్రకటన ఖర్చులను నికర అమ్మకాల నిష్పత్తిలో అంటే 3 : 4 : 5 నిష్పత్తిలో పంచాలి.

BRAOU

3) అద్దె, పన్నులను ఆక్రమిత స్థల వైశాల్యాన్ని బట్టి విభజించాలి. ఇతర విభాగాల స్థలపు అద్దె, పన్నులను సమానంగా పంచాలి.

4) ఆదాయం పన్నును పన్ను ముందు లాభం ఆధారంగా పంచాలి.

**ఉదాహరణ – 3**

కింద యిచ్చిన అంకణా సహాయంతో 31 డిసెంబర్, 1984 నాటికి అంతమయ్యే సంవత్సరానికి విభాగపు వర్తక లాభనష్టాల ఖాతా, సాధారణ లాభనష్టాలఖాతా, ఆ తేదీన ఉన్న ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయండి.

అంకణా

| డెబిట్ నిల్వలు | రూ. | క్రెడిట్ నిల్వలు | రూ. |
|---|---|---|---|
| ప్రారంభ సరుకు : | | | |
| A విభాగం | 30,000 | మూలధనం | 50,000 |
| B విభాగం | 20,000 | వివిధ ఋణదాతలు | 33,000 |
| కొనుగోలు రవాణా : | | బాంకు నుండి ఋణం | 10,000 |
| A విభాగం | 2,000 | | |
| B విభాగం | 4,000 | | |
| కొనుగోళ్ళు : | | అమ్మకాలు | |
| A విభాగం | 1,00,000 | A విభాగం | 1,50,000 |
| B విభాగం | 20,000 | B విభాగం | 3,00,000 |
| జీతాలు | | పెట్టుబడులపై వడ్డీ | 500 |
| A విభాగం | 15,000 | | |
| B విభాగం | 12,000 | | |
| సాధారణ జీతాలు | 4,000 | | |
| ప్రకటన ఖర్చులు | 2,000 | | |
| అద్దె, రేట్లు, పన్నులు | 3,000 | | |
| అమ్మకపు రవాణా | 9,000 | | |
| ఫర్నీచర్, బిగింపులు | 6,000 | | |
| ప్లాంటు, యంత్రాలు | 1,00,000 | | |
| వివిధ ఋణగ్రస్తులు | 19,000 | | |
| సొంత వాడకాలు | 5,000 | | |
| పెట్టుబడులు | 10,000 | | |
| బాంకులో నగదు | 2,000 | | |
| బాంకు ఋణంపై వడ్డీ | 1,000 | | |
| | 5,44,000 | | 5,44,000 |

ఈ కింద అదనంగా సమాచారాన్ని యివ్వడమైనది.

i. ముగింపు సరుకు – A విభాగం రూ. 25,000; B విభాగం రూ. 40,000

ii. రెండు విభాగాలు ఆక్రమించిన స్థలపు నిష్పత్తి వరుసగా 1:2

iii. సాధారణ జీతాలను 5:3 నిష్పత్తిలో విభజించాలి.

iV. బాంకు ఋణంపై బాకీ ఉన్న వడ్డీ రూ. 200

v. ప్లాంటు, యంత్రాలు, ఫర్నీచర్‌లపై 10% తరుగుదలను కట్టండి. విభాగాల మధ్య ప్లాంటు యంత్రాల తరుగుదలను 3:1 నిష్పత్తిలోనూ, ఫర్నీచర్‌పై తరుగుదలను విభాగాలు ఆక్రమించిన నిష్పత్తిలోను పంచండి.



BRAOU

జవాబు

31 డిసెంబర్, 1984 నాటికి అంతమయ్యే సంవత్సరానికి విభాగపు వర్తక లాభనష్టా ఖాతా

| | విభాగం A | విభాగం B | మొత్తం | | విభాగం A | విభాగం B | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. | | రూ. | రూ. | రూ. |
| To ప్రారంభంపు సరుకు | 30,000 | 20,000 | 50,000 | By అమ్మకాలు | 1,50,000 | 3,00,000 | 4,50,000 |
| " కొనుగోళ్ళు | 1,00,000 | 2,00,000 | 3,00,000 | " ముగింపు సరుకు | 25,000 | 40,000 | 65,000 |
| " కొనుగోలు రవాణా | 2,000 | 4,000 | 6,000 | | | | |
| " తెచ్చిన స్థూల లాభం | 43,000 | 1,16,000 | 1,59,000 | | | | |
| | 1,75,000 | 3,40,000 | 5,15,000 | | 1,75,000 | 3,40,000 | 5,15,000 |
| To జీతాలు | 15,000 | 12,000 | 27,000 | By తెచ్చిన స్థూల లాభం | 43,000 | 1,16,000 | 1,59,000 |
| " సాధారణ జీతాలు | 2,500 | 1,500 | 4,000 | | | | |
| " అద్దె, రేట్లు, పన్నులు | 1,000 | 2,000 | 3,000 | | | | |
| " ప్రకటన ఖర్చులు | 667 | 1,333 | 2,000 | | | | |
| " అమ్మకపు రవాణా | 1,000 | 2,000 | 3,000 | | | | |
| " తరుగుదల : | | | | | | | |
| ఫర్నీచర్, బిగింపులు | 200 | 400 | 600 | | | | |
| " ప్లాంటు, యంత్రాలు | 7,500 | 2,500 | 10,000 | | | | |
| " నికర లాభం (సాధారణ లాభ నష్టాల ఖాతాకు మళ్ళింపు) | 13,133 | 90,267 | 1,03,400 | | | | |
| | 43,000 | 1,16,000 | 1,59,000 | | 43,000 | 1,16,000 | 1,59,000 |

BRAOU

31 డిసెంబర్ 1984 నాటికి అంతమయ్యే సంవత్సరానికి సాధారణ
**లాభనష్టాల ఖాతా**

| | | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To అప్పుమీద వడ్డీ | 1000 | | By తెచ్చిన నికరలాభం (విభాగపు లాభనష్టాల ఖాతా నుండి) | 500 |
| కూ : బాకీ ఉన్నది | 200 | 1,200 | " పెట్టుబడులపై వడ్డీ | 500 |
| " నికర లాభం (మూలధనం ఖాతాకు మళ్ళింపు) | | 1,02,700 | | |
| | | 1,03,900 | | 1,03,900 |

31 డిసెంబర్ 1984 నాటి ఆస్థి అప్పుల పట్టి

| అప్పులు | | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|---|
| మూలధనం | 50,000 | | ప్లాంటు యంత్రాలు | 1,00,000 | |
| ప్రారంభ నిల్వ | 1,02,000 | | తీ: తరుగుదల 10% | 10,000 | 90,000 |
| | 1,52,700 | | ఫర్నీచర్, బిగింపులు | 6,000 | |
| తీ : సొంత వాడకాలు | 5,000 | 1,47,700 | తీ: తరుగుదల 10% | 600 | 5,400 |
| బాంకు నుండి ఋణం | 10,000 | | పెట్టుబడులు | | 10,000 |
| కూ : చెల్లించాల్సింది | 200 | 10,200 | ముగింపు సరుకు | | 65,000 |
| వివిధ ఋణదాతలు | | 33,500 | వివిధ ఋగ్రస్తులు | | 19,000 |
| | | | బాంకులో నగదు | | 2,000 |
| | | 1,91,400 | | | 1,91,400 |

BRAOU

**ఉదాహరణ - 4**

A,B,C లు హైద్రాబాద్‌లో బట్టల వ్యాపారాన్ని చేస్తున్నారు, I,II,III విభాగాలను వరుసగా A,B,C, భాస్తులు అజమాయిషీ చేస్తున్నారు. ఈ భాగస్తులకు వారి అజమాయిషీలో ఉన్న విభాగాలు ఆర్జించిన లాభాలలో (వారి పారితోషికాన్ని తీసివేయక ముందు) 50% పారితోషికంగా చెల్లింస్తారు. మిగిలిన లాభాలను ఆ భాగస్తులకు వరుసగా 1:2:2 నిష్పత్తిలో పంచుతారు. కింద యిచ్చిన సమాచారం ఆధారంగా విభాగపు వర్తక లాభనష్టా ఖతాను, సాధారణ లాభనష్టాల ఖతాను తయారు చేయండి.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| ప్రారంభ సరుకు : | | అమ్మకాలు : | |
| విభాగం I | 10,000 | విభాగం I | 1,00,000 |
| విభాగం II | 20,000 | విభాగం II | 1,50,000 |
| విభాగం III | 30,000 | విభాగం III | 2,00,000 |

| | | | |
|---|---|---|---|
| కొనుగోళ్ళు : | | ముగింపు సరుకు : | |
| విభాగం I | 60,000 | విభాగం I | 15,000 |
| విభాగం II | 70,000 | విభాగం II | 12,000 |
| విభాగం III | 90,000 | విభాగం III | 10,000 |
| జీతాలు | 10,000 | ప్రకటన ఖర్చులు | 9,000 |
| అద్దె | 6,000 | ఇచ్చిన డిస్కౌంటు | 1,800 |
| వచ్చిన డిస్కౌంటు | 1,000 | వివిధ ఖర్చులు | 3,600 |
| తరుగుదల | 6,000 | | |

విభాగం IIIకు విభాగం I, విభాగం II నుండి వరుసగా రూ. 2,400, రూ. 6,000 సరుకును బదిలీ ధర్పై తరలించడమైనది. ఈ అంతర్విభాగపు తరలింపులు 120% ఉత్పత్తి వ్యయంగా లేదా గిట్టుబాటు ధరగా జరిగాయి.

విభాగం III కు చెందిన ప్రారంభ సరుకులో యితర విభాగం నుండి తరలించిన సరుకు లేమీలేవు. కాని ముగింపు సరుకులో రూ. 2,400 మేరకు అంతర్విభాగాల బదిలీ ధర్పై విలువ కట్టిన సరుకు ఉన్నది.

వివిధ అంశాలను కింద చూపిన విధంగా పంపిణీచేయాలి.

| | విభాగం I | విభాగం II | విభాగం III |
|---|---|---|---|
| జీతాలు | 2 | 1 | 2 |
| అద్దె | 3 | 2 | 1 |
| తరుగుదల | 1 | 1 | 1 |
| వచ్చిన డిస్కౌంటు | 2 | 2 | 1 |

ఇతర ఖర్చులు : ప్రతి విభాగపు అమ్మకాల (అంతర్విభాగాల తరలింపులను మినహాయించి) ఆధారంగా పంచాలి.

BRAOU

జవాబు :

## ........ నాటికి అంతమయ్యే సంవత్సరానికి విభాగపు వర్తక, లాభనష్టాల ఖాతా

| | విభాగం I | విభాగం II | విభాగం III | మొత్తం | | విభాగం I | విభాగం II | విభాగం III | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. | రూ. | | రూ. | రూ. | రూ. | రూ. |
| To ప్రారంభ సరుకు | 10,000 | 20,000 | 30,000 | 60,000 | By అమ్మకాలు | 1,00,000 | 1,50,000 | 2,00,000 | 4,50,000 |
| „ కొనుగోళ్లు | 60,000 | 70,000 | 90,000 | 2,20,000 | „ విభాగం III కు తరలించిన సరుకులు | 2,400 | 6,000 | -- | 8,400 |
| „ ఇతర విభాగాల నుండి సరుకుల తరలింపులు | -- | -- | 8,400 | 8,400 | „ ముగింపు సరుకు | 15,000 | 12,000 | 10,000 | 37,000 |
| „ తేల్చిన స్థూల లాభం | 47,400 | 78,000 | 81,600 | 2,07,000 | | | | | |
| | 1,17,400 | 1,68,000 | 2,10,000 | 4,95,400 | | 1,17,400 | 1,68,000 | 2,10,000 | 4,95,400 |
| To జీతాలు | 4,000 | 2,000 | 4,000 | 10,000 | By తెచ్చిన స్థూల లాభం | 47,400 | 78,000 | 81,600 | 2,07,000 |
| „ అద్దె | 3,000 | 2,000 | 1,000 | 6,000 | „ వచ్చిన డిస్కౌంటు | 400 | 400 | 200 | 1,000 |
| „ తరుగుదల | 2,000 | 2,000 | 2,000 | 6,000 | | | | | |
| „ ప్రకటన ఖర్చులు | 2,000 | 3,000 | 4,000 | 9,000 | | | | | |
| „ డిస్కౌంటు | 400 | 600 | 800 | 1,800 | | | | | |
| „ వివిధ ఖర్చులు | 800 | 1,200 | 1,600 | 3,600 | | | | | |
| „ నికర లాభం (సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్ళింపు | 35,600 | 67,600 | 68,400 | 1,71,600 | | | | | |
| | 47,800 | 78,400 | 81,800 | 2,08,000 | | 47,800 | 78,400 | 81,800 | 2,08,000 |

BRAOU

Dr. ...... నాటికి అంతమయ్యే సంవత్సరానికి సాధారణ లాభనష్టాల ఖాతా Cr.

| | | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To | స్టాక్ రిజర్వు $\left(\frac{20}{120} \times 2,400\right)$ | 400 | తెచ్చిన నికరలాభం (విభాగపు లాభనష్టాల ఖాతా నుండి మళ్ళింపు) | 1,71,600 |
| ,, | భాగస్తులకు పారితోషికం (వారివారి అజమాయిషీలో ఉన్న విభాగాల లాభాలలో 50%) | | | |
| | ఏ 17,800 | | | |
| | బి 33,800 | | | |
| | సి 34,200 | | | |
| | | 85,800 | | |
| ,, | నికరలాభం (మూలధనం ఖాతాలకు మళ్ళింపు) | | | |
| | ఏ–1/5 17,080 | | | |
| | బి–2/5 34,160 | | | |
| | సి–2/5 34,160 | | | |
| | | 85,400 | | |
| | | 1,71,400 | | 1,71,600 |

BRAOU

### అవగాహన ప్రశ్న - 1

ఒక సంస్థలో ఎ, బి, సి, అనే విభాగాలున్నాయి. ఆ సంస్థ 31 డిసెంబర్ 1990 తో అంతమయ్యే సంవత్సరానికి విభాగాల వర్తక లాభనష్టాల ఖాతాను తయారు చేయాలని నిశ్చయించింది. ఎ, బి, సి లఅమ్మకాలపై సాధారణ స్థూల లాభం రేటు వరుసగా 30%, 25%, 20%.

పరోక్ష ఖర్చులను అమ్మకాల ఆధారంగా చార్జి చేయండి. 31 డిసెంబర్, 1990 తో అంతమయ్యే సంవత్సరానికి కింది సమాచారాన్ని ఇవ్వడమైంది.

| | ఎ | బి | సి |
|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. |
| 1-1-1990 న సరుకు | 10,000 | 15,000 | 20,000 |
| కొనుగోళ్ళు | 25,000 | 30,000 | 40,000 |
| అమ్మకాలు | 40,000 | 50,000 | 60,000 |
| ప్రత్యక్ష ఖర్చులు | 7,000 | 8,000 | 10,000 |

మొత్తం పరోక్ష ఖర్చులు రూ. 15,000

BRAOU

## 20.4 సారాంశం

విభాగ వ్యవస్థలకు చెందిన వర్తకపు, లాబనష్టాల ఖాతా, సాధారణ లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీని ఎలా తయారు చేస్తారో ఈ భాగంలో చూపడమైనది.

## 20.5 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

31 డిసెంబర్, 1990 తో అంతమయ్యే సంవత్సరానికి విభాగాల వర్తకపు, లాభనష్టాల ఖాతా

Dr. | | | | | | | | | Cr.

| | A | B | C | మొత్తం | | A | B | C | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. | రూ. | | రూ. | రూ. | రూ. | రూ. |
| To ప్రారంభ సరుకు | 10,000 | 15,000 | 20,000 | 45,000 | By అమ్మకాలు | 40,000 | 50,000 | 60,000 | 1,50,000 |
| „ కొనుగోళ్ళు | 25,000 | 30,000 | 40,000 | 95,000 | „ ముగింపు సరుకు | | | | |
| „ ప్రత్యక్ష ఖర్చులు | 7,000 | 8,000 | 10,000 | 25,000 | (వరిపెట్టే నిల్వ) | 14,000 | 15,500 | 22,000 | 51,500 |
| „ స్థూల లాభం | 12,000 | 12,500 | 12,000 | 36,500 | | | | | |
| | 54,000 | 65,500 | 82,000 | 2,01,500 | | 54,000 | 65,500 | 82,000 | 2,01,500 |
| To పరోక్ష ఖర్చులు | 4,000 | 5,000 | 6,000 | 15,000 | By స్థూల లాభం | 12,000 | 12,500 | 12,000 | 36,500 |
| „ నికర లాభం | 8,000 | 75,00 | 6,000 | 21,500 | | | | | |
| | 12,000 | 12,500 | 12,000 | 36,500 | | 12,000 | 12,500 | 12,000 | 36,500 |

## 20.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**అభ్యాసాలు**

1. కింద ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రతి విభాగం పొందిన, సప్లయ్ చేసిన సరుకుల విలువను కనుక్కోండి.

విభాగాల నుండి తరలించిన సరుకులు :

విభాగం X నుండి Y కు రూ. 379 ; Z కు రూ. 6,543

విభాగం Y నుండి X కు రూ. 7654 ; Z కు రూ. 2,345

విభాగం Z నుండి X కు రూ. 4,567 ; Y కు రూ. 5,678

2. కింది వాటిని ఎ, బి, సి విభాగాల మధ్య ఎలా పంపిణీ చేస్తారు.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| అద్దె రేట్లు | 4,000 | వచ్చినడిస్కౌంటు | 500 |
| ఇచ్చిన డిస్కౌంటు | 800 | ప్రకటన ఖర్చులు | 1,200 |
| వెలుతురు | 140 | రాని బాకీలు | 900 |

కింద అదనపు సమాచారాన్ని కూడా యివ్వడమైనది

| | విభాగం–ఎ | విభాగం–బి | విభాగం–సి |
|---|---|---|---|
| అమ్మకాలు | 50,000 | 30,000 | 20,000 |
| కొనుగోళ్ళు | 30,000 | 15,000 | 5,000 |
| వెలుతురు పాయింట్లు | 4 | 2 | 1 |
| ప్రతి విభాగం ఆక్రమించిన స్థల వైశాల్యం | 5 | 3 | 2 |
| ఇతర స్థలం | 2 | | |

3. రూ. 40,000 విలువ గల్గిన సరుకులను X విభాగం నుండి Y విభాగానికి తరలించడం జరిగింది. ఈ తరలింపులను 125% ఖరీదుకు చేయడం జరిగింది. X విభాగపు ప్రారంభపు సరుకులో అంతర్విభాగపు తరలింపులు లేవు. అయితే ముగింపు సరుకులో రూ. 5,000 విలువగల సరుకులున్నాయి. దీనిని పుస్తకాలలో ఏ విధంగా చూపుతారు ?

4. కింద యిచ్చిన అంకణా, అదనపు సమాచారం నుండి 31 డిసెంబర్, 1985 నాటికి అంతమయ్యే సంవత్సరానికి విభాగపు వర్తక లాభనష్టాల ఖాతాను మరియు ఆ తేదీన ఉన్న ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయండి.

31 డిసెంబర్, 1985 నాటి అంకణా

| | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|
| 1-1-1985 న నిల్వ : | రూ. | రూ. |
| ఎ. విభాగం | 30,000 | |
| బి. విభాగం | 25,000 | |
| కొనుగోళ్ళు : | | |
| ఎ. విభాగం | 70,000 | |
| బి. విభాగం | 40,000 | |
| వేతనాలు : | | |
| ఎ. విభాగం | 18,000 | |
| బి. విభాగం | 12,000 | |
| అమ్మకాలు : | | |
| ఎ. విభాగం | | 1,50,000 |
| బి. విభాగం | | 1,00,000 |
| మూలధనం | | 50,000 |

BRAOU

| | | |
|---|---|---|
| కొనుగోలు రవాణా | | |
| ఎ. విభాగం | 1,000 | |
| బి. విభాగం | 2,000 | |
| జీతాలు | 20,000 | |
| ప్రయాణ ఖర్చులు | 2,000 | |
| అద్దె, పన్నులు | 8,000 | |
| భీమా | 2,400 | |
| ప్రకటన ఖర్చులు | 6,000 | |
| సాధారణ ఖర్చులు | 600 | |
| బాంకులో నగదు | 5,000 | |
| వసూలు బిల్లులు | 4,000 | |
| చెల్లింపు బిల్లులు | | 8,000 |
| వివిధ ఋణదాతలు | | 30,000 |
| సాధారణ రిజర్వు | | 20,000 |
| ప్లాంటు, యంత్రాలు | 50,000 | |
| ఫర్నీచర్, బిగింపులు | 10,000 | |
| వివిధ ఋణగ్రస్తులు | 20,300 | |
| భవనాలు | 30,000 | |
| ముద్రణ, స్టేషనరి | 500 | |
| ఇచ్చిన డిస్కౌంటు | 1,200 | |
| | 3,58,000 | 3,58,000 |

BRAOU

అదనపు సమాచారం :

(ఎ) 31 డిసెంబర్, 1985 నాటి సరుకు నిల్వ :
ఎ. విభాగం రూ. 15,000
బి. విభాగం రూ. 10,000

(బి) చెల్లించాల్సిన వేతనాలు :
ఎ. విభాగం రూ. 800
బి. విభాగం రూ. 500

(సి) చెల్లించాల్సిన జీతాలు రూ. 3,000

(డి) ముందుగా చెల్లించిన పన్నులు రూ. 500

(ఇ) రూ. 300 రాని బాకీలుగా రద్దుచేయండి. సంశయాత్మక బాకీలకై ఋణగ్రస్తులపై 5% ఏర్పాటును చేయండి.

(ఎఫ్) ప్లాంటు, యంత్రాలపై 10%, భవనాలపై 5% తరుగుదలను ఏర్పాటు చేయండి. కేటాయించడానికి వీలులేని, ఖర్చులను 'టర్నోవర్' ఆధారంగా పంపిణీ చేయండి.

జవాబు :

| | విభాగం (ఎ) | విభాగం (బి) |
|---|---|---|
| | రూ. | రూ. |
| స్థూల లాభం | 45,200 | 30,500 |
| నికర లాభం | 14,600 | 10,100 |
| ఆస్తి అప్పుల పట్టీ వెరశి | 1,37,000 | |

5. కింద యిచ్చిన అంకణా ఆధారంగా 31 మార్చి 1985 నాటికి అంతమయ్యే సంవత్సరానికి విభాగపు వర్తక లాభనష్టాల ఖాతాను ఆ తేదీ నాటి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| అంకణా | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|
| 1-4-1984 న ఉన్న నిల్వ : | | |
| ఎ. విభాగం | 35,000 | |
| బి. విభాగం | 30,000 | |
| కొనుగోళ్ళు : | | |
| ఎ. విభాగం | 80,000 | |
| బి. విభాగం | 60,000 | |
| అమ్మకాలు : | | |
| ఎ. విభాగం | | 1,30,000 |
| బి. విభాగం | | 90,000 |
| వేతనాలు : | | |
| ఎ. విభాగం | 15,000 | |
| బి. విభాగం | 6,000 | |
| అద్దె, పన్నులు, భీమా | 12,000 | |
| వివిధ ఖర్చులు | 3,000 | |
| జీతాలు | 6,000 | |
| వెలుతురు ఖర్చులు | 2,100 | |
| ఇచ్చిన డిస్కౌంటు | 1,100 | |
| వచ్చిన డిస్కౌంటు | | 280 |
| ప్రకటన ఖర్చులు | 4,000 | |
| కొనుగోలు రవాణా | 1,800 | |
| ఫర్నీచర్ | 8,000 | |
| ప్లాంటు, యంత్రాలు | 50,000 | |
| వివిధ ఋణగ్రస్థులు | 8,000 | |
| వివిధ ఋణదాతలు | | 20,720 |
| మూలధనం | | 1,00,000 |

BRAOU

| | | |
|---|---|---|
| సొంత వాడకాలు | 5,400 | |
| చేతిలో నగదు | 1,600 | |
| బాంకులో నగదు | 12,000 | |
| | 3,41,000 | 3,41,000 |

కింది అదనపు సమాచారాన్ని కూడా యివ్వడమైనది.

i. గిట్టుబాటు ధరకు విభాగం A నుండి విభాగం B కు, సరుకు తరలింపులు రూ. 800.

ii. అద్దె, పన్నులు, భీమా, వివిధ ఖర్చులు, వెలుతురు, జీతాలు, కొనుగోలు రవాణాలను 2/3 వంతు విభాగం A కు 1/3 వ వంతు విభాగం B కు కేటాయించాలి.

iii. ప్రకటన ఖర్చులను రెండు విభాగాలకు సమానంగా పంచాలి.

iv. విభాగాల కొనుగోళ్ళు, అమ్మకాలను (బదిలీలు తప్ప) బట్టి వచ్చిన డిస్కౌంటును, ఇచ్చిన డిస్కౌంటును పంపిణీ చేయాలి.

v. ఫర్నీచర్, బిగింపులు, ప్లాంటు యంత్రాలపై సాలుకు 10% తరుగుదలను కట్టండి. దీనిలో 3/4 వ వంతు విభాగం A కు, 1/4 వ వంతు విభాగం B కు చార్జిచేయండి.

vi. 31-3-1985 న సరుకు నిల్వ రూ. :

విభాగం A రూ. 20,000 ; B విభాగం రూ. 15,000.

జవాబు :

| | విభాగం (ఎ) | విభాగం (బి) |
|---|---|---|
| | రూ. | రూ. |
| స్థూల లాభం | 19,600 | 7,600 |
| నికర లాభం | 2,640 | 3,880 |
| ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. | 1,08,800 | |

6. కింద యిచ్చిన సమాచారం ఆధారంగా 31 డిసెంబర్, 1985 నాటికి అంతమయ్యే సంవత్సరానికి విభాగపు వర్తక లాభనష్టాల ఖాతాను తయారుచేయండి.

| | విభాగం (ఎ) | విభాగం (బి) |
|---|---|---|
| | రూ. | రూ. |
| 1 జనవరి 1985 న సరుకు నిల్వ | 50,000 | 10,000 |
| బయటి కొనుగోళ్ళు | 2,50,000 | 40,000 |
| వేతనాలు | 15,000 | 10,000 |
| విభాగం ఎ. నుండి సరుకు తరలింపులు | – | 50,000 |
| 31 డిసెంబర్, 1985 న సరుకు నిల్వ | 60,000 | 20,000 |
| బయటి వారికి అమ్మకాలు | 3,60,000 | 80,000 |

BRAOU

విభాగం – బి యొక్క ముగింపు సరుకు అంతా విభాగం – ఎ నుండి గిట్టుబాటు ధరపై 25% అదనంగా కలిపి తరలించినది. పరిపాలనా ఖర్చులు రూ. 10,000. వీటిని ఎ, బి. విభాగాల మధ్య 3 : 2 నిష్పత్తిలో కేటాయించాలి.

జవాబు :

విభాగం – ఎ – స్థూల లాభం రూ. 1,55,000 ; నికర లాభం రూ. 1,49,000

విభాగం – బి – స్థూల నష్టం రూ. 10,000 ; నికర నష్టం రూ. 14,000 ;

వ్యాపార సంస్థ నికర లాభం రూ. 1,31,000)

## 20.6 సిఫారసు చేసిన పుస్తకాలు


1. తెలుగు అకాడమి : ఉన్నత వ్యాపార గణక శాస్త్రం
2. Gupta , R. L. & Radhaswamy, M : Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi.


BRAOU

# ఖండం – VII: బ్రాంచి ఖాతాలు

# భాగం – 21 : బ్రాంచి ఖాతాలు – పరిచయం

విషయక్రమం


21.0. ఉద్దేశాలు
21.1 పరిచయం
21.2 బ్రాంచి అకౌంటింగ్ ఉద్దేశాలు
21.3 బ్రాంచీల వర్గీకరణ
21.4 అస్వతంత్ర బ్రాంచీలు
21.5 అకౌంటింగ్ పద్ధతి
21.6 ఖాతాలలో రాయు విధానం
21.7 సారాంశం
21.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
21.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
21.10 సిఫారసు చేసిన పుస్తకాలు
21.11 పదకోశం


## 21.0 ఉద్దేశాలు

బ్రాంచి అకౌంటింగ్‌ను మీకు పరిచయం చేసి, దాని ఉద్దేశాలను, అకౌంటింగ్ విధానాన్ని వివరించడం ఈ భాగం ఉద్దేశాలు.

దీనిని పూర్తి చేసిన తర్వాత, మీరు :

- బ్రాంచి అకౌంటింగ్ ఉద్దేశాలను వివరించగలగాలి
- బ్రాంచీల వర్గీకరణను తెల్పగలగాలి
- ఋణగ్రస్థుల అకౌంటింగ్ పద్ధతి కింద చిట్టా పద్దులను రాసి, బ్రాంచి ఖాతాను తయారు చేయగలగాలి.

## 21. 1 పరిచయం

తమ ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెటు ఉండేటందుకు, సార్థకమైన మరియు సామర్థ్యమైన చిల్లర వర్తకము జరిగేటందుకు, వ్యాపారసంస్థలు తమ వ్యాపారమును వివిధ బ్రాంచీలుగా విభజించ వచ్చును. అట్టి విభాగములు అదే నగరములో వివిధ ప్రదేశములలో నున్నా, లేదా వివిధ పట్టణములలో నున్నా వాటిని బ్రాంచీలు అంటారు. ప్రతీ బ్రాంచి సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి, ప్రతీ బ్రాంచి యొక్క లాభాన్ని లేదా నష్టాన్ని తెలుసుకోవలసి ఉంటుంది. బ్రాంచి నుండి ఆశించిన ఫలితాలు లేక పోయినట్లయితే వ్యవహారాలను సరిదిద్దుటకు తగిన చర్యలు తీసుకొనుటకు వీలు అవుతుంది. అందువలన ప్రతీబ్రాంచీ యొక్క లాభాన్ని లేదా నష్టాన్ని సులభంగా తెలుసుకొన గలిగేటట్లుగా వ్రాయవలసి ఉంటుంది.

BRAOU

## 21.2 బ్రాంచి అకౌంటింగు ఉద్దేశాలు

బ్రాంచి అకౌంటింగు యొక్క ముఖ్యోద్దేశము వ్యాపార స్వభావాన్నిబట్టి, బ్రాంచీలలో రకాన్నిబట్టి, బ్రాంచి అవసరాలను బట్టి ఆధారపడి ఉంటుంది. అయినప్పటికి ఈ దిగువానిని బ్రాంచి అకౌంటింగ్ ఉద్దేశాలుగా పేర్కొనవచ్చును :

i) ప్రతీ బ్రాంచి యొక్క లాభనష్టాన్ని వేర్వేరుగా తెలుసుకొనుట

ii) ప్రతీ బ్రాంచి పనితీరును విలువకట్టి, బ్రాంచి విస్తరణకు ప్రయత్నించుట

iii) ఒక యివ్వబడిన తేదీన ప్రతీబ్రాంచి ఆర్థికస్థితిని తెలుసుకొనుట

iv) ఎపటికప్పుడు బ్రాంచీల నగదు, సరుకుల అవసరాలను తెలుసుకొనుట

v) బ్రాంచీల పని తీరును అభివృద్ధి బరచుటకు అవసరమైన మంచి సలహాలను యిచ్చుట.

## 21.3 బ్రాంచీల వర్గీకరణ

అకౌంటింగు దృష్ట్యా బ్రాంచీలను వివిధ రకాలుగా వర్గీకరించవచ్చును. అవి :

i) పూర్తి అకౌంటింగ్ పద్ధతిని అమలుపరచని బ్రాంచీలు

ii) పూర్తి అకౌంటింగు పద్ధతిని అమలుపరచే బ్రాంచీలు

అకౌంటింగు పుస్తకాలలో వ్రాసేతీరును బట్టి ఈ బ్రాంచీలను (i) అస్వతంత్ర బ్రాంచీలు (ii) స్వతంత్ర బ్రాంచీలుగా కూడా వర్గీకరించవచ్చు. ఒకొక్కప్పుడు వాటిని స్వదేశీయ బ్రాంచీలు, అంతర్దేశీయ బ్రాంచీలుగా కూడా వర్గీకరిస్తారు. అయితే అంతర్దేశీయ బ్రాంచీలు నిర్ణయించబడిన సిలబసు పరిధిలో లేవు కనుక మనము యిక్కడ దేశీయ బ్రాంచీలను గురించి మాత్రమే చర్చించుకొందాము. దేశీయ బ్రాంచీలు అవసరమైన పూర్తి అకౌంటింగు పుస్తకాలను నిర్వహించకపోయితే వాటిని స్వతంత్ర బ్రాంచీలని అంటారు. అలా కాకుండా పూర్తి అకౌంటింగు పుస్తకాలను **ఉంచకపోయినట్లయితే** వాటిని అస్వతంత్ర (ఆధారపడియున్న) బ్రాంచీలని అంటారు. అయితే స్వతంత్ర బ్రాంచీలైనా, అస్వతంత్ర బ్రాంచీలైనా మనం దృష్టిలో ఉంచుకొనవలసిన ముఖ్య విషయమేమిటంటే ప్రతీ బ్రాంచీ పేరెంట్ సంస్థ (అనగా హెడాఫీసు) ఆ దేశాలమేరకు పని చేయవలసి ఉంటుంది. అందువలన స్వతంత్ర, అస్వతంత్ర బ్రాంచీల వర్గీకరణ కేవలం అకౌంటింగు పుస్తకాలలో వ్యవహారాలను నమోదు చేయు దృష్ట్యా మాత్రమే.

BRAOU

## 21.4 అస్వతంత్ర బ్రాంచీలు

ఈ అస్వతంత్ర బ్రాంచీలను ఈ దిగువ మూడు రకములుగా విభజించవచ్చును.

i) హెడాఫీసు నుండి సరుకులను పొందుతూ, కేవలం నగదుకు మాత్రమే అమ్మే బ్రాంచీలు

ii) హెడాఫీసు నుండి ముడిసరుకులను పొందుతూ, నగదుకూ మరియు అరువుపై అమ్మే బ్రాంచీలు

iii) పై విధంగానే ఉండే బ్రాంచీ, కాని వీటికి, హెడాఫీసు సరుకులను అమ్మకపు ధరకు - అంటే కొన్న ధరకంటే ఎక్కువ ధరకు - పంపుతుంది.

ఈ బ్రాంచీల ముఖ్య లక్షణాలను ఈ విధంగా పేర్కొనవచ్చు :

i) యివి కేవలం హెడాఫీసు పంపిన సరుకులను మాత్రమే అమ్మవలసి ఉంటుంది. ఓపెన్ మార్కెట్ లో కొనుగోళ్ళు చేసేందుకు సాధారణంగా వీటికి అనుమతి ఇవ్వరు.

ii) హెడాఫీసు సరుకులను, బ్రాంచీలకు కొన్నధరకుకాని లేదా అమ్మకపు ధరకుగాని (కొన్నధరకంటే ఎక్కువగా ఉంటుంది) పంపిస్తుంది.

iii) బ్రాంచీల యొక్క జీతాలు, అద్దె మొ॥ అన్ని ఖర్చులను హెడాఫీసు నేరుగా చెక్కులద్వారా చెల్లిస్తుంది.

iv) బ్రాంచీ యొక్క చిల్లర ఖర్చులను సాధారణంగా బ్రాంచీయే చెల్లిస్తుంది. హెడాఫీసు బ్రాంచీ మేనేజరుకు కొంత చిల్లర నగదును యిస్తుంది. దీనిని సాధారణంగా బయానా (అడ్వాన్సు) పద్ధతిపై నిర్వహిస్తారు.

v) బ్రాంచీ సాధారణంగా నగదుకు మాత్రమే సరుకులను అమ్మవలసి ఉంటుంది. అయితే ఒకొక్కొక్కప్పుడు అరువుకు కూడా అమ్ముటకు అనుమతించవచ్చు.

vi) నగదు అమ్మకాల ద్వారా గాని లేదా ఋణగ్రస్థులనుండి వసూలు రూపంలో గాని వచ్చిన నగదునంతా బ్రాంచి ప్రతీరోజూ హెడాఫీసుకు పంపుతుంది. సాధారణంగా స్థానిక బాంకులో హెడాఫీసు తరపున ఒక ఖాతాను తెరచి రోజు వారీ వసూళ్ళను బ్రాంచీ అఖాతాలో డిపాజిట్టు చేస్తుంది.

vii) ఈ బ్రాంచీలు కొన్ని మెమోరండం పుస్తకాలు మాత్రమే (అనగా స్టాకు పుస్తకము మొ॥) ఉంచుతాయి కాని మొత్తం అన్నిపుస్తకాలను ఉంచవు. బ్రాంచీ సరుకులను అరువుపై అమ్ముటకు అనుమతించ బడనిచో, ఋణగ్రస్తునుండి రావలసిన మొత్తము తెలుసుకొనుటకు ఋణగ్రస్థుల అవర్జాను కూడా ఉంచుతుంది. సరుకుల రాకపోకలను, చేతిలోనున్న నిల్వను తెలుసుకొనుటకు స్టాకురిజిష్టరు కూడా వ్రాస్తారు.

BRAOU

## 21.5 అకౌంటింగు పద్ధతి

ఈ బ్రాంచీలు పూర్తి పుస్తకాలను ఉంచవు కనుక, బ్రాంచీకి సంబంధించిన ఖాతాలను హెడాఫీసు నిర్వహిస్తుంది. హెడాఫీసులో అవలంబించే అకౌంటింగు పద్ధతి, బ్రాంచి సైజుపైనా, ఆ బ్రాంచిపై హెడాఫీసు నియంత్రణ చేసే స్థాయిపైనా ఆధారపడి ఉంటుంది. హెడాఫీసు ఈ దిగువవానిలో ఏ పద్ధతినైనా అవలంబించి బ్రాంచి ఖాతాలను వ్రాయవచ్చును.

**ఋణగ్రస్థుల పద్ధతి :** చిన్నసైజు బ్రాంచీల విషయంలో ఈ పద్ధతి అవలంబిస్తారు. ఈ పద్ధతిలో హెడాఫీసు ప్రతీబ్రాంచికి వేర్వేరు ఖాతాను తెరచి ఆ బ్రాంచికి సంబంధించిన వ్యవహారాలను నమోదు చేస్తుంది. హెడాఫీసు పుస్తకాలలో తెరచిన ఈ బ్రాంచి ఖాతా నామ మాత్రపు ఖాతా వంటిది. ఈ ఖాతాయే చివరన బ్రాంచి లాభనష్టాన్నీ తెలుపుతుంది. ఈ విధంగా ఒక్కొక్క బ్రాంచికి ఒక్కొక్క ఖాతాను తయారుచేసి లాభాన్ని తెలుసుకొనే పద్ధతిని ఋణగ్రస్థుల పద్ధతి అంటారు.

**ముగింపు లెక్కల పద్ధతి :** ఈ పద్ధతిలో హెడాఫీసు బ్రాంచిలో వచ్చిన లాభనష్టాన్ని తెలుసుకొనుటకు, బ్రాంచి వర్తక లాభనష్టాల ఖాతాను తయారుచేస్తుంది, హెడాఫీసు ఒక బ్రాంచి ఖాతాను కూడా ఉంచవచ్చు అయితే యిది వ్యక్తిగత ఖాతావలె ఉంటుంది. దీనికీ ఋణగ్రస్థుల పద్ధతిలోని బ్రాంచి ఖాతాకు తేడా ఏమిటంటే ఆ పద్ధతిలో బ్రాంచి ఖాతా నామ మాత్రపు ఖాతా వంటిది.

**సరుకు, ఋణగ్రస్థుల పద్ధతి :** ఈ పద్ధతిలో బ్రాంచి వ్యవహారాలను వ్రాయుటకు హెడాఫీసు ఒక బ్రాంచి ఖాతాకు బదులుగా చాలా ఖాతాలను తెరుస్తుంది. ఉదాహరణకు బ్రాంచి సరుకు ఖాతా, బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా, బ్రాంచి ఆస్తుల ఖాతా, బ్రాంచి ఖర్చుల ఖాతా, బ్రాంచి సర్దుబాటు ఖాతాలను తెరిచి బ్రాంచి లాభనష్టాన్ని తెలుసుకుంటారు.

**అవగాహన ప్రశ్న – 1**

i) బ్రాంచి అకౌంటింగ్ యొక్క వివిధ ఉద్దేశాలేవి?

ii) బ్రాంచి అకౌంట్ల వర్గీకరణను తెల్పండి.

BRAOU

## 21.6 ఖాతాలలో వ్రాయు విధానము

వివిధ పద్ధతులలో ఖాతాలను వ్రాయు విధానము ఈ విధంగా ఉంటుంది.

**ఋణగ్రస్థుల పద్ధతి :** హెడాఫీసు ప్రతీబ్రాంచికి వేర్వేరు ఖాతాను తెరిచి, బ్రాంచి లాభనష్టాన్ని లెక్కిస్తుంది. దీనిని "................... బ్రాంచి ఖాతా" అని అంటారు. యిది నామమాత్రపు ఖాతా వంటిది. ఈ ఖాతాను అకౌంటింగు సంవత్సర ప్రారంభంలో బ్రాంచివద్దనున్న అన్ని నిల్వలతో– అంటే ప్రారంభసరుకు, ఋణగ్రస్థులు, చెల్లింపనగదు వగైరా – డెబిటు చేస్తారు.

అదేవిధంగా ఆ సంవత్సరకాలలో హెడాఫీసు బ్రాంచికి పంపించిన అన్ని అంశాలతోనూ డెబిటు చేస్తారు. అంటే ఉదాహరణకు ఖర్చులకొరకు లేదా స్థానిక కొనుగోళ్ళ కొరకు పంపే నగదు. అదే విధంగా బ్రాంచి నుండి హెడాఫీసుకు వచ్చిన అన్ని **అంశాలతో** క్రెడిటు చేస్తారు. ఉదాహరణకు నగదు అమ్మకాలకు, ఋణగ్రస్తుల నుండి వసూళ్ళకు పంపిన నగదు,బ్రాంచి వాపసు చేసిన చేసిన సరుకులు మొదలగునవి. అలాగే

అకౌంటింగు సంవత్సరాంతంలో బ్రాంచిలో ఉండే అన్ని అంశాలతోనూ క్రెడిటుచేస్తారు. ఉదాహరణకు : ముగింపు సరుకు, చిల్లరనగదు, ఇతర ఆస్తులు మొదలగునవి.

వివిధ బ్రాంచి వ్యవహారాలకు హెడాఫీసు పుస్తకాలలో వ్రాసే పద్దులు యిలా ఉంటాయి.

(i) హెడాఫీసు, బ్రాంచికి పంపిన సరుకులకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr. | బ్రాంచికి పంపిన సరుకుల విలువకు |
| To బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | | |

(ii) బ్రాంచి, హెడాఫీసుకు వాపసు చేసినసరుకులకు :

| | | |
|---|---|---|
| బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | Dr. | బ్రాంచి వాపసు చేసిన సరుకుల విలువకు. |
| To బ్రాంచి ఖాతా | | |

(iii) బ్రాంచి ఋణగ్రస్థులు నేరుగా హెడాఫీసుకు వాపసు చేసిన సరుకులకు :

| | | |
|---|---|---|
| బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | Dr. | బ్రాంచి ఋణగ్రస్థులు వాపసు చేసిన సరుకుల విలువకు. |
| To బ్రాంచి ఖాతా | | |

(iv) బ్రాంచి ఖర్చులను హెడాఫీసు చెల్లించినప్పుడు :

| | | |
|---|---|---|
| బ్రాంచీ ఖాతా | Dr. | బ్రాంచికి పంపిన చెక్కు లేదా డ్రాఫ్టు మొత్తమునకు. |
| To బాంకు ఖాతా | | |

BRAOU

(v) బ్రాంచి నుండి వసూలైన మొత్తమునకు :

| | | |
|---|---|---|
| బాంకు ఖాతా | Dr. | బ్రాంచీ నుండి వచ్చిన చెక్కు లేదా డ్రాఫ్టు మొత్తమునకు. |
| To బ్రాంచి ఖాతా | | |

(vi) బ్రాంచి వద్దనున్న ఆస్థుల ముగింపు నిల్వలకు :

| | | |
|---|---|---|
| బ్రాంచీ ఆస్థుల ఖాతా | Dr. | సరుకు, ఋణగ్రస్థులు, చిల్లర నగదు మొ॥ ఆస్థుల ముగింపు నిల్వలకు |
| To బ్రాంచి ఖాతా | | |

(vii) అకౌంటింగు సంవత్సరాంతంలో బ్రాంచి వద్ద నున్న అప్పులకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr. | చెల్లించవలసిన ఖర్చులు మొ॥ అప్పులు ఏమైనా ఉన్నట్లయితే ఆ అప్పుల (వ్యక్తిగతంగా) ముగింపు నిల్వలకు. |
| To బ్రాంచి అప్పుల ఖాతా | | |

ఈ స్థితిలో బ్రాంచి ఖాతా నిల్వ తేల్చినట్లయితే బ్రాంచిలో వచ్చిన లాభనష్టాన్ని సూచిస్తుంది. క్రెడిటు వైపు అధికంగా ఉంటే లాభం, డెబిటు వైపు అధికంగా ఉంటే నష్టం అన్నమాట.

గమనిక : అకౌంటింగు సంవత్సరాంతంలో బ్రాంచి వద్ద నున్న ఆస్థి అప్పులను హెడాఫీసు ఆస్థిఅప్పుల పట్టీలో చూపించి, తదుపరి సంవత్సర ప్రారంభంలో వాటిని ఈ దిగువ చిట్టాపద్దుల ద్వారా బ్రాంచి ఖాతాకు మళ్ళిస్తారు.

(a) ఆస్థులను మళ్ళించుటకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr. | ప్రతీ ఆస్థి విలువకు |
| To బ్రాంచి ఆస్థుల ఖాతా | | |

(b) అప్పులను మళ్ళించుటకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి అప్పుల ఖాతా | Dr. | ప్రతీ అప్పువిలువకు |
| To బ్రాంచి ఖాతా | | |

(viii) బ్రాంచిలో నున్న లాభనష్టాన్ని మళ్ళించుటకు :

(a) లాభమున్నట్లయితే :

| | |
|---|---|
| బ్రాంచి ఖాతా | Dr. |
| To సాధారణ లాబనష్టాల ఖాత | |

(b) నష్టమున్నటయితే :

| | |
|---|---|
| సాధారణ లాభనష్టాల ఖాతా | Dr. |
| To బ్రాంచి ఖాతా | |

(ix) "బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా" లోని నిల్వను మళ్ళించుటకు :

| | | |
|---|---|---|
| బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | Dr. | అకౌంటింగు సంవత్సరాంతంలో బ్రాంచికి పంపిన సరుకుల ఖాతాలోనున్న నిల్వకు. |
| To కొనుగోళ్లు/వర్తకపు ఖాతా | | |

BRAOU

గమనిక "బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా" లో నున్న నిల్వను వర్తకపు సంస్థలు కొనుగోళ్ళ ఖాతాకు, ఉత్పత్తి సంస్థలు వర్తకపు ఖాతాకు మళ్ళిస్తాయి.

హెడాఫీసు పుస్తకాలలో తయారుచేసిన బ్రాంచి ఖాతా ఈ దిగువ విధంగా అగుపిస్తుంది.

Dr. ............బ్రాంచి ఖాతా Cr.

| | రూ. | | | రూ. |
|---|---|---|---|---|
| To నిల్వ (ఆస్థుల ప్రారంభ నిల్వలు) | | To నిల్వలు | | |
| సరుకు | xx | (చెల్లించవలసిన ఖర్చుల వంటి | | |
| ఋణగ్రస్థులు | xx | ప్రారంభ బాధ్యతలేమైనా ఉంటే) | | xx |
| చిల్లర నగదు | xx | " బాంకు ఖాతా : | | |
| ఫర్నిచరు | xx | నగదు అమ్మకాలు | xx | |
| ముందుగా చెల్లించిన భీమా, మొ॥ | xx | ఋణగ్రస్థుల నుండి వచ్చిన నగదు | xx | |
| " బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | xx | " (బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | | xx |

| | | | |
|---|---|---|---|
| " బాంకు ఖాతా (హెడాఫీసు చెల్లించిన ఖర్చులు) | xx | (బ్రాంచి వాపసు చేసిన సరుకులకు లేదా బ్రాంచి ఋణగ్రస్థులు నేరుగా హెడాఫీసుకు వాపసు చేసిన సరుకులకు). | |
| " తేల్చిన నిల్వ (చెల్లించవలసిన ఖర్చుల వంటి ముగింపు బాధ్యత లేమైనా ఉంటే) | xx | "తేల్చిన నిల్వ (ఆస్థుల ముగింపు నిల్వలు) | xx |
| " సాధారణ లాభనష్టాల ఖాతా (లాభమునకు) | xx | సరుకు | xx |
| | | ఋణగ్రస్థులు | xx |
| | | చిల్లర నగదు | xx |
| | | ఫర్నిచరు | xx |
| | | ముందుగా చెల్లించిన భీమా మొ॥ | xx |
| | | " సాధారణ లాభనష్టాల ఖాతా (నష్టమునకు) | xx |
| | xxx | | xxx |

**గమనించవలసిన ముఖ్యవిషయాలు :** బ్రాంచి ఖాతాలో వ్యవహారాలను నమోదు చేయునపుడు ఈ దిగువ ముఖ్యవిషయాలను గమనించవలసి ఉంటుంది :

1. **అరువు అమ్మకాలు, రాని బాకీలు మొ॥ :** బ్రాంచిఖాతాలో ఈ దిగువ విషయాలకు హెడాఫీసు ఏ పద్దూ వ్రాయనక్కరలేదు :

   బ్రాంచిలో అరువు అమ్మకాలు

   బ్రాంచి ఋణగ్రస్థులు బ్రాంచికి వాపసు చేసిన సరుకులు

   బ్రాంచి, బ్రాంచి ఋణగ్రస్థులకు యిచ్చిన డిస్కౌంటు

   బ్రాంచి రద్దుచేసిన రాని బాకీలు

   బ్రాంచిలో సరుకునిల్వలో తరుగు/మిగులుకు

   అయితే బ్రాంచి ముగింపు ఋణగ్రస్థుల నిల్వను తెలుసుకొనుటకు పై అంశాలను లెక్కలోనికి తీసుకోవలసి ఉంటుంది.

BRAOU

2. **స్థిరాస్థులపై తరుగుదల :** బ్రాంచి స్థిరాస్థులపై తరుగుదలను బ్రాంచి ఖాతాలో చూపించరు. అయితే అకౌంటింగు సంవత్సర ప్రారంభంలోనున్న స్థిరాస్థుల విలువతో బ్రాంచి ఖాతాను డెబిటు చేసి, అకౌంటింగు సంవత్సరాంతంలో నున్న స్థిరాస్థుల విలువతో క్రెడిట్ చేస్తారు. ఈ విధంగా ఈ రెండు విలువల మధ్య తేడా అనగా తరుగుదల దానంతట అదే చార్జిచేయుట జరుగుతుంది. ఉదాహరణకు, అకౌంటింగు సంవత్సర ప్రారంభంలో బ్రాంచివద్ద రూ.1,000 ఫర్నిచరు ఉండి, సంవత్సరమునకు 10 శాతం తరుగుదల కట్టాలని నిర్ణయించితే, అకౌంటింగు సంవత్సర ప్రారంభంలో బ్రాంచి ఖాతాను రు. 1,000 డెబిటు చేసి, అకౌంటింగు సంవత్సరాంతో రు. 900 క్రెడిట్ చేస్తారు. ఈ విధంగా రూ.100 $\left(\frac{1000 \times 10}{100}\right)$ ఆటోమెటిక్‌గా బ్రాంచి ఖాతాకు ఛార్జిచేయడం జరుగుతుంది.

3. **చిల్లర ఖర్చులు :** బ్రాంచి తనవద్దనున్న చిల్లర నగదునుండి చిల్లర ఖర్చులకై వెచ్చించిన మొత్తాన్ని బ్రాంచి ఖాతాలో చూపించరు. అయితే బ్రాంచి ఖాతాను బ్రాంచివద్దనున్న చిల్లరనగదు ప్రారంభనిల్వతోను, చిల్లర ఖర్చులకై హెడాఫీసు బ్రాంచికి పంపిన చిల్లరనగదుతోను డెబిటు చేస్తారు. అకౌంటింగు సంవత్సరాంతంలో

నున్న చిల్లర నగదు నిల్వతో బ్రాంచి ఖాతాను క్రెడిటు చేస్తారు. ఆ విధంగా బ్రాంచిలో అయిన చిల్లర ఖర్చులు బ్రాంచి ఖాతాకు ఆటోమెటిక్‌గా డెబిటు అవుతాయి. ఈ దిగువ ఉదాహరణనుండి ఈ విషయం విశదం అవుతుంది.

| | | |
|---|---|---|
| అకౌంటింగు సంవత్సర ప్రారంభంలో బ్రాంచివద్దనున్న చిల్లర నగదునిల్వ | రూ | 50 |
| అకౌంటింగు సంవత్సరకాలంలో హెడాఫీసు బ్రాంచికి పంపిన చిల్లర నగదు | రూ. | 100 |
| అకౌంటింగు సంవత్సరంలో బ్రాంచిలో అయిన చిల్లర ఖర్చులు | రూ. | 125 |

అప్పుడు బ్రాంచి ఖాతా రు. 150తో (ప్రారంభనిల్వ రు. 50+ హెడాఫీసు పంపిన నగదు రు. 100) డెబిటు కాబడి, అకౌంటింగు సంవత్సరాంతంలో చిల్లరనగదు నిల్వ రు. 25తో (రు. 150 - 125) క్రెడిటు చేయబడుతుంది. ఆ విధంగా బ్రాంచి ఖాతాకు ఆ సంవత్సర కాలంలో అయిన రు. 125 చిల్లర నగదు ఖర్చులతో ఖర్చు వ్రాయబడుతుంది.

4. **బ్రాంచి స్థిరాస్థులను కొనుట :** బ్రాంచి తన స్థిరాస్థులను తానే కొనవచ్చును. ఆ ఆస్థులను నగదుకు కొన్నట్లయితే హెడాఫీసుకు పంపే నగదు ఆమేరకు తగ్గిపోతుంది. అలా కాక అవి అరువుకు కొనబడి, అకౌంటింగు సంవత్సరాంతమువరకు యింకను చెల్లించవలసి ఉన్నట్లయితే, బ్రాంచిఖాతాకు డెబిటు చేయుట ద్వారా ఆ అప్పు కల్పించబడుతుంది. సంవత్సరాంతంలో ఆ కొనబడిన ఆస్థి బ్రాంచి ఖాతాకు క్రెడిటు చేయబడుతుంది.

5. **బ్రాంచి స్థిరాస్థిని అమ్ముట :** బ్రాంచి స్థిరాస్థిని అమ్మకం కూడా చేయవచ్చును. అమ్మకం ద్వారా వసూలైన మొత్తం హెడాఫీసుకు పంపబడుతుంది. అలాకాక దానికి అరువు పై అమ్మటం జరిగితే అకౌంటింగు సంవత్సరాంతంలో ఆ మొత్తాన్ని ఋణగ్రస్థులుగా చూపడం జరుగుతుంది. ఆ ఆస్థిని బ్రాంచి ఖాతాలో, అకౌంటింగు సంవత్సరాంతంలో దాని తగ్గింపబడిన విలువకు, ఈ దిగువ విశదపరచిన విధంగా చూపడుతుంది.
ఆస్థి ప్రారంభ నిల్వ + స్థిరాస్థి కొనుగోలు ధర - స్థిరాస్థి అమ్మకం మొత్తం స్థిరాస్థి అమ్మకం పై వచ్చిన లాభనష్టానికి విడిగా ఏపద్దూ వ్రాయరు. ఎందుకంటే, ప్రారంభనిల్వ, ముగింపునిల్వ, అమ్మకంపై వసూలైన మొత్తము బ్రాంచిఖాతాలో నమోదు అయినపుడు, దానిని ఆటోమెటిక్‌గా తీసుకోవడం జరుగుతుంది.

BRAOU

6. **భీమా కంపెనీ నుండి వసూలైన మొత్తము :** భీమా కంపెనీ క్లెయిమును అంగీకరించి, బ్రాంచివద్ద నష్టపోయిన సరుకుకు లేదా ఆస్థికి ఏమైనా మొత్తము చెల్లించినట్లయితే, ఆవిధంగా వసూలైన మొత్తమును బ్రాంచి హెడాఫీసుకు పంపుతుంది. ఆవిధంగా బ్రాంచి హెడాఫీసుకు పంపే మొత్తము పెరుగుతుంది. అలాకాక అకౌంటింగు సంవత్సరాంతము వరకు, భీమాకంపెనీ అంగీకరించిన క్లెయిము యింకను చెల్లించవలసి యున్నట్లయితే, ఆ క్లెయిము మొత్తాన్ని బ్రాంచి ఖాతాకు క్రెడిటు చేయుటద్వారా, బ్రాంచివద్ద ఆస్థిగా చూపబడుతుంది.

ఈ విధంగా, బ్రాంచి ఖాతా వ్రాయు ఈ పద్ధతిలో అరువు అమ్మకాలు, రానిబాకీలు, ఖాతాదారులకు యిచ్చిన డిస్కౌంటు, స్థిరాస్థులపై తరుగుదల, స్థిరాస్థి అమ్మకాలపై వచ్చిన లాభనష్టం వంటి అంశాలు బ్రాంచి ఖాతాలో కనుపించవని ముఖ్యంగా గ్రహించాలి. అకౌంటింగు సంవత్సర ప్రారంభంలోను చివరలోను ఉన్న బ్రాంచి ఆస్థులను పోల్చిచూచుట ద్వారాను, బ్రాంచికి పంపినమొత్తాలు, బ్రాంచికి పంపినసరుకులు బ్రాంచి నుండి

వచ్చిన మొత్తాలు (బ్రాంచి సరుకులను నగదుకుమాత్రమే అమ్మినపుడు) తీసుకొనుటద్వారాను బ్రాంచిలాభనష్టాన్ని లెక్కించవచ్చును.

**అవగాహన ప్రశ్న – 2**

(i) ఋణగ్రస్తుల పద్ధతిలో బ్రాంచి స్థిరాస్తులను కొనుగోలు చేసినపుడు మరియు అమ్మినపుడు అనుసరించవల్సిన అకౌంటింగ్ విధానమును తెల్పండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

(ii) బ్రాంచి లో నష్టపోయిన సరుకుకు లేదా ఆస్థికి భీమా కంపెనీ చెల్లించిన మొత్తాన్ని పుస్తకాలలో ఏ విధంగా చూపుతారు ?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

BRAOU

**ఉదాహరణ – 1 :** జనవరి 1, 1984న ఆంధ్రాటెక్స్‌టయిల్స్ లిమిటెడ్ వారు ఒక బ్రాంచిని తెరిచారు. ఈ దిగువ వివరములనుండి హెడాఫీసు పుస్తకాలలో 1984వ సంవత్సరమునకు అవసరమైన అన్నిఖాతాలను, 1985వ సం॥నకు బ్రాంచిఖాతాను, 1985వ సం॥నకు చిట్టాపద్దులను యిమ్ము.

| | 1984<br>రూ. | 1985<br>రూ. |
|---|---|---|
| హైదరాబాదు బ్రాంచికి పంపిన సరుకులు | 90,000 | 2,70,000 |
| బ్రాంచికి పంపిన నగదు : అద్దెకు | 12,000 | 12,000 |
| జీతాలకు | 9,600 | 13,600 |
| ఇతర ఖర్చులకు | 4,000 | 6,000 |
| బ్రాంచినుండి వచ్చిన నగదు | 1,40,000 | 2,20,000 |
| డిశంబరు 31న సరుకు | 14,000 | 52,000 |
| డిశంబరు 31న చేతిలోని చిల్లర నగదు | 240 | 520 |

జవాబు

హెడాఫీసు పుస్తకాలలో :

హైదరాబాదు బ్రాంచి ఖాతా

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| 1984 | | రు | 1984 | | రు. |
| జన.1 | To బ్రాంచికిపంపిన సరుకులఖాతా | 90,000 | జన.1 | By బ్యాంకు ఖాతా | 1,40,000 |
| నుండి | " బ్యాంకు ఖాతా | | నుండి | " తేల్చిన నిల్వ : | |
| డిశం.31 | అద్దె 12,000 | | డిశం. 31 | బ్రాంచి సరుకు | 14,000 |
| | జీతాలు 9,600 | | | బ్రాంచి చిల్లర నగదు | 240 |
| | ఇతర ఖర్చులు 4,000 | | | | |
| | | 25,600 | | | |
| | " సాధారణ లాభనష్టాల ఖాతా | 38,640 | | | |
| | | 1,54,240 | | | 1,54,240 |

బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| 1984 | | రూ. | 1984 | | రూ. |
| డిశం.31 | To వర్తకపు ఖాతా | 90,000 | జన.1 | By హైదరాబాదు | |
| | | | నుండి | బ్యాంకు ఖాతా | 90,000 |
| | | 90,000 | డిశం.31 | | 90,000 |

బ్రాంచి స్టాకు ఖాతా

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| 1984 | | రూ. | 1984 | | రూ. |
| డిశ.31 | To హైదరాబాదు బ్రాంచిఖాతా | 14,000 | డిశం.31 | By తేల్చిన నిల్వ | 14,000 |
| | | 14,000 | | | 14,000 |
| 1985 | | | | | |
| జన.1 | " తెచ్చిన నిల్వ | 14,000 | | | |

బ్రాంచి చిల్లర నగదు ఖాతా

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| 1984 | | రు | 1984 | | రు. |
| డిశం.31 | To హైదరాబాదు బ్రాంచి ఖాతా | 240 | డిశం.31 | By తేల్చిన నిల్వ | 240 |
| | | 240 | | | 240 |
| 1985 | | | | | |
| జన.1 | " తెచ్చిన నిల్వ | 240 | | | |

BRAOU

1985వ సంవత్సరమునకు చిట్టాపద్దులు

| తేది | వివరములు | | ఆవర్జా పుట సం. | డెబిటు మొత్తం | క్రెడిటు మొత్తం |
|---|---|---|---|---|---|
| | | | | రూ. | రూ. |
| 1985 జన.1 | హైదరాబాదు బ్రాంచి ఖాతా | Dr. | | 14,240 | |
| | To బ్రాంచి స్టాకు ఖాతా | | | | 14,000 |
| | " బ్రాంచి చిల్లర నగదు ఖాతా | | | | 240 |
| | (బ్రాంచిలోనున్న స్టాకు, చిల్లర నగదు ప్రారంభ నిల్వలకు) | | | | |
| జన.1 నుండి డిశం.31 | హైదరాబాదు బ్రాంచి ఖాతా | Dr. | | 2,70,000 | |
| | To బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | | | | 2,70,000 |
| | (ఈ సంవత్సరంలో బ్రాంచికి పంపిన సరుకుల విలువకు) | | | | |
| " | హైదరాబాదు బ్రాంచి ఖాతా | Dr. | | 31,600 | |
| | To బాంకు ఖాతా | | | | 31,600 |
| | (బ్రాంచికి పంపిన నగదు : అద్దెకై రు. 12,000, జీతాలకై రు. 13,600, ఇతర ఖర్చులకై రు. 6,000) | | | | |
| " | బాంకు ఖాతా | Dr. | | 2,20,000 | |
| | To హైదరాబాదు బ్రాంచి ఖాతా | | | | 2,20,000 |
| | (బ్రాంచి నుండి వచ్చిన మొత్తాలకు) | | | | |
| " | బ్రాంచి స్టాకు ఖాతా | Dr. | | 52,000 | |
| | బ్రాంచి చిల్లర నగదు ఖాతా | Dr. | | 520 | |
| | To హైదరాబాదు బ్రాంచి ఖాతా | | | | 52,520 |
| | (బ్రాంచిలోనున్న ముగింపు సరుకు, చిల్లర నగదు నిల్వలకు) | | | | |
| " | హైదరాబాదు బ్రాంచి ఖాతా | Dr. | | 56,680 | |
| | To సాధారణ లాభనష్టాలఖాతా | | | | 56,680 |
| | (బ్రాంచిలలోనున్న లాభాన్ని, లాభనష్టాల ఖాతాకు మళ్ళించుటకు) | | | | |
| " | బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | Dr. | | 2,70,000 | |
| | To వర్తకపు ఖాతా | | | | 2,70,000 |
| | (బ్రాంచికి పంపిన సరుకులను వర్తకరపు ఖాతాకు మళ్ళించుటకు) | | | | |

BRAOU

| Dr. | హైదరాబాదు బ్రాంచి ఖాతా | | | | | | Cr. |
|---|---|---|---|---|---|---|---|
| 1985 | | | రూ. | 1985 | | | రూ. |
| జన.1 | To ముందుకు తెచ్చిన నిల్వ | | | జన.1 | By బాంకు ఖాతా | | 2,20,000 |
| | బ్రాంచి స్టాకు | 14,000 | | నుండి | " తేల్చిన నిల్వ : | | |
| | బ్రాంచి చిల్లర నగదు | 240 | | డిశం.31 | బ్రాంచి స్టాకు | | 52,000 |
| | | | 14,240 | | బ్రాంచిచిల్లర నగదు | | 520 |
| జన.1 | " బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | | 2,70,000 | | | | |
| నుండి | " బాంకు ఖాతా : | | | | | | |
| డిశం.31 | అద్దె | 12,000 | | | | | |
| | జీతాలు | 13,000 | | | | | |
| | ఇతర ఖర్చులు | 6,000 | | | | | |
| | | | 31,600 | | | | |
| డిశం.31 | " సాధారణ లాభనష్టాల ఖాతా | | 56,680 | | | | |
| | | | 2,72,520 | | | | 2,72,520 |

**ఉదాహరణ – 2 :** (బ్రాంచి సరుకులను, నగదుకు, అరువుకు అమ్మినపుడు)

ఈ దిగువ నీయబడిన తిరుపతి బ్రాంచి యొక్క డిసెంబరు 31, 1985తో అంతమైన సంవత్సరమునకు సంబంధించిన వివరములనుండి హెడాఫీసు పుస్తకాలలో బ్రాంచి ఖాతాను తయారు చేయుము.

BRAOU

| | | రు. |
|---|---|---|
| 1-1-85 న బ్రాంచిలో స్టాకు | | 15,000 |
| 1-1-85 న బ్రాంచిలో ఋణగ్రస్థులు | | 32,000 |
| 1-1-85 న బ్రాంచిలో చిల్లరనగదు | | 400 |
| 1985 వ సంIIలో బ్రాంచికి పంపిన సరుకులు | | 2,50,000 |
| 1985లో బ్రాంచి నుండి వసూలు : | | |
| నగదు అమ్మకాలకు | 63,000 | |
| ఋణగ్రస్థుల నుండి వసూలు | 2,12,000 | |
| | | 2,75,000 |
| 1985 లో అరువు అమ్మకాలు | | 2,25,000 |
| 1985లో బ్రాంచికి పంపిన చెక్కులు : | | |
| అద్దె పన్నులకు | 1,600 | |
| జీతాలకు | 9,000 | |
| చిల్లర నగదుకు | 1,000 | |
| | | 11,600 |
| ఖాతాదారులకు ఇచ్చిన డిస్కౌంటు | | 200 |
| ఖాతాదారులు వాపసు చేసిన సరుకులు | | 400 |
| బ్రాంచి వాపసు చేసిన సరుకులు | | 2,000 |
| 31-12-85న బ్రాంచిలో స్టాకు | | 23,000 |
| 31-12-85న బ్రాంచిలో చిల్లరనగదు | | 200 |

జవాబు

హెడాఫీసు పుస్తకాలలో :

**తిరుపతి బ్రాంచి ఖాతా**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1985 | | | రూ. | 1985 | | | రూ. |
| జన.1 | To ముందుకు తెచ్చిన నిల్వ: | | | జన.1 | By బాంకు ఖాతా | | |
| | బ్రాంచి సరుకు | | 15,000 | నుండి | నగదు అమ్మకాలు | 63,000 | |
| | బ్రాంచి ఋణగ్రస్థులు | | 32,000 | డిశం.31 | ఋణగ్రస్థుల నుండి | | |
| | బ్రాంచి చిల్లర నగదు | | 400 | | వసూలు | 2,12,000 | 2,75,000 |
| జన.1 | " బ్రాంచికి పంపిన సరుకులఖాతా | | 2,50,000 | | " బ్రాంచికి పంపిన సరుకుల | | |
| నుండి | " బాంకు ఖాతా : | | | | ఖాతా (వాపసులు) | | 2,000 |
| డిశం.31 | అద్దె పన్నులు | 1,600 | | | | | |
| | జీతాలు | 9,000 | | | | | |
| | చిల్లర నగదు | 1,000 | 11,600 | | " తేల్చి నిల్వ : | | |
| | | | | | బ్రాంచి స్టాకు | | 23,000 |
| డిశం.31 | " సాధారణ లాభానష్టాల ఖాతా | | | | బ్రాంచి ఋణగ్రస్థులు | | 44,400 |
| | (లాభం) | | 35,600 | | బ్రాంచి చిల్లర నగదు | | 200 |
| | | | 3,44,600 | | | | 3,44,600 |

గమనిక : ఋణగ్రస్థుల ముగింపు నిల్వ ఈయనందున బ్రాంచి ఋణగ్రస్థుల మెమోరాండం ఖాతాను తయారుచేసి, దానిని తెలుసుకొనవలసియున్నది.

BRAOU

Dr. **మెమోరాండం బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా** Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1985 | | రూ. | 1985 | | రూ. |
| జన.1 | To ముందుకు తెచ్చిన నిల్వ | 32,000 | జన.1 | By నగదు | 2,12,000 |
| జన.1 | " అమ్మకాలు | | నుండి | " ఇచ్చిన డిస్కౌంట్లు | 200 |
| నుండి | (అరువు) | 2,25,000 | డిశం.31 | " వచ్చిన వాపసులు | 400 |
| డిశం.31 | | | డిశం.31 | " తేల్చిన నిల్వ | 44,400 |
| | | 2,57,000 | | | 2,57,000 |

**ఉదాహరణ – 3**

ఈ దిగువరి వివరాలు డిశంబరు 31, 1985తో అంతమైన సంవత్సరమునకు విజయవాడ బ్రాంచికి సంబంధించినది. హెడాఫీసు పుస్తకాలలో బ్రాంచి ఖాతాను తయారు చేయుము :

| | రూ. |
|---|---|
| జనవరి 1. 1985న బ్రాంచి స్టాకు | 20,000 |
| జనవరి 1, 1985న బ్రాంచి ఋణగ్రస్థులు | 8,000 |
| డిశంబరు 31, 1985న బ్రాంచి ఋణగ్రస్థులు | 9,800 |

| | | |
|---|---|---|
| జనవరి 1, 1985న బ్రాంచిలోనున్న చిల్లర నగదు | | 1,000 |
| జనవరి 1, 1985న బ్రాంచిలోనున్న ఫర్నిచరు | | 4,000 |
| జనవరి 1, 1985న ముందుగా చెల్లించిన భీమా | | 300 |
| జనవరి 1, 1985న బకాయి ఉన్న జీతాలు | | 200 |
| 1985వ సం॥లో బ్రాంచీకి పంపిన సరుకులు | | 1,60,000 |
| 1985వ సం॥లో నగదు అమ్మకాలు | | 1,80,000 |
| 1985వ సం॥లో అరువు అమ్మకాలు | | 80,000 |
| ఋణగ్రస్థుల నుండి వచ్చిన నగదు | | 70,000 |
| ఋణగ్రస్థులకు యిచ్చిన డిస్కౌంటు | | 200 |
| బ్రాంచీకి ఖర్చులకై పంపిన నగదు : | | |
| అద్దె | 4,000 | |
| జీతాలు | 4,800 | |
| చిల్లర నగదు | 2,000 | |
| మార్చి 31, 1985 వరకు భీమా | 1,200 | |
| | | 12,000 |
| బ్రాంచి వాపసు చేసిన సరుకులు | | 2,000 |
| ఋణగ్రస్థులు వాపసు చేసిన సరుకులు | | 4,000 |
| డిశంబరు 31, 1985న బ్రాంచిలోనున్న స్టాకు | | 10,000 |
| బ్రాంచి చెల్లించిన చిల్లర ఖర్చులు | | 1,700 |

ఫర్నిచరుపై తరుగుదల సం॥నకు 10%

అగ్నిప్రమాదము వలన రూ. 2,400ల సరుకులు నాశనముకాగా భీమా కంపెనీ నుండి రూ. 2,000 వసూలు అయినాయి.

**జవాబు**

**హెడాఫీసు పుస్తకాలలో :**

Dr. **విజయవాడ బ్రాంచి ఖాతా** Cr.

| 1985 | | రూ. | 1985 | | రూ. |
|---|---|---|---|---|---|
| జన.1 | To ముందుకు తెచ్చిన నిల్వ: | | జన.1 | By ముందుకు తెచ్చిన నిల్వ | |
| | బ్రాంచి సరుకు | 20,000 | | బకాయి ఉన్న జీతాలు | 200 |
| | బ్రాంచి ఋణగ్రస్థులు | 8,000 | | | |
| | బ్రాంచి చిల్లర నగదు | 1,000 | జన.1 | " బాంకు ఖాతా : | |
| | బ్రాంచి ఫర్నిచరు | 4,000 | నుండి | నగదు అమ్మకాలు 1,80,000 | |
| | ముందుగా చెల్లించిన భీమా | 300 | డిశం.31 | ఋణగ్రస్థుల నుండి | |
| జన.1 | | | | నగదు వసూలు 70,000 | |
| నుండి | " బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | 1,60,000 | | భీమా కంపెనీ హెడాఫీసుకు | |
| డిశం.31 | | | | చెల్లించినవి 2,000 | |
| | " బాంకు ఖాతా : | | | ఋణగ్రస్థులు హెడాఫీసుకు | |
| | అద్దె 4,000 | | | చెల్లించిన నగదు 4,000 | |
| | జీతాలు 4,800 | | | | 2,56,000 |

BRAOU

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | చిల్లర నగదు | 2,000 | | " | " బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా (వాపసులు) | 2,000 |
| | భీమా | 1,200 | 12,000 | | | |
| డిశ.31 | | | | డిశ.31 | " తేల్చిన నిల్వ : | |
| " | సాధారణ లాభనష్టాల ఖాతా | | | | " బ్రాంచి సరుకు | 10,000 |
| | (లాభం) | | 77,900 | | " ఋణగ్రస్థులు | 9,800 |
| | | | | | " చిల్లర నగదు | 1,300 |
| | | | | | " ఫర్నిచరు | 3,600 |
| | | | | | "ముందుగా చెల్లించిన భీమా | 300 |
| | | | 2,83,200 | | | 2,83,200 |

లెక్కింపు వివరాలు :

| | | రు. | రు. |
|---|---|---|---|
| 1. | ముగింపు చిల్లర నగదు కనుగొనుట : | | |
| | ప్రారంభంలోనున్న చిల్లర నగదు | 1,000 | |
| | హెడాఫీసు పంపిన చిల్లర నగదు | 2,000 | |
| | బ్రాంచీ వద్దనున్న మొత్తం చిల్ల నగదు | 3,000 | |
| | తీయుము : బ్రాంచి చెల్లించిన చిల్లర ఖర్చులు | 1,700 | |
| | | | 1,300 |
| 2. | ఫర్నిచరు ముగింపు విలువకనుగొనుట : | | |
| | ప్రారంభంలోనున్న ఫర్నిచరు విలువ | 4,000 | |
| | తీ. తరుగుదల 10 % $\left(4000 \times \frac{10}{100}\right)$ | 400 | |
| | ఫర్నిచరు ముగింపు విలువ | 3,600 | |

BRAOU

## 21.7 సారాంశం

ఒక వ్యాపార సంస్థ తమ వ్యాపారాన్ని వివిధ భాగాలుగా విభజించి, వాటిని వివిధ ప్రదేశాలలో ఏర్పాటుచేసినప్పుడు, అటువంటి భాగాలను బ్రాంచీలంటారు. బ్రాంచి ఖాతాల యొక్క ఉద్దేశ్యము ప్రతి బ్రాంచి యొక్క **లాభనష్టాలను** కనుగొనడం, మరియు వాటి యొక్క కార్యకలాపాలను సమీక్షించి అవసరమైన చర్యలను గైకొనడం. స్థూలంగా బ్రాంచీలను (I) ఖాతాపుస్తకాలను సంపూర్ణంగా వ్రాయని బ్రాంచీలు – వీటినే హెడాఫీసు పై ఆధారపడే బ్రాంచీలు మరియు (II) ఖాతాపుస్తకాలను సంపూర్ణంగా వ్రాసే బ్రాంచీలు – వీటినే స్వతంత్ర ప్రతిపత్తిగల బ్రాంచీలుగా విభజించవచ్చు.

- హెడాఫీసు వారు పంపిన సరుకులను మాత్రమే అమ్మడం, బ్రాంచి ఖర్చులన్నింటినీ హెడాఫీసు వారే చెల్లించడం, వసూలైన నగదునంతా బ్రాంచి హెడాఫీసు వారికి పంపడం లాంటివి హెడాఫీసు పై ఆధారపడే బ్రాంచీల యొక్క లక్షణాలు. బ్రాంచి ఖాతాలను హెడాఫీసు వారే, ఋణగ్రస్తుల పద్ధతిని అనుసరించిగాని, ముగింపు ఖాతాల పద్ధతిని అనుసరించి గాని, సరుకునిల్వ, ఋణగ్రస్థుల పద్ధతిని అనుసరించిగాని వ్రాస్తారు.

ఋణగ్రస్థుల పద్ధతి కింద, హెడాఫీసు వారు ప్రతి బ్రాంచీకి ఒక ప్రత్యేకమైన ఖాతాను తెరిచి లాభనష్టాలను కనుగొంటారు. ప్రారంభంలోనున్న సరుకు, ఋణగ్రస్థులు, నగదు వగైరాలతో ఈ ఖాతాను డెబిట్ చేసి, హెడాఫీసువారు పంపిన సరుకు, నగదులతో కూడ డెబిట్ చేస్తారు. బ్రాంచి వారు హెడాఫీసు వారికి పంపిన మొత్తాలను మరియు ముగింపు సరుకు, ఋణగ్రస్థులను ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఈ ఖాతాను నిల్వ తేల్చి సంవత్సరాంతానికి లాభనష్టాలను కనుగొంటారు. డెబిట్ మొత్తం కంటే క్రెడిట్ మొత్తం ఎక్కువ గానున్నట్లయితే, ఆ తేడాను లాభంగాను, క్రెడిట్ మొత్తంకంటే డెబిట్ మొత్తం ఎక్కువగా నున్న యెడల ఆ తేడాను నష్టంగాను పరిగణించి దానిని సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్ళిస్తారు.

## 21.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. (i) ప్రతి బ్రాంచీ లాభనష్టాలను ప్రత్యేకంగా కనుగొనుట;

ఒకానొక తేదీన బ్రాంచి ఆర్థిక స్థితిని తెల్సుకొనుట;

బ్రాంచి విస్తరణా అవకాశాన్ని పరిశీలించుట;

బ్రాంచీల నగదు, సరుకు అవసరాలను ఎప్పటి కప్పుడు తెల్సుకొనుట.

(ii) అకౌంటింగ్ విధానమును దృష్టిలో వుంచుకొని బ్రాంచీలను.

- అకౌంటింగ్ పద్ధతిని పూర్తిగా అమలుపరచని బ్రాంచీలు
- అకౌంటింగ్ పద్ధతిని పూర్తిగా అమలు పరచే బ్రాంచీలు

ఇంకొక రకంగా విభజన క్రింది విధంగా వుంటుంది.

- అస్వతంత్ర బ్రాంచీలు
- స్వతంత్ర బ్రాంచీలు

తిరిగి స్వతంత్ర బ్రాంచీలను స్వదేశీయ బ్రాంచీలు, విదేశీయ బ్రాంచీలుగా వర్గీకరించవచ్చు.

2 (i) బ్రాంచి స్థిరాస్థిని కొన్నటపుడు, ఆ ఆస్థిని నగదుకు కొన్నట్లయితే హెడాఫీసుకు పంపేనగదు ఆ మేరకు తగ్గిపోతుంది. ఒకవేళ ఆ ఆస్థిని అరువుకు కొన్నట్లయితే మరియు అకౌంటింగ్ సంవత్సరాంతం వరకు యింకను చెల్లించవల్సి వుంటే, బ్రాంచి ఖాతాను డెబిట్ చేయడం ద్వారా ఋణ బాధ్యత ఏర్పడుతుంది. సంవత్సరాంతంలో ఆ కొనబడిన ఆస్థి బ్రాంచి ఖాతాకు క్రెడిట్ చేస్తారు.

ఒకవేళ బ్రాంచి స్థిరాస్థిని అమ్మినట్లయితే, అది నగదు అమ్మకం అయినట్లయితే వసూలైన నగదు మొత్తాన్ని హెడాఫీసుకు పంపుతారు. అలాగాక దానిని అరువుకు అమ్మితే, అకౌంటింగ్ సంవత్సరాంతంలో ఆ మొత్తాన్ని ఋణగ్రస్థులుగా చూపడం జరుగుతుంది.

(ii) బ్రాంచి వద్ద నష్టపోయిన సరుకుకు లేదా ఆస్థికి భీమా కంపెనీ క్లెయిమ్‌ను అంగీకరించి, ఏమైనా మొత్తం చెల్లించినట్లయితే (ఆస్థి లేదా సరుకు భీమా చేయబడివుంటే), ఆ మొత్తాన్ని బ్రాంచి హెడాఫీసుకు పంపుతుంది. ఆ విధంగా బ్రాంచి హెడాఫీసుకు పంపే **మొత్తం పెరుగుతుంది.** అలాకాక అకౌంటింగ్ సంవత్సరాంతం వరకు భీమా కంపెనీ అంగీకరించిన క్లెయిమును యింకనూ చెల్లించవల్సి వున్నట్లయితే, ఆ క్లెయిమ్ మొత్తాన్ని బ్రాంచి ఖాతాకు క్రెడిట్ చేయుట ద్వారా, బ్రాంచి వద్ద ఆస్థిగా చూపుతారు.

BRAOU

## 21.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు.

i) కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. ఋణగ్రస్తుల పద్ధతిలో తయారు చేయవలసిన వివిధ ఖాతాలను గూర్చి రాయండి.

ii) కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. బ్రాంచి ఖాతాలు అనగానేమి?
2. అస్వతంత్ర బ్రాంచీలను ఏ విధంగా వర్గీకరిస్తారు?
3. సరుకు, ఋణగ్రస్తుల పద్ధతి అంటే ఏమిటి?
4. అస్వతంత్ర బ్రాంచి లక్షణా లేవి?

## అభ్యాసాలు

1) హైదరాబాదులోనున్న ఒక ఉత్పత్తిచేయు కంపెనీ మద్రాసులో 1980 సం॥లో ఒక బ్రాంచిని తెరచినారు. ఈ కింద ఇచ్చిన 1984వ సంవత్సరానికి సంబంధించిన వివరాలతో మద్రాసు బ్రాంచి ఖాతాను, అవసరమైన ఇతర ఖాతాలను హెడాఫీసు పుస్తకాలలో తయారు చేయండి.

| | | రూ. |
|---|---|---|
| సరుకునిల్వ – జనవరి 1న | | 30,000 |
| మద్రాసు బ్రాంచికి పంపిన సరుకు | | 3,40,000 |
| బ్రాంచికి పంపిన నగదు : | | |
| అద్దె కొరకు | 30,000 | |
| జీతాలకొరకు | 48,000 | |
| ఇతర ఖర్చులకొరకు | 20,000 | |
| | | 98,000 |
| బ్రాంచీలనుండి వచ్చిన నగదు | | 6,00,000 |
| సరుకునిల్వ డిశంబరు 31న | | 48,000 |
| చిల్లర నగదు నిల్వ డిశంబరు 31న | | 3,000 |

(జవాబు : లాభం రూ. 1,83,000)

2) 1985, డిశంబరు 31తో అంతమయ్యే సంవత్సరానికి హైదరాబాదు బ్రాంచికి సంబంధించిన ఈ కింది వివరాలతో, హెడాఫీసు పుస్తకాలలో హైదరాబాదు బ్రాంచి ఖాతా తయారు చేయండి.

| | రూ. |
|---|---|
| బ్రాంచి వద్దనున్న సరుకునిల్వ 1-1-1985న | 89,000 |
| బ్రాంచి ఋణగ్రస్తులు 1-1-1985న | 47,000 |
| బ్రాంచి వద్దనున్న చిల్లర నగదు నిల్వ 1-1-1985న | 200 |

BRAOU

| | |
|---|---|
| సంవత్సరకాలంలో బ్రాంచికి పంపిన సరుకు | 2,84,000 |
| సంవత్సరకాలంలో నగదు అమ్మకాలు | 1,58,000 |
| సంవత్సరకాలంలో అరువు అమ్మకాలు | 4,04,000 |
| బ్రాంచికి వాపసు పంపిన సరుకు | 8,000 |
| ఋణగ్రస్తులనుండి వసూలైన నగదు | 3,79,000 |
| ఖర్చుల కొరకు బ్రాంచికి పంపిన నగదు | 90,000 |
| బ్రాంచి వద్దనున్న సరుకునిల్వ 31-12-85న | 54,000 |
| బ్రాంచి ఋణగ్రస్తులు 31-12-85న | 72,000 |
| బ్రాంచి వద్దనున్న చిల్లర నగదు నిల్వ 31-12-85న | 300 |

(జవాబు : లాభం రూ. 1,61,100)

3) బొంబాయి బ్రాంచికి సంబంధించిన ఈ కింది వివరాలతో, బ్రాంచి లాభాన్ని కనుగొనుటకు హెడాఫీసు పుస్తకాలలో బ్రాంచి ఖాతా తయారు చేయండి.

| | | రూ. |
|---|---|---|
| సరుకు నిల్వ 1985, జనవరి 1న | | 20,000 |
| సరుకు నిల్వ 1985, డిశంబరు 31న | | 16,000 |
| ఋణగ్రస్థులు 1985, డిశంబరు 31న | | 20,000 |
| 1985వ సం॥లో బ్రాంచికి పంపిన సరుకు | | 70,000 |
| బ్రాంచి వాపసు చేసిన సరుకు | | 8,000 |
| ఖాతాదారులు బ్రాంచికి వాపసు చేసిన సరుకు | | 1,500 |
| నగదు అమ్మకాలు | | 43,000 |
| అరువు అమ్మకాలు | | 60,000 |
| బ్రాంచి హెడాఫీసుకు పంపిన నగదు | | 1,13,000 |
| ఖాతాదారులకు ఇచ్చిన అలవెన్సులు | | 400 |
| రాని బాకీలు | | 700 |
| హెడాఫీసు చెల్లించిన ఖర్చులు : | | |
| అద్దె - 1985, జనవరి 1 నుండి, | | |
| 1986, జనవరి 31 వరకు | 13,000 | |
| భీమా - 1986, మార్చి 31 వరకు | 18,000 | |
| జీతాలు, వేతనాలు | 28,000 | |
| | | 59,000 |

(జవాబు : నష్టం రూ. 19,100 ; ఋణగ్రస్తుల ప్రారంభపు నిల్వ రూ. 32,600)

BRAOU

## 21.9 సిఫార్సు చేసిన పుస్తకాలు


1 తెలుగు అకాడమి : ఉన్నత వ్యాపార గణక శాస్త్రం.

2 Gupta, R.L. and Radhaswamy, M. : Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi.

3 Jain, S.P. and Narang, K.L. : Advanced Accountancy, Kalyani Publishers, New Delhi & Ludhiana.

4 Maheshwari, S.N. : Advanced Accountancy, Vikas Publishing House New Delhi .


## 21.10 పదకోశం

| | | |
|---|---|---|
| బ్రాంచి | : | వేరే ప్రదేశంలో ఏర్పాటు చేయబడిన వ్యాపారసంస్థశాఖ. |
| ఋణగ్రస్తుల పద్ధతి | : | ప్రతి బ్రాంచికి ఒక ఖాతాను తయారు చేసి లాభాన్ని కనుగొనే పద్ధతి. |
| అస్వతంత్ర బ్రాంచి | : | ఖాతా పుస్తకాలను సమగ్రమైన రీతిలో వ్రాయని బ్రాంచి (హెడాఫీసుపై ఆధారపడే బ్రాంచి). |
| ముగింపు ఖాతాల పద్ధతి | : | బ్రాంచి ముగింపు ఖాతాలను తయారు చేసి లాభాన్ని కనుగొనే పద్ధతి. |

BRAOU

# భాగం - 22 : అస్వతంత్ర బ్రాంచీల ఖాతాలు (నగదు, అరువు అమ్మకాలు)

విషయక్రమం

22.0 ఉద్దేశాలు
22.1 పరిచయం
22.2 సర్దుబాటు పద్దులు
22.3 సారాంశం
22.4 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు
22.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు
22.6 సిఫారసు చేసిన పుస్తకాలు
22.7 పదకోశం

## 22.0 ఉద్దేశాలు

బ్రాంచీకి అసలు ధరకంటె ఎక్కువ ధరకు (ఇన్వాయిస్ ధరకు) సరుకులను పంపినప్పుడు పాటించే అకౌంటింగ్ విధానాన్ని వివరించడం ఈ భాగం ఉద్దేశం.

దీనిని పూర్తి చేసిన తర్వాత, మీరు :

- అసలు ధర కంటె ఎక్కువ ధరకు సరుకును బ్రాంచీకి పంపినప్పుడు, దానికి సంబంధించి సర్దుబాటు పద్దులను రాయ గలిగాలి.
- బ్రాంచి ఖాతాను తయారు చేయ గలగాలి.

BRAOU

## 22.1 పరిచయం

హెడ్డాఫీసు బ్రాంచికి సరుకులను పంపునపుడు, కొన్నధరకు కొంతశాతం లాభాన్ని కలిపి, ఎక్కువ ధరకు సరుకులను పంపించవచ్చును. దానిని సాధారణంగా ఇన్వాయిస్ ధర లేదా అమ్మకపు ధర అంటారు. అట్టి పద్ధతి ఆచరణలో నున్నప్పుడు, బ్రాంచి ఆ సరుకులను ఇన్వాయిస్ ధరకే అమ్మవలసి ఉంటుంది. సరుకులను అట్టి ధరకు పంపుటలో ఈ దిగువ ఉద్దేశాలను పేర్కొనవచ్చును :

i) బ్రాంచిని నిర్వహించువారికి, ఆ సరుకుల కొన్నధర, దానిపై వచ్చే వాస్తవ లాభాలను వెల్లడి చేయకుండా ఉంచుట.

ii) బ్రాంచి వద్ద నున్న సరుకులపై సార్థకమైన నియంత్రణ చేయుటకు ఎప్పటికప్పుడు బ్రాంచిలో నున్న సరుకుల నిల్వస్థాయిని తెలుసుకొనుట.

హెడ్డాఫీసు పుస్తకాలలో బ్రాంచి ఖాతాను యిదివరలో వివరించిన విధంగానే వ్రాస్తారు. అయితే బ్రాంచికి పంపిన సరుకులు, బ్రాంచి-హెడ్డాఫీసుకు వాపసు చేసిన సరుకులు, బ్రాంచి ప్రారంభ-ముగింపు సరుకు నిల్వలకు సంబంధించిన పద్దులను అట్టి అధిక ధరకే వ్రాస్తారు. బ్రాంచిలో వచ్చిన వాస్తవమైన లాభనష్టాన్ని తెలుసుకొనేందుకు, మామూలుగా వ్రాసే పద్దులు కాకుండా, ఇన్వాయిస్ ధరలో ఎక్కింపుకు (ఇన్వాయిస్ ధరకు, కొన్న ధరకు గల తేడా) సంబంధించి కొన్ని సర్దుబాటు పద్దులను రాయవలసి ఉంటుంది. ఆ సర్దుబాటు పద్దులు ఈ కింద ఇవ్వబడినవి.

## 22.2 సర్దుబాటు పద్దులు

i) బ్రాంచి హెడ్డాఫీసుకు వాపసు చేసిన సరుకులను తగ్గించిన తరువాత, హెడ్డాఫీసు బ్రాంచికి పంపిన సరుకుల ఇన్వాయిస్ ధరలో లోడింగు (ఎక్కింపు) ను సర్దుబాటు చేయుటకు :

| | | |
|---|---|---|
| బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | Dr. | (బ్రాంచికి పంపిన సరుకులలో బ్రాంచి వాపసు చేసిన సరుకులు తీసిన తరువాత వచ్చే సరుకుల ఇన్వాయిస్ ధర - కొన్న ధర వ్యత్యాసమునకు) |
| To బ్రాంచి ఖాతా | | |

ii) బ్రాంచి వద్ద మున్న ముగింపు సరుకుల ఇన్వాయిస్ ధరలో లోడింగును సర్దుబాటు చేయుటకు

| | | |
|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr. | (బ్రాంచి వద్దమున్న ముగింపు సరుకుల కొన్న ధరపై అధికముగా మున్న ఇన్వాయిస్ ధరకు) |
| To స్టాకు రిజర్వు ఖాతా | | |

iii) ఒక సంవత్సరాంతంలోని ముగింపు సరుకు తరువాత అకౌంటింగు సంవత్సరమునకు ప్రారంభ సరుకు అవుతుంది. అందువలన దానిని బ్రాంచి ఖాతాలో ఇన్వాయిస్ ధరకు డెబిటు వైపున చూపాలి. ప్రారంభ సరుకులోని ఇన్వాయిస్ ధరలోని లోడింగును సర్దుబాటు చేయుటకు; ఈ దిగువ సర్దుబాటు పద్దు అవసరము అవుతుంది.

| | | |
|---|---|---|
| స్టాకు రిజర్వు ఖాతా | Dr. | (బ్రాంచి ప్రారంభ సరుకు కొన్న ధరపై అధికముగా మున్న ఇన్వాయిస్ ధరకు) |
| To బ్రాంచి ఖాతా | | |

అధిక ధరను (లోడింగును) తెలుసుకొనుటకు ఈ దిగువ పద్ధతి అవలంబించవచ్చును. ఉదాహరణకు బ్రాంచికి సరుకులను కొన్నధరపై 20% కలిపి పంపిస్తారు. కొన్నధర రు.100 అయినట్లయితే, లోడింగు రు.20. అంటే ఇన్వాయిస్ ధర రు.120. లోడింగుకు, ఇన్వాయిస్ ధరకు నిష్పత్తి 20/120 = 1/6 అధిక ధరకు సర్దుబాటును ఇన్వాయిస్ ధరలో 1/6 వంతు ఆధారంగా చేస్తారు. సరుకులను కొన్న ధరపై 25% కలిపి ఇన్వాయిస్ చేసినట్లయితే, ఇన్వాయిస్ ధరలో లోడింగు 1/5 వంతు. అదే విధంగా సరుకులను కొన్న ధరపై 10% కలిపి ఇన్వాయిస్ చేసినప్పుడు, లోడింగు 1/11 వంతు.

BRAOU

ఇన్వాయిస్ ధర, అమ్మకంపై కొంత శాతం లాభాన్ని యిస్తుందని, యివ్వబడినచో, ఇన్వాయిస్ ధరలో లోడింగును ఈ విధంగా లెక్కించాలి. ఉదాహరణకు అమ్మకంపై 20% లాభం లభించేటట్లుగా సరుకులు ఇన్వాయిస్ చేయబడ్డాయని అంటే అమ్మకం ధర రు.100 అయితే దానిపై రు.20 లాభం లభిస్తుంది. అంటే ఇన్వాయిస్ ధరలో లోడింగు ఇదేనన్నమాట లోడింగుకు, ఇన్వాయిస్ ధరకు నిష్పత్తి 20/100 = 1/5 వంతు. సరుకులను అమ్మకంపై 25% లాభానికి ఇన్వాయిస్ చేస్తే, ఇన్వాయిస్ ధరలో లోడింగు 1/4 వంతు.

### అవగాహన ప్రశ్న - 1

(అ) అసలు ధరకంటే ఎక్కువ ధర వ్రాసి బ్రాంచి సరుకులను పంపించుటలో గల ముఖ్య ఉద్దేశ్యాలేవి ?

**ఉదాహరణ – 1**

మహేష్ అండ్ కో వారికి బెంగుళూరులో బ్రాంచి ఉంది, బ్రాంచికి సరుకులను కొన్న ధరకు 25% కలిపి ఇన్వాయిస్ చేస్తారు. ఆ బ్రాంచి ప్రతీరోజూ బాంకులో హెడ్డాఫీసు ఖాతాకు నగదు డిపాజిట్టు చేయవలసి ఉంటుంది. అన్ని ఖర్చులు హెడ్డాఫీసు చెక్కు ద్వారా చెల్లిస్తుంది. అయితే చిల్లర ఖర్చులు మాత్రం బ్రాంచి మేనేజరే చెల్లిస్తాడు. 1985 వ సం॥ నకు సంబంధించిన ఈ దిగువ వివరములనుండి హెడ్డాఫీసు పుస్తకాలలో బ్రాంచి ఖాతా తయారుచేయుము.

| | రూ. |
|---|---|
| జనవరి 1న సరుకు | 5,000 |
| డిసెంబరు 31 న సరుకు | 6,000 |
| జనవరి 1 న ఋణగ్రస్థులు | 2,000 |
| డిసెంబరు 31 న ఋణగ్రస్థులు | 3,600 |
| హెడ్డాఫీసుకు పంపిన సొమ్ము | 30,000 |
| బ్రాంచికొన్న ఫర్నీచరు | 2,400 |
| హెడ్డాఫీసు పంపిన సరుకులు | 36,400 |
| హెడ్డాఫీసు చెల్లించిన ఖర్చులు | 3,280 |
| ఆ సంవత్సరం నగదు అమ్మకాలు | 21,600 |
| ఆ సంవత్సరం అరువు అమ్మకాలు | 14,000 |
| బ్రాంచి చెల్లించిన చిల్లర ఖర్చులు | 240 |

జవాబు :

హెడ్డాఫీసు పుస్తకాలలో

Dr. బెంగుళూరు బ్రాంచి ఖాతా Cr.

| 1985 | | రు. | 1985 | | రు. |
|---|---|---|---|---|---|
| జన.1 | To తెచ్చిన నిల్వ : | | జన.1 | By బాంకు ఖాతా (పంపిన సొమ్ము) | 30,000 |
| | బ్రాంచి స్టాకు | 5,000 | నుండి | „ బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా | |
| | బ్రాంచి ఋణగ్రస్థులు | 2,000 | డిశం.31 | (ఇన్వాయిస్ ధరలో లోడింగు) | 7,280 |
| జన. 1 | „ బ్రాంచికి పంపిన సరుకుల | | „ | „ స్టాకు రిజర్వుఖాతా (ప్రారంభం) | 1,000 |
| నుండి | ఖాతా | 36,400 | „ | „ తేల్చిన నిల్వ : | |
| డిశం.31 | „ బాంకు ఖాతా (ఖర్చులు) | 3,280 | „ | బ్రాంచి స్టాకు | 6,000 |
| „ | „ స్టాకు రిజర్వు | 1,200 | | బ్రాంచి ఋణగ్రస్థులు | 3,600 |
| „ | „ సాధారణ లాభనష్టాల | | | బ్రాంచి నగదు | 2,160 |
| | ఖాతా (లాభం) | 3,760 | | బ్రాంచి ఫర్నీచరు | 2,400 |
| | | 52,440 | | | 52,440 |

BRAOU

లెక్కింపు వివరాలు : ఈ అభ్యాసములో ఋణగ్రస్థుల నుండి వచ్చిన నగదు మరియు ముగింపు నగదు నిల్వ యివ్వలేదు. అందువలన వీటిని మెమోరాండం బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా, బ్రాంచి నగదు ఖాతా తయారు చేసి తెలుసుకొనవలసి ఉంటుంది.

(I) బ్రాంచి ఋణగ్రస్థుల నుండి వచ్చిన నగదు తెలుసుకొనుట :

Dr. మెమోరాండం బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1985 జన.1 | To తెచ్చిన నిల్వ | 2,800 | 1985 జన.1 నుండి డిశం.31 | By నగదు (నిల్వ తేల్చు అంకె) | 13,200 |
| జన.1 నుండి డిశం.31 | ,, అమ్మకాలు (అరువు) | 14,000 | డిశం.31 | ,, తేల్చిన నిల్వ | 3,600 |
| | | 16,800 | | | 16,800 |

(II) ముగింపు నగదు నిల్వ తెలుసుకొనుటకు :

Dr. బ్రాంచి నగదు ఖాతా Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1985 జన.1 నుండి డిశం.31 | To అమ్మకాలు (నగదు) | 21,600 | 1985 జన.1 నుండి డిశం.31 | By హెడ్డాఫీసుకు పంపిన సొమ్ము | 30,000 |
| | ,, ఋణగ్రస్థులు | 13,200 | | ,, ఫర్నిచరు | 2,400 |
| | | | | ,, చిల్లర ఖర్చులు | 240 |
| | | | | ,, తేల్చిన నిల్వ (నిల్వ తేల్చు అంకె) | 2,160 |
| | | 34,800 | | | 34,800 |

BRAOU

ఉదాహరణ — 2

మయూర్ సేల్స్ లిమిటెడ్ వారికి వరంగల్ లో ఒక బ్రాంచి ఉంది. బ్రాంచికి సరుకులను అమ్మకంపై 20% లాభం వచ్చేటట్లుగా ఇన్వాయిస్ చేస్తారు. బ్రాంచికి ఏరోజు నగదు ఆరోజు హెడ్డాఫీసుకు పంపాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. అన్ని ఖర్చులను హెడ్డాఫీసే చెల్లిస్తుంది. కాని చిల్లర ఖర్చులను మాత్రం బ్రాంచి మేనేజర్ చెల్లిస్తాడు. హెడ్డాఫీసు పుస్తకాలలో, ఈ దిగువ వివరములనుండి బ్రాంచి ఖాతాను తయారుచేయుము.

| | రూ. |
|---|---|
| జనవరి 1, 1985 న సరుకు (ఇన్వాయిస్ ధరకు) | 30,000 |
| డిశంబరు 31, 1985 న సరుకు | 28,000 |
| జనవరి 1, 1985 న ఋణగ్రస్థులు | 18,000 |
| జనవరి 1, 1985 న చేతిలో నగదు | 800 |
| జనవరి 1, 1985 న ఆఫీసు ఫర్నిచరు | 2,400 |
| హెడ్డాఫీసు నుండి వచ్చిన సరుకులు (ఇన్వాయిస్ ధరకు) | 1,60,000 |

| | |
|---|---|
| హెడ్డాఫీసు వాపసు చేసిన సరుకులు | 2,000 |
| ఋణగ్రస్థులు వాపసు చేసిన సరుకులు | 960 |
| ఋణగ్రస్థుల నుండి వచ్చిన నగదు | 60,000 |
| నగదు అమ్మకాలు | 1,00,000 |
| అరువు అమ్మకాలు | 60,000 |
| ఋణగ్రస్థులకు ఇచ్చిన డిస్కౌంటు | 60 |
| హెడ్డాఫీసు చెల్లించిన ఖర్చులు : అద్దె | 2,400 |
| జీతాలు | 4,800 |
| స్టేషనరీ, ముద్రణ | 600 |
| బ్రాంచి మేనేజరు చెల్లించిన చిల్లర ఖర్చులు | 560 |

ఆఫీసు ఫర్నిచరుపై కట్టవలసిన తరుగుదల సం॥నకు 10 శాతము.

BRAOU

జవాబు : మయూర్ సేల్స్ లిమిటెడ్ పుస్తకాలలో

Dr. వరంగల్ బ్రాంచి ఖాతా Cr.

| 1985 | | రూ. | 1985 | | రూ. |
|---|---|---|---|---|---|
| జ.1 | To ప్రారంభ నిల్వలు : | | జ.1 నుండి | By బ్రాంచికి పంపిన | |
| | సరుకు | 30,000 | డి.31 వరకు | సరుకుల ఖాతా | |
| | ఋణగ్రస్థులు | 18,000 | | (వాపసులు) | 2,000 |
| | నగదు | 800 | „ „ | „ బాంకు ఖాతా : | |
| | ఆఫీసు ఫర్నిచరు | 2,400 | | నగదు | |
| | | | | అమ్మకాలు 1,00,000 | |
| | | | | ఋణగ్రస్థుల | |
| | | | | నుండి | |
| జన.1నుండి | „ బ్రాంచికి పంపిన | | | వసూళ్ళు 60,000 | |
| డి.31వరకు | సరుకుల ఖాతా | 1,60,000 | | | 1,60,000 |
| „ „ | „ బాంకు (ఖర్చులు) | | డి.31 | „ బ్రాంచికి పంపిన | |
| | అద్దె 2,400 | | | సరుకుల ఖాతా | 31,600 |
| | జీతాలు 4,800 | | | (లోడింగు) | |
| | స్టేషనరీ | | „ „ | „ స్టాకు రిజర్వు ఖాతా | |
| | ముద్రణ 600 | | | (ప్రారంభం) | 6,000 |
| | | 7,800 | „ „ | „ ముగింపు నిల్వలు : | |
| డి.31 | „ స్టాకు రిజర్వు ఖాతా | 5,600 | | సరుకు | 28,000 |
| | (ముగింపు) | | | ఋణగ్రస్థులు | 16,980 |
| „ „ | „ సాధారణ లాభనష్టాల | | | నగదు | 240 |
| | ఖాతా (లాభం) | 22,380 | | (800-560) | |
| | | | | ఆఫీసు ఫర్నిచరు | 2,160 |
| | | | | (2400-240) | |
| | | 2,46,980 | | | 2,46,980 |

BRAOU

లెక్కింపు వివరాలు :

1. ఋణగ్రస్థుల ముగింపు నిల్వ యివ్వలేదు కనుక, దానిని మెమోరాండం బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా తయారుచేయుట ద్వారా తెలుసుకొనవచ్చును.

Dr. మెమోరాండం బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా Cr.

| 1985 | | రూ. | 1985 | | రూ. |
|---|---|---|---|---|---|
| జన.1 | To తెచ్చిన నిల్వ | 18,000 | జన.1 | By వచ్చిన నగదు | 60,000 |
| జన.1 | „ అమ్మకాలు | | నుండి | | |
| నుండి | (అరువు) | 60,000 | డిశం.31 | | |
| డిశం.31 | | | „ | „ ఇచ్చిన డిస్కౌంటు | 60 |
| | | | „ | „ వాపసులు | 960 |
| | | | „ | „ తేల్చిన నిల్వ (నిల్వ తేల్చు అంకె) | 16,980 |
| | | 78,000 | | | 78,000 |

2. సంవత్సరాంతంలోని నగదు నిల్వను ఈ విధంగా లెక్కించడం జరిగింది.

| | రూ. |
|---|---|
| సంవత్సర ప్రారంభంలోని నగదు నిల్వ తీయుము | 800 |
| బ్రాంచి మేనేజరు చెల్లించిన చిల్లర ఖర్చులు | 560 |
| | 240 |

3. సంవత్సరాంతంలోని ఫర్నిచరును ఈ విధంగా లెక్కించుట జరిగింది.

| | రు. |
|---|---|
| సంవత్సర ప్రారంభములోని ఆఫీసు ఫర్నిచరు | 2,400 |
| తీయుము : సం॥నకు 10 శాతం చొ॥న తరుగుదల | 240 |
| సంవత్సరాంతంలో నిల్వ | 2,160 |

4. బ్రాంచికి పంపిన సరుకులలోని లోడింగును, హెడ్డాఫీసుకు వాపసును చేసిన సరుకులను తీసిన తరువాత లెక్కించడం జరిగింది. (రు. 1,60,000 - 2,000 = 1,58,000 × 1/5 = రు.31,600).

ప్రారంభసరుకు ఇన్వాయిస్ ధరలోని లోడింగు = 30,000 × 1/5 = రు.6,000 ముగింపు సరుకు ఇన్వాయిస్ ధరలోని లోడింగు = 28,000 × 1/5 = రు.5,600 సరుకులను అమ్మకంపై 20% లాభానికి ఇన్వాయిస్ చేయుట వలన ఇన్వాయిస్ ధరలో లోడింగు 1/5 వంతు.

## ముగింపు లెక్కల పద్ధతి

ఈ పద్ధతిలో, ఋణగ్రస్థుల పద్ధతిలో బ్రాంచి ఖాతా తయారుచేయుట ద్వారా కాకా, అన్యతంత్ర బ్రాంచి యొక్క వర్తక లాభనష్టాల ఖాతాను తయారు చేయుట ద్వారా లాభాన్ని లెక్కిస్తారు. దానిని బ్రాంచికి పంపిన సరుకుల్ని ఇన్వాయిస్ ధరకు కాక, కొన్న ధరలకు తయారు చేస్తారు.

ఈ పద్ధతిలో కూడా హెడ్డాఫీసు బ్రాంచి ఖాతాను వ్రాయవచ్చు. అయితే అది, ఋణగ్రస్థుల పద్ధతిలో నామమాత్రపు బ్రాంచి ఖాతా వలె కాక, వ్యక్తిగత ఖాతా పద్ధతిలో ఉంటుంది. ఈ పద్ధతిలో ఉంచిన బ్రాంచి ఖాతా, బ్రాంచీలో ఒక

BRAOU

యివ్వబడిన తేదీన ఉన్న నికర ఆస్తులను (ఆస్తులు-అప్పులు) సూచిస్తూ, సాధారణంగా డెబిటు నిల్వను చూపిస్తుంది.

### ఉదాహరణ 3

ఒక హైదరాబాదు కంపెనీకు బొంబాయిలో బ్రాంచి ఉంది. దానికి సరుకులను కొన్న ధరపై 25% ప్రాతిపదికపై పంపిస్తారు. బొంబాయి బ్రాంచి తన అమ్మకాల ఆవర్జాను తనే వ్రాసుకుంటుంది. ప్రతీరోజూ హెడ్డాఫీసుకు వచ్చిన నగదునంతా పంపిస్తుంది.

1985 వ సం॥నకు బ్రాంచి వ్యవహారాలు యిలా ఉన్నాయి.

| | | రూ. |
|---|---|---|
| ప్రారంభ నిల్వలు : | | |
| | సరుకు (ఇన్వాయిస్ ధరకు) | 20,000 |
| | ఋణగ్రస్థులు | 400 |
| | చిల్లర నగదు | 200 |
| నగదు అమ్మకాలు | | 5,400 |
| బ్రాంచికి పంపిన సరుకులు | | 42,000 |
| ఋణగ్రస్థుల నుండి వసూళ్ళు | | 40,000 |
| హెడ్డాఫీసుకు పంపిన వాపసులు | | 500 |
| రాని బాకీలు | | 500 |
| ఖాతాదారులకు అలవెన్సులు | | 400 |
| ఖాతాదారుల నుండి వాపసులు | | 900 |
| బ్రాంచికి పంపిన చెక్కులు : | అద్దెకై | 1,200 |
| | వేతనాలకై | 400 |
| | జీతాలకై | 1,800 |
| ముగింపు నిల్వలు : | | |
| | సరుకు (ఇన్వాయిస్ ధరకు) | 25,000 |
| | ఋణగ్రస్థులు | 4,000 |
| | చిల్లర నగదు | 50 |

1985 వ సం॥నకు బ్రాంచి వర్తక లాభనష్టాల ఖాతాలను తయారుచేయుము.

BRAOU

జవాబు : హెడ్డాఫీసు పుస్తకాలలో

Dr. డిశంబరు 31, 1985 తో అంతమైన సంవత్సరమునకు వర్తక లాభనష్టాల ఖాతా Cr.

| | రూ. | | | రూ. |
|---|---|---|---|---|
| To ప్రారంభ సరుకు (20,000-4,000) | 16,000 | By అమ్మకాలు : | | |
| „ బ్రాంచికి పంపిన సరుకులు (వాపసులు, లోడింగు తీసిన పిదప) (42,000-500 = 41,500-8,300 = 33,200) | | నగదు | 5,400 | |
| | | అరువు 45,400 | | |
| | | తీ॥ వాపసులు 900 | | |
| | | | 44,500 | 49.900 |
| „ తేల్చిన స్థూల లాభం | 20,700 | „ ముగింపు సరుకు (25,000 - 5,000) | | 20,000 |
| | 69,900 | | | 69,900 |
| „ జీతాలు | 1,800 | „ తెచ్చిన స్థూల లాభం | | 20,700 |
| „ వేతనాలు | 400 | | | |
| „ అద్దె | 1,200 | | | |
| „ రాని బాకీలు | 500 | | | |
| „ ఖాతాదారులకు అలవెన్సులు | 400 | | | |
| „ చిల్లర ఖర్చులు (200 - 50) | 150 | | | |
| „ సాధారణ లాభనష్టాల ఖాతా (మళ్ళించిన నికరలాభం) | 16,250 | | | |
| | 20,700 | | | 20,700 |

Dr. బొంబాయి బ్రాంచి ఖాతా (వ్యక్తిగత ఖాతా) Cr.

| 1985 | | రూ. | 1985 | | రూ. |
|---|---|---|---|---|---|
| జ.1 | To ప్రారంభ నిల్వలు : | | జ.1 నుండి డి.31 వరకు | By బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా (వాపసులు) (500 - 100) | 400 |
| | సరుకు | 16,000 | | | |
| | ఋణగ్రస్థులు | 400 | | | |
| | చిల్లర నగదు | 200 | | | |
| జన.1నుండి డి.31వరకు | „ బ్రాంచికి పంపిన సరుకులు (42,000-8,400) | 33,600 | „ „ | „ బాంకు (పంపిన సొమ్ము) | 45,400 |
| „ „ | „ బాంకు (ఖర్చులు) | 3,400 | „ „ | „ తేల్చిన నిల్వ | 24,050 |
| డి.31 | „ సాధారణ లాభనష్టాల ఖాతా (లాభం) | 16,250 | | | |
| | | 69,850 | | | 69,850 |

BRAOU

గమనిక : 1. బ్రాంచి ఖాతా చూపిస్తున్న ముగింపు నిల్వ రు. 24,050 బ్రాంచి వద్దనున్న నికర ఆస్థులను సూచిస్తుంది. అంటే : కొన్న ధరకు బ్రాంచి స్టాకు (25,000 - 5,000) 20,000 + ఋణగ్రస్థులు 4,000 + చిల్లర నగదు 50.

2. మెమోరాండం బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా తయారు చేయుట ద్వారా అరువు అమ్మకాలను తెలుసుకొనవచ్చును.

Dr. మెమోరాండం బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా Cr

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1985 | | రూ. | 1985 | | రూ. |
| జన.1 | To తెచ్చిన నిల్వ | 400 | జన.1 | By నగదు | 40,000 |
| నుండి | | | నుండి | „ రానిబాకీలు | 500 |
| డిశం.31 | | | డిశం.31 | „ ఖాతాదారులకు అలవెన్సులు | 400 |
| „ | „ అమ్మకాలు - అరువు | 45,400 | | „ ఖాతాదారులనుండి వాపసులు | 900 |
| | (నిల్వ తేల్చు అంకె) | డిశం.31 | „ | తేల్చిన నిల్వ | 4,000 |
| | | 45,800 | | | 45,800 |

## 22.3 సారాంశం

కొన్ని సమయాలలో హెడ్డాఫీసు వారు బ్రాంచికి సరుకు పంపునప్పుడు, ఖరీదు పై కొంత లాభాన్ని కలిపి, కొన్న ధరకంటే అధికంగా ఉండే ధరకు ఇన్వాయిస్ చేయవచ్చు. బ్రాంచి యొక్క నిజమైన లాభనష్టాలను కనుగొనవలెనంటే ఇన్వాయిస్ ధరలోని లోడింగు (అధికంగా ఉన్న మొత్తం) కు సంబంధించి కొన్ని సర్దుబాటు పద్దులు వ్రాయవలసి ఉంటుంది.

ముగింపు ఖాతాల పద్ధతి కింద, హెడ్డాఫీసు పై ఆధారపడే బ్రాంచి యొక్క లాభ నష్టాలను, బ్రాంచి వర్తకపు, లాభనష్టాల ఖాతాను తయారుచేసి కనుగొంటారు గాని బ్రాంచి ఖాతాను తయారుచేసి కాదు. బ్రాంచికి పంపిన సరుకు కొన్న ధరతో మాత్రమే వర్తకపు లాభనష్టాల ఖాతాను తయారుచేయవలె గాని ఇన్వాయిస్ ధరతో తయారు చేయకూడదు. బ్రాంచి ముగింపు ఖాతాలను తయారు చేసినప్పటికీ, హెడ్డాఫీసు వారు తమ పుస్తకాలలో బ్రాంచి ఖాతాను కూడా తయారుచేయవచ్చు. ఈ బ్రాంచి ఖాతా వ్యక్తిగత ఖాతాయై యుండి బ్రాంచి వద్ద నున్న నికర ఆస్తులకు సమానంగా డెబిట్ నిల్వ చూపుతుంది.

## 22.4 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. ఎ) i) వస్తువుల (సరుకు) అసలు ఖరీదు మరియు బ్రాంచి ఆర్జించిన లాభం మొత్తాన్ని గుప్తంగా వుంచడానికి,

ii) ప్రతి బ్రాంచి సరుకు పై నియంత్రణ వుంచడానికి మరియు ఎప్పటికప్పుడు ప్రతి బ్రాంచిలో వుండే సరుకు స్థితిని తెలుసుకోడానికి.

## 22.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. అసలు ఖరీదుపై ఎక్కువ మొత్తం(ఇన్వాయిస్) ధర చూపుతూ వస్తువులను హెడ్డాఫీసు ఎందుకు బ్రాంచీలకు పంపుతుంది? ఎక్కువ మొత్తమును సర్దుబాటు చేయడానికి అవసరమైన చిట్టాపద్దులేవి ?

2. మెమోరాండం బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతాను తయారు చేయడంలో వున్న లాభమేమి? దాని నమూనా చూపండి.

II. కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. అస్వతంత్ర బ్రాంచీల లక్షణాలేవి ?

2. ముగింపు లెక్కల పద్ధతి అనగా నేమి ?

### అభ్యాసాలు

1. ఈ దిగువ వివరాలనుండి, 31-12-1985 తో అంతమయ్యే సంవత్సరానికి హెడ్డాఫీసు పుస్తకాల్లో బ్రాంచి ఖాతాను తయారు చేయండి. హెడ్డాఫీసు బ్రాంచికి ఖరీదుపై 20% కలిపిన ధరకు ఇన్వాయిస్ చేసినది. బ్రాంచి అన్ని ఖర్చులు హెడ్డాఫీస్ భరిస్తుంది.

| | రూ. |
|---|---|
| సరుకు నిల్వ 1985, జనవరి 1న | 30,000 |
| సరుకు నిల్వ 1985, డిసెంబరు 31న | 45,000 |
| ఋణగ్రస్తులు 1985, జనవరి 1న | 20,000 |
| ఋణగ్రస్తులు 1985, డిసెంబరు 31న | 30,000 |
| చిల్లర నగదు నిల్వ 1985, జనవరి 1న | 50 |
| చిల్లర నగదు నిల్వ 1985, డిసెంబరు 31న | 25 |
| బ్రాంచికి ఇన్వాయిస్ చేసిన సరుకు | 1,50,000 |
| నగదు అమ్మకాలు | 75,000 |
| ఋణగ్రస్తుల నుండి నగదు వసూళ్ళు | 80,000 |
| అద్దె | 1,500 |
| జీతాలు | 3,000 |
| హెడ్డాఫీసుకు వాపసు పంపిన సరుకు | 3,000 |
| ఖాళీ జౌళి బస్తాల అమ్మకం | 100 |

బ్రాంచి వారు చేసిన అరువు అమ్మకాల మొత్తం కూడ కనుగొనండి.

**(జవాబు : లాభం రూ.50,575; అరువు అమ్మకాలు రూ.90,000)**

BRAOU

2. ఒక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారి బ్రాంచికి ఖరీదుపై 25% కలిపిన ధరకు సరుకు ఇన్వాయిస్ చేస్తారు. బ్రాంచి వారు సరుకును నగదుకు మరియు అరువుపై అమ్ముతారు. ఖర్చులన్నీ వేరుగా హెడ్డాఫీసు వారే చెల్లిస్తారు. బ్రాంచివారు వసూలు చేసిన నగదునంతా హెడ్డాఫీసుకు పంపుతారు. ఈ కింది వ్యవహారాలు, 1986 మార్చి 31తో అంతమైన సంవత్సరానికి సంబంధించినవి.

| | రూ. |
|---|---|
| హెడ్డాఫీసు నుండి ఇన్వాయిస్ ధరకు వచ్చిన సరుకు | 80,000 |
| హెడ్డాఫీసు వాపసులు – ఇన్వాయిస్ ధర | 1,600 |
| సరుకు నిల్వ 1985 ఏప్రిల్ 1న – ఇన్వాయిస్ ధర | 16,000 |
| సంవత్సరంలో అరువు అమ్మకాలు | 60,000 |
| సంవత్సరంలో నగదు అమ్మకాలు | 37,400 |
| ఋణగ్రస్తులు 1985, ఏప్రిల్ 1న | 10,400 |
| అవర్జా ఖాతాలపై నగదు వసూళ్ళు | 57,000 |
| ఖాతాదారులకు ఇచ్చిన డిస్కౌంటు | 600 |
| రద్దు చేసిన రానిబాకీలు | 1,000 |
| ఖాతాదారుల నుండి వాపసులు – అమ్మకం ధరతో | 1,400 |
| అద్దె రేట్లు వగైరా | 120 |
| చిల్లర ఖర్చులు | 600 |
| జీతాలు వేతనాలు | 2,400 |
| సరుకు నిల్వ 1986, మార్చి 31న ఇన్వాయిస్ ధర | 12,000 |

హెడ్డాఫీసు పుస్తకాలలో, బ్రాంచి ఖాతాను మరియు బ్రాంచి వర్తకపు లాభనష్టాల ఖాతాను తయారుచేయండి.

(జవాబు : లాభం రూ.25,360/-)

## 22.6 సిఫార్సు చేసిన పుస్తకాలు


1 తెలుగు అకాడమి : ఉన్నత వ్యాపార గణక శాస్త్రం

2 Gupta, R.L. and Radhaswamy, M. : Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi.

3 Jain, S.P. and Narang, K.L. : Advanced Accountancy, Kalyani Publishers, New Delhi & Ludhiana

4 Maheshwari, S.N. : Advanced Accountancy, Vikas Publishing House, New Delhi.


## 22.7 పదకోశం

ఋణగ్రస్తుల పద్ధతి : ఒక బ్రాంచికి ఎంత లాభం వచ్చిందో వేరుగా తెల్సుకోవడానికి ఒక ఖాతాను తయారుచేసే పద్ధతి.

స్వతంత్ర ప్రతిపత్తి గల బ్రాంచి : ఖాతా పుస్తకాలను సమగ్రరీతిలో వ్రాయు బ్రాంచి.

ముగింపు ఖాతాల పద్ధతి : బ్రాంచి ముగింపు ఖాతాలను తయారుచేసి లాభాన్ని కనుగొనే పద్ధతి.

లోడింగ్ : కొన్నధర కంటే ఇన్వాయిస్ ధరలో ఎక్కువగా వున్న మొత్తం.

BRAOU

# భాగం – 23 అస్వతంత్ర బ్రాంచీల ఖాతాలు

**(సరుకు నిల్వ, ఋణగ్రస్తుల విధానంతో సహా)**

విషయక్రమం


23.0 ఉద్దేశాలు

23.1 పరిచయం

23.2 హెడాఫీసు పుస్తకాలలో ఖాతాలు

23.3 నమూనా చిట్టా పద్దులు

23.4 సారాంశం

23.5 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

23.6 మాదిరి పరీక్షాప్రశ్నలు

23.7 సిఫారసు చేసిన పుస్తకాలు

23.8 పదకోశం


## 23.0 ఉద్దేశాలు

బ్రాంచి లాభాన్ని కనుగొనడానికి గాను అనుసరించే సరుకు నిల్వ, ఋణగ్రస్తుల విధానాన్ని వివరించడం ఈ భాగం ఉద్దేశం. అంతేకాకుండా హెడాఫీసు పుస్తకాలలో రాసే వివిధ ఖాతాలనుకూడా వివరిస్తుంది.

దీనిని పూర్తిచేసిన తర్వాత, మీరు :

- హెడాఫీసు పుస్తకాలలో తెరిచే వివిధ ఖాతాలను వివరించగలగాలి
- సరుకు నిల్వ, ఋణగ్రస్తుల పద్ధతి కింది చిట్టా పద్దులను రాయగలగాలి.

## 23.1 పరిచయం

కిందటి భాగాలలో చర్చించిన ఋణగ్రస్తుల విధానంలో, బ్రాంచి లాభనష్టాలను కనుగొనుటకు, హెడ్ ఆఫీసు వారు వారి పుస్తకాలలో బ్రాంచి ఖాతా మాత్రమే తెరుస్తారు. బ్రాంచి లాభనష్టాలను కనుగొనుటకు, ఇంకొక పద్ధతి కూడా ఉన్నది. దీనినే సరుకు నిల్వ మరియు ఋణగ్రస్తుల విధానం (Stock and Debtors system) అంటారు. ఈ పద్ధతిలో హెడ ఆఫీసు పుస్తకాలలో వివిధ ఖాతాలు తెరుస్తారు. హెడ్ ఆఫీసు వారు స్థిరీకరించిన అమ్మకం ధరకు మాత్రమే బ్రాంచి సరుకును అమ్మవలసి ఉన్నపుడు ఈ విధానాన్ని అవలంబించడమవుతుంది.

## 23.2 హెడాఫీసు పుస్తకాలలో ఖాతాలు

హెడాఫీసు పుస్తకాలలో సరుకు నిల్వ, ఋణగ్రస్తుల విధానం క్రింద తెరువవలసిన వివిధ ఖాతాలు, వాటి వివరణ కింద ఇవ్వడమైనది.

i) బ్రాంచి సరుకునిల్వ ఖాతా : ఈ ఖాతా సరుకుఖాతా మాదిరిగానే వుండి, బ్రాంచి వద్దనున్న సరుకుపై సరియైన నియంత్రణ ఉండేలాగున హెడాఫీసు వారికి సహాయకారిగా ఉంటుంది. బ్రాంచి వద్దనున్న సరుకులో మిగులుగాని లేక తరుగుగాని ఉన్నట్లయితే ఈ ఖాతా చూపుతుంది. ఈ ఖాతాను సరుకుయొక్క ఇన్వాయిస్ ధరతో తయారుచేస్తారు.



BRAOU

ii) బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా: బ్రాంచి ఋణగ్రస్థులతో జరిగిన అన్ని వ్యవహారాలను వ్రాయుటకు మరియు సంవత్సరాంతాన ఉన్న ఋణగ్రస్థుల నిల్వను కనుగొనుటకు ఈ ఖాతా వ్రాయబడుతుంది.

iii) బ్రాంచి నగదు ఖాతా : బ్రాంచి యొక్క నగదు వ్యవహారాలన్నింటిని వ్రాయుటకు ఈ ఖాతా తెరువబడుతుంది. బ్రాంచి వారు ఎప్పటికప్పుడు వసూలైన నగదును పంపకుండా, నిర్ణీత వ్యవధులలో నగదును పంపవలసినపుడు, ఈ ఖాతా సహాయ కారిగా ఉంటుంది. బ్రాంచి నగదుపై తగు నియంత్రణ కలిగి ఉండే లాగున హెడ్డాఫీసు వారికి ఈ ఖాతా సహాయ పడుతుంది.

iv) బ్రాంచి ఖర్చుల ఖాతా : బ్రాంచి వద్ద అయిన ఖర్చులన్నింటినీ కనుగొనుటకు ఈ ఖాతా తయారు చేయబడుతుంది. ఈ ఖాతా, జీతాలు, అద్దె, ఋణగ్రస్థులకు ఇచ్చిన డిస్కౌంటు, రానిబాకీలు, తరుగుదల మొ॥ ఖర్చులతో డెబిట్ చేయబడుతుంది. ఈ ఖాతాలోని నిల్వ సంవత్సరాంతాన బ్రాంచి సర్దుబాటు ఖాతాకు మళ్ళింపబడి మూసివేయబడుతుంది.

v) బ్రాంచి స్థిరాస్థుల ఖాతాలు : బ్రాంచి వద్దనున్న ప్రతి స్థిరాస్థికి ఒక ప్రత్యేకమైన ఖాతాతెరచి, ఆ ఆస్తికి సంబంధించిన అన్ని వ్యవహారాలు ఆ ఖాతాలో వ్రాయబడతాయి.

vi) బ్రాంచికి పంపిన సరుకు ఖాతా : బ్రాంచికి పంపిన సరుకుయొక్క నికర విలువను కనుగొనుటకు ఈ ఖాతా తెరవబడుతుంది. బ్రాంచికి పంపిన సరుకు యొక్క ఇన్వాయిస్ ధరలోని లోడింగు (హెచ్చు)కు సంబంధించిన సర్దుబాటు కూడా ఈ ఖాతాలోనే చేయబడి, మిగిలిన నికరమైన నిల్వ కొనుగోళ్ళ ఖాతాకు గాని వర్తకపు ఖాతానుగాని మళ్ళింప బడుతుంది.

vii) బ్రాంచి సర్దుబాటు ఖాతా : ఈ ఖాతా వర్తకపు, లాభనష్టాల ఖాతావలెనే ఉంటుంది. బ్రాంచికి పంపిన సరుకు, బ్రాంచివద్దనున్న ప్రారంభపు సరుకు మరియు ముగింపు సరుకులలోని హెచ్చును ఈ ఖాతాలో వ్రాసి, స్థూలలాభం కనుగొనబడుతుంది. స్థూలలాభం లేక స్థూలనష్టం (ఉంటే) ఈ ఖాతాయొక్క రెండవభాగానికి తీసుకపోబడి, బ్రాంచి ఖర్చులు మరియు ఇతరత్రా ఖర్చులు, లాభాలు ఈ ఖాతాలో రాయబడతాయి. ఈ ఖాతా చూపిన నిల్వ నికరలాభం గాని లేక నికరనష్టం అయి, అది సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్ళింప బడుతుంది. ఈ ఖాతా యొక్క రెండవ భాగాన్ని ప్రత్యేకంగా తయారు చేసినపుడు బ్రాంచి లాభనష్టాల ఖాతా అనికూడ అంటారు.

BRAOU

## 23.3 నమూనా చిట్టా పద్దులు

ఈ విధానం కింద నమూన చిట్టా పద్దులు ఈ కింద ఇవ్వబడినవి.

1) బ్రాంచికి పంపిన సరుకుకు :

బ్రాంచి సరుకు నిల్వ ఖాతా Dr.
To బ్రాంచికి పంపిన సరుకు ఖాతా
(ఇన్వాయిస్ ధరతో బ్రాంచికి పంపిన సరుకు)

2) బ్రాంచి వాపసు చేసిన సరుకుకు :

బ్రాంచికి పంపిన సరుకు ఖాతా .....Dr. (బ్రాంచి వాపసు పంపిన సరుకు యొక్క ఇన్వాయిస్ ధరతో)
To బ్రాంచి సరుకునిల్వ ఖాతా

3) బ్రాంచి చేసిన అమ్మకాలకు :

ఎ) హెడ్డాఫీసుకు పంపిన నగదు అమ్మకాలకు

నగదు ఖాతా.....Dr.
To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా

బి) అరువు అమ్మకాలకు :

బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా.....Dr

To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా

4) బ్రాంచి ఋణగ్రస్తులు బ్రాంచికి వాపసు పంపిన సరుకుకు (ఇన్వాయిస్ ధరతో)

బ్రాంచి సరుకు నిల్వ ఖాతా ... .... Dr

To బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా

6) బ్రాంచి ఋణగ్రస్థుల నుంచి వసూలైన నగదుకు,

నగదు ఖాతా ............Dr

To బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా

7) రాని బాకీలకు, ఇచ్చిన డిస్కౌంటుకు ఇచ్చిన తగ్గింపులు మొ॥ వాటికి

బ్రాంచి ఖర్చుల ఖాతా ..........Dr.

To బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా.

8) బ్రాంచి ఖర్చులకు నగదు చెల్లించినపుడు :

బ్రాంచి ఖర్చుల ఖాతా ............. Dr.

To నగదు ఖాతా

9) సరుకు యొక్క అసాధారణ నష్టంలేక తరుగుకు :

బ్రాంచి సర్దుబాటు ఖాతా ..........Dr. (లోడింగ్)

బ్రాంచి లాభనష్టాల ఖాతా Dr. (ధర)

To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా

గమనిక : (i) బ్రాంచి వద్దనున్న సరుకునిల్వలోని మిగులుకు, పై పద్దును తిప్పి వ్రాయవలె.

(ii) అసాధారణ సరుకు నష్టానికి, భీమా కంపెనీ నుండి ఏదైన మొత్తము వచ్చినట్లయితే (సరుకు భీమా చేయబడినపుడు) నగదు ఖాతాకు డెబిట్ చేసి, బ్రాంచి సర్దుబాటు ఖాతాను క్రెడిట్ చేయవలెను.

BRAOU

10) బ్రాంచి ఖర్చుల ఖాతాను మళ్ళించి మూసివేయుటకు :

బ్రాంచి సర్దుబాటు ఖాతా ...........Dr

To బ్రాంచి ఖర్చుల ఖాతా.

11) ప్రారంభపు సరుకు నిల్వలోని లోడింగు (హెచ్చు మొత్తం) ను సర్దుబాటు చేయుటకు :

సరుకునిల్వ రిజర్వు ఖాతా .........Dr

To బ్రాంచి సర్దుబాటు ఖాతా

12) ముగింపు సరుకు నిల్వలోని లోడింగును సర్దుబాటు చేయుటకు :

బ్రాంచి సర్దుబాటు ఖాతా .........Dr

To సరుకు నిల్వ రిజర్వు ఖాతా.

13) బ్రాంచికి పంపిన సరుకు (నికర) యొక్క ఇన్వాయిస్ విలువలోని లోడింగును సర్దుబాటు చేయుటకు.

బ్రాంచికి పంపిన సరుకు ఖాతా .......Dr

To సరుకు నిల్వ రిజర్వు ఖాతా

14) నికర లాభాన్ని సాధారణ లాభ నష్టాల ఖాతాకు మళ్ళించుటకు :

బ్రాంచి సర్దుబాటు ఖాతా .......Dr

To సాధారణ లాభనష్టాల ఖాతా

గమనిక : బ్రాంచికి నికర నష్టం వచ్చినట్లయితే, పై పద్దును తిప్పి వ్రాయవలె.

15) బ్రాంచికి పంపిన సరుకు ఖాతాను మూసివేయుటకు :

బ్రాంచికి పంపిన సరుకు ఖాతా ........Dr

To వర్తకపు ఖాతా

లేక

To కొనుగోళ్ళ ఖాతా

**ఉదాహరణ – 1**

అజయ్ సేల్స్ లిమిటెడ్ వారికి హైదరాబాదులో ఒక బ్రాంచి గలదు. కొన్నధరపై 25 శాతం కలిపి సరుకుని ఇన్వాయిస్ చేయడమైనది. బ్రాంచి వసూలైన నగదునంతా హెడాఫీసుకు పంపుతుంది. బ్రాంచి ఖర్చులన్నీ హెడాఫీసువారే చెల్లిస్తారు. ఈ కింది వివరాలనుండి, 1990వ సం॥ లో బ్రాంచి లాభనష్టాలను కనుగొనుటకు సరుకు నిల్వ, ఋణగ్రస్తుల విధానంద్వారా, హెడాఫీసు పుస్తకాలలో చిట్టాపద్దులు వ్రాసి, అవసరమైన ఖాతాను తయారు చేయండి.

| | | రూ. |
|---|---|---|
| సరుకు నిల్వ, 1990, జనవరి 1 న (ఇన్వాయిస్ ధర) | | 10,000 |
| ఋణగ్రస్తులు, 1990 జనవరి 1న | | 8,000 |
| బ్రాంచికి ఇన్వాయిస్ చేసిన సరుకు | | 60,000 |
| బ్రాంచి వద్ద అమ్మకాలు : | | |
| నగదు అమ్మకాలు | | 26,000 |
| అరువు అమ్మకాలు | | 35,000 |
| ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు | | 32,000 |
| బ్రాంచి హెడాఫీసు వారికి వాపసు పంపిన సరుకు | | 1,500 |
| ఋణగ్రస్తులు వాపసు పంపిన సరుకు | | 1,000 |
| సరుకు నిల్వలో మిగులు | | 1,500 |
| ఋణగ్రస్తులకు ఇచ్చిన డిస్కౌంటు | | 200 |
| హెడాఫీసు వారు చెల్లించిన బ్రాంచి ఖర్చులు : | | |
| అద్దె | రూ. 3,000 | |
| జీతాలు | రూ. 2,400 | |
| ఇతర ఖర్చులు | రూ. 1,200 | |

జవాబు : 6,600

అజయ్ సేల్స్ లిమిటెడ్ (హెడాఫీసు) పుస్తకాలు :

చిట్టా.

| 1990 | | రూ. | రూ. |
|---|---|---|---|
| జ. 1 నుండి డి. 31 వరకు | బ్రాంచి సరుకు నిల్వ ఖాతా .......... Dr<br>To బ్రాంచికి పంపిన సరుకు ఖాతా<br>(ఇన్వాయిస్ ధరతో బ్రాంచికి పంపిన సరుకు) | 60,000 | 60,000 |
| " " | నగదు ఖాతా ......................... Dr<br>To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా<br>(బ్రాంచి వద్ద జరిగిన అమ్మకాలు) | 26,000 | 26,000 |
| " " | బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా .................... Dr<br>To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా<br>(బ్రాంచి వద్ద జరిగిన అరువు అమ్మకాలు) | 35,000 | 35,000 |
| " " | నగదు ఖాతా .............................. Dr<br>To బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా<br>(బ్రాంచి వద్ద జరిగిన అమ్మకాలు) | 32,000 | 32,000 |
| " " | బ్రాంచికి పంపిన సరుకు ఖాతా .. ............ Dr<br>To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా<br>(బ్రాంచి వారు వాపసు పంపిన సరుకు ఇన్వాయిస్ ధర) | 1,500 | 1,500 |
| " " | బ్రాంచి సరుకు నిల్వ ఖాతా ... ............. Dr<br>To బ్రాంచి సర్దుబాటు ఖాతా<br>(బ్రాంచి సరుకు నిల్వలోని మిగులు) | 1,000 | 1,000 |
| " " | బ్రాంచి సరుకునిల్వ ఖాతా ......................... Dr<br>To బ్రాంచి సర్దుబాటు ఖాతా<br>(బ్రాంచి సరుకు నిల్వలోని మిగులు) | 1,500 | 1,500 |
| " " | నగదు ఖాతా ........................ Dr<br>To బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా<br>(బ్రాంచి ఋణగ్రస్తులకు ఇచ్చిన డిస్కౌంటు ) | 200 | 200 |
| " " | బ్రాంచి ఖర్చుల ఖాతా......................... Dr<br>To నగదు ఖాతా<br>(బ్రాంచి ఖర్చులు–అద్దెరూ. 3,000 జీతాలు రూ. 2,400 మరియు ఇతర ఖర్చులు రూ. 1,200 చెల్లించినందున) | 6,600 | 6,600 |
| " " | సరుకు నిల్వ రిజర్వు ఖాతా .................... Dr<br>To బ్రాంచి సర్దుబాటు ఖాతా<br>(బ్రాంచి వద్ద నున్న ప్రారంభపు సరుకులోని ఇన్వాయిస్ విలువలోని లోడింగు) | 2,000 | 2,000 |

BRAOU

| | | | |
|---|---|---|---|
| " " | బ్రాంచి సర్దుబాటు ఖాతా........................ Dr<br>To బ్రాంచి సర్దుబాటు ఖాతా<br>(బ్రాంచికి పంపిన నికర సరుకు యొక్క ఇన్వాయిస్ విలువలోని లోడింగు) | 11,700 | 11,700 |
| " " | బ్రాంచి సర్దుబాటు ఖాతా ...................... Dr<br>To సరుకు నిల్వ రిజర్వు ఖాతా<br>(బ్రాంచి వద్దనున్న ముగింపు సరుకు యొక్క ఇన్వాయిస్ విలువలోని లోడింగు) | 2,000 | 2,000 |
| " " | బ్రాంచి సర్దుబాటు ఖాతా ...................... Dr<br>To బ్రాంచి ఖర్చుల ఖాతా<br>(బ్రాంచి ఖర్చుల ఖాతాలోని నిల్వను బ్రాంచి సర్దుబాటు ఖాతాకు మళ్ళించినందున) | 6,800 | 6,800 |
| " " | బ్రాంచికి పంపిన సరుకు ఖాతా ................ Dr<br>To వర్తకపు ఖాతా<br>(బ్రాంచికి పంపిన సరుకు ( నికరమొత్తం) ను వర్తకపు ఖాతాకు మళ్ళించినందున) | 46,800 | 46,800 |
| " " | బ్రాంచి సర్దుబాటు ఖాతా ........................ Dr<br>To సాధారణ లాభనష్టాల ఖాతా<br>(బ్రాంచి నికరలాభాన్ని సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందున) | 6,400 | 6,400 |

BRAOU

## ఆవర్జా

Dr. బ్రాంచి సరుకు నిల్వ ఖాతా Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1990<br>జ.1 | To తెచ్చిన నిల్వ | 10,000 | 1990<br>జ.1 నుండి<br>డి.31 వరకు | By నగదు ఖాతా (నగదు అమ్మకాలు) | 26,000 |
| జ.1 నుండి<br>డి.31 వరకు | " బ్రాంచికి పంపిన సరుకు ఖాతా | 60,000 | " " | " బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా (అరువు అమ్మకాలు) | 35,000 |
| " " | " బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా (వాపసులు) | 1,000 | " " | " బ్రాంచికి పంపిన సరుకు ఖాతా (వాపసులు) | 1,500 |
| డి.31 | " బ్రాంచి సర్దుబాటు ఖాతా (మిగులు) | 1,500 | డి.31 | " తేల్చిన నిల్వ | 10,000 |
| | | 72,500 | | | 72,500 |
| 1991<br>జ.1 | " తెచ్చిన నిల్వ | 10,000 | | | |

Dr. బ్రాంచికి పంపిన సరుకుల ఖాతా Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1990<br>జ.1 నుండి<br>డి.31 వరకు | To బ్రాంచి సరుకుల నిల్వ | 1,500 | 1990<br>జ.1 నుండి<br>డి.31 వరకు | By బ్రాంచి సరుకుల నిల్వ ఖాతా | 60,000 |
| డి.31 | " బ్రాంచి సర్దుబాటు ఖాతా (లోడింగు) | 11,700 | | | |
| " " | " వర్తకపు ఖాతా | 46,800 | | | |
| | | 60,000 | | | 60,000 |

Dr. బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1990<br>జ.1 నుండి<br>డి.31 వరకు | To తెచ్చిన నిల్వ | 8,000 | 1990<br>జ.1 నుండి<br>డి.31 వరకు | By నగదు ఖాతా | 32,000 |
| " " | " బ్రాంచి సరుకుల నిల్వ ఖాతా (అరువు అమ్మకాలు) | 35,000 | " " | " బ్రాంచి సరుకు నిల్వ ఖాతా (వాపసులు) | 1,000 |
| | | | " " | " బ్రాంచి ఖర్చుల ఖాతా (ఇచ్చిన డిస్కౌంటు) | 200 |
| | | | డి.31 | " తేల్చిన నిల్వ | 9,800 |
| | | 43,000 | | | 43,000 |
| 1991<br>జ. | To తెచ్చిన నిల్వ | 9,800 | | | |

BRAOU

Dr. **బ్రాంచి ఖర్చుల ఖాతా** Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1990 | | రూ. | 1990 | | రూ. |
| జ.1 నుండి డి.31 వరకు | To బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా (ఇచ్చిన డిస్కౌంటు) | 200 | డి.31 | By బ్రాంచి సర్దుబాటు ఖాతా | 6,800 |
| „ „ | „ నగదు ఖాతా (ఖర్చులు) | 6,600 | | | |
| | | 6,800 | | | 6,800 |

Dr. **బ్రాంచి సర్దుబాటు ఖాతా** Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1990 | | రూ. | 1990 | | రూ. |
| జ.1 నుండి | To సరుకు నిల్వ రిజర్వు ఖాతా (ముగింపు సరుకు లోడింగు) | 2,000 | డి.31 | By బ్రాంచిసరుకు నిల్వ ఖాతా (మిగులు లోడింగు) | 300 |
| „ „ | „ తేల్చిన స్థూలలాభం | 12,000 | „ „ | „ సరుకునిల్వ రిజర్వు ఖాతా (ప్రారంభపు సరుకులో లోడింగు) | 2,000 |
| | | | „ „ | „ బ్రాంచికి పంపిన సరుకుఖాతా (నికర సరుకు లోడింగు 58,500 × 1/5) | 11,700 |
| | | 14,000 | | | 14,000 |
| 1990 డి.31 | „ బ్రాంచి ఖర్చులు | 6,800 | 1990 డి.31 | „ తెచ్చిన స్థూలలాభం | 12,000 |
| „ „ | „ నికర లాభం – సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్ళింపు | 6,400 | „ „ | „ బ్రాంచి సరుకు నిల్వ ఖాతా (మిగులు యొక్క ఖరీదు) | 1,200 |
| | | 13,200 | | | 13,200 |

BRAOU

Dr. **సరుకు నిల్వ రిజర్వు ఖాతా** Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1990 | | రూ. | 1990 | | రూ. |
| డి.31 | To బ్రాంచి సర్దుబాటు ఖాతా | 2,000 | జ.31 | By తెచ్చిన నిల్వ | 2,000 |
| 1991 డి.31 | „ తేల్చిన నిల్వ | 2,000 | డి.31 | „ బ్రాంచి సర్దుబాటు ఖాతా (ముగింపు సరుకుపై రిజర్వు) | 2,000 |
| | | | 1991 జ.1 | „ తెచ్చిన నిల్వ | 2,000 |

గమనిక : మిగులును రెండు భాగాలుగా విభజించడమైనది. మిగులు లోడింగును బ్రాంచి సర్దుబాటు ఖాతా యొక్క మొదటి భాగానికి క్రెడిట్ చేసి, మిగులు యొక్క ఖరీదు విలువను రెండవ భాగానికి క్రెడిట్ చేయడమైనది.

## అవగాహన ప్రశ్న – 1

సరుకు నిల్వ, ఋణగ్రస్థుల విధానం కింద హెడాఫీసు పుస్తకాలలో తెరువాల్సిన వివిధ ఖాతాలను పేర్కొనండి.

## అవగాహన ప్రశ్న – 2

ఋణగ్రస్థుల విధానానికి, సరుకు నిల్వ, ఋణగ్రస్థుల విధానానికి మధ్యగల భేదాన్ని తెల్పండి.

## ఉదాహరణ – 2

జైన్ బ్రదర్స్ వారికి నిజామాబాదులో బ్రాంచి వున్నది. కొనుగోళ్ళన్నింటినీ హెడ్ ఆఫీసువారే చేసి, ఖరీదుపై 20 శాతం కలిపిన అమ్మకం ధరకు సరుకును బ్రాంచికి ఇన్వాయిస్ చేస్తారు. బ్రాంచి అమ్మకాలన్నింటినీ అరువుపైనే చేస్తారు. బ్రాంచి ఖర్చులన్నింటినీ హెడ్ఆఫీసు వారే చెల్లిస్తారు. బ్రాంచి వసూలు చేసిన నగదునంతా హెడ్ఆఫీసు వారికి పంపుతారు. హెడ్ ఆఫీసు పుస్తకాలలో బ్రాంచికి సంబంధించిన 1990, జనవరి 1న ఉన్న నిల్వలు మరియు 1990 డిశంబరు 31తో అంతమైన సంవత్సరానికి సంబంధించిన వ్యవహారాలను ఈ కింద ఇవ్వడమైనది.

| | రూ. |
|---|---|
| బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) 1-1-1990 | 7,200 |
| బ్రాంచి ఋణగ్రస్థులు 1-1-1990 | 5,150 |
| 1990, డిశంబరు 31 నాటికి వ్యవహారాలు : | |
| బ్రాంచికి పంపిన సరుకు (ఇన్వాయిస్ ధర) | 64,920 |
| బ్రాంచి నుండి హెడాఫీసుకు వాపసులు (ఇన్వాయిస్ ధర) | 1,284 |
| ఋణగ్రస్థుల నుండి వసూలైన నగదు | 62,000 |
| ఋణగ్రస్థులకు ఇచ్చిన డిస్కౌంటు | 1,150 |
| హెడాఫీసు చెల్లించిన బ్రాంచి ఖర్చులు | 6,000 |
| బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) 31-12-1990 న | 9,636 |
| బ్రాంచి ఋణగ్రస్థులు 31-12-1990 | 2,000 |

హెడాఫీసు పుస్తకాలలో అవసరమైన ఖాతాలను సరుకు నిల్వ, ఋణగ్రస్థుల విధానం ప్రకారం తయారు చేసి, బ్రాంచి లాభాన్ని లేక నష్టాన్ని కనుగొనండి.



BRAOU

జవాబు :

## జైన్ బ్రదర్స్ (హెడాఫీసు) పుస్తకాలు : ఆవర్జా

### Dr. బ్రాంచి సరుకు నిల్వ ఖాతా Cr.

| 1990 | | రూ. | 1990 | | రూ. |
|---|---|---|---|---|---|
| జ.1 నుండి | To తెచ్చిన నిల్వ | 7,200 | జ. 1 డి.31 వరకు | By బ్రాంచికి పంపిన సరుకు ఖాతా (వాపసులు) | 1,284 |
| జ.1 నుండి డి.31 వరకు | „ బ్రాంచి పంపిన సరుకు ఖాతా | 64,920 | „ „ | „ బ్రాంచిఋణగ్రస్థులు (అరువు అమ్మకాలు) | 60,000 |
| | | | „ „ | „ తేల్చిన నిల్వ | 1,200 |
| | | | „ „ | „ తేల్చిన నిల్వ | 9,636 |
| | | 72,120 | | | 72,120 |

### Dr. బ్రాంచికి పంపిన సరుకు ఖాతా Cr.

| 1990 | | రూ. | 1990 | | రూ. |
|---|---|---|---|---|---|
| జ.1 నుండి డి.31 వరకు | To బ్రాంచి సరుకు ఖాతా | 1,284 | జ.31 నుండి డి.31వరకు | By బ్రాంచి సరుకు నిల్వ ఖాతా | 64,920 |
| డి.31 | „ బ్రాంచి సర్దుబాటు ఖాతా | 10,606 | | | |
| „ „ | „ కొనుగోళ్ళ ఖాతా | 53,630 | | | |
| | | 64,920 | | | 64,920 |

BRAOU

### Dr. బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా Cr.

| 1990 | | రూ. | 1990 | | రూ. |
|---|---|---|---|---|---|
| జ.1 నుండి | To తెచ్చిన నిల్వ | 5,150 | జ.1 నుండి డి.31 వరకు | By నగదు ఖాతా | 62,000 |
| | | | | „ బ్రాంచి ఖర్చులఖాతా (ఇచ్చిన డిస్కౌంటు) | 1,150 |
| జ.1 నుండి డి.31 వరకు | „ బ్రాంచి సరుకు నిల్వఖాతా (అరువు అమ్మకాలు) | 60,000 | డి. 31 | „ తేల్చిన నిల్వ | 2,000 |
| | | 65,150 | | | 65,150 |

### Dr. బ్రాంచి ఖర్చుల ఖాతా Cr.

| 1990 | | రూ. | 1990 | | రూ. |
|---|---|---|---|---|---|
| జ.1 నుండి డి.31 వరకు | To బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా (ఇచ్చినడిస్కౌంటు) | 1,150 | డి. 31 | By బ్రాంచి సర్దుబాటు ఖాతా | 7,150 |
| „ „ | „ నగదు ఖాతా | 6,000 | | By బ్రాంచి ఖర్చుల ఖాతా | |
| | | 7,150 | | | 7,150 |

Dr. **సరుకు విల్వ రిజర్వు ఖాతా** Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1990 | | రూ. | 1990 | | రూ. |
| జ.1 నుండి | To తెచ్చిన నిల్వ | 1,200 | జ.1 నుండి | By తెచ్చిన నిల్వ | 1,200 |
| 1985 డి.31 | „ తెచ్చిన నిల్వ | 1,606 | 1985 డి.31 | „ బ్రాంచి సర్దుబాటు ఖాతా (ముగింపు సరుకులోని లోడింగు) | 1,606 |
| | | | 1991 జ.1 | „ తెచ్చిన నిల్వ | 1,606 |

Dr. **బ్రాంచి సర్దుబాటు ఖాతా** Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1990 | | రూ. | 1990 | | రూ. |
| డి.31 | To సరుకునిల్వ రిజర్వు ఖాతా (ముగింపు సరుకులోని లోడింగు) | 1,606 | డి.31 | By సరుకునిల్వ రిజర్వు ఖాతా (ప్రారంభపు సరుకులోని లోడింగు) | 1,200 |
| „ „ | „ బ్రాంచి సరుకునిల్వ ఖాతా (తరుగులోని లోడింగు | 200 | „ „ | „ బ్రాంచికి పంపిన సరుకు (బ్రాంచికి పంపిన నికర సరుకు లోని లోడింగు) | 10,606 |
| „ „ | „ తేల్చిన స్థూలలాభం | 10,000 | | | |
| | | 11,806 | | | 11,806 |
| „ „ | „ బ్రాంచి సరుకు నిల్వ ఖాతా (తరుగుయొక్క ఖరీదు) | 1,000 | „ „ | „ తెచ్చిన స్థూలలాభం | 10,000 |
| „ „ | „ బ్రాంచి ఖర్చులఖాతా | 7,150 | | | |
| „ „ | „ నికరలాభం-సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్ళింపు | 1,850 | | | |
| | | 10,000 | | | 10,000 |

BRAOU

గమనిక : (i) బ్రాంచి వారు చేసిన అరువు అమ్మకాలను బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా తయారుచేసి కనుగొనడమైనది.

(ii) బ్రాంచి సరుకు నిల్వ ఖాతాలో, ముగింపు సరుకు వ్రాసిన తరువాత, ఉన్న తేడాను తరుగుగా పరిగణించడమైనది.

(iii) తరుగును రెండు భాగాలుగా విభజించడమైనది. తరుగులోని లోడింగును బ్రాంచి సర్దుబాటు ఖాతా మొదటి భాగానికి డెబిట్ చేసి, తరుగు యొక్క ఖరీదు విలువను బ్రాంచి సర్దుబాటు ఖాతా రెండవ భాగానికి డెబిట్ చేయడమైనది. బ్రాంచి యొక్క స్థూలలాభం, నికరలాభం కనుగొనవలెనంటే ఈ పద్ధతిని అవలంబించవలె.

ఉదాహరణ – 3

సోమనాథ బ్రదర్స్ వారికి కర్నూలులో రిటైల్ బ్రాంచి ఉంది. బ్రాంచికి ఖరీదుపై 25% కలిపిన అమ్మకం ధరకు సరుకును హెడాఫీసు వారు పంపుతారు. బ్రాంచి ఖర్చులన్నీ హెడాఫీసు వారే చెల్లిస్తారు. బ్రాంచివారు వసూలుచేసిన నగదునంతా హెడాఫీసు ఖాతాలో డిపాజిట్ చేస్తారు.

| | రూ. |
|---|---|
| ఋణగ్రస్థులు – 1-1-1990 న....... | 6,000 |
| ఋణగ్రస్థులు – 31-12-1990 న....... | 7,000 |
| బ్రాంచి వద్ద ఇన్వాయిస్ ధరలోనున్న సరుకు : | |
| 1-1-1990 న......... | 8,000 |
| 31-12-1990 న..... | 8,500 |
| సంవత్సరకాలంలో నగదు అమ్మకాలు...... | 30,000 |
| హెడాఫీసు ఖాతాలో సంవత్సర కాలంలో | |
| డిపాజిట్ చేసిన మొత్తం....... | 63,500 |
| హెడాఫీసుకు వాపసు పంపిన సరుకు (ఇన్వాయిస్ ధర) | 2,500 |
| చెల్లించిన జీతాలు..... | 3,000 |
| చెల్లించిన అద్దె..... | 2,000 |
| ఖాతాదారులకు ఇచ్చిన డిస్కౌంటు ..... | 1,000 |
| రద్దు చేసిన రాని బాకీలు...... | 500 |
| చెడిపోయిన సరుకు...... | 1,000 |

BRAOU

జవాబు

## సోమనాథ్ బ్రదర్స్‌వారి పుస్తకాలలో (హెడ్డాఫీసు)

### ఆవర్జా

Dr. **బ్రాంచి సరుకు నిల్వ ఖాతా** Cr.

| 1990 | | రూ. | 1990 | | రూ. |
|---|---|---|---|---|---|
| జ.1 నుండి | To తెచ్చిన నిల్వ | 8,000 | జ.1 నుండి డి.31 వరకు | By నగదు (నగదు అమ్మకాలు) | 30,000 |
| జ.1 నుండి డి.31 వరకు | „ బ్రాంచి పంపిన సరుకు ఖాతా | 70,000 | „ „ | „ బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా (అరువు అమ్మకాలు) | 36,000 |
| | | | „ „ | „ బ్రాంచికి పంపిన సరుకు ఖాతా (హెడ్డాఫీసుకు పంపిన వాపసులు) | 2,500 |
| | | | „ „ | „ బ్రాంచి సర్దుబాటు ఖాతా (చెడిపోయిన సరుకు) | 1,000 |
| | | | „ „ | „ తేల్చిన నిల్వ ..... | 8,500 |
| | | 78,000 | | | 78,000 |

Dr. **బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా** Cr.

| 1990 | | రూ. | 1990 | | రూ. |
|---|---|---|---|---|---|
| జ.1 | To తెచ్చిన నిల్వ | 6,000 | జ.1 నుండి | By నగదు | 33,500 |
| జ.1 నుండి డి.31వరకు | „ బ్రాంచి సరుకు నిల్వ ఖాతా (అరువు అమ్మకాలు) | 36,000 | డి.31 వరకు | „ బ్రాంచి ఖర్చుల ఖాతా (డిస్కౌంటు) | 1,000 |
| | | | „ „ | „ బ్రాంచి ఖర్చుల ఖాతా (రానిబాకీలు) | 500 |
| | | | డి.31 | „ తేల్చిన నిల్వ | 7,000 |
| | | 42,000 | | | 42,000 |

Dr. **బ్రాంచి ఖర్చుల ఖాతా** Cr.

| 1990 | | రూ. | 1990 | | రూ. |
|---|---|---|---|---|---|
| జ.1 నుండి డి.31 వరకు | To నగదు ఖాతా<br>జీతాలు -- 3,000<br>అద్దె -- 2,000 | 5,000 | డి.31 | By బ్రాంచి సర్దుబాటు ఖాతా | 6,500 |
| „ „ | „ బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా (డిస్కౌంటు) | 1,000 | | | |
| | „ బ్రాంచి ఋణగ్రస్థుల ఖాతా (రానిబాకీలు) | 500 | | | |
| | | 6,500 | | | 6,500 |

BRAOU

| r. | | బ్రాంచి సర్దుబాటు ఖాతా | | | Cr. |
|---|---|---|---|---|---|
| 990 | | రూ. | 1990 | | రూ. |
| .31 | To బ్రాంచి సరుకునిల్వ (చెడిపోయిన సరుకు లోని లోడింగు) | 200 | డి.31 | By సరుకునిల్వ రిజర్వు ఖాతా (ప్రారంభపు సరుకులోని లోడింగు | 1,600 |
| „ | „ సరుకునిల్వ రిజర్వు ఖాతా (ముగింపు సరుకులోని (లోడింగు) | 1,700 | „ „ | „ బ్రాంచికి పంపిన సరుకు ఖాతా లోడింగు) | 13,500 |
| .31 | „ తెచ్చిన స్థూలలాభం | 13,200 | | | |
| | | 15,100 | | | 15,100 |
| 990 | | | 1990 | | |
| .31 | „ బ్రాంచి సరుకు నిల్వ ఖాతా (చెడిపోయిన సరుకు ఖరీదు) | 800 | డి.31 | „ తెచ్చిన స్థూల లాభం | 13,200 |
| „ | „ బ్రాంచి ఖర్చులు | 6,500 | | | |
| „ | „ నికర లాభం సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్ళింపు | 5,900 | | | |
| | | 13,200 | | | 13,200 |

గమనిక : i) బ్రాంచి సరుకు నిల్వఖాతా నిల్వతేల్చి, బ్రాంచికి పంపిన సరుకును కనుగొనడమైనది.

ii) ఋణగ్రస్థులనుండి వసూలైన నగదును ఈ కింది విధంగా కనుగొనడమైనది.

ఋణగ్రస్థుల నుండి వసూలైన నగదు = హెడ్డాఫీసు ఖాతాలో డిపాజిట్ చేసిన మొత్తం – నగదు అమ్మకాలు

రూ.63,500 – 30,000 = రూ.33,500

BRAOU

## 23.4 సారాంశం

హెడాఫీసు వారు పంపిన సరుకులను మాత్రమే అమ్మడం, బ్రాంచి ఖర్చులన్నింటినీ హెడాఫీసు వారే చెల్లించడం, వసూలైన నగదునంతా బ్రాంచి హెడాఫీసువారికి పంపడంలాంటివి హెడాఫీసుపై ఆధారపడే బ్రాంచీలయొక్క లక్షణాలు. బ్రాంచి ఖాతాలను హెడాఫీసు వారే, ఋణగ్రస్తుల పద్ధతిని అనుసరించిగాని, ముగింపు ఖాతాల పద్ధతిని అనుసరించిగాని, సరుకు నిల్వ, ఋణగ్రస్తుల పద్ధతులని అనుసరించి గాని వ్రాస్తారు.

సరుకు నిల్వ, ఋణగ్రస్తుల పద్ధతి కింద తెరిచే బ్రాంచి ఖాతాకు బదులుగా, హెడాఫీసు పుస్తకాలలో వివిధ ఖాతాలు తెరిచి బ్రాంచి యొక్క లాభనష్టాలను కనుగొనడమవుతుంది. హెడాఫీసు వారు నిర్ణయించిన అమ్మకం ధరకు మాత్రమే.

బ్రాంచి నిర్వహణాధికారి సరుకులు అమ్మవలసినపుడు ఈ పద్ధతిని అవలంబించబడుతుంది. ఈ పద్ధతి కింద తెరవబడే వివిధ ఖాతాలు (ఏ) బ్రాంచి సరుకు నిల్వ ఖాతా (బి) బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా (సి) బ్రాంచి నగదు ఖాతా (డి) బ్రాంచి ఖర్చుల ఖాతా (ఇ) బ్రాంచి స్థిరాస్తుల ఖాతాలు (ఎఫ్) బ్రాంచికి పంపినసరుకు ఖాతా మరియు (జి) బ్రాంచి సర్దుబాటు ఖాతా. బ్రాంచి సర్దుబాటు ఖాతాను సాధారణంగా రెండు భాగాలుగా విభజించి, మొదటి భాగం ద్వారా స్థూలలాభాన్ని లేక నష్టాన్ని, రెండవ భాగం ద్వారా నికర లాభం లేక నికర నష్టాన్ని కనుగొనడమవుతుంది.

## 23.5 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. సరుకు నిల్వ, ఋణగ్రస్తుల పద్ధతి క్రింద తెరిచే వివిధ రకాలైన ఖాతాలు క్రింది విధముగా ఉంటాయి.

(ఏ) బ్రాంచి సరుకు నిల్వ ఖాతా (మ) బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా (సి) బ్రాంచి నగదు ఖాతా (డి) బ్రాంచి ఖర్చుల ఖాతా (ఇ) బ్రాంచి స్థిరాస్తుల ఖాతాలు (ఎఫ్) బ్రాంచికి పంపిన సరుకు ఖాతా మరియు (జి) బ్రాంచి సర్దుబాటు ఖాతా.

2. ఋణగ్రస్తుల పద్ధతి కింద హెడాఫీసువారు ప్రతి బ్రాంచీకి ఒక ప్రత్యేకమైన ఖాతాను తెరిచి లాభనష్టాలను కనుగొనడానికి బదులుగా సరుకు నిల్వ, ఋణగ్రస్తుల పద్ధతి కింద హెడాఫీసు పుస్తకాలలో వివిధ ఖాతాలు తెరిచి బ్రాంచి యొక్క లాభనష్టాలను కనుగొనడమవుతుంది.

BRAOU

## 23.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. సరుకు నిల్వ, ఋణగ్రస్తుల పద్ధతి కింద తెరువబడే వివిధ ఖాతాలను గురించి వివరించండి.
2. సరుకునిల్వ, ఋణగ్రస్తుల పద్ధతి కింద నమూనా చిట్టా పద్దులను రాయండి.

II కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. హెడాఫీసుపై ఆధారపడే బ్రాంచీలను ఏ విధంగా వర్గీకరిస్తారు.
2. సరుకు నిల్వ, ఋణగ్రస్తుల పద్ధతి అంటే ఏమిటి?
3. సరుకు నిల్వ, ఋణగ్రస్తుల పద్ధతి కింద తెరువబడే వివిధ ఖాతాలను పేర్కొనండి.
4. హెడాఫీసుపై ఆధారపడే బ్రాంచీల లక్షణాలను ఎల్పండి.
5. ఋణగ్రస్తుల పద్ధతి కింద గణక శాస్త్ర విధానంను గురించి వివరించండి.

అభ్యాసాలు

1) హైదరాబాదుకు చెందిన హరగోపాల్ మద్రాసులో ఒక బ్రాంచిని తెరిచాడు. హెడాఫీసు నుండి సరుకును ఖరీదుపై $33\frac{1}{3}$ కలిపి ఇన్వాయిస్ చేస్తారు. బ్రాంచివారు ఇన్వాయిస్ ధరకు మాత్రమే సరుకును అమ్మవలె. బ్రాంచి ఖర్చులను

హెడాఫీసు వారు చెల్లిస్తారు. 'సరుకునిల్వ మరియు ఋణగ్రస్తుల విధానాన్ని అనుసరిస్తూ బ్రాంచి (1) స్థూలలాభాన్ని మరియు (2) నికర లాభాన్ని కనుకొనండి. 1990వ సంవత్సరంలో జరిగిన వ్యవహారాలు ఈ కింది విధంగా ఉన్నాయి

| | రూ. |
|---|---|
| 1990, జనవరి 1న సరుకు నిల్వ ఇన్వాయిస్ ధర | 4,000 |
| హెడాఫీసు వారు ఇన్వాయిస్ చేసిన సరుకు | 44,000 |
| నగదు అమ్మకాలు | 25,000 |
| అరువు అమ్మకాలు | 18,000 |
| బ్రాంచి ఋణగ్రస్తుల నుండి వాపసులు | 400 |
| బ్రాంచి హెడ్ ఆఫీసుకు వాపసు పంపిన సరుకు | 1,000 |
| 1990, డిసెంబరు 31న సరుకునిల్వ – ఇన్వాయిస్ ధర | 3,500 |
| బ్రాంచి ఖర్చులు | 2,865 |

(జవాబు : నికరలాభం రూ.7,110/-)

2) మద్రాసులోనున్న ఒక లిమిటెడ్ కంపెనీకి హైదరాబాదులో ఒక బ్రాంచి ఉన్నది. హెడాఫీసువారే కొనుగోలుచేసి, ఖరీదు 20 శాతం పై అధికంగా గల అమ్మకం ధరకు బ్రాంచి సరుకును ఇన్వాయిస్ చేస్తారు. బ్రాంచివారు అరువుపై సరుకును అమ్ముతారు. బ్రాంచి ఖర్చులను హెడాఫీసువారు చెల్లిస్తారు. బ్రాంచి వసూలు చేసిన నగదునంతా హెడాఫీసువారికి పంపుతారు. బ్రాంచి వ్యవహారాలన్నీ హెడ్ ఆఫీసు పుస్తకాలలో వ్రాస్తారు. ఈ కింది సమాచారం మీకు ఇవ్వబడినది.

| | రూ. |
|---|---|
| బ్రాంచి సరుకునిల్వ–ఇన్వాయిస్ ధర 1984, జనవరి 1న | 7,200 |
| బ్రాంచి ఋణగ్రస్తులు – 1984, జనవరి 1న | 5,150 |
| 1984 వ సంవత్సరంలో వ్యవహారాలు : | |
| బ్రాంచికి పంపిన సరుకు ఇన్వాయిస్ ధర | 64,920 |
| బ్రాంచినుండి హెడాఫీసుకు వాపసులు – ఇన్వాయిస్ ధర | 1,284 |
| బ్రాంచి అమ్మకాలు | 67,560 |
| ఖాతాదారులనుండి బ్రాంచికి వాపసులు | 708 |
| బ్రాంచి ఋణగ్రస్తుల నుండి నగదు వసూళ్ళు | 67,696 |
| బ్రాంచి ఋణగ్రస్తులకు ఇచ్చిన డిస్కౌంటు | 2,830 |
| చెల్లించిన బ్రాంచి ఖర్చులు | 8,054 |
| బ్రాంచి సరుకునిల్వ ఇన్వాయిస్ ధర – 1984, డి.31న | 3,924 |
| 1984, డిశెంబరు 31న చెల్లించవలసిన ఖర్చులు | 100 |

BRAOU

1984వ సం॥కి హెడ్ ఆఫీసు పుస్తకాలలో, బ్రాంచి సరుకునిల్వ ఖాతాను, బ్రాంచికి పంపిన సరుకు ఖాతాను, బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతాను, బ్రాంచి ఖర్చుల ఖాతాను మరియు బ్రాంచి సర్దుబాటు ఖాతాను చూపండి.

(జవాబు : నికరనష్టం రూ.58/-)

31-12-1985 న అతని ఆర్థికస్థితి క్రింది విధముగా నున్నది. చేతిలో నగదు రూ. 300; బ్యాంకులో నగదు రూ. 3,200; ఋణగ్రస్తులు రూ. 5,300 సరుకు రూ. 5,600; హుండీలు రూ. 2,400; ఋణదాతల రూ. 800; చెల్లించవలసిన అద్దె రూ. 100, ఫర్నీచర్, యంత్రములపై 10% తరుగుదల కట్టుము.

1985 సం॥ లో గోపాల్ ఆర్జించిన లాభము లేదా నష్టము లెక్కకట్టుము.

18. క్రింది వివరములనుండి బ్రాంచి మెమొరాండమ్ సరుకు ఖాతాకు తయారుచేసి 31-12-1987 నాటి సరుకు నిల్వను చూపుము :

| | |
|---|---|
| 1-1-1987 నాటి సరుకు | 8,900 |
| సం॥లో బ్రాంచి పంపిన సరుకు | 64,500 |
| బ్రాంచినుండి వా పసు అయిన సరుకు | 2,400 |
| సం॥ అమ్మకాలు : నగదు | 20,500 |
| అరువు | 41,600 |
| వినియోగదారులు వాపసు చేసిన సరుకు | 1,400 |
| కారిపోయినది, చెడిపోయినది | 700 |

BRAOU

# భాగం – 24 : స్వయం ప్రతిపత్తిగల బ్రాంచీలు

విషయక్రమం


24.0 ఉద్దేశాలు

24.1 పరిచయం

24.2 స్వయం ప్రతిపత్తిగల బ్రాంచి అర్థం

24.3 గణకశాస్త్ర విధాన లక్షణాలు

24.4 హెడాఫీసు పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనీకరణ

24.4.1 పూర్తి విలీనీకరణ పద్ధతి

24.4.2 సంక్షిప్త విలీనీకరణ పద్ధతి

24.5 సారాంశం

24.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

24.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

24.8 సిఫారసు చేసిన పుస్తకాలు

24.9 పదకోశం


## 24.0 ఉద్దేశాలు

స్వయం ప్రతిపత్తిగల బ్రాంచీల అకౌంటింగ్ విధానంను వివరించడం ఈ భాగం ఉద్దేశం.

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు :

- స్వయం ప్రతిపత్తిగల బ్రాంచీని వివరించగలగాలి
- స్వయం ప్రతిపత్తిగల బ్రాంచి అనుసరించే అకౌంటింగ్ విధానాన్ని తెల్పగలగాలి
- హెడాఫీసు పుస్తకాలలో బ్రాంచి అంకణాను విలీనీకరణం చేయగలగాలి.

BRAOU

## 24.1 పరిచయం

23వ భాగంలో, బ్రాంచి లాభనష్టాన్ని తెలుసుకోవడానికి హెడాఫీసు తన పుస్తకాలలో ఏఏ ఖాతాలను తెరుస్తుందో తెలుసుకొన్నాం. ఇది అస్వతంత్ర బ్రాంచీలకు సంబంధించిన విషయం. అయితే ఈ భాగంలో స్వయం ప్రతిపత్తిగల బ్రాంచీలు అనుసరించే అకౌంటింగ్ విషయాల గురించి తెలుసుకొందాం. సాధారణంగా పెద్ద బ్రాంచీలు వాటి ఖాతాలను అవే నిర్వహించుకొంటాయి. అంతేకాకుండా అవి వస్తువులను అరువుకూ, నగదుకూ వాటంతట అవే అమ్మడం, కొనడం కూడా చేస్తుంటాయి. సంవత్సరం చివరలో బ్రాంచి అంకణాను తయారుచేసి హెడాఫీసుకు పంపిస్తుంది. హెడాఫీసు బ్రాంచీలన్నింటి అంకణాలను దాని పుస్తకాలలో విలీనీకరణం చేసి, సాధారణ లాభనష్టాల ఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని తయారు చేస్తుంది. ఈ అకౌంటింగ్ విషయాలను ఈ భాగంలో విపులంగా చర్చిద్దాం.

## 24.2 స్వయం ప్రతిపత్తిగల బ్రాంచీ అర్థం

స్వయం ప్రతిపత్తిగల బ్రాంచి అనగా, ఖాతా పుస్తకాలను సమగ్రంగా వ్రాయు బ్రాంచి. ఈ బ్రాంచి హెడాఫీసు నుండి సరుకును పొందడమే కాక బయటి సప్లయిదారుల నుండి కూడ సరుకు కొనుగోలు చేస్తుంది. కొన్ని సమయాలలో సరుకును ఉత్పత్తి చేసి హెడాఫీసు వారికి కూడా సరుకును సప్లై చేయవచ్చు. ఈ బ్రాంచి తన ఖర్చులను తనే చెల్లిస్తూ, వసూలైన నగదునంతా తన ఖాతాలలోనే డిపాజిట్ చేస్తుంది. సమయానుకూలంగా హెడాఫీసు వారికి సొమ్మును పంపుతూ ఉంటుంది. హెడాఫీసు వారి నియంత్రణ మరియు పర్యవేక్షణ కింద ఈ బ్రాంచి అన్ని విషయాలలో స్వతంత్రంగా వ్యవహరిస్తూ ఉంటుంది.

## 24.3 గణకశాస్త్ర విధానం లక్షణాలు

స్వయం ప్రతిపత్తిగల బ్రాంచీలు అనుసరించే అకౌంటింగ్ విధానం లక్షణాలు కింది విధంగా ఉంటాయి.

1. ఈ బ్రాంచి ఖాతా పుస్తకాలను సమగ్రంగాను, సంపూర్తిగాను వ్రాస్తుంది. బ్రాంచి సరుకును కొనుగోలు చేసి, హెడాఫీసు వారికి మరియు ఇతర బ్రాంచీలకు సప్లయి చేయవచ్చు. ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా తెరిచి నిర్వహిస్తుంది. హెడాఫీసు వారి ఆదేశాలను గురించి వారికి సొమ్ము పంపుతూ ఉంటుంది.

2. సంవత్సరాంతాన తన అంకణాను మరియు ముగింపు ఖాతాలను తయారుచేసి, వాటి కాపీలను హెడాఫీసు వారికి పంపుతుంది. హెడాఫీసు తమ పుస్తకాలలో బ్రాంచి అంకణాను విలీనీకరణ చేసుకుంటుంది.

3. బ్రాంచి తమ పుస్తకలలో హెడాఫీసు ఖాతా తెరుస్తుంది. ఈ ఖాతా వ్యక్తిగత ఖాతా. హెడాఫీసుతో జరిగిన వ్యవహారాలన్నింటినీ ఈ ఖాతాలో వ్రాయడమవుతుంది. హెడాఫీసు వారికి పంపిన నగదును మరియు వారికి పంపిన సరుకు మొ॥ వ్యవహారాలను ఈ ఖాతాకు డెబిట్ చేసి, హెడాఫీసు నుండి వచ్చిన నగదుతోనూ, వారినుండి వచ్చిన సరుకు మొ॥ వ్యవహారాలను ఈ ఖాతాకు క్రెడిట్ చేయడమవుతుంది.

హెడాఫీసు వారు కూడ తమ పుస్తకాలలో బ్రాంచి ఖాతా తెరిచి, బ్రాంచీతో జరిగిన వ్యవహారాలతో దానిని డెబిట్ చేయడం మరియు క్రెడిట్ చేయడమవుతుంది.

గత భాగాలలో వివరించిన విధంగానే పద్దులు ఉంటాయి. హెడాఫీసు పుస్తకాలలో వ్రాయబడే బ్రాంచి ఖాతా కూడ వ్యక్తిగత ఖాతానే. ఈ ఖాతా సాధారణంగా డెబిటు నిల్వ చూపిస్తూ ఉంటుంది. బ్రాంచి పుస్తకాలలో ఉండే హెడాఫీసు ఖాతా డిట్ నిల్వ చూపిస్తూ ఉంటుంది. ఈ నిల్వ హెడాఫీసు వారు బ్రాంచిలో పెట్టిన పెట్టుబడి, కనుక బ్రాంచివారు సంవత్సరాంతాన తయారు చేసిన అంకణాలలో మూలధనం ఖాతా ఉండదు గాని హెడాఫీసు ఖాతా ఉంటుంది.

4. బ్రాంచిఖాతాలు చూపిన లాభనష్టాలను హెడాఫీసు ఖాతాకు మళ్లిస్తారు. లాభంతో హెడాఫీసు ఖాతా క్రెడిట్ చేసి, నష్టంతో డెబిట్ చేస్తారు.

5. హెడాఫీసుకు వివిధ బ్రాంచీలున్నప్పుడు, ప్రతి బ్రాంచికి ప్రత్యేకంగా ఒక ఖాతా వ్రాస్తారు. కొన్ని సమయాలలో బ్రాంచీల మధ్య వ్యవహారాలు జరుగవచ్చు. బ్రాంచీలు, సాధారణంగా ఇతర బ్రాంచీల ఖాతాలను తెరవకుండా వాటితో జరిగిన వ్యవహారాలను హెడ్ ఆఫీసుతోనే జరిగినట్లుగా భావించి పుస్తకాలలో వ్రాసుకోవడం చేస్తారు. ఈ విధంగా చేసి నందువల్ల బ్రాంచివద్ద పని చాలవరకు తగ్గుతుంది.

BRAOU

6. బ్రాంచి నుండి అంకణా మరియు ముగింపు ఖాతాలు అందిన వెంటనే, బ్రాంచి పుస్తకాల ప్రకారం ఉన్న హెడాఫీసు ఖాతానిల్వను, హెడాఫీసు పుస్తకాలలో కనిపించే బ్రాంచి ఖాతానిల్వను హెడాఫీసు వారు సమన్వయపరుస్తారు. రెండు ఖాతాలలో కనిపించే తేడాలను సమన్వయపరచుటకు సర్దుబాటు పద్దులు వ్రాస్తారు. తదుపరి బ్రాంచి అంకణాలో ఉండే వివిధ నిల్వలను హెడాఫీసు పుస్తకాలలో విలీనీకరణ చేయుటకు విలీనీకరణ పద్దులు వ్రాస్తారు.

గమనించవలసిన ముఖ్యవిషయాలు

1) బ్రాంచి స్థిరాస్థులు : బ్రాంచి వారు ఉపయోగించే స్థిరాస్థుల ఖాతాలు సాధారణంగా హెడాఫీసు పుస్తకాలలో వ్రాయబడతాయి. ఈ ఆస్తులను కొనుగోలు చేయుటకు బ్రాంచి వారు చెల్లించినప్పటికీ ఈ పద్ధతినే అవలంబిస్తారు. స్థిరాస్తుల కొనుగోలు సమయంలో, హెడాఫీసు మరియు బ్రాంచి పుస్తకాలలో ఈ కింది పద్దులు వ్రాయబడతాయి.

| | | హెడ్ఆఫీసు పుస్తకాలు | బ్రాంచి పుస్తకాలు |
|---|---|---|---|
| (1) (i) | స్థిరాస్తిని కొని బ్రాంచి వారు చెల్లించినపుడు : | స్థిరాస్తి ఖాతా ............Dr.<br>To బ్రాంచి ఖాతా | హెడాఫీసు ఖాతా..........Dr<br>To బ్యాంకు ఖాతా |
| (ii) | స్థిరాస్తిని కొని హెడాఫీసు వారు చెల్లించినపుడు : | బ్రాంచి స్థిరాస్తి ఖాతా......Dr.<br>To బ్యాంకు ఖాతా | పద్దు లేదు |

2) **స్థిరాస్తులపై తరుగుదల :** బ్రాంచివారు ఉపయోగించే స్థిరాస్తుల ఖాతాలను, హెడాఫీసు పుస్తకాలలో వ్రాసినపుడు, వాటిపై తరుగుదలను హెడాఫీసు మరియు బ్రాంచి పుస్తకాలలో వ్రాయవలసి ఉంటుంది. పద్దులు ఈ కింది విధంగా ఉంటాయి.

| హెడ్ ఆఫీసు పుస్తకాలు | బ్రాంచి పుస్తకాలు |
|---|---|
| బ్రాంచి ఖాతా..........Dr.<br>To బ్రాంచి స్థిరాస్తి ఖాతా | తరుగుదల ఖాతా.........Dr<br>To హెడాఫీసు ఖాతా |
| గమనిక : బ్రాంచి వారు ఆస్తిని ఉపయోగిస్తారు గనుక, బ్రాంచి ఖాతా డెబిట్ చేయడమవుతుంది. | బ్రాంచివారు ఆస్తిని ఉపయోగిస్తారు గనుక తరుగుదలను బ్రాంచి పుస్తకాల్లో డెబిట్ చేయడమవుతుంది. |

పై రెండు పద్దులయొక్క ప్రభావం బ్రాంచి లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయడం, హెడాఫీసు పుస్తకాలలో వ్రాయబడిన స్థిరాస్తి ఖాతాను క్రెడిట్ చేయడం.

3) **హెడ్ ఆఫీసు ఖర్చులు :** హెడాఫీసువారు తరచుగా బ్రాంచికి కొంత సేవ చేయడం, సంవత్సరాంతాన దానికి సంబంధించి కొంత సమంజసమైన మొత్తాన్ని బ్రాంచికి ఛార్జి చేయడం సామాన్యం. హెడ్ ఆఫీసులో పని చేయు సిబ్బంది వారి సమయంలో కొంత భాగాన్ని బ్రాంచి సేవలకు వినియోగించడమవుతుంది. హెడ్ ఆఫీసు పుస్తకాలోనూ మరియు బ్రాంచి పుస్తకాలలోనూ వ్రాయవలసిన సర్దుబాటు పద్దులు ఈ కింద ఇవ్వబడినవి.

BRAOU

| హెడాఫీసు పుస్తకాలు | బ్రాంచి పుస్తకాలు |
|---|---|
| బ్రాంచి ఖాతా .........Dr<br>To లాభనష్టాల ఖాతా | హెడాఫీసు ఖర్చుల ఖాతా.........Dr<br>To హెడాఫీసు ఖాతా |
| గమనిక : లాభనష్టాల ఖాతాకు కాకుండా, జీతాల ఖాతాకు క్రెడిట్ చేయవచ్చునుగాని, ఏ ఖాతాకు క్రెడిట్ చేసినా, చివరకు ప్రభావం ఒకటే. | హెడాఫీసు ఖర్చుల ఖాతాను, బ్రాంచి లాభనష్టాల ఖాతాకు మళ్ళించడమవుతుంది. |

పై రెండు పద్దుల యొక్క ప్రభావం బ్రాంచి లాభనష్టాల ఖాతాను డెబిట్ చేయడం, మరియు హెడాఫీసు యొక్క ఖర్చులను బ్రాంచికి చేసిన సేవలమేరకు తగ్గించడం.

4) **రవాణా అంశాల సమన్వయం :** బ్రాంచి పుస్తకాలలో క్రెడిట్ నిల్వ చూపే హెడాఫీసు ఖాతా మరియు హెడాఫీసు పుస్తకాలలో డెబిట్ నిల్వ చూపే బ్రాంచి ఖాతా ఒకే మొత్తాన్ని నిల్వగా కలిగిఉండవలె. కాని, తరుచుగా, ఈ ఖాతాలు చూపే నిల్వలలో కొంత తేడా ఉండవచ్చు. దీనికి కారణాలు :

(i) **రవాణాలోని నగదు :** ఖాతా సం॥ ముగింపుకు ముందు బ్రాంచి హెడాఫీసు వారికి కొంత నగదును పంపివుండగా, ఖాతా సం॥ ముగింపు తేదీవరకు ఆ నగదు హెడాఫీసు వారికి అంది ఉండకపోవచ్చు. ఉ॥ డిసెంబరు 31న ఖాతా సం॥ ముగింపు అయినపుడు, బ్రాంచి డిశంబరు 29న నగదును హెడాఫీసు

వారికి పంపినట్లయితే బ్రాంచి వారు వెంటనే హెడాఫీసు ఖాతాకు డెబిట్ చేసి. నగదు ఖాతాకు క్రెడిట్ చేస్తారు. కాని హెడ్ ఆఫీసు వారికి ఆ నగదు తదుపరి సం॥ జనవరి 4వ తేదీన అందినట్లయితే, ఆ రోజుననే హెడాఫీసు వారు నగదు ఖాతాకు డెబిట్ చేసి బ్రాంచి ఖాతాకు క్రెడిట్ చేస్తారు. డిశెంబరు 31, హెడాఫీసు వారు బ్రాంచి ఖాతాకు క్రెడిట్ వ్రాయరు. కనుక ఈ రెండు ఖాతాలలో డిశెంబరు 31న ఉండే నిల్వలలో తేడా ఉంటుంది. ఈ రెండు నిల్వలను సమన్వయ పరచుటకు, బ్రాంచి పుస్తకాలలో ఒక సర్దుబాటు పద్దు వ్రాయవలె. ఆ పద్దు :

రవాణాలోని నగదు ఖాతా ........Dr

To హెడ్ ఆఫీసు ఖాతా

గమనిక : రవాణాలోని నగదును, ఆస్తి, అప్పుల పట్టీలో ఆస్తిగా చూపవలె. రవాణాలోని నగదుకు సంబంధించి హెడ్ ఆఫీసు వారు కూడావారి పుస్తకాలలో సర్దుబాటు వ్రాయవచ్చు. పద్దు ఈ కింది విధంగా ఉంటుంది.

రవాణాలోని నగదు ఖాతా ..........Dr.

To బ్రాంచి ఖాతా

కాని సర్దుబాటు పద్దును ఇరువురి పుస్తకాలలో వ్రాయకూడదు– సాధారణంగా నగదును పంపిన బ్రాంచి పుస్తకాలలో పద్దు వ్రాయబడుతుంది.

(ii) **రవాణాలోని సరుకు :** రవాణాలోని సరుకువల్ల కూడా రెండు ఖాతాల నిల్వలలో తేడా ఉండవచ్చు. ఉ॥ హెడాఫీసువారు బ్రాంచికి డిసెంబరు 27న సరుకు పంపగా, ఆ సరుకు బ్రాంచికి తదుపరి సం॥ జనవరి 3వ తేదీన అందినట్లయితే, సరుకు పంపిన వెంటనే, అంటే డిసెంబరు 27వ తేదీననే హెడాఫీసు వారు బ్రాంచి ఖాతాకు డెబిట్ చేస్తారు కాని బ్రాంచి వారు హెడాఫీసు ఖాతాకు, డెసెంబరు 31వ తేదీన, సరుకు అందలేదు కనుక క్రెడిట్ చేయరు. ఈ రెండు నిల్వలను సమన్వయ పరచుటకు హెడ్ ఆఫీసు వారు ఈ కింది సర్దుబాటు పద్దును వ్రాస్తారు.

రవాణాలోని సరుకుఖాతా..........Dr

To బ్రాంచి ఖాతా

గమనిక : రవాణాలోని సరుకును ఆస్తి, అప్పుల పట్టీలో ఆస్తిగా చూపవలె.

**రవాణాలోని నగదును, రవాణాలోని సరుకును కనుగొనుట :**

రెండు కరెంటు ఖాతాలమధ్యనున్న తేడా, అనగా బ్రాంచిపుస్తకలలోని హెడాఫీసు ఖాతా మరియు హెడాఫీసు పుస్తకాలలోని బ్రాంచిఖాతా, రవాణాలోని నగదువలన గాని లేక రవాణాలోని సరుకువలన గాని లేక రెండింటి వలనగాని ఉండవచ్చు. ఈ తేడాలను కనుగొనుటకు ఈ కింది ఉదాహరణ ఉపకరిస్తుంది.

అంకణా

| వివరాలు | హెడాఫీసు | | బ్రాంచి | |
|---|---|---|---|---|
| | Dr. రూ. | Cr. రూ. | Dr. రూ. | Cr. రూ. |
| కరెంటు ఖాతాలు | 25,000 | – | – | 20,000 |
| హెడఫీసు నుండి బ్రాంచికి పంపిన సరుకు | | 33,000 | 30,000 | – |

BRAOU

కరెంటు ఖాతాలలో తేడా రూ.5,000/-లు కనిపిస్తుంది. ఈ తేడాలో రూ.3,000/- అంకణాలో కనిపించే విధంగా రవాణాలోని సరుకువలన గలదు. మిగిలిన తేడా (రూ.5,000-3000) రూ.2,000లను రవాణాలోని నగదుగా భావించవలె.

5) బ్రాంచీలమధ్య వ్యవహారాలు : హెడాఫీసు వారికి వివిధ బ్రాంచీలున్నపుడు, బ్రాంచీల మధ్య ఏవైనా వ్యవహారాలు జరిపినపుడు, ప్రతి బ్రాంచీ ఇతర బ్రాంచీలతో జరిగిన వ్యవహారాలను హెడాఫీసుతో జరిగినట్లుగా భావించినట్లయితే సౌలభ్యంగా ఉంటుంది. ఉ॥ హైదరాబాదులో హెడాఫీసుగల, ఒక సంస్థకు వరంగల్ లోనూ మరియు కరీంనగర్ లోనూ బ్రాంచీలు ఉండి, వరంగల్ బ్రాంచి కరీంనగర్ బ్రాంచికి రూ.5,000ల సరుకును హెడాఫీసు ఆదేశానుసారం పంపినట్లయితే, వారి పుస్తకాలలో వ్రాయవలసిన పద్దులు ఈ కిందివిధంగా ఉంటాయి :

వరంగల్ బ్రాంచి పుస్తకాలలో :

| | | | |
|---|---|---|---|
| హెడాఫీసు ఖాతా | ..........Dr | 5,000 | |
| To బ్రాంచీలకు పంపిన సరుకు ఖాతా | | | 5,000 |

కరీంనగర్ బ్రాంచి పుస్తకాలలో :

| | | | |
|---|---|---|---|
| హెడాఫీసు నుండి వచ్చిన సరుకు ఖాతా | .........Dr | 5,000 | |
| To హెడాఫీసు ఖాతా | | | 5,000 |

హైదరాబాదు హెడాఫీసు పుస్తకాలలో :

| | | | |
|---|---|---|---|
| కరీంనగరు బ్రాంచిఖాతా | ..........Dr | 5,000 | |
| To వరంగల్ బ్రాంచి ఖాతా | | | 5,000 |

BRAOU

**అవగాహన ప్రశ్న - 1**

ఎ) రవాణాలోని నగదు అంటే ఏమిటి?

బి) రవాణాలోని సరుకు అంటే ఏమిటి?

సి) బ్రాంచీల మధ్యన వ్యవహారాలు అంటే ఏమిటి, హెడాఫీసు పుస్తకాలలో ఏ ఖాతాను డెబిట్ చేస్తారు? ఏ ఖాతాను క్రెడిట్ చేస్తారు.

## 24.4 హెడాఫీసు పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనీకరణ

హెడ్ ఆఫీసువారు, వాటాదారులకు మరియు తదితరులకు అందించుటకు తమ వ్యాపారం మొత్తం యొక్క ఏకీకృత ఆస్తి, అప్పుల పట్టీని తయారు చేయవలె గనుక, బ్రాంచి అంకణాలను తమ పుస్తకాలలో విలీనీకరణ చేయవలసి ఉంటుంది. ఏకీకృత ఆస్తి అప్పులపట్టీ తయారుచేయుప్రక్రియను బ్రాంచి అంకణా విలీనీకరణ అంటారు. ఈ కింద చెప్పిన రెండు పద్ధతులలో ఏ పద్ధతి ద్వారానైనా విలీనీకరణ చేయవచ్చు.

i) పూర్తి విలీనీకరణ పద్ధతి

ii) సంక్షిప్త విలీనీకరణ పద్ధతి

### 24.4.1 పూర్తి విలీనీకరణ పద్ధతి

ఈ పద్ధతిలో, వర్తకపు లాభనష్టాల ఖాతాకు సంబంధించిన అన్ని అంశాలకు విలీనీకరణ బ్రాంచి ఆస్తిఅప్పులను కూడా విలీనీకరణ చేయడమవుతుంది. హెడాఫీసు పుస్తకాలలో మామూలుగానే వర్తకపు లాభనష్టాల ఖాతా తయారు చేయబడుతుంది. పద్దులు ఈ కింది విధంగా ఉంటాయి.

(i) వర్తకపు ఖాతాలో డెబిట్ వైపు చూపిన అంశాలను విలీనీకరణ చేయుటకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి వర్తకపు ఖాతా.......... To బ్రాంచి ఖాతా | Dr | వర్తకపు ఖాతాకు డెబిట్ చేసిన ప్రారంభపుసరుకు కొనుగోళ్ళు వేతనాలు మొ॥ అంశాల మొత్తంతో |

(ii) వర్తకపు ఖాతాలో క్రెడిట్ వైపు చూపిన అంశాల విలీనీకరణకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి ఖాతా............... To బ్రాంచి వర్తకపు ఖాతా | Dr | వర్తకపు ఖాతాకు క్రెడిట్ చేసినఅమ్మకాలు, ముగింపు సరుకు మొదలైన అంశాల మొత్తంతో |

(iii) స్థూలలాభాన్ని బ్రాంచి లాభనష్టాల ఖాతాకు మళ్లించుటకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి వర్తకపు ఖాతా ............. To బ్రాంచి లాభనష్టాల ఖాతా | Dr | వర్తకపు ఖాతా చూపినస్థూల లాభంతో |

గమనిక : స్థూలనష్టమైతే పై పద్దును తిప్పి వ్రాయవలె.

(iv) లాభనష్టాల ఖాతాలో డెబిట్ వైపు చూపిన అంశాల విలీనీకరణకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి లాభనష్టాల ఖాతా ............. To బ్రాంచి ఖాతా | Dr. | లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేసిన జీతాలు, అద్దె, కమీషను, డిస్కౌంటు తరుగుదల మొ॥ అంశాల మొత్తంతో. |

(v) లాభనష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు చూపిన అంశాల విలీనీకరణకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి ఖాతా............ To బ్రాంచి లాభనష్టాల ఖాతా | Dr. | లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేసిన వడ్డీ, డిస్కౌంటు మొ॥ అంశాల మొత్తంతో |

(vi) లాభనష్టాల ఖాతా చూపిన నికరలాభాన్ని మళ్ళించుటకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి లాభనష్టాల ఖాతా.........Dr To సాధారణ లాభనష్టాల ఖాతా | | లాభనష్టాల ఖాతా చూపిన నికరలాభంతో |

గమనిక : నికర నష్టమైతే పై పద్దును తిప్పివ్రాయవలె.

పైన ఇచ్చిన ఆరుపద్దులు వ్రాయడం ద్వారా బ్రాంచి వర్తకపు లాభనష్టాల ఖాతా తయారు కాబడుతుంది. ఈ సమయంలో బ్రాంచి ఖాతాను నిల్వతేల్చినట్లయితే, బ్రాంచి వద్ద నున్న నికర ఆస్తులకు సమానంగా ఈ ఖాతా నిల్వ చూపుతుంది. బ్రాంచి పుస్తకాలను పూర్తిగా మూసివేసి, ఏకీకృత ఆస్తి, అప్పుల పట్టీ తయారు చేయుటకు బ్రాంచి ఆస్తులను, అప్పులను విలీనీకరణ చేయవలెనంటే, ఈ కింది రెండు పద్దులను వ్రాయవలె.

(vii) బ్రాంచి ఆస్తులను విలీనీకరణ చేయుటకు :

| | | |
|---|---|---|
| బ్రాంచి ఆస్తుల ఖాతాలు (విడివిడిగా)......Dr. To బ్రాంచి ఖాతా | | సర్దుబాట్లు చేసిన తదుపరి ప్రతి ఆస్తియొక్క విలువతో ఉ॥ బ్రాంచి సరుకు, బ్రాంచి ఋణగ్రస్తులు, బ్రాంచి నగదు మొ॥ |

(viii) బ్రాంచి అప్పులను విలీనికరచేయుటకు :

బ్రాంచి ఖాతా............Dr
To బ్రాంచి అప్పుల ఖాతలు (విడివిడిగా) సర్దుబాటు చేసిన తదుపరి ప్రతి అరువు యొక్క విలువలతో ఉ॥ బ్రాంచి ఋణదాతలు, బ్రాంచి చెల్లించవలసిన ఖర్చులు మొ॥

పై పద్దులు వ్రాయడంద్వారా, హెడాఫీసు పుస్తకాలలో బ్రాంచి ఖాతా పూర్తిగా మూసివేయబడుతుంది. తదుపరి సంవత్సరం ప్రారంభంలో, ఆయా ఆస్థులు, అప్పులు పై చెప్పిన vii మరియు viiiవ పద్దులను తిప్పివ్రాయడం ద్వారా, బ్రాంచి ఖాతాకు మళ్ళించబడతాయి.

## 24.4.2 సంక్షిప్త విలీనీకరణ

ఈ పద్ధతి ద్వారా హెడాఫీసువారు బ్రాంచి వర్తకపు, లాభనష్టాల ఖాతాను మెమోరాండం ఖాతాగా తయారుచేసి, బ్రాంచి నికరలాభాన్నిగాని లేక నికరనష్టాన్ని గాని కనుగొంటారు. అటువంటి నికరలాభాన్ని లేక నికరనష్టాన్ని మరియు బ్రాంచి ఆస్తి, అప్పులను విలీనీకరణ చేయుటకు మాత్రమే పద్దులు వ్రాయబడతాయి. కనుక పూర్తి విలీనీకరణ పద్ధతి కింద చెప్పిన మొదటి ఆరుపద్దులకు బదులుగా ఈ క్రింది పద్దుమాత్రమే వ్రాయబడి, బ్రాంచి ఆస్తులను అప్పులను విలీనీకరణ చేయుటకు vii మరియు viiiవ పద్దులు వ్రాయబడతాయి.

బ్రాంచి నికర లాభాన్ని విలీనీకరణ చేయుటకు

బ్రాంచి ఖాతా.......... Dr
To సాధారణ లాభనష్టాల ఖాతా

బ్రాంచిని నికర నష్టాన్ని విలీనీకరణ చేయుటకు పై పద్దును తిప్పివ్రాయవలె.

బ్రాంచి పుస్తకాలలో పద్దులు

ఖాతా సంవత్సరం చివరలో బ్రాంచి పుస్తకాలను కూడా మూసివేయవలె. పై చెప్పిన రెండు పద్ధతులలో ఏదో ఒక పద్ధతి ద్వారా పద్దులు వ్రాయవచ్చు.

1. **పూర్తి విలీనీకరణ :** ఈ పద్ధతిలో వర్తకపు, లాభనష్టాల ఖాతాకు సంబంధించిన ప్రతి అంశాన్ని మరియు ఆస్తులను, అప్పులను, హెడాఫీసు ఖాతాకు మళ్ళించబడతాయి. పద్దులు ఈ కింది విధంగా ఉంటాయి.

(i) వర్తకపు లాభనష్టాల ఖాతా డెబిట్ వైపు కనిపించే అంశాలను మళ్ళించుటకు :

హెడాఫీసు ఖాతా ...... Dr.
To ప్రారంభపు సరుకు
To కొనుగోళ్ళు
To హెడ్ ఆఫీసునుండి వచ్చిన సరుకు
To వేతనాలు
To అద్దె
To సాధారణ ఖర్చులు వగైరా

(ii) వర్తకపు లాభనష్టాల ఖాతా క్రెడిట్ వైపు కనిపించే అంశాలను మళ్ళించుటకు :

అమ్మకాల ఖాతా......... Dr.
ముగింపు సరుకు ఖాతా..... Dr.
వచ్చిన వడ్డీ ఖాతా...... Dr.
వచ్చిన డిస్కౌంటు ఖాతా.... Dr.
To హెడాఫీసు ఖాతా

BRAOU

(iii) ఆస్తులను మళ్ళించుటకు :

హెడాఫీసు ఖాతా..... Dr.
To వివిధ ఆస్తులు (విడివిడిగా)

(iv) అప్పులను మళ్ళించుటకు :

వివిధ అప్పులు (విడివిడిగా)... Dr.
To హెడాఫీసు ఖాతా

పై పద్దులు వ్రాయడం ద్వారా, బ్రాంచి పుస్తకాలలోనున్న హెడాఫీసు ఖాతా పూర్తిగా మూసివేయబడుతుంది.

2. సంక్షిప్త విలీనీకరణ : ఈ పద్ధతిలో బ్రాంచి వర్తకపు లాభనష్టాల ఖాతాద్వారా వెల్లడైన లాభాన్ని లేక నష్టాన్ని మాత్రమే హెడాఫీసు ఖాతాకు మళ్లించబడుతుంది. పద్దు ఈ కింది విధంగా ఉంటుంది.

నికర లాభాన్ని మళ్ళించుటకు :

లాభనష్టాల ఖాతా....... Dr.
To హెడాఫీసు ఖాతా

నికర నష్టమైతే పై పద్దును తిప్పి వ్రాయవలె.

బ్రాంచి ఆస్తులను, అప్పులను మళ్ళించుటకు, పూర్తి విలీనీకరణ పద్ధతి కింద చెప్పిన పద్దులనే వ్రాయవలె.

**ఉదాహరణ : 1**

ఈ కింద ఇచ్చిన వ్యవహారాలకు హెడ్ ఆఫీసు పుస్తకాలలో అవసరమైన సర్దుబాటు పద్దులు వ్రాయండి.

(1) 1990, డిసెంబరు 28వ తేదీన, విజయవాడ బ్రాంచికి పంపిన రూ.10,000 సరుకు బ్రాంచికి, 1991, జనవరి 4వ తేదీన అందింది.

(2) 1990, డిసెంబరు 29న వాల్తేరు నుంచి హెడాఫీసుకు పంపిన రూ.6,000/-ల నగదు హెడాఫీసు వారికి, 1991 జనవరి 3డవ తేదీన అందింది.

(3) హెడాఫీసు వారి సూచనల మేరకు విజయవాడ నుంచి రూ.4,000ల సరుకును వాల్తేరు బ్రాంచికి పంపినది.

(4) రూ.5,000ల విలువగల విజయవాడ బ్రాంచి ఫర్నీచరు పై 10% తరుగుదల ఏర్పాటు చేయవలె. బ్రాంచి ఫర్నీచరు ఖాతా హెడ్ ఆఫీసు పుస్తకాలలోనున్నది.

(5) హెడ్ ఆఫీసువారు ఖర్చు చేసిన సాధారణ పరిపాలన ఖర్చులు రూ.3,000 బ్రాంచీల మధ్య సమానంగా కేటాయించవలె.

(6) హెడ్ ఆఫీసువారు, వారి వినియోగానికి కొన్న యంత్రానికి రూ.4,000/-లు వాల్తేరునుంచి చెల్లించినది.

**జవాబు :**

హైదరాబాదు హెడ్ ఆఫీసు పుస్తకాలు
చిట్టా

| 1990 | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1990 | రవాణాలోని సరుకు ఖాతా | Dr. | 10,000 | |
| డి.31 | To విజయవాడ బ్రాంచి ఖాతా | | | 10,000 |
| | (విజయవాడ బ్రాంచికి పంపిన సరుకు వారికి అందనందున) | | | |

BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| డి.31 | రవాణాలోని సరుకు ఖాతా | Dr. | 6,000 | |
| | To వాల్తేరు బ్రాంచి ఖాతా | | | 6,000 |
| | (వాల్తేరు బ్రాంచికి పంపిన సరుకు వారికి అందనందున) | | | |
| డి.31 | వాల్తేరు బ్రాంచి ఖాతా | Dr. | 4,000 | |
| | To విజయవాడ బ్రాంచి ఖాతా | | | 4,000 |
| | (విజయవాడ బ్రాంచి, వాల్తేరు బ్రాంచికి సరుకు పంపినందుకు) | | | |
| డి.31 | విజయవాడ బ్రాంచి ఖాతా | Dr. | 500 | |
| | To బ్రాంచి ఫర్నిచరు ఖాతా | | | 500 |
| | (విజయవాడ విజయవాడ ఫర్నిచరుపై తరుగుదల)ం | | | |
| డి.31 | విజయవాడ బ్రాంచి ఖాతా | Dr. | 1,500 | |
| | వాల్తేరు బ్రాంచి ఖాతా | Dr. | 1,500 | |
| | To సాధారణ ఖర్చుల ఖాతా | | | 3,000 |
| | (సాధారణ ఖర్చులను రెండుబ్రాంచీలకు సమానంగా విభజించినందున) | | | |
| డి.31 | యంత్రం ఖాతా | Dr. | 4,000 | |
| | To వాల్తేరు బ్రాంచి ఖాతా | | | 4,000 |
| | (యంత్రం కొన్నందున వాల్తేరు బ్రాంచి చెల్లించిన మొత్తం) | | | |

**ఉదాహరణ : 2**

యూనివర్సల్ ట్రేడర్స్‌వారి మద్రాసు బ్రాంచి, 1990 జూన్ 30వ తేదీన వారి పుస్తకాలను మూసివేయగా, ఈ క్రింది అంకణా తయారుచేయడమైనది.

| | Dr. | Cr. |
|---|---|---|
| | రూ. | రూ. |
| వివిధ ఋణగ్రస్తులు | 48,000 | |
| వివిధ ఋణదాతలు | | 34,400 |
| చేతిలో నగదు | 7,600 | |
| ఫర్నిచరు – ఫిక్చర్లు | 25,000 | |
| సరుకు నిల్వ – 1984, జూలై 1. | 9,000 | |
| హెడ్ ఆఫీసునుండి వచ్చిన సరుకు | 1,36,000 | |
| కొనుగోళ్లు | 2,65,800 | |
| అమ్మకాలు | | 4,50,000 |
| వేతనాలు, జీతాలు | 22,000 | |
| వర్తకపు ఖర్చులు | 21,000 | |
| హెడ్ ఆఫీసు ఖాతా | | 50,000 |
| | 5,34,400 | 5,34,400 |

BRAOU

1990 జూన్ 30న ఉన్న ముగింపు సరుకు నిల్వ రూ.10,400. బ్రాంచి పుస్తకాలను మూసి వేయండి. బ్రాంచి పుస్తకాలలో వర్తకపు లాభనష్టాల ఖాతా మరియు ఆస్తి, అప్పుల పట్టీ తయారు చేసి, హెడ్ ఆఫీసు పుస్తకాలలో బ్రాంచి వ్యవహారాలను విలీనీకరణ చేయుటకు చిట్టాపద్దులు వ్రాయండి.

జవాబు

మద్రాసు బ్రాంచి పుస్తకాలు

1990, జూన్ 30తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు, లాభనష్టాల ఖాతా

| Dr. | రూ. | | Cr. రూ. |
|---|---|---|---|
| To ప్రారంభపు సరుకు | 9,000 | By అమ్మకాలు | 4,50,000 |
| " హెడ్ ఆఫీసు నుండి వచ్చిన సరుకు | 1,36,000 | " ముగింపు సరుకు | 10,400 |
| " కొనుగోళ్ళు | 2,65,800 | | |
| " తేల్చిన స్థూల లాభం | 49,000 | | |
| | 4,60,400 | | 4,60,400 |
| To వేతనాలు | 22,000 | By తేల్చిన స్థూలలాభం | 49,600 |
| " వర్తకపు ఖర్చులు | 21,000 | | |
| " నికరలాభం – హెడాఫీసు ఖాతాకు మళ్లింపు | 6,600 | | |
| | 49,600 | | 49,600 |

1990 జూన్ 30న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ

| ఆస్తులు | రూ. | అప్పులు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 34,400 | చేతిలో నగదు | 7,600 |
| హెడాఫీసుఖాతా | 56,600 | వివిధ ఋణగ్రస్తులు | 48,000 |
| | | ముగింపు సరుకు | 10,400 |
| | | ఫర్నిచరు, ఫిక్చర్లు | 25,000 |
| | 91,000 | | 91,000 |

హెడాఫీసు ఖాతా

| Dr | | రూ. | | Cr. | రూ. |
|---|---|---|---|---|---|
| 1990 | | | 1990 | | |
| జూ 30 | To తేల్చిన నిల్వ | 56,600 | జూ 30 | By తేల్చిన నిల్వ | 50,000 |
| | | | " | "లాభనష్టాల ఖాతా (నికరలాభం) | 6,600 |
| | | 56,600 | | | 56,600 |
| | | | జూలై 1 | " తెచ్చిన నిల్వ | 56,000 |



BRAOU

చిట్టా పద్దులు

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1990 | | | | |
| జూ.30 | హెడాఫీసు ఖాతా | Dr. | 4,53,800 | |
| | To ప్రారంభపు సరుకు నిల్వ | | | 9,000 |
| | To హెడాఫీసు నుండి వచ్చిన సరుకు | | | 1,36,000 |
| | To కొనుగోళ్ళు | | | 2,65,800 |
| | To వేతనాలు, జీతాలు | | | 22,000 |
| | To వర్తకపు ఖర్చులు | | | 21,000 |
| | (రాబడి అంశాల డెబిట్ నిల్వలను హెడ్ ఆఫీసు ఖాతాకు మళ్ళించినందున) | | | |
| జూ.30 | అమ్మకాల ఖాతా | Dr. | 4,50,000 | |
| | ముగింపు సరుకు నిల్వ ఖాతా | Dr. | 10,400 | |
| | To హెడాఫీసు ఖాతా | | | 4,60,400 |
| | (రాబడి అంశాల క్రెడిట్ నిల్వలను హెడ్ ఆఫీసు ఖాతాకు మళ్ళింపు) | | | |
| జూ.30. | హెడ్ ఆఫీసు ఖాతా | Dr. | 91,000 | |
| | To చేతిలో నగదు | | | 7,600 |
| | " సరుకు నిల్వ | | | 10,400 |
| | " వివిధ ఋణగ్రస్తులు | | | 48,000 |
| | " ఫర్నిచరు, ఫిక్చర్లు | | | 25,000 |
| | (ఆస్తులను హెడ్ ఆఫీసు ఖాతాకు మళ్లించినందున) | | | |
| జూ. 30 | వివిధ ఋణదాతల ఖాతా | Dr. | 34,400 | |
| | To హెడాఫీసు ఖాతా | | | 34,400 |
| | (ఋణ దాతలను హెడాఫీసు ఖాతాకు మళ్లించినందున) | | | |

యూనివర్సల్ ట్రేడర్స్ వారి పుస్తకాలు (హెడాఫీసు)

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1990 | | | | |
| జూన్,30 | మద్రాసు బ్రాంచి వర్తకపు ఖాతా | Dr. | 4,10,800 | |
| | To మద్రాసు బ్రాంచి ఖాతా | | | 4,10,800 |
| | (ప్రారంభపు సరుకు, హెడాఫీసునుండి వచ్చిన సరుకు మరియు కొనుగోళ్ళ విలీనీకరణ) | | | |
| " | మద్రాసు బ్రాంచి ఖాతా | Dr. | 4,60,400 | |
| | To మద్రాసు బ్రాంచి వర్తకపు ఖాతా | | | 4,60,400 |
| | (బ్రాంచి అమ్మకాలు మరియు ముగింపు సరుకునిల్వల విలీనీకరణ) | | | |

BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| జూన్ 30 | మద్రాసు బ్రాంచి వర్తకపు ఖాతా Dr. | | 49,600 | |
| | To మద్రాసు బ్రాంచి లాభనష్టాల ఖాతా | | | 49,600 |
| | (స్థూలలాభాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్లించినందున) | | | |
| " | మద్రాసు బ్రాంచి లాభనష్టాల ఖాతా Dr. | | 43,000 | |
| | To మద్రాసు బ్రాంచి ఖాతా | | | 43,000 |
| | (వేతనాలు, జీతాలు మరియు వర్తకపు ఖర్చులను విలీనీకరణ చేసినందున) | | | |
| " | మద్రాసు బ్రాంచి లాభనష్టాల ఖాతా Dr. | | 6,600 | |
| | To సాధారణ లాభనష్టాలఖాతా | | | 6,600 |
| | (బ్రాంచి నికరలాభాన్ని సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్లించినందున) | | | |
| " | మద్రాసు బ్రాంచి చేతిలోని నగదు ఖాతా Dr. | | 7,600 | |
| | మద్రాసు బ్రాంచి వివిధ ఋణగ్రస్తులఖాతా Dr. | | 48,000 | |
| | మద్రాసు బ్రాంచి ముగింపుసరుకు నిల్వఖాతా Dr. | | 10,400 | |
| | మద్రాసు బ్రాంచి ఫర్నీచరు ఫిక్చర్ల ఖాతా Dr. | | 25,000 | |
| | To మద్రాసు బ్రాంచి ఖాతా | | | 91,000 |
| | (బ్రాంచి ఆస్తుల విలీనీకరణ) | | | |
| " | మద్రాసు బ్రాంచి ఖాతా Dr. | | 34,400 | |
| | To మద్రాసు బ్రాంచి వివిధ ఋణదాతల ఖాతా | | | 34,400 |
| | (బ్రాంచి ఋణదాతలను విలీనీకరణచేసినందున) | | | |

ఉదాహరణ : 3

ఒక వ్యాపార సంస్థ యొక్క హెడాఫీసు మరియు వారి బ్రాంచి సొంతంగా పుస్తకాలను వ్రాసుకుంటూ వారి వారి లాభనష్టాల ఖాతాలను తయారు చేసుకుంటారు. 1990, డిసెంబరు 31న ఈ కింద ఇచ్చిన సర్దుబాట్లు కాక అన్ని సర్దుబాట్లు చేసిన తదుపరి లాభనష్టాల ఖాతా తయారు చేసిన తర్వాత ఈ కింద ఇవ్వబడిన నిల్వలు రెండు పుస్తకాలలో కనిపిస్తున్నాయి.

| వివరాలు | హెడాఫీసు | | బ్రాంచి | |
|---|---|---|---|---|
| | Dr. రూ. | Cr. రూ. | Dr. రూ. | Cr. రూ. |
| మూలధనము | – | 2,00,000 | – | – |
| స్థిరాస్తులు | 72,000 | – | 32,000 | – |
| సరుకునిల్వ | 68,400 | – | 21,480 | – |
| ఋణగ్రస్తులు, ఋణదాతలు | 15,640 | 7,920 | 9,680 | 3,840 |
| నగదు | 21,480 | – | 2,840 | – |
| లాభనష్టాల ఖాతా | – | 29,320 | – | 6,120 |
| బ్రాంచి ఆఫీసు ఖాతా | 59,720 | – | – | – |
| హెడాఫీసు ఖాతా | – | – | – | 56,040 |
| | 2,37,240 | 2,37,240 | 66,000 | 66,000 |



BRAOU

990, డి.31న వ్యాపార సంస్థయొక్క ఆస్తి అప్పుల పట్టీ తయారు చేసి, ఈ కింది సర్దుబాట్లకు అవసరమైన ొట్టాపద్దులు (ఇరువురి పుస్తకాలలోనూ) ఇవ్వండి.

ı) డిసెంబరు 31న బ్రాంచి హెడాఫీసు వారికి రూ.2,000ల చెక్ పంపగా, హెడాఫీసు వారికి తదుపరి నెలవరకు ందలేదు.

ɔ) డిసెంబరు 30న రూ.880ల సరుకును హెడాఫీసు వారు బ్రాంచికి పంపగా బ్రాంచి వారికి ఆ సరుకు తదుపరి నెలవరకు అందలేదు.

ɔ) హెడాఫీసు వారు బ్రాంచికి పంపిన సరుకు రూ.800/-ల విలువగలది. దారిలో దొంగిలింపబడినది. హెడాఫీసు పుస్తకాలలో బ్రాంచి ఖాతాకు ఈ మొత్తాన్ని డెబిట్ చేయడమైనదిగాని బ్రాంచి మేనేజరు బాధ్యత వహించనందున బ్రాంచి పుస్తకాలలో హెడాఫీసు ఖాతాకు క్రెడిట్ వ్రాయబడలేదు. ( ఈ సరుకు భీమా చేయబడలేదు).

డి) సంవత్సర కాలంలో హెడాఫీసు వారు బ్రాంచివారికి చేసిన సేవలకొరకు రూ.600లను బ్రాంచి ఖాతాకు డెబిట్ చేయవలెనని ఒప్పందమైనది.

ఇ) హెడాఫీసు పుస్తకాలలో వ్రాయబడిన బ్రాంచి స్థిరాస్తులపై తరుగుదల రూ.500/-లు ఏర్పాటు చేయలేదు.

ఎఫ్) బ్రాంచి లాభాన్ని హెడాఫీసుకు మళ్ళించవలె.

జవాబు

హెడ్ ఆఫీసు పుస్తకాలు

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1990 | | | | |
| డి.31 | రవాణాలోని సరుకు ఖాతా Dr. | | 880 | |
| | To బ్రాంచి ఖాతా | | | 880 |
| | (డిశెంబర్ 30న బ్రాంచికి సరుకు పంపగా ఇంకా వారికి అందనందున) | | | |
| డి.31 | లాభనష్టాల ఖాతా Dr. | | 800 | |
| | To బ్రాంచి ఖాతా | | | 800 |
| | (బ్రాంచికి పంపిన సరుకు దారిలో దొంగలింపబడినది, భీమా చేయబడినది) | | | |
| డి.31 | బ్రాంచి ఖాతా Dr. | | 600 | |
| | To లాభనష్టాల ఖాతా | | | 600 |
| | (బ్రాంచి వారికి చేసిన సేవలకొరకు ఛార్జి చేసిన మొత్తం) | | | |
| డి.31 | బ్రాంచి ఖాతా Dr. | | 500 | |
| | To బ్రాంచి స్థిరాస్తుల ఖాతా | | | 500 |
| | (బ్రాంచి స్థిరాస్తుల ఖాతాలపై తరుగుదల) | | | |
| డి.31 | బ్రాంచి ఖాతా Dr. | | 5,020 | |
| | To సాధారణ లాభనష్టాల ఖాతా | | | 5,020 |
| | (బ్రాంచి లాభాన్ని సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందున) | | | |

BRAOU

జవాబు

## ఆవర్జా
### లాభనష్టాల ఖాతా

Dr. Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1990 డి.31 | To బ్రాంచి ఖాతా (దొంగలింపబడిన సరుకు) | 800 | 1990 డి.31 | By తెచ్చిన నిల్వ | 29,320 |
| " | " తేల్చిన నిల్వ | 29,120 | " | " బ్రాంచి ఖాతా (పరిపాలన ఖర్చులు) | 600 |
| | | 29,920 | | | 29,920 |
| | | | 1991 జ. 1 | " తెచ్చిన నిల్వ | 29,120 |

### బ్రాంచి ఖాతా

Dr. Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1990 డి. 31 | To తెచ్చిన నిల్వ | 59,720 | 1990 డిశ. 31 | By రవాణాలోని సరుకు | 880 |
| " " | " లాభనష్టాల ఖాతా | 600 | " " | " లాభనష్టాల ఖాతా | 800 |
| " " | " బ్రాంచి స్థిరాస్తుల ఖాతా | 500 | " " | " తేల్చిన నిల్వ | 64,160 |
| " " | " సాధారణ లాభనష్టాల ఖాతా | 5,000 | | | |
| | | 65,840 | | | 65,840 |
| 1991 జ. 1 | తెచ్చిన నిల్వ | 64,160 | | | |

BRAOU

## బ్రాంచి పుస్తకాలు
### చిట్టా

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| 1990 డి.31 | రవాణాలోని సరుకు ఖాతా Dr.<br>To హెడాఫీసు ఖాతా<br>(హెడాఫీసు వారికి చెక్కు పంపగా ఇంకా వారికి అందనందున) | 2,000 | 2,000 |
| " " | హెడాఫీసు ఖర్చుల ఖాతా Dr.<br>To హెడాఫీసు ఖాతా<br>(హెడ్ ఆఫీసు వారు చేసిన సేవలకు వారికి క్రెడిట్ వ్రాసినందున) | 600 | 600 |

| | | | | |
|---|---|---|---|---|
| " " | తరుగుదల ఖాతా | Dr. | 500 | |
| | To హెడాఫీసు ఖాతా | | | 500 |
| | (హెడ్ ఆఫీసు పుస్తకాలలో వ్రాయబడిన స్థిరాస్తులపై తరుగుదల) | | | |
| " " | లాభనష్టాల ఖాతా | Dr. | 5,020 | |
| | To హెడాఫీసు ఖాతా | | | 5,020 |
| | (లాభాన్ని హెడ్ ఆఫీసు ఖాతాకు మళ్ళించి నందున) | | | |

ఆవర్జా

లాభనష్టాల ఖాతా

Dr. Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1990 | | | 1990 | | |
| డి. 31 | To హెడాఫీసు ఖర్చుల ఖాతా | 600 | డిశ. 31 | By తెచ్చిన నిల్వ | 6,120 |
| " | " తరుగుదల ఖాతా | 500 | | | |
| " | " హెడాఫీసు ఖాతా | 5,020 | | | |
| | | 6,120 | | | 6,120 |

హెడాఫీసు ఖాతా

Dr. Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1990 | | | 1990 | | |
| డిశం. 31 | To తెచ్చిన నిల్వ | 64,160 | డిశం. 31 | By తెచ్చిన నిల్వ | 56,040 |
| | | | " | " రవాణాలోని నగదు | 2,000 |
| | | | " | " హెడాఫీసు ఖర్చులు | 600 |
| | | | " | " తరుగుదల | 500 |
| | | | " | " లాభనష్టాల ఖాతా | 5,020 |
| | | 64,160 | | | 64,160 |
| | | | 1991 | | |
| | | | జ. 1 | " తెచ్చిన నిల్వ | 64,160 |

BRAOU

1990, డిసెంబరు 31న ఉన్న ఆస్తి, అప్పుల పట్టీ

| అప్పులు | | | ఆస్తులు | | |
|---|---|---|---|---|---|
| ఋణదాతలు : | | రూ. | నగదు : | | రూ. |
| హెడాఫీసు – | 7,920 | | హెడాఫీసు – | 21,480 | |
| బ్రాంచి | 3,840 | | బ్రాంచి – | 2,840 | |
| | | 11,760 | రవాణాలోనిది – | 2,000 | 26,320 |
| లాభనష్టాల ఖాతా : | | | ఋణగ్రస్థులు : | | |
| హెడాఫీసు – | 29,120 | | హెడాఫీసు – | 15,640 | |
| బ్రాంచి | 5,020 | 34,140 | బ్రాంచి – | 9,680 | 25,320 |
| | | | సరుకు నిల్వ : | | |
| మూలధనం – | | 2,00,000 | హెడాఫీసు – | 68,400 | |
| | | | బ్రాంచి | 21,480 | |
| | | | రవాణాలోనిది – | 880 | 90,760 |
| | | | స్థిరాస్థులు : | | |
| | | | హెడాఫీసు – | 72,000 | |
| | | | తీ॥ తరుగుదల – | 500 | |
| | | | | 71,500 | |
| | | | బ్రాంచి | 32,000 | 1,03,500 |
| | | 2,45,900 | | | 2,45,900 |

గమనిక : (i) బ్రాంచి పుస్తకాలలో ఉన్న హెడాఫీసు ఖాతానిల్వ మరియు హెడాఫీసు పుస్తకాలలోనున్న బ్రాంచి ఖాతా నిల్వ రెండూ సమానంగా ఉన్నాయోలేవో చూడవలె. ఈ ప్రశ్నలో రూ. 3,680ల తేడా ఉన్నది. ఈ తేడా ఎ) రవాణాలోని నగదు, బి) రవాణాలోని సరుకు మరియు సి) దొంగిలింపబడిన సరుకు వల్ల ఏర్పడినది. ఈ వ్యత్యాసాలకు సర్దుబాటు పద్దులు ఇవ్వడమైనది.

(ii) ఇరువురి పుస్తకాలలోనూ లాభనష్టాల ఖాతా తయారు చేసి నికరలాభాన్ని కనుగొనడమైనది.

(iii) బ్రాంచి పుస్తకాలలోనున్న హెడాఫీసు ఖాతానిల్వ మరియు హెడాఫీసు పుస్తకాలలోనున్న బ్రాంచి ఖాతా నిల్వ రెండూకూడ ఎదురు నిల్వలు గనుక ఏకీకృత ఆస్తి, అప్పుల పట్టీలో చూపబడలేదు.

BRAOU

(iv) హెడాఫీసు పుస్తకాలలోనున్న బ్రాంచి ఖాతా విల్వ రూ. 64,160, బ్రాంచి వద్దనున్న నికర ఆస్తులకు సమానము, అవి స్థిరాస్తులు రూ. 32,000+సరుకువిల్వ రూ. 21,480+ఋణగ్రస్థులు రూ. 9,680+నగదు రూ. 2,840+రవాణాలోని నగదు రూ.2,000 = రూ. 68,000 – ఋణదాతలు రూ. 3,840 = రూ.64,160/-లు.

అవగాహన ప్రశ్న – 2

పూర్తి విలీనీకరణ, సంక్షిప్త విలీనీకరణల మధ్య తేడాను తెల్పండి.

______________________________________________

______________________________________________

______________________________________________

## 24.5 సారాంశం

తమ ఖాతాలను తామే వ్రాసుకునే బ్రాంచి, స్వతంత్ర ప్రతిపత్తిగల బ్రాంచి. వసూలు చేసిన నగదునంతా తమ ఖాతాలోనే డిపాజిట్ చేసుకుంటూ ఖర్చులను బ్రాంచే భరిస్తుంది. హెడాఫీసు నుండి సరుకు తెప్పించుకుంటూ, బయటి సప్లయిదారుల నుండి సరుకును కొనుగోలు చేస్తుంది. కొన్ని సమయాలలో ఈ బ్రాంచి ఉత్పత్తి కూడ చేసి, హెడాఫీసు వారికి మరియు ఇతర బ్రాంచీలకు కూడ సరుకును అందజేయవచ్చు. ఈ బ్రాంచి సంవత్సరాంతన అంకణా తయారు చేసి ముగింపు ఖాతాలను తయారు చేస్తుంది. హెడాఫీసు వారు బ్రాంచి నుండి వచ్చిన అంకణాను, విలీనీకరణ పద్దులు వ్రాసి, తమ పుస్తకాలలో విలీనీకరణ చేసుకుంటారు.

BRAOU

## 24.6 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. ఎ) రవాణాలో నగదు అంటే, బ్రాంచి హెడాఫీసుకు నగదును పంపినప్పుడు హెడాఫీసు ఆ నగదును, ఆ సంవత్సరపు ముగింపు తేదీ నాటికి పొందని నగదు.

బి) హెడాఫీసు బ్రాంచికి సరుకును పంపినప్పుడు, ఆ సరుకు ఆ సంవత్సరపు ముగింపు తేదీవరకు పొందనట్లయితే, దానిని రవాణాలోని సరుకు అంటారు.

సి) బ్రాంచీల మధ్య జరిగిన వ్యవహారాలను అంతర బ్రాంచీల వ్యవహారాలు అంటాం. సరుకు పొందిన బ్రాంచి ఖాతాను డెబిట్ చేసి, సరుకు ఇచ్చిన బ్రాంచి ఖాతాను క్రెడిట్ చేస్తారు.

2. పూర్తి విలీనీకరణ పద్ధతి ప్రకారం బ్రాంచి ఆస్తి అప్పులతోసహా వర్తకపు లాభనష్టాల ఖాతా అంశాలన్నింటినీ హెడాఫీసు పుస్తకాలలో చూపుతారు. ఇకపోతే సంక్షిప్త విలీనీకరణ పద్ధతి ప్రకారం, వర్తకపు లాభనష్టాల ఖాతాను తయారు చేసి లాభాన్ని కనుగొనడానికి బదులుగా, హెడాఫీసు ఒక మెమొరాండం ఖాతాను తయారు చేస్తుంది. అంతేగాక హెడాఫీసు పుస్తకాలలో బ్రాంచి ఆస్తి, అప్పులకు సంబంధించిన పద్దులను కూడా రాయడం జరుగుతుంది.

## 24. 7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి :

1. స్వతంత్ర ప్రతిపత్తిగల బ్రాంచి గణక శాస్త్ర విధానం లక్షణాలను చర్చించండి.
2. రవాణాలోని అంశాల సమన్వయ మనగా నేమి? ఉదాహరణలతో వివరించండి.
3. హెడాఫీసు పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనీకరణకు పద్దులను రాయండి.

II కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి :

1. విలీనీకరణ పద్ధతులను వివరించండి.
2. అంతర్ - బ్రాంచీల వ్యవహారాలు అంటే ఏమిటి?

అభ్యాసాలు

1) ఈ కింది వ్యవహారాలకు హెడాఫీసు పుస్తకాలలో అవసరమైన సర్దుబాటు పద్దులు ఇవ్వండి.

i) 1990, డిశెంబరు 28న రూ. 5,000/-ల సరుకును వరంగల్ బ్రాంచికి పంపగా, ఆ సరుకు వరంగల్ బ్రాంచి వారికి 1991, జనవరి 3వ తేదీన అందినది.

ii) 1990, డిశంబరు 29వ తేదీన విజయవాడ బ్రాంచివారు హెడ్ ఆఫీసుకు రూ. 4,000ల నగదును పంపగా హెడాఫీసువారికి ఆ నగదు 1991 జనవరి 3వ తేదీన అందినది.

iii) హెడాఫీసువారి ఆదేశానుసారం వరంగల్ బ్రాంచి, విజయవాడ బ్రాంచికి రూ. 2,000ల విలువగల సరుకును పంపినారు.

iv) రూ. 10,000/-ల విలువగల వరంగల్ బ్రాంచి ఫర్నీచరుపై 10 శాతం తరుగుదలను ఏర్పాటు చేయవలె. బ్రాంచి ఫర్నీచరు ఖాతా హెడాఫీసు పుస్తకాలలో వ్రాయబడింది.

v) హెడాఫీసు వారు ఇదివరకే చెల్లించిన పరిపాలన ఖర్చులు రూ. 4,000 రెండు బ్రాంచీల మధ్య సమానంగా కేటాయించవలె.

2) కర్నూలు బ్రాంచి 1990, డిశంబరు 31న పుస్తకాలను మూసివేసి, ఆ రోజున ఈ కింది అంకణా తయారు చేసినారు.

| | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|
| వివిధ ఋణగ్రస్తులు | 12,000 | |
| వివిధ ఋణదాతలు | | 8,600 |
| చేతిలో నగదు | 1,900 | |
| ఫర్నిచరు, బిగింపులు | 6,250 | |
| సరుకునిల్వ - 1990, జనవరి 1న | 2,250 | |

| | | |
|---|---|---|
| హెడాఫీసు నుండి సరుకులు | 34,000 | |
| కొనుగోళ్ళు | 66,450 | |
| అమ్మకాలు | | 1,12,500 |
| జీతాలు, వేతనాలు | 5,500 | |
| వర్తకపు ఖర్చులు | 5,250 | |
| హెడాఫీసు ఖాతా | | 12,500 |
| | 1,33,600 | 1,33,600 |

1990, డిశెంబరు 31న ఉన్న సరుకునిల్వ రూ. 2,600. వర్తకపు, లాభనష్టాల ఖాతా మరియు ఆస్తి, అప్పుల పట్టీ తయారు చేస్తూ బ్రాంచి పుస్తకాలను మూసివేయండి. బ్రాంచి అంకణాను హెడాఫీసు పుస్తకాలలో నిలినీకరణ చేయుటకు చిట్టాపద్దులు ఇవ్వండి.

(జవాబు : స్థూలలాభం రూ. 12,400;

నికరలాభం రూ. 1,650;

ఆస్తి, అప్పుల పట్టీ రూ. 22,750)

3) హైదరాబాదులో హెడాఫీసుగల ఒక లిమిటెడ్ కంపెనీకి కరీంనగరులో ఒక బ్రాంచి గలదు. బ్రాంచి హెడాఫీసు నుండి కొంతసరుకు తెప్పించికుంటూ బయటనుండి కూడా కొంతసరుకును కొనుగోలు చేస్తుంది. బ్రాంచి తన ఖాతా పుస్తకాలను ప్రత్యేకంగా వ్రాస్తుంది. 1990, డిశెంబరు 31న ఈ కింది అంకణాలను తయారు చేయడమైనది.

| | హెడ్ ఆఫీసు | | బ్రాంచి | |
|---|---|---|---|---|
| | Dr. | Cr. | Dr. | Cr. |
| వాటా మూలధనం | – | 60,000 | – | – |
| స్థిరాస్తులు | 32,000 | – | 16,000 | – |
| లాభనష్టాల ఖాతా 1985 : | | | | |
| జనవరి 1న నిల్వ | – | 8,000 | – | – |
| ప్రారంభపు సరుకు నిల్వ | 28,000 | – | 3,800 | – |
| ఋణగ్రస్తులు, ఋణదాతలు | 34,000 | 20,000 | 3,000 | 4,100 |
| నగదు | 6,000 | – | 2,000 | – |
| కొనుగోళ్ళు, అమ్మకాలు | 2,40,000 | 2,80,000 | 13,500 | 45,000 |
| వివిధ ఖర్చులు | 30,000 | – | 4,500 | – |
| హెడ్ ఆఫీసు నుండి సరుకు | – | 24,000 | 23,000 | – |
| కరెంటు ఖాతాలు | 22,000 | – | – | 16,700 |
| | 3,92,000 | 3,92,000 | 65,800 | 65,800 |

BRAOU

స్థిరాస్తులపై 10% తరుగుదల ఏర్పాటు చేయవలె. 1990, డిసెంబరు 31న సరుకునిల్వ : హెడ్ ఆఫీసు రూ. 20,000 మరియు బ్రాంచి రూ. 4,200.

1990, డిసెంబరు 31న అంతమయ్యే సంవత్సరానికి కంపెనీ యొక్క లాభనష్టాల ఖాతాను మరియు ఆ తేదీన ఉండే ఆస్తి, అప్పుల పట్టీని తయారుచేయండి.

(జవాబు : స్థూలలాభం : హెడ్ ఆఫీసు రూ. 56,000;
బ్రాంచి రూ. 8,900;
నికరలాభం : హెడ్ ఆఫీసు రూ. 22,800;
బ్రాంచి రూ. 2,800;
ఆస్తి, అప్పుల పట్టీ మొత్తం రూ. 1,17,700;

## 24.8 సిఫారసు చేసిన పుస్తకాలు


| | | | |
|---|---|---|---|
| 1. | తెలుగు అకాడమి | : | ఉన్నత వ్యాపార గణక శాస్త్రం. |
| 2. | Gupta, R.L. | : | Advanced Accountancy, Sultan Chand & Sons, New Delhi |
| 3. | Shukla, M.C & Grewal, T.S. | : | Advanced Accounts, S.Chand & Co. Ltd., New Dlhi, |
| 4. | Jain, S.P. & Narang, K.L | : | Advanced Accountancy, Kalyani Publishing House, New Delhi, |


## 24.9 పదకోశం

| | | |
|---|---|---|
| స్వతంత్ర ప్రతిపత్తిగల బ్రాంచి | : | ఖాతా పుస్తకాలను సమగ్రమైన రీతిలో వ్రాయు బ్రాంచి. |
| ముగింపు ఖాతాల పద్ధతి | : | బ్రాంచి ముగింపు ఖాతాలను తయారు చేసి, లాభాన్ని కనుగొనే పద్ధతి. |
| రవాణాలో నగదు | : | బ్రాంచి హెడాఫీసు వారు పంపి ఇంకా వేరే వారికి చేరని నగదు. |
| రవాణాలోని సరుకు | : | హెడాఫీసు వారు బ్రాంచికి పంపగా, ఖాతా సంవత్సరం ముగిసే సమయానికి బ్రాంచికి ఇంకా చేరని సరుకు. |
| బ్రాంచి అంకణా విలీనీకరణ | : | మొత్తం వ్యాపారం యొక్క ఏకీకృత ఆస్తి, అప్పుల పట్టీ తయారు చేయు ప్రక్రియ. |

BRAOU

# ఖండం – VIII: బాంకు ఖాతాలు

## భాగం – 25: బాంకు ఖాతాలు – I

విషయ క్రమం


25.0 ఉద్దేశాలు
25.1 పరిచయం
25.2 బాంకింగ్ వ్యాపార స్వరూపాలు
25.3 న్యాయపరమైన అంశాలు
25.4 ఖాతా పుస్తకాలు
25.5 చీటీ విధానం (Slip System of Posting)
25.6 ముగింపు లెక్కలు
25.7 సారాంశం
25.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి సమాధానాలు
25.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
25.10 పదకోశం


### 25.0 ఉద్దేశాలు

BRAOU

బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 ప్రకారం బాంకుల ముగింపు లెక్కల నమూనాలను వివరించడం ఈ భాగం ఉద్దేశం.

దీనిని పూర్తిచేసిన తర్వాత, మీరు:

★ బాంకులు చేపట్టే వ్యాపార స్వరూపాలను పేర్కొనగలగాలి.

★ బాంకులకు సంబంధించి న్యాయపరమైన అంశాలను తెల్పగలగాలి.

★ బాంకు ఖాతా పుస్తకాల నిర్వహణను గురించి వర్ణించగలగాలి.

★ చీటీ విధానం ప్రకారం ఆవర్జా నమోదును వివరించగలగాలి.

★ బాంకుల ముగింపు లెక్కల నమూనాలను చూపగలగాలి.

### 25.1 పరిచయం

వ్యాపార సంస్థల ఉద్దేశం లాభార్జన అని మీకు తెలుసుకదా! బాంకు అనే సంస్థ కూడా అలాంటిదే. మీరు బాంకు ఖాతాదారా? మీరు ఎప్పుడైనా బాంకుకు వెళ్ళారా? అలా అయితే, బాంకులలో జరిగే కార్యకలాపాలను మీరు గమనించే ఉంటారు. వాటిలో కొన్నింటిని పేర్కొనాలంటే, కొంత మంది నగదును చెల్లిస్తుంటారు, మరి కొంత మంది నగదును బాంకు నుండి వాపసు తీసుకొంటారు. కొంత మంది డిమాండు డ్రాఫ్టుల కోసం, ప్రయాణీకుల చెక్కుల కోసం, పరపతి పత్రాల కోసం బాంకును సమీపిస్తుంటారు. ఈవిధంగా, బాంకులు డిపాజిట్లను స్వీకరించడం; అప్పులను మంజూరు చేయడం; ప్రయాణీకుల చెక్కులను, డిమాండు డ్రాఫ్టులను, పరపతి పత్రాలను, సర్క్యులర్ నోట్లను జారీచేయడం; వాటాల, డిబెంచర్ల

జారీకి చందాపూచీ ఇవ్వడం; హుండీలను వసూలు చేయడం, డిస్కౌంటు చేయడం, సేఫ్ డిపాజిట్ లాకర్ల సౌకర్యాన్ని (Safe Deposit Lockers) కల్పించడం; బీమా ప్రీమియం, అద్దె, డివిడెండ్లను ఖాతాదార్ల తరపున వసూలు చేయడం, చెల్లించడం, మొదలైన సేవలను అందిస్తాయి. ఈ విధుల నిర్వహణలో బ్యాంకులు లాభాలను ఆర్జిస్తాయి.

రాబోయే పేజీలలో, బ్యాంకులకు సంబంధించి కొన్ని న్యాయపరమైన అంశాల మీద, బ్యాంకింగ్ వ్యాపారం మీద, బ్యాంకులు అనుసరించే ఖాతా విధానం మీద, వాటి ముగింపు లెక్కల నమూనాల వర్ణింపు మీద మనం దృష్టిని కేంద్రీకరిస్తాం.

## 25.2 బ్యాంకింగ్ వ్యాపార స్వరూపాలు

మన దేశంలో బ్యాంకులు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949కి లోబడి పనిచేస్తాయి. బ్యాంకింగ్ కార్యకలాపం అంటే ఏమిటో మనం తెలుసుకోవాలంటే, ఈ చట్టంలో పొందుపర్చిన నిర్వచనాన్ని పరిశీలించాల్సిన అవసరముంది. సెక్షన్ '5' బ్యాంకింగ్‌ను ఈ విధంగా నిర్వచించింది. ''అప్పు యిచ్చే లేదా పెట్టుబడి పెట్టే ఉద్దేశంతో ద్రవ్యరూపంలో డిపాజిట్లను ప్రజల నుండి అంగీకరించి, వాటిని తిరిగి కోరినప్పుడు చెల్లించడం, లేదా చెక్కు ద్వారా గాని, డ్రాఫ్టు ద్వారాగాని లేదా ఆర్డరు ద్వారాగాని లేదా మరో విధంగాగాని ఆ డిపాజిట్లను ఉపసంహరించుకొనే సౌకర్యాన్ని కల్పించడం''. బ్యాంకింగ్ వ్యాపారాన్ని చేపట్టే కంపెనీలను బ్యాంకింగ్ కంపెనీలు అని అనవచ్చు. బ్యాంకింగ్ వ్యాపారం భావనను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి, వస్తూత్పత్తి చేసే సంస్థలు గాని లేదా వర్తకాన్ని చేపట్టే సంస్థలు గాని తమ వ్యాపారంలో పెట్టుబడి పెట్టడానికి ప్రజల నుండి డిపాజిట్లను సేకరించినట్లయితే, అది బ్యాంకింగ్ వ్యాపారం అనబడదు అని మనం చెప్పవచ్చు.

**వ్యాపార రూపాలు**

బ్యాంకింగ్ కంపెనీ బ్యాంకింగ్ వ్యాపారంతో పాటు చట్టంలోని సెక్షన్ 6లో పేర్కొన్న కింది వ్యాపారాలను కూడా చేపట్టవచ్చు. అలాంటి వ్యాపార రూపాలు:

(i) ద్రవ్యాన్ని ఋణాలుగా తీసుకోవడం లేదా సేకరించడం.

(ii) ద్రవ్యాన్ని ఋణాలు లేదా అడ్వాన్సులుగా ఇవ్వడం.

(iii) బిల్లులు, హుండీలు, ప్రామిసరీ నోట్లు, ఇతర పత్రాలను తయారుచేయడం, అంగీకరించడం, డిస్కౌంటు చేయడం, కొనడం, అమ్మడం, వసూలు చేయడం.

(iv) పరపతి పత్రాలు, ప్రయాణీకుల చెక్కులు, సర్క్యులర్ నోట్లను జారీచేయడం.

(v) వెండి బంగారాలతో (bullion) వ్యవహరించడం, కొనడం, అమ్మడం.

(vi) విదేశీ బ్యాంకు నోట్లతో సహా విదేశీ మారకాన్ని కొనడం, అమ్మడం.

(vii) వాటాలు, డిబెంచర్లు, బాండ్లు, మొదలైన వాటితో వ్యవహరించడం, వాటిని పొందడం, తమ దగ్గర వుంచుకోవడం, కమీషన్‌పై జారీచేయడం, వాటికి చందాపూచీ ఇవ్వడం.

(viii) అన్ని రకాల బాండ్లను, యితర విలువైన వస్తువులను రక్షణ కల్పించడం కోసం లేదా డిపాజిట్‌పై స్వీకరించడం.

(ix) రక్షణ డిపాజిట్ సౌకర్యాలను కల్పించడం.

(x) ఏదేని ప్రభుత్వానికి లేదా స్థానిక సంస్థలకు లేదా ఏ యితర వ్యక్తులకు ఏజెంటుగా వ్యవహరించడం.

BRAOU

(xi) గ్యారంటీ, ఇండెమ్నిటీ (Indemnity) వ్యాపారాలతో వ్యవహరించడం, చేపట్టడం.

(xii) బ్యాంకుకు తన క్లెయిమ్‌లకు సంబంధించి పూర్తిగాగాని, కొంతమేరకు గాని సంతృప్తి (satisfaction) కోసం సంక్రమించిన ఏవేని ఆస్తులను నిర్వహించడం, అమ్మడం లేదా డబ్బును వసూలు చేయడం.

(xiii) ఋణాలకు పూర్తిగాగాని, కొంతమేరకు గాని సెక్యూరిటీగా ఉన్నటువంటి లేదా సెక్యూరిటీకి సంబంధించి యున్న ఆస్తులతోగాని లేదా ఆ ఆస్తుల హక్కు, హక్కు పత్రాలు లేదా ఆసక్తితో వ్యవహరించడం, వాటిని పొందడం లేదా కల్గియుండడం.

(xiv) బ్యాంకు సౌకర్యార్థమై ఏవేని భవనాలను లేదా పనులను చేపట్టడం, నిర్మించడం, నిర్వహించడం, మార్పులు చేయడం.

(xv) బ్యాంకుకు సంబంధించిన ఆస్తిని గాని, ఆస్తి హక్కులను గాని అమ్మడం, పెంపొందించడం, మార్పిడి చేయడం, కౌలుకివ్వడం, మొదలైనవి.

(xvi) ట్రస్టులను నిర్వహించడం.

(xvii) బ్యాంకు వ్యాపారం పెరుగుదల, ఉన్నతికి అనుబంధమైన, అవసరమైన పనులనన్నింటిని చేపట్టడం, మొదలైనవి.

చట్టంలోని సెక్షన్ 6లో సూచించిన వాటిని తప్ప, మిగతా ఇతర వ్యాపారాలను చేపట్టడానికి బ్యాంకులను నిషేధించడం జరిగింది. బ్యాంకులు తమ వ్యాపారానికే తప్ప, ఇతర కారణాలకు ఆస్తులను సేకరించరాదు. అయితే, ఆస్తుల సెక్యూరిటీపైన ఋణాలను మంజూరు చేయవచ్చు. అప్పు తీసుకొన్నవారు అప్పులను తిరిగి చెల్లించనప్పుడు ఆ అప్పులకు సెక్యూరిటీగా ఇచ్చిన ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చును. ఈ ఆస్తులను 'నాన్-బ్యాంకింగ్ ఆస్తులు' అంటారు. వీటిని ఏడు సంవత్సరాల లోపు అమ్మివేయాలి. అయితే, దీనికి సంబంధించి ఒక విషయాన్ని గమనించాలి. ఏవైతే ఆస్తులను బ్యాంకులు కల్గియుండవచ్చునో, అట్లాంటి ఆస్తుల సెక్యూరిటీపై అప్పులిచ్చి యుండి, ఆ అప్పులను తిరిగి చెల్లించనప్పుడు ఆస్తులను స్వాధీనం చేసుకొన్నట్లయితే, వాటిని 'నాన్-బ్యాంకింగ్ ఆస్తులు'గా పరిగణించరాదు.

BRAOU

అవగాహన ప్రశ్న - 1

బ్యాంకింగ్ వ్యాపారం అంటే ఏమిటి?

..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................

అవగాహన ప్రశ్న - 2

బ్యాంకులు చేపట్టే ఏవేని ఐదు వ్యాపార స్వరూపాలను పేర్కొనండి.

..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................
..............................................................................................................

## 25.3 న్యాయపరమైన అంశాలు (Legal Aspects)

మన దేశంలో బాంకులు భారతీయ రిజర్వు బాంకు పర్యవేక్షణలో పనిచేస్తాయి. వ్యాపారం చేయడానికి ప్రతీ బాంకు రిజర్వు బాంకు నుండి లైసెన్సును పొందాలి. బ్రాంచీని ప్రారంభించాలన్నా రిజర్వు బాంకు అనుమతి అవసరం. లైసెన్సును జారీచేసిన తర్వాత కూడా దానిని రద్దుచేసే అధికారం రిజర్వు బాంకుకు ఉన్నది.

బాంకులకు సంబంధించి ముఖ్యమైన న్యాయాంశాలు కింది విధంగా ఉన్నాయి:

(i) **ఖాతా సంవత్సరం:** బాంకింగ్ కంపెనీలు ఆర్థిక సంవత్సరాన్ని ఖాతా సంవత్సరంగా అనుసరిస్తాయి. అంటే ప్రతీ సంవత్సరం ఏప్రిల్, 1న మొదలై మార్చి, 31తో ముగుస్తుందన్న మాట. (సెక్షన్-29).

(ii) **వాటా మూలధనం:** అధీకృత మూలధనంలో సగానికి తక్కువ కాకుండా చందా మూలధనం ఉన్నప్పుడే, చందా మూలధనంలో సగానికి తక్కువ కాకుండా చెల్లించిన మూలధనం ఉన్నప్పుడే ఏ బాంకింగ్ కంపెనీ అయినా బాంకింగ్ వ్యాపారం చేయడానికి అనుమతించబడుతుంది. (సెక్షన్-12).

(iii) **డివిడెండు:** బాంకింగ్ కంపెనీ తన మూలధన ఖర్చులైనటువంటి ప్రారంభ ఖర్చులు, వ్యవస్థాపనా ఖర్చులు, మొదలైన వాటిని పూర్తిగా రద్దు చేసిన తర్వాత మాత్రమే తన వాటాలపై డివిడెండును చెల్లించవచ్చును. (సెక్షన్-13).

(iv) **శాసనాత్మక రిజర్వు:** ప్రతి సంవత్సరం తన లాభాల నుండి డివిడెండును ప్రకటించకముందు కనీసం 20 శాతంను శాసనాత్మక రిజర్వు ఫండ్ కు మళ్ళించి, దానిని ప్రత్యేకంగా చూపించాలి. (సెక్షన్-17).

(v) **నగదు రిజర్వు:** రిజర్వు బాంకు రెండవ షెడ్యూల్ లో చేర్చిన బాంకును షెడ్యూల్ బాంకు అంటారు. అలాంటి బాంకు తన డిపాజిట్లలో 3 శాతానికి సమానమైన మొత్తాన్ని రిజర్వు బాంకు దగ్గర నిల్వగా ఉంచాలి. ఈ నిల్వను 15 శాతానికి పెంచడానికి రిజర్వు బాంకుకు అధికారముంది (సెక్షన్-18).

(vi) **ఋణాలు, అడ్వాన్సులు:** బాంకులు తన కంపెనీ వాటాల సెక్యూరిటీపై ఋణాలివ్వడానికి నిషేధించబడినవి. బాంకులు తన ఏదేని డైరెక్టరుకు గాని, అతని తరపునగాని; అతనికి ఆసక్తి ఉన్న సంస్థకుగాని; అతనికి తగినంత ఆసక్తిగల కంపెనీకిగాని; అతడు బాగస్థునిగా ఉన్న ఏదేని వ్యక్తికిగాని ఋణాలను మంజూరు చేయడానికి లేదా అందుకు అనుమతించడానికి గాని నిషేధించబడినవి. (సెక్షన్-20).

BRAOU

## 25.4 ఖాతా పుస్తకాలు

బాంకులు తమ వివిధ వ్యవహారాలకు అనుగుణంగా వివిధ సహాయక పుస్తకాలను నిర్వహిస్తాయి. వాటిలో ముఖ్యమైనవి:

i) స్వీకరించే షరాబు కౌంటర్ నగదు పుస్తకం (Receiving Cashier's Counter Cash Book)

ii) చెల్లించే షరాబు కౌంటర్ నగదు పుస్తకం (Paying Cashier's Counter Cash Book)

iii) కరెంటు ఖాతాల అవర్జా (Current Accounts Ledger)

iv) పొదుపు బాంకు ఖాతాల అవర్జా (Savings Bank Accounts Ledger)

v) స్థిర డిపాజిట్ ఖాతాల ఆవర్జా (Fixed Deposit Accounts Ledger)

vi) రికరింగ్ డిపాజిట్ ఖాతాల ఆవర్జా (Recurring Deposit Accounts Ledger)

vii) పెట్టుబడుల ఆవర్జా (Investments Ledger)

viii) ఋణాల ఆవర్జా (Loan Ledger)

ix) డిస్కౌంటు చేసిన, కొనుగోలు చేసిన బిల్లుల ఆవర్జా (Bills Discounted and Purchased Ledger)

x) ఖాతాదార్ల అంగీకారాలు, ఎండార్సుమెంటు, గ్యారంటీ ఆవర్జా (Customers' Acceptances, Endorsement and Guarantee Ledger).

బాంకు నిర్వహించే ప్రధాన పుస్తకాలు: (i) నగదు పుస్తకం (ii) సాధారణ ఆవర్జా.

**నగదు పుస్తకం:** ప్రతీ బాంకులో సాధారణంగా ఇద్దరు షరాబులుంటారు. ఒకరు నగదును స్వీకరించగా, ఇంకో అతను నగదును చెల్లిస్తాడు. వీరు స్వీకరించే షరాబు కౌంటర్, చెల్లించే షరాబు కౌంటర్ నగదు పుస్తకాలను నిర్వహిస్తారు. బాంకులో నగదు చెల్లించేవారు 'చెల్లింపు చీటీ' (Pay-in-slips) లను, నగదు ఉపసంహరించేవారు 'ఉపసంహరణ చీటీ' (Withdrawal slips) లను లేదా చెక్కులను రాస్తారు. వీటి ఆధారంగా ఈ షరాబులు నగదు పుస్తకాలను నిర్వహిస్తారు. ఈ రెండు సహాయ నగదు పుస్తకాలలోని వ్యవహారాల సారాంశాన్ని ప్రధాన నగదు పుస్తకంలో రాస్తారు. అందువలన ప్రధాన నగదు పుస్తకంలోని వ్యవహారాలు, పై రెండు సహాయ నగదు పుస్తకాల వ్యవహారాలతో సరిపోతాయి.

ఈ పద్ధతి వలన అన్ని నగదు వ్యవహారాలు పుస్తకాలలో సక్రమంగా నమోదు కావడానికి అవకాశముంటుంది. అందువలన దీనిని నగదు వ్యవహారాలను స్వతాగా సరిపెట్టే రికార్డింగ్ విధానంగా వ్యవహరిస్తారు.

BRAOU

**సాధారణ ఆవర్జా:** ఈ ఆవర్జాలో పైన చూపిన సహాయక పుస్తకాలకు, వాటిలో చూపని ఆస్తులు, ఖర్చుల ఖాతాలకు సంబంధించి నియంత్రణ ఖాతాలుంటాయి. బాంకులలో ఆవర్జాలను స్వయం నిల్వ చూపే పద్ధతి (Self-balancing system) ప్రకారం నిర్వహిస్తారు. సాధారణ ఆవర్జాలో ప్రతీ సహాయక ఆవర్జాకు సంబంధించి నియంత్రణ ఖాతాలుంటాయి. సహాయక పుస్తకాలలోని ప్రతీ ఖాతా నిల్వను సాధారణ ఆవర్జాలోని సంబంధిత నియంత్రణ ఖాతాతో పోల్చుతారు. ఈ విధంగా అవి స్వయంగా నిల్వ చూపబడుతాయి.

పైన చూపిన పుస్తకాలనే కాకుండా, బాంకులు కింది రిజిష్టర్లను (Registers) కూడా నిర్వహిస్తాయి.

i) డిమాండు డ్రాఫ్టు రిజిష్టరు

ii) వసూలు బిల్లుల రిజిష్టరు

iii) ఆభరణాల రిజిష్టరు (Jewellery Register)

iv) సేఫ్ కస్టడీ రిజిష్టరు

v) పరపతి పత్రాల రిజిష్టరు (Letters of Credit Register)

vi) వాటా సెక్యూరిటీ రిజిష్టరు (Share Security Register)

vii) స్టాండింగ్ ఆర్డర్ల రిజిష్టరు (Standing Orders Register)

అవగాహన ప్రశ్న - 3

బ్యాంకు నిర్వహించే ప్రధాన (Principal) ఖాతా పుస్తకాలు ఏవి? అవి ఏ విషయాన్ని కల్గియుంటాయి.

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

## 25.5 చీటీ విధానం (SLIP SYSTEM OF POSTING)

బ్యాంకు తన ఆవర్జా ఖాతాలను, ప్రత్యేకంగా ఖాతాదార్ల ఖాతాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి. లేనట్లయితే, ఖాతాదార్ల చెక్కులపై చెల్లింపులు చేయడానికి వారి ఖాతాలలో నిల్వలను తెల్సుకోవడం వీలుకాదు. అందువలన, ప్రతీ వ్యవహారం జరిగిన వెంటనే, దానిని ఖాతాలలో నమోదు చేయాలి. ఇందుకోసం బ్యాంకులు అనుసరించే నమోదు విధానాన్ని 'చీటీ విధానం ద్వారా నమోదు' (Slip system of posting) అంటారు. ఈ పద్ధతి వలన జంట పద్దు విధానం ప్రకారం ఖాతా పుస్తకాలలో వ్యవహారాలను వెంటనే నమోదు చేయడానికి వీలవుతుంది.

ఈ విధానం కింద ఖాతాదార్లు రాసే చీటీల (చెల్లింపు, ఉపసంహరణ చీటీలు) ఆధారంగా నమోదు చేయడం జరుగుతుంది. అంటే ఈ చీటీలను నమోదు కోసం 'వోచర్లు' (Vouchers) గా భావిస్తారు. చెల్లింపు చేసే షరాబు చెక్కులను స్వీకరించి నగదు ఖాతాను క్రెడిట్ చేసి, వాటిని ఆవర్జాలను నిర్వహించే వ్యక్తికి పంపడం జరుగుతుంది. అతడు ఖాతాదార్ల ఖాతాలను డెబిట్ చేస్తాడు. నగదును స్వీకరించే షరాబు చెల్లింపు చీటీలను స్వీకరించి, నగదు ఖాతాను డెబిట్ చేసి, ఆవర్జాను నిర్వహించే వ్యక్తికి వాటిని ఖాతాదార్ల ఖాతాలకు క్రెడిట్ చేయడానికి పంపిస్తారు. ఆ తర్వాత ఈ నమోదులను ప్రతిరోజు సంగ్రహపరచి, వాటి మొత్తాలను సాధారణ ఆవర్జాలోని నియంత్రణ ఖాతాలకు నమోదు చేస్తారు.

ఒక ఖాతా నుండి ఇంకో ఖాతాకు మొత్తాలను బదిలీ చేయడానికి, బ్యాంకు వారే అవసరమైన వోచర్లను రాస్తారు. అవి డెబిట్ వోచర్లు, క్రెడిట్ వోచర్లు. వాటిని నమోదు నిమిత్తం సంబంధిత గుమాస్తాలకు పంపిస్తారు.

త్వరిత నమోదులకు ఈ పద్ధతి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. చీటీలను ఖాతాదార్లే నింపుతారు కావున ఖచ్చితత్వం కూడా ఉంటుంది. పొరపాట్లు దొర్లే అవకాశం ఉండదు. ఇది బ్యాంకువారి సమయాన్ని, శ్రమను పొదుపు చేస్తుంది.

BRAOU

అవగాహన ప్రశ్న - 4

చీటీ విధానం ద్వారా నమోదు విధానాన్ని వివరించండి.

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

## 25.6 ముగింపు ఖాతాలు (FINAL ACCOUNTS)

ఇతర వ్యాపార సంస్థల వలె బ్యాంకులు కూడా ముగింపు ఖాతాలను తయారుచేస్తాయి. అవి ప్రతీ సంవత్సరం ఖాతాలను మార్చి, 31న ముగిస్తాయి. అంతర్గత కారణాలకు బ్యాంకులు ప్రతీ సంవత్సరం సెప్టెంబరు, 30న (అర్ధ సంవత్సర ముగింపు)

కూడా పుస్తకాలను మూసి ఉంచుతాయి.

బాంకులు ఆస్తి అప్పుల పట్టీని, లాభ నష్టాల ఖాతాలను బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949లోని మూడవ షెడ్యూల్‌లో పొందుపర్చిన నమూనాల ప్రకారం తయారుచేయాల్సి ఉంటుంది. ముగింపు లెక్కలను తయారు చేసేటప్పుడు కింది విషయాలను గమనించాలి.

ముగింపు లెక్కలలో కనిపించే అంశాలన్నీ ఈ నమూనాలలో పొందుపర్చడం జరిగింది. ఒకవేళ బాంకు ఏదేని అంశాన్ని నివేదించాల్సి లేకుంటే, దానిని నమూనాల నుండి తొలగించవచ్చును. అంకెలను దగ్గరి వేలలోనికి సరిచేయాలి. సంబంధిత గత సంవత్సరపు అంకెలను నమూనాలలో పేర్కొన్న విధంగా చూపాలి. వేరేవిధంగా సూచించనంత వరకు ఇచ్చట బాంకులంటే, జాతీయ బాంకులు, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా, దాని అనుబంధ బాంకులు, సహకార బాంకులతో సహా బాంకింగ్ వ్యాపారం చేసే సంస్థలన్నీ. ఇవి భారతదేశంలో లేదా భారతదేశం వెలుపల నమోదు కావచ్చు.

చట్టంలో పేర్కొన్న నమూనాలలో ఆస్తి అప్పుల పట్టీకి ఫారం 'ఏ'; లాభనష్టాల ఖాతాకు ఫారం 'బి', 16 షెడ్యూళ్లు కల్పియున్నాయి. ఈ షెడ్యూల్‌లలో మొదటి 12 ఆస్తి అప్పుల పట్టీకి సంబంధించినవి కాగా, మిగతా 4 షెడ్యూల్‌లు లాభనష్టాల ఖాతాకు చెందినవి.

## ఫారం – 'ఏ'

## ఆస్తి అప్పుల పట్టీ నమూనా

మార్చి 31.................... నాడు.................... ఆస్తి అప్పుల పట్టీ

(రూ. '000)

| మూలధనం, అప్పులు | షెడ్యూల్ | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| మూలధనం | 1 | — | — |
| రిజర్వులు, మిగులు | 2 | — | — |
| డిపాజిట్లు | 3 | — | — |
| అప్పులు | 4 | — | — |
| ఇతర అప్పులు, ఏర్పాట్లు | 5 | — | — |
| మొత్తం | | XXX | XXX |
| **ఆస్తులు:** | | | |
| నగదు, భారతీయ రిజర్వు బాంకు దగ్గర ఉన్న నిల్వలు | 6 | — | — |
| ఇతర బాంకుల వద్ద ఉన్న నిల్వలు, అడిగిన వెంటనే, తక్కువ వ్యవధితో వచ్చే నగదు | 7 | — | — |
| పెట్టుబడులు | 8 | — | — |
| అడ్వాన్సులు | 9 | — | — |
| స్థిరాస్తులు | 10 | — | — |
| ఇతర ఆస్తులు | 11 | — | — |
| మొత్తం | | XXX | XXX |
| అగంతుక అప్పులు | 12 | — | — |
| వసూలు కోసం బిల్లులు | | — | — |

BRAOU

## ఫారం – 'బి'

### లాభనష్టాల ఖాతా నమూనా

31 మార్చి, ..............తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల ఖాతా

(రూ. '000)

| | షెడ్యూల్ | 31-3-------తో అంతమయ్యే సంవత్సరానికి (ప్రస్తుత సంవత్సరం) | 31-3-------తో అంతమయ్యే సంవత్సరానికి (గత సంవత్సరం) |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| I. ఆదాయం | | | |
| ఆర్జించిన వడ్డీ | 13 | — | — |
| ఇతర ఆదాయం | 14 | — | — |
| మొత్తం | | XXX | XXX |
| II. ఖర్చు | | | |
| ఖర్చుచేసిన వడ్డీ | 15 | — | — |
| నిర్వహణా ఖర్చులు | 16 | — | — |
| ఏర్పాట్లు, అగంతకాలు (Provisions and Contingencies) | | — | — |
| మొత్తం | | XXX | XXX |
| III. లాభం/నష్టం | | | |
| ప్రస్తుత సంవత్సరపు నికర లాభం/నష్టం (—) | | — | — |
| ముందుకు తీసుకువచ్చిన లాభం/నష్టం (—) | | — | — |
| మొత్తం | | XXX | XXX |
| IV. వినియోగితాలు (Appropriations) | | | |
| శాసనాత్మక రిజర్వుకు మళ్ళింపు | | — | — |
| ఇతర రిజర్వులకు మళ్ళింపు | | — | — |
| ప్రభుత్వానికి బదిలీ/ ప్రతిపాదిత డివిడెండు | | — | — |
| ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళించిన నిల్వ | | — | — |
| మొత్తం | | XXX | XXX |

BRAOU

## షెడ్యూళ్ళు (Schedules)

ఆస్తి అప్పుల పట్టీ, లాభనష్టాల ఖాతాలకు సంబంధించిన షెడ్యూళ్ళ నమూనాలను కింద ఇవ్వడం జరిగింది. వీటిని కూడా ముగింపు లెక్కల అంతర్భాగంగా పరిగణించాలి.

### షెడ్యూల్ 1 - మూలధనం (Capital)

(రూ. '000)

| | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| I. జాతీయ బాంకుల మూలధనం: (పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యం) | — | — |
| | XXX | XXX |
| II. భారతదేశం బయట నమోదైన బాంకులకు: మూలధనం: | | |
| (i) (రిజర్వు బాంకు సూచించిన మొత్తాన్ని బాంకులు మూలధన రూపంలో తెచ్చిన మొత్తం) | — | — |
| (ii) బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 లోని సెక్షన్ 11(2) ప్రకారం రిజర్వు బాంకు దగ్గర డిపాజిట్ ఉంచిన మొత్తం | — | — |
| మొత్తం | XXX | XXX |
| III. ఇతర బాంకులకు: | | |
| అధీకృత మూలధనం (...... వాటాలు ఒక్కొక్కటి రూ...... చొప్పున) | | |
| జారీ చేసిన మూలధనం (..... వాటాలు ఒక్కొక్కటి రూ...... చొప్పున) | | |
| చందా మూలధనం (..... వాటాలు ఒక్కొక్కటి రూ...... చొప్పున) | | |
| పిలిచిన మూలధనం (..... వాటాలు ఒక్కొక్కటి రూ...... చొప్పున) | | |
| తీ ॥ పిలుపుల్లో బకాయిలు | | |
| కూ ॥ జప్తుచేసిన వాటాలు | | |
| మొత్తం | XXX | XXX |

BRAOU

## షెడ్యూల్ 2 – రిజర్వులు, మిగులు (Reserves and Surplus)

(రూ. '000)

| | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| I. శాసనాత్మక రిజర్వులు: | | |
| ప్రారంభపు నిల్వ | | |
| ఈ సంవత్సరంలో చేర్పులు | | |
| ఈ సంవత్సరంలో తగ్గింపులు | | |
| II. మూలధన రిజర్వు: | | |
| ప్రారంభపు నిల్వ | | |
| ఈ సంవత్సరంలో చేర్పులు | | |
| ఈ సంవత్సరంలో తగ్గింపులు | | |
| III. వాటా ప్రీమియం: | | |
| ప్రారంభపు నిల్వ | | |
| ఈ సంవత్సరంలో చేర్పులు | | |
| ఈ సంవత్సరంలో తగ్గింపులు | | |
| IV. రెవెన్యూ, ఇతర రిజర్వులు: | | |
| ప్రారంభపు నిల్వ | | |
| ఈ సంవత్సరంలో చేర్పులు | | |
| ఈ సంవత్సరంలో తగ్గింపులు | | |
| V. లాభనష్టాల ఖాతాలో నిల్వ | | |
| మొత్తం (I,II,III,IV&V) | XXX | XXX |

## షెడ్యూల్-3: డిపాజిట్లు

(రూ. '000)

| | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| A. I. డిమాండు డిపాజిట్లు | | |
| (i) బాంకుల నుండి | | |
| (ii) ఇతరుల నుండి | | |
| II. పొదుపు బాంకు డిపాజిట్లు | | |
| III. కాలిక డిపాజిట్లు (Term Deposits) | | |
| (i) బాంకుల నుండి | | |
| (ii) ఇతరుల నుండి | | |
| మొత్తం (I,II&III) | XXX | XXX |
| B. (i) భారతదేశంలోని బ్రాంచీల డిపాజిట్లు | | |
| (ii) భారతదేశం బయటి బ్రాంచీల డిపాజిట్లు | | |
| మొత్తం | XXX | XXX |

BRAOU

### షెడ్యూల్-4: అప్పులు (BORROWINGS)

(రూ. '000)

| | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| I. భారత దేశంలోని అప్పులు | | |
| i) రిజర్వు బాంకు | | |
| ii) ఇతర బాంకులు | | |
| iii) ఇతర సంస్థలు, ఏజెన్సీలు | | |
| II. భారతదేశం వెలుపలి అప్పులు | | |
| మొత్తం (I,II) | XXX | XXX |

### షెడ్యూల్-5: ఇతర అప్పులు, ఏర్పాట్లు (Other Liabilities and Provisions)

(రూ. '000)

| | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| I. చెల్లింపు బిల్లులు | | |
| II. ఆఫీసుల మధ్య సర్దుబాట్లు (నికరం) | | |
| III. చెల్లించాల్సిన వడ్డీ | | |
| IV. ఇతరాలు (ఏర్పాట్లతో సహా) | | |
| మొత్తం | XXX | XXX |

BRAOU

### షెడ్యూల్-6: నగదు, రిజర్వు బాంకు వద్ద ఉన్న నిల్వలు

(రూ. '000)

| | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| I. చేతిలో నగదు (విదేశీ కరెన్సీ నోట్లతో సహా) | | |
| II. రిజర్వు బాంకు వద్ద నిల్వలు: | | |
| (i) కరెంటు ఖాతాలో | | |
| (ii) ఇతర ఖాతాలలో | | |
| మొత్తం (I,II) | XXX | XXX |

## షెడ్యూల్-7: బాంకుల వద్ద ఉన్న నిల్వలు, కోరగానే, అతి తక్కువ వ్యవధిలో వచ్చే నగదు (Balances with Banks and Money at Call and Short Notice)

(రూ. '000)

| | | 31-3------- నాడు (ప్రస్తుత సంవత్సరం) రూ. | 31-3------- నాడు (గత సంవత్సరం) రూ. |
|---|---|---|---|
| | భారతదేశంలో: | | |
| I. | (i) బాంకుల వద్ద నిల్వలు- | | |
| | (a) కరెంటు ఖాతాలో | | |
| | (b) ఇతర ఖాతాలలో | | |
| | (ii) కోరగానే అతి తక్కువ కాల వ్యవధిలో వచ్చే నగదు | | |
| | (a) బాంకుల వద్ద | | |
| | (b) ఇతర సంస్థల వద్ద | | |
| | మొత్తం (i,ii) | XXX | XXX |
| II. | భారతదేశం వెలుపల: | | |
| | i) కరెంటు ఖాతాలో | | |
| | ii) ఇతర డిపాజిట్ ఖాతాలో | | |
| | iii) కోరగానే, అతి తక్కువ కాల వ్యవధిలో వచ్చే నగదు | | |
| | మొత్తం (i,ii,iii) | XXX | XXX |
| | అంతిమ మొత్తం (Grand Total) (I,II) | XXX | XXX |

## షెడ్యూల్-8: పెట్టుబడులు (Investments)

(రూ. '000)

| | | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) రూ. | 31-3------ నాడు (గత సంవత్సరం) రూ. |
|---|---|---|---|
| I. | భారతదేశంలో పెట్టుబడులు: | | |
| | (i) ప్రభుత్వ సెక్యూరిటీలు | | |
| | (ii) ఇతర ఆమోదిత సెక్యూరిటీలు | | |
| | (iii) వాటాలు | | |
| | (iv) డిబెంచర్లు, బాండ్లు | | |
| | (v) సబ్సిడీలు | | |
| | (vi) ఇతరాలు (పేర్కొనాలి) | | |
| | మొత్తం | XXX | XXX |
| II. | భారతదేశం వెలుపలి పెట్టుబడులు: | | |
| | (i) ప్రభుత్వ సెక్యూరిటీలు | | |
| | (ii) సబ్సిడీలు | | |
| | (iii) ఇతరాలు (పేర్కొనాలి) | | |
| | మొత్తం | XXX | XXX |
| | అంతిమ మొత్తం (I,II) | XXX | XXX |

BRAOU

## షెడ్యూల్-9: అడ్వాన్సులు

(రూ. '000)

| | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| A. (i) కొనుగోలు చేసిన, డిస్కౌంటు చేసుకొన్న బిల్లులు | | |
| (ii) నగదు క్రెడిట్లు, ఓవర్ డ్రాఫ్ట్‌లు, డిమాండ్ పై చెల్లించాల్సిన ఋణాలు | | |
| (iii) కాలిక ఋణాలు | | |
| మొత్తం | XXX | XXX |
| B. (i) కన్పించే ఆస్తులచే సెక్యూరిటీ | | |
| (ii) బాంకు/ప్రభుత్వ గ్యారంటీచే కవర్ చేయబడినవి | | |
| (iii) సెక్యూరిటీ లేనివి | | |
| మొత్తం | XXX | XXX |
| C. I. భారతదేశంలో అడ్వాన్సులు: | | |
| (i) ప్రాధాన్యతా రంగాలు | | |
| (ii) పబ్లిక్ రంగం | | |
| (iii) బాంకులు | | |
| (iv) ఇతరాలు | | |
| మొత్తం | XXX | XXX |
| II. భారతదేశం వెలుపల: | | |
| (i) బాంకుల నుండి బకాయిలు | | |
| (ii) ఇతరుల నుండి బకాయిలు | | |
| మొత్తం | XXX | XXX |
| అంతిమ మొత్తం C (I&II) | XXX | XXX |

BRAOU

## షెడ్యూల్-10: స్థిరాస్తులు (Fixed Assets)

(రూ. '000)

| | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| I. ఆవరణాలు (Premises): | | |
| గత సంవత్సరం మార్చి 31న అసలు ధర | | |
| ఈ సంవత్సరంలో చేర్పులు | | |
| ఈ సంవత్సరంలో తగ్గింపులు | | |
| ఈ తేదీ వరకు తరుగుదల | | |
| II. ఇతర స్థిరాస్తులు (ఫర్నిచర్, బిగింపులతో సహా): | | |
| గత సంవత్సరం మార్చి 31న అసలు ధర | | |
| ఈ సంవత్సరంలో చేర్పులు | | |
| ఈ సంవత్సరంలో తగ్గింపులు | | |
| ఈ తేదీ వరకు తరుగుదల | | |
| మొత్తం (I,II) | XXX | XXX |

## షెడ్యూల్-11: ఇతర ఆస్తులు (Other Assets)

(రూ. '000)

| | | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| I. | ఆఫీసుల మధ్య సర్దుబాట్లు (నికర) | | |
| II. | రావల్సిన వడ్డీ | | |
| III. | ముందుగా చెల్లించిన పన్ను/మూలంలో తగ్గించిన పన్ను | | |
| IV. | స్టేషనరీ, స్టాంపులు | | |
| V. | నాన్-బాంకింగ్ ఆస్తులు | | |
| VI. | ఇతరాలు (ఒకవేళ సర్దుబాటు కాని నష్టం ఉన్నట్లయితే, నోటు ద్వారా చూపాలి) | | |
| | మొత్తం | XXX | XXX |

## షెడ్యూల్-12: అగంతుక ఋణ బాధ్యతలు (Contingent Liabilities)

(రూ. '000)

| | | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నాడు (గత సంవత్సరం) |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| I. | బాకీలుగా అంగీకరించని బాంకుపై క్లెయింలు (Claims against the bank not acknowledged as debts) | | |
| II. | కొంతమేరకే చెల్లించిన పెట్టుబడులకు సంబంధించి బాధ్యత | | |
| III. | అవుట్ స్టాండింగ్ ఫార్వార్డు ఎక్స్ఛేంజి వ్యవహారాలకు సంబంధించి ఋణ బాధ్యత | | |
| IV. | కాన్సిటెట్యుయెంట్స్ (Constituents) తరపున ఇచ్చిన గ్యారంటీలు | | |
| | (a) భారతదేశంలో | | |
| | (b) భారతదేశం వెలుపల | | |
| V. | అంగీకారాలు, ఎండార్సుమెంట్లు, ఇతర బాధ్యతలు | | |
| VI. | బాంకు అగంతుకంగా బాధ్యత వహించే ఇతర అంశాలు (వీటిని బహిర్గతం చేయరాదు) | | |
| | మొత్తం | XXX | XXX |

BRAOU

కిందివి లాభనష్టాల ఖాతాకు సంబంధించిన షెడ్యూళ్ళు:

### షెడ్యూల్-13: ఆర్జించిన వడ్డీ (Interest Earned)

(రూ. '000)

| | 31-3------తో అంతమైన సంవత్సరానికి (ప్రస్తుత సంవత్సరం) | 31-3------తో అంతమైన సంవత్సరానికి (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| I. అడ్వాన్సులు/బిల్లులపై వడ్డీ, డిస్కౌంటు | | |
| II. పెట్టుబడులపై ఆదాయం | | |
| III. రిజర్వు బాంకు, ఇతర బాంకుల వద్ద ఉన్న నిల్వలపై వడ్డీ | | |
| IV. ఇతరాలు | | |
| మొత్తం | XXX | XXX |

### షెడ్యూల్-14: ఇతర ఆదాయం (Other Income)

(రూ. '000)

| | 31-3------తో అంతమైన సంవత్సరం (ప్రస్తుత సంవత్సరం) | 31-3------తో అంతమైన సంవత్సరం (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| I. కమీషన్, ఎక్స్ఛేంజి, బ్రోకరేజి | | |
| II. పెట్టుబడుల అమ్మకంపై లాభం (—) అమ్మకంపై నష్టం | | |
| III. పెట్టుబడుల పునర్మూల్యాంకనంపై లాభం (—) పునర్మూల్యాంకనంపై నష్టం | | |
| IV. భూమి, భవనాలు, ఇతర ఆస్తుల అమ్మకంపై లాభం (—) భూమి, భవనాలు, ఇతర ఆస్తుల అమ్మకంపై నష్టం | | |
| V. వినిమయ (Exchange) వ్యవహారాలపై లాభం (—) వినిమయ వ్యవహారాలపై నష్టం | | |
| VI. సబ్సిడీలు, ఉమ్మడి సంస్థల (Joint Ventures) నుండి డివిడెండ్లు, మొదలైన వాటిరూపంలో ఆదాయం | | |
| VII. చిల్లర ఆదాయాలు (Miscellaneous Income) | | |
| మొత్తం | XXX | XXX |

BRAOU

## షెడ్యూల్-15: ఖర్చు చేసిన వడ్డీ (Interest Expended)

(రూ. '000)

| | 31-3------తో అంతమైన (ప్రస్తుత సంవత్సరం) | 31-3------తో అంతమైన (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| I. డిపాజిట్లపై వడ్డీ | | |
| II. రిజర్వు బాంకు/బాంకుల మధ్య అప్పులపై వడ్డీ | | |
| III. ఇతరాలు | | |
| మొత్తం | XXX | XXX |

## షెడ్యూల్-16: నిర్వహణా ఖర్చులు (Operating Expenses)

| | 31-3------తో అంతమైన (ప్రస్తుత సంవత్సరం) | 31-3------తో అంతమైన (గత సంవత్సరం) |
|---|---|---|
| | రూ. | రూ. |
| I. ఉద్యోగులకు చెల్లింపులు, ఏర్పాట్లు | | |
| II. అద్దె, పన్నులు, లైటింగ్ | | |
| III. ముద్రణ, స్టేషనరీ | | |
| IV. ప్రకరణ, పబ్లిసిటీ | | |
| V. బాంకు ఆస్తిపై తరుగుదల | | |
| VI. డైరెక్టర్ల ఫీజు, భత్యాలు, ఖర్చులు | | |
| VII. ఆడిటర్ల ఫీజు, భత్యాలు, ఖర్చులు | | |
| VIII. న్యాయపరమైన ఖర్చులు | | |
| IX. పోస్టేజి, టెలిగ్రాంలు, టెలిఫోన్లు మొదలైనవి | | |
| X. మరమ్మత్తులు, నిర్వహణ | | |
| XI. భీమా | | |
| XII. ఇతర ఖర్చులు | | |
| మొత్తం | XXX | XXX |

BRAOU

గాహన ప్రశ్న – 5

ంకుల లాభనష్టాల ఖాతా నమూనాను చూపండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

గాహన ప్రశ్న – 6

అప్పుల పట్టీ, లాభనష్టాల ఖాతాలకు సంబంధించిన వివిధ షెడ్యూళ్ళను పేర్కొనండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

వగాహన ప్రశ్న – 7

భనష్టాల ఖాతాకు చెందిన షెడ్యూళ్ళను గుర్తించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

వగాహన ప్రశ్న – 8

డ్యూల్ 2 - 'రిజర్వు మిగులు'ను చూపించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

వగాహన ప్రశ్న – 9

షెడ్యూల్-16: 'నిర్వహణా ఖర్చులు'ను వర్ణించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

BRAOU

ఇంతవరకు మనం చర్చించిన అంశాలకు సంబంధించి కొన్ని లెక్కలను తీసుకొని, కింద ఉదహరించడమైనది.

1) ఇండియన్ ఓవర్‌సీస్ బాంకుకు సంబంధించిన కింది వివరాల నుండి 31-3-1995 నాటి షెడ్యూళ్ళు 13,14 తయారుచేయండి.

| | | (రూ. '00 |
|---|---|---|
| i) | అడ్వాన్సులు/బిల్లులపై వడ్డీ, డిస్కౌంటు | 536,81, |
| ii) | పెట్టుబడులపై ఆదాయం | 572,18, |
| iii) | రిజర్వు బాంకు, బాంకుల మధ్య నిధులపై వడ్డీ | 94,86, |
| iv) | ఇతర వడ్డీ | 7,17,: |
| v) | పెట్టుబడుల అమ్మకంపై లాభం (నికర) | 7,65,9 |
| vi) | కమీషన్, ఎక్స్ఛేంజి, బ్రోకరేజి | 78,22,7 |
| vii) | పెట్టుబడుల పునర్మూల్యాంకనంపై లాభం (నికర)(—) | (3,45,10 |
| viii) | భూమి, భవనాలు, ఇతర ఆస్తుల అమ్మకంపై లాభం (నికర) | 61,1 |
| ix) | వినిమయ వ్యవహారాల (exchange transactions) పై లాభం (నికర) | 66,57,6 |
| x) | చిల్లర ఆదాయాలు | 8,16,38 |

జవాబు

BRAOU

## షెడ్యూల్-13: ఆర్జించిన వడ్డీ

(రూ. '000)

| | | 31-3-1995తో అంతమైన సంవత్సరం | 31-3-1994తో అంతమైన సంవత్సరం |
|---|---|---|---|
| i) | అడ్వాన్సులు/బిల్లులపై వడ్డీ, డిస్కౌంటు | 536,81,66 | — |
| ii) | పెట్టుబడులపై ఆదాయం | 572,18,03 | — |
| iii) | రిజర్వు బాంకు, ఇతర బాంకుల మధ్య నిధులపై వడ్డీ | 94,86,35 | — |
| iv) | ఇతరాలు | 7,17,35 | — |
| | మొత్తం | 1211,03,39 | — |

## షెడ్యూల్-14: ఇతర ఆదాయాలు

(రూ. '000)

| | 31-3-1995తో అంతమైన సంవత్సరం | 31-3-'94తో అంతమైన సంవత్సరం |
|---|---|---|
| కమీషన్, ఎక్స్ఛేంజి, బ్రోకరేజి | 78,22,73 | — |
| పెట్టుబడుల అమ్మకంపై లాభం (నికర) | 7,65,94 | — |
| పెట్టుబడుల పునర్మూల్యాంకనంపై లాభం (నికరం)(—) | (3,45,10) | — |
| భూమి, భవనాలు, ఇతర ఆస్తుల అమ్మకంపై లాభం (నికరం). | 61,16 | — |
| వినిమయ వ్యవహారాలపై లాభం (నికరం) | 66,57,65 | — |
| చిల్లర ఆదాయాలు | 8,16,36 | — |
| మొత్తం | 157,78,74 | — |

కింది సమాచారం నుండి 31-3-1995తో అంతమయ్యే సంవత్సరానికి ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకువారి లాభనష్టాల ఖాతాను తయారుచేయండి.

| | | (రూ. '000) |
|---|---|---|
| i) | షెడ్యూల్-13 ఆర్జించిన వడ్డీ | 1211,03,99 |
| ii) | షెడ్యూల్-14 ఇతర ఆదాయం | 157,78,74 |
| iii) | షెడ్యూల్-15 ఖర్చుచేసిన వడ్డీ | 925,40,38 |
| iv) | షెడ్యూల్-16 నిర్వహణా ఖర్చులు | 367,63,41 |
| v) | ఏర్పాట్లు, అగంతుకాలు | 65,39,86 |
| vi) | గత సంవత్సరం నుండి ముందుకు తెచ్చిన నష్టం | 1103,92,84 |

BRAOU

జవాబు

## 31-3-1995తో అంతమయ్యే సంవత్సరానికి ఇండియన్ ఓవర్‌సీస్ బాంకువారి లాభనష్టాల ఖాతా

(రూ. '00

| | షెడ్యూల్స్ | 31-3-1995తో అంతమయ్యే సంవత్సరం | 31-3-1994 అంతమయ్యే సంవత్స |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| **ఆదాయం** | | | |
| ఆర్జించిన వడ్డీ | 13 | 1211,03,39 | — |
| ఇతర ఆదాయం | 14 | 157,78,74 | — |
| మొత్తం | | 1368,82,13 | — |
| **ఖర్చులు** | | | |
| ఖర్చుచేసిన వడ్డీ | 15 | 925,40,38 | — |
| నిర్వహణా ఖర్చులు | 16 | 367,63,41 | — |
| ఏర్పాట్లు, అగంతుకాలు | | 65,39,86 | |
| మొత్తం | | 13,58,43,65 | — |
| **లాభం/నష్టం** | | | |
| నికర లాభం | | 10,38,48 | |
| ముందుకు తీసుకువచ్చిన నికర నష్టం | | (1103,92,84) | — |
| మొత్తం | | (1093,54,36) | — |
| **వినియోగితాలు** | | | |
| శాసనాత్మక రిజర్వుకు మళ్ళింపు | | Nil | — |
| ఇతర రిజర్వుకు మళ్ళింపు | | Nil | — |
| ప్రభుత్వానికి/ప్రతిపాదిత డివిడెండుకు మళ్ళింపు | | Nil | — |
| ఆస్తి అప్పుల పట్టీకి తీసుకువెళ్ళిన నష్టం | | (1093,54,36) | — |
| మొత్తం | | (1093,54,36) | — |

BRAOU

3) కింది వివరాల ఆధారంగా, 'X' బాంకు లిమిటెడ్ వారి మార్చి 31, 1995 నాటి ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయండి.

| | | షెడ్యూల్ | (రూ. '000) |
|---|---|---|---|
| i) | మూలధనం | 1 | 1333,60,00 |
| ii) | ఋణాలు | 4 | 763,66,37 |
| iii) | డిపాజిట్లు | 3 | 12686,91,87 |
| iv) | రిజర్వులు, మిగులు | 2 | 226,23,98 |
| v) | నగదు, రిజర్వు బాంకు వద్ద ఉన్న నిల్వ | 6 | 1589,37,07 |
| vi) | ఇతర ఋణ బాధ్యతలు, ఏర్పాట్లు | 5 | 985,20,13 |
| vii) | బాంకుల దగ్గర ఉన్న నిల్వలు, కోరిన వెంటనే తక్కువ వ్యవధిలో వసూలయ్యే నగదు | 7 | 565,01,49 |
| viii) | పెట్టుబడులు | 8 | 5336,30,34 |
| ix) | అడ్వాన్సులు | 9 | 6628,22,08 |
| x) | స్థిరాస్తులు | 10 | 242,34,82 |
| xi) | ఇతర ఆస్తులు | 11 | 1634,36,55 |
| xii) | అగంతుక ఋణ బాధ్యతలు | 12 | 4908,84,41 |
| xiii) | వసూలు కోసం బిల్లులు | | 619,16,68 |

**జవాబు**

**31-3-1995 నాడు 'X' బాంకు లిమిటెడ్ ఆస్తి అప్పుల పట్టీ**

(రూ. '000)

| మూలధనం, అప్పులు | షెడ్యూల్ | 31-3-1995 నాడు | 31-3-1994 నాడు |
|---|---|---|---|
| మూలధనం | 01 | 1333,60,00 | — |
| రిజర్వు, మిగులు | 02 | 226,23,98 | — |
| డిపాజిట్లు | 03 | 12686,91,87 | — |
| ఋణాలు | 04 | 763,66,37 | — |
| ఇతర ఋణాలు, ఏర్పాట్లు | 05 | 985,20,13 | — |
| మొత్తం | | 15995,62,35 | — |
| **ఆస్తులు** | | | |
| నగదు, రిజర్వు బాంకు వద్ద నిల్వలు | 06 | 1589,37,07 | — |
| బాంకుల వద్ద నిల్వలు, కోరిన వెంటనే తక్కువ వ్యవధిలో వసూలయ్యే నగదు | 07 | 565,01,49 | — |
| పెట్టుబడులు | 08 | 5336,30,34 | — |
| అడ్వాన్సులు | 09 | 6628,22,08 | — |
| స్థిరాస్తులు | 10 | 242,34,82 | — |
| ఇతర ఆస్తులు | 11 | 1634,36,55 | — |
| మొత్తం | | 15995,62,35 | — |
| అగంతుక ఋణ బాధ్యతలు | 12 | 4908,84,41 | — |
| వసూలు కోసం బిల్లులు | | 619,16,68 | — |

BRAOU

అవగాహన ప్రశ్న - 10

కింది వివరాల ఆధారంగా ఒక బాంకు యొక్క 31-3-1995 నాటి షెడ్యూల్ 2 - 'రిజర్వులు, మిగులు'ను తయారుచేయండి.

| | | (రూ. '000) |
|---|---|---|
| (i) | శాసనాత్మక రిజర్వు (ప్రారంభపు నిల్వ) | 24,83,21 |
| (ii) | రెవెన్యూ, ఇతర రిజర్వులు: | |
| | ప్రారంభపు నిల్వ | 16,60,00 |
| | చేర్పులు | 70,39 |
| (iii) | మూలధన రిజర్వు: | |
| | ప్రారంభపు నిల్వ | 189,66,04 |
| | లాభనష్టాల ఖాతాకు మళ్ళించిన తరుగుదల | 5,55,66 |

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

4. కింది వివరాల నుండి ఒక బాంకుకు సంబంధించిన (i) షెడ్యూల్ 15 - 'ఖర్చుచేసిన వడ్డీ'; (ii) షెడ్యూల్ 16 - 'నిర్వహణా ఖర్చు'లను తయారుచేయండి.

| | | (రూ. '000) |
|---|---|---|
| (i) | ఉద్యోగస్థులకు చెల్లింపులు, ఏర్పాట్లు | 30,40 |
| (ii) | ముద్రణ, స్టేషనరీ | 7,20 |
| (iii) | బాంకు ఆస్తిపై తరుగుదల | 2,00 |
| (iv) | డైరెక్టర్ల ఫీజు, భత్యాలు | 1,60 |
| (v) | మరమ్మత్తులు, నిర్వహణ | 40 |
| (vi) | అద్దె, పన్నులు, లైటింగ్ | 9,30 |
| (vii) | డిపాజిట్లపై వడ్డీ | 46,00 |
| (viii) | రిజర్వు బాంకు, బాంకుల మధ్య ఋణాలపై వడ్డీ | 15,00 |
| (ix) | ఆడిటర్ల ఫీజు | 1,00 |
| (x) | భీమా | 50 |

జవాబు

### షెడ్యూల్ 15 – ఖర్చుచేసిన వడ్డీ

| | | (రూ. '000) |
|---|---|---|
| (i) | డిపాజిట్లపై వడ్డీ | 46,00 |
| (ii) | రిజర్వు బాంకు, బాంకుల మధ్య ఋణాలపై వడ్డీ | 15,00 |
| | మొత్తం | 61,00 |

BRAOU

### షెడ్యూల్-16: నిర్వహణ ఖర్చులు

| | (రూ. '000) |
|---|---|
| (i) ఉద్యోగస్థులకు చెల్లింపులు, ఏర్పాట్లు | 30,40 |
| (ii) అద్దె, పన్నులు, లైటింగ్ | 9,30 |
| (iii) ముద్రణ, స్టేషనరీ | 7,20 |
| (iv) బ్యాంకు ఆస్తిపై తరుగుదల | 2,00 |
| (v) డైరెక్టర్ల ఫీజు, భత్యాలు | 1,60 |
| (vi) ఆడిటర్ల ఫీజు, భత్యాలు | 1,00 |
| (vii) మరమ్మత్తులు, నిర్వహణ | 40 |
| (viii) భీమా | 50 |
| మొత్తం | 52,40 |

## 25.7 సారాంశం

BRAOU

బ్యాంకింగ్ అనేది కూడా ఓ రకమైన వ్యాపారం. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949లోని సెక్షన్ 5లో నిర్వచించినట్లు బ్యాంకింగ్ అంటే ''అప్పు యిచ్చే లేదా పెట్టుబడి పెట్టే ఉద్దేశంతో ప్రజల నుండి ద్రవ్య రూపంలో డిపాజిట్లను అంగీకరించి, తిరిగి వాటిని కోరినప్పుడు చెల్లించడం, లేదా చెక్కు ద్వారా గాని, డ్రాఫ్టు ద్వారాగాని లేదా ఆర్డరు ద్వారా గాని లేదా మరో విధంగా గాని ఆ డిపాజిట్లను ఉపసంహరించుకొనే సౌకర్యాన్ని కల్పించడం''. బ్యాంకింగ్ వ్యాపారాన్ని సాగించే కంపెనీలను బ్యాంకింగ్ కంపెనీలు అంటారు. ఈ కార్యకలాపానికి అదనంగా చట్టంలోని సెక్షన్ 6లో పేర్కొన్న ఏవేని వ్యాపార స్వరూపాలను కూడా బ్యాంకులు చేపట్టవచ్చును.

బ్యాంకులకు సంబంధించి కొన్ని ముఖ్యమైన న్యాయపరమైన అంశాలున్నాయి. అవి ఖాతా సంవత్సరం, మూలధనం, డివిడెండు, శాసనాత్మక రిజర్వు, నగదు రిజర్వులకు సంబంధించినవి. బ్యాంకులు అనేక సహాయక పుస్తకాలను నిర్వహిస్తాయి. వాటిలో ముఖ్యమైనవి: స్వీకరించే షరాబు కౌంటర్ నగదు పుస్తకం; చెల్లించే షరాబు కౌంటర్ నగదు పుస్తకం; పొదుపు బ్యాంకు, కరెంటు, రికరింగ్, ఫిక్సెడ్ డిపాజిట్ ఖాతాల ఆవర్జాలు; పెట్టుబడి ఆవర్జా. ఖాతా పుస్తకాలకు సంబంధించి నగదు పుస్తకం, సాధారణ ఆవర్జా ప్రధాన పుస్తకాలు. నగదు పుస్తకం పైన పేర్కొన్న రెండు సహాయక నగదు పుస్తకాల సారాంశాన్ని కల్గియుంటుంది. సహాయక ఆవర్జాలు, పైన సహాయక పుస్తకాలలో వుండనటువంటి రాబడి ఖాతాలు, ఆస్తుల ఖాతాలకు సంబంధించిన నియంత్రణ ఖాతాలను సాధారణ ఆవర్జా కల్గియుంటుంది.

బ్యాంకులు వాటి ఆవర్జా ఖాతాలను, ప్రత్యేకంగా ఖాతాదార్ల వ్యక్తిగత ఖాతాలను ఎప్పటికప్పుడు తాజాగా ఉంచాలి. అందువలన, ప్రతి వ్యవహారం జరిగిన వెంటనే దానిని ఆవర్జాలో నమోదు చేయాలి. ఇందుకుగాను బ్యాంకులు అనుసరించే విధానాన్ని 'చీటీ ద్వారా ఆవర్జా నమోదు' అంటారు. ఈ విధానానికి ఖాతాదార్లు నింపే చీటీలే ఆధారం. వ్యక్తిగత ఖాతాలలో రోజువారీ

పుస్తకం (Day Book) నుండి కాక, చీటీలు లేదా వోచర్ల నుండి నేరుగా నమోదు చేస్తారు.

బాంకులు ప్రతి సంవత్సరం మార్చి 31న వాటి ఖాతాలను ముగిస్తాయి. చట్టంలోని మూడవ షెడ్యూల్‌లో పొందుపర్చిన నమూనాల ప్రకారం బాంకులు ఆస్తి అప్పుల పట్టీ, లాభనష్టాల ఖాతాను తయారుచేయాల్సి ఉంటుంది. ఈ నమూనాలలో ఆస్తి అప్పుల పట్టీకి ఫారం 'ఏ'; లాభనష్టాల ఖాతాకు ఫారం 'బి'; పదహారు షెడ్యూల్స్ కల్పియున్నవి. ఈ షెడ్యూల్స్ కూడా ముగింపు లెక్కల అంతర్భాగంగా పరిగణించాలి. వీటిలో మొదటి పన్నెండు ఆస్తి అప్పుల పట్టీకి సంబంధించినవి కాగా, మిగతా నాల్గు లాభనష్టాల ఖాతాకు చెందినవి. అవి 1-మూలధనం, 2-రిజర్వులు, మిగులు, 3-డిపాజిట్లు, 4-ఋణాలు, 5-ఇతర ఋణ బాధ్యతలు, ఏర్పాట్లు, 6-నగదు, రిజర్వు బాంకు వద్ద ఉన్న నిల్వలు, 7-బాంకుల వద్ద ఉన్న నిల్వలు, అడిగిన వెంటనే తక్కువ కాల వ్యవధితో వసూలయ్యే ద్రవ్యం, 8-పెట్టుబడులు, 9-అడ్వాన్సులు 10-స్థిరాస్తులు, 11-ఇతర ఆస్తులు, 12-అగంతుక ఋణ బాధ్యతలు, 13-ఆర్జించిన వడ్డీ, 14-ఇతర ఆదాయాలు, 15-ఖర్చుచేసిన వడ్డీ, చివరగా 16-నిర్వహణ ఖర్చులు.

## 25.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి సమాధానాలు

1. అప్పు ఇచ్చే లేదా పెట్టుబడి పెట్టే ఉద్దేశంతో ప్రజల నుండి ద్రవ్య రూపంలో డిపాజిట్లను అంగీకరించి, వాటిని తిరిగి కోరినప్పుడు చెల్లించడం, లేదా చెక్కు ద్వారాగాని, డ్రాఫ్టు ద్వారాగాని లేదా ఆర్డరు ద్వారాగాని, లేదా మరోవిధంగా గాని ఆ డిపాజిట్లను ఉపసంహరించుకొనే సౌకర్యాన్ని కల్పించడం.

2. (i) ద్రవ్యాన్ని ఋణాలుగా స్వీకరించడం లేదా సేకరించడం.

   (ii) బిల్లులు, హుండీలు, ప్రామిసరీ నోట్లు, ఇతర పత్రాలను తయారుచేయడం, అంగీకరించడం, డిస్కౌంటు చేయడం, కొనడం, అమ్మడం, వసూలు చేయడం.

   (iii) పరపతి పత్రాలు, ప్రయాణీకుల చెక్కులు, సర్క్యులర్ నోట్లను జారీచేయడం.

   (iv) విదేశీ బాంకు నోట్లతో సహా, విదేశీ మారకాన్ని కొనడం, అమ్మడం.

   (v) రక్షణ డిపాజిట్ సౌకర్యాలను కల్పించడం.

BRAOU

3. బాంకు నిర్వహించే ప్రధాన పుస్తకాలు: (i) నగదు పుస్తకం (ii) సాధారణ ఆవర్జా. స్వీకరించే షరాబు కౌంటర్ నగదు పుస్తకం, చెల్లింపు చేసే షరాబు కౌంటర్ నగదు పుస్తకాల సారాంశాన్ని ఈ ప్రధాన నగదు పుస్తకం కల్గియుంటుంది. సాధారణ ఆవర్జాలో సహాయక ఆవర్జాలను, సహాయక పుస్తకాలలో లేని ఖర్చులు, ఆస్తుల ఖాతాలకు నియంత్రణ ఖాతాలు ఉంటాయి.

4. ఖాతాదార్లు చెల్లించిన నగదుకు, ఖాతాదార్లకు బాంకు చెల్లించిన నగదుకు సంబంధించి ఎప్పటికప్పుడు నమోదు చేయడానికి బాంకులు 'చీటీల ద్వారా నమోదు పద్ధతి'ని అనుసరిస్తాయి. ఖాతాదార్లు నింపిన చీటీల నుండి నేరుగా వారి వ్యక్తిగత ఖాతాలలో నమోదులు చేస్తారు. ఈ విధానం ద్వారా త్వరితంగా, సరియైన విధంగా వ్యవహారాలు నమోదు చేయబడతాయి.

## ఫారం 'బి'

### లాభనష్టాల ఖాతా నమూనా

**31-3------తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల ఖాతా**

(రూ. '000)

| | షెడ్యూల్ | 31-3------తో అంతమయ్యే (ప్రస్తుత) సంవత్సరానికి | 31-3------తో అంతమయ్యే (గత) సంవత్సరానికి |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| **ఆదాయం** | | | |
| ఆర్జించిన వడ్డీ | 13 | — | — |
| ఇతర ఆదాయం | 14 | — | — |
| మొత్తం | | XXX | XXX |
| **ఖర్చులు** | | | |
| ఖర్చుచేసిన వడ్డీ | 15 | — | — |
| నిర్వహణా ఖర్చులు | 16 | — | — |
| ఏర్పాట్లు, అగంతకాలు (Provisions and Contingencies) | | — | — |
| మొత్తం | | XXX | XXX |
| I. **లాభం/నష్టం** | | | |
| ప్రస్తుత సంవత్సరపు నికర లాభం/నష్టం (—) | | — | — |
| ముందుకు తీసుకువచ్చిన లాభం/నష్టం (—) | | — | — |
| మొత్తం | | XXX | XXX |
| IV. **వినియోగితాలు** | | | |
| శాసనాత్మక రిజర్వుకు మళ్ళింపు | | — | — |
| ఇతర రిజర్వులకు మళ్ళింపు | | — | — |
| ప్రభుత్వానికి బదిలీ/ ప్రతిపాదిత డివిడెండు | | — | — |
| ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళించిన నిల్వ | | — | — |
| మొత్తం | | XXX | XXX |

BRAOU

6. షెడ్యూల్స్: 1-మూలధనం; 2-రిజర్వులు, మిగులు; 3-డిపాజిట్లు; 4-ఋణాలు; 5-ఇతర ఋణ బాధ్యతలు, ఏర్పా 6-నగదు, రిజర్వు బాంకు వద్ద ఉన్న నిల్వ; 7-బాంకుల వద్ద ఉన్న నిల్వలు కోరిన వెంటనే, అతి స్వల్ప వ్యవ వసూలయ్యే ద్రవ్యం; 8-పెట్టుబడులు; 9-అడ్వాన్సులు; 10-స్థిరాస్తులు; 11-ఇతర ఆస్తులు; 12-అగంతుక బ బాధ్యతలు; 13-ఆర్జించిన వడ్డీ; 14-ఇతర ఆదాయాలు; 15-ఖర్చుచేసిన వడ్డీ, చివరగా 16-నిర్వహణ ఖర్చులు.

7. లాభనష్టాల ఖాతాకు సంబంధించిన షెడ్యూళ్ళు: **ఆదాయం** - షెడ్యూల్ 13 - ఆర్జించిన వడ్డీ; 14 - ఇతర ఆదాయా **ఖర్చులు** - షెడ్యూల్ 15 - ఖర్చుచేసిన వడ్డీ; షెడ్యూల్ 16 - నిర్వహణ ఖర్చులు.

8. **షెడ్యూల్ 2 - రిజర్వులు, మిగులు**

(రూ. '00

| | | 31-3------ నాడు (ప్రస్తుత సంవత్సరం) | 31-3------ నా (గత సంవత్సర |
|---|---|---|---|
| I. | శాసనాత్మ రిజర్వు: | | |
| | ప్రారంభపు నిల్వ | | |
| | ఈ సంవత్సరంలో చేర్పులు | | |
| | ఈ సంవత్సరంలో తగ్గింపులు | | |
| II. | మూలధన రిజర్వు: | | |
| | ప్రారంభపు నిల్వ | | |
| | ఈ సంవత్సరంలో చేర్పులు | | |
| | ఈ సంవత్సరంలో తగ్గింపులు | | |
| III. | వాటా ప్రీమియం: | | |
| | ప్రారంభపు నిల్వ | | |
| | ఈ సంవత్సరంలో చేర్పులు | | |
| | ఈ సంవత్సరంలో తగ్గింపులు | | |
| IV. | రాబడి, ఇతర రిజర్వులు: | | |
| | ప్రారంభపు నిల్వ | | |
| | ఈ సంవత్సరంలో చేర్పులు | | |
| | ఈ సంవత్సరంలో తగ్గింపులు | | |
| V. | లాభనష్టాల ఖాతాలోని నిల్వ | | |
| | మొత్తం (I,II,III,IV&V) | XXX | XXC |

BRAOU

## షెడ్యూల్ 16 - నిర్వహణ ఖర్చులు

(రూ. '000)

| | 31-3------తో అంతమయ్యే (ప్రస్తుత) సంవత్సరం | 31-3------తో అంతమయ్యే (గత) సంవత్సరం |
|---|---|---|
| ఉద్యోగస్థులకు చెల్లింపులు, ఏర్పాట్లు | | |
| అద్దె, పన్నులు, లైటింగ్ | | |
| ముద్రణ, స్టేషనరీ | | |
| ప్రకటనలు, ప్రచారం | | |
| బాంకు ఆస్తిపై తరుగుదల | | |
| డైరెక్టర్ల ఫీజు, భత్యాలు, ఖర్చులు | | |
| ఆడిటర్ల ఫీజు, భత్యాలు, ఖర్చులు | | |
| న్యాయసంబంధమైన ఖర్చులు | | |
| పోస్టేజి, టెలిగ్రాంలు, టెలిఫోన్లు, మొదలైనవి | | |
| మరమ్మత్తులు, నిర్వహణ | | |
| భీమా | | |
| ఇతర ఖర్చులు | | |
| మొత్తం | XXX | XXX |

## షెడ్యూల్-2: రిజర్వులు, మిగులు

(రూ. '000)

| | 31-3-1995 నాడు | 31-3-1994 నాడు |
|---|---|---|
| I. శాసనాత్మక రిజర్వు: | | |
| ప్రారంభపు నిల్వ: | 24,83,21 | — |
| II. మూలధన రిజర్వు: | | |
| ప్రారంభపు నిల్వ | 1,89,66,04 | — |
| (+) చేర్పులు | Nil | — |
| | 1,89,66,04 | — |
| (—) లాభనష్టా ఖాతాకు మళ్ళించిన తరుగుదల | 5,55,66 | — |
| | 1,84,10,38 | — |
| III. రాబడి, ఇతర రిజర్వు: | | |
| ప్రారంభ నిల్వ | 16,60,00 | — |
| (—) చేర్పులు | 70,34 | — |
| | 17,30,39 | — |
| మొత్తం (I,II&III) | 226,23,98 | — |

BRAOU

## 25.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో సమాధానం రాయండి:

1. 'బాంకింగ్' పదాన్ని నిర్వచించండి. బాంకింగ్ వ్యాపార స్వరూపాలను పేర్కొనండి.
2. చట్టంలోని ఐదవ షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి అప్పుల పట్టీ, లాభనష్టాల ఖాతాల నమూనాలను ఇవ్వండి.
3. ఊహాత్మక అంకెలతో ఒక బాంకు మాదిరి ముగింపు లెక్కలను చూపండి.

II. కింది వాటికి ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో సమాధానం రాయండి:

1. 'చీటీ ద్వారా నమోదు విధానం' అంటే ఏమిటి?
2. బాంకుల ఖాతా పుస్తకాలను తెల్పండి.
3. బాంకింగ్ వ్యాపారానికి సంబంధించి ముఖ్యమైన న్యాయపరమైన అంశాలను వివరించండి.
4. ఏవేని 5 బాంకింగ్ వ్యాపార స్వరూపాలను పేర్కొనండి.
5. కింది వాటిని వివరించండి:
   (i) నగదు పుస్తకం; (ii) సాధారణ ఆవర్జా.
6 బాంకుల ముగింపు లెక్కలకు సంబంధించి షెడ్యూళ్ళు ఏవి? లాభనష్టాల ఖాతాకు చెందిన షెడ్యూళ్ళను వర్ణించం
7. మూలధనం, స్థిరాస్తుల షెడ్యూళ్ళను చూపండి.
8. ఊహాత్మక అంకెలతో 'అడ్వాన్సులు' షెడ్యూల్‌ను తయారుచేయండి.
9. ఆస్తి అప్పుల పట్టీకి సంబంధించిన ఏవేని రెండు షెడ్యూళ్ళను ఇవ్వండి.
10. లాభనష్టాల ఖాతాలోని ''ఖర్చులు'' అనే శీర్షిక కింద వచ్చే షెడ్యూళ్ళేవి?
11. కింది వివరాల నుండి, 31-3-1995 నాటి షెడ్యూల్ 10 - స్థిరాస్తులను తయారుచేయండి.

| | | (రూ. '00 |
|---|---|---|
| (i) | 31-3-1994 నాటి కౌలుదారీ ఆస్తుల అసలు ధర | Nil |
| | సంవత్సరంలో చేర్పులు | 42,71 |
| | తరుగుదల | 5,32 |
| (ii) | ఆవరణలు (31-3-1994 నాడు అసలు ధర) | 2,24,46,97 |
| | ఈ సంవత్సరంలో చేర్పులు | 96,58 |
| | ఈ సంవత్సరంలో తగ్గింపులు | 93,24 |
| | తరుగుదల | 14,79,15 |
| (iii) | ఇతర స్థిరాస్తులు (ఫర్నిచర్, బిగుంపులతో సహా) | |
| | 31-3-1994 నాటి అసలు ధర | 82,41,64 |
| | ఈ సంవత్సరంలో చేర్పులు | 11,96,27 |
| | ఈ సంవత్సరంలో తగ్గింపులు | 93,56 |
| | ఈనాటి వరకు తరుగుదల | 62,86,46 |

(జవాబు: రూ. 240,68,44 వేల

BRAOU

12. కింది వివరాల నుండి 'SLNS' బాంకు లిమిటెడ్ లాభనష్టాల ఖాతాను 31-3-1995తో అంతమయ్యే సంవత్సరానికి తయారుచేయండి.

(రూ. '000)

| | |
|---|---|
| ఖర్చుచేసిన వడ్డీ | 150,00 |
| ఆర్జించిన వడ్డీ | 650,00 |
| నిర్వహణ ఖర్చులు | 300,00 |
| ఇతర ఆదాయం | 250,00 |
| అగంతుకాలు, ఏర్పాట్లు | 50,00 |
| గత సంవత్సరం నుండి ముందుకు తెచ్చిన లాభం | 180,00 |

(జవాబు: ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళించిన లాభం రూ.500,00 వేలు)

13. కింది వివరాల ఆధారంగా 'C' బాంకు వారి ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపును (Assets side) తయారుచేయండి:

(రూ. '000)

| | | |
|---|---|---|
| i) | స్థిరాస్తులు | 326,19,46 |
| ii) | పెట్టుబడులు | 9277,31,09 |
| iii) | అడ్వాన్సులు | 8284,99,00 |
| iv) | ఇతర ఆస్తులు | 1145,82,21 |
| v) | నగదు, రిజర్వు బాంకు వద్ద నిల్వలు | 3194,84,48 |
| vi) | బాంకుల వద్ద నిల్వలు; అడిగిన వెంటనే, తక్కువ వ్యవధిలో వసూలయ్యే ద్రవ్యం | 754,50,03 |
| vii) | అగంతుక ఋణ బాధ్యతలు | 7070,40,00 |
| viii) | వసూలుకోసం బిల్లులు | 1334,76,23 |

(జవాబు: ఆస్తుల మొత్తం రూ. 22983,66,27 వేలు)

14. కింది నిల్వల నుండి 'పీపుల్స్ బాంకు' ఆస్తి అప్పుల పట్టీలోని 31-3-1995 నాటి మూలధనం, అప్పుల వైపును తయారుచేయండి.

(రూ. '000)

| | | |
|---|---|---|
| i) | మూలధనం | 1333,60,00 |
| ii) | ఇతర ఋణ బాధ్యతలు, ఏర్పాట్లు | 985,20,13 |
| iii) | ఋణాలు | 763,66,37 |
| iv) | రిజర్వులు, మిగులు | 226,23,98 |
| v) | డిపాజిట్లు | 12686,91,87 |

(జవాబు: రూ. 15995,62,35 వేలు)

BRAOU

15. కింద ఇచ్చిన వివరాల నుండి 31-3-1995 నాటి ఒక బాంకు యొక్క ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయండి.

(రూ. '000)

| | | |
|---|---|---|
| i) | వసూలుకోసం బిల్లులు | 621,00,01 |
| ii) | ఇతర ఆస్తులు | 1958,83,99 |
| iii) | మూలధనం | 1075,00,00 |
| iv) | డిపాజిట్లు | 10804,80,64 |
| v) | ఋణాలు | 292,25,36 |
| vi) | నగదు, రిజర్వు బాంకు వద్ద నిల్వలు | 698,48,36 |
| vii) | బాంకుల వద్ద నిల్వలు, పిలిచిన వెంటనే వసూలయ్యే నగదు | 122,50,46 |
| viii) | పెట్టుబడులు | 5340,13,36 |
| ix) | స్థిరాస్తులు | 242,40,08 |
| x) | ఇతర ఋణ బాధ్యతలు, ఏర్పాట్లు | 729,23,43 |
| xi) | అడ్వాన్సులు | 4770,01,93 |
| xii) | అగంతుక ఋణ బాధ్యతలు | 4035,58,62 |
| xiii) | రిజర్వులు, మిగులు | 231,09,25 |

(జవాబు: రూ. 13132,38,68 వేలు)

## 25.10 పదకోశం

1. శాసనాత్మక రిజర్వు: ప్రతి సంవత్సరం లాభం నుంచి 20 శాతం మళ్ళించడం ద్వారా బాంకులు ఏర్పాటు చేసే రిజర్వు.

2. నాన్ బాంకింగ్ ఆస్తులు: ఏ ఆస్తుల సెక్యూరిటీపై అయితే, అప్పులిచ్చి యుండి ఆ అప్పులను తిరిగి చెల్లించనప్పుడు స్వాధీనం చేసుకొన్న ఆస్తులు.

3. చీటీ విధానం (Slip System of Posting): ఖాతాదార్ల వ్యక్తిగత ఖాతాలలో ఖాతాదార్లే పూర్తిచేసిన చీటీ (slips) లు/వోచర్ల నుండి నేరుగా నమోదు చేసే పద్ధతి

BRAOU

# భాగం - 26: బాంకు ఖాతాలు - II

విషయక్రమం


26.0 ఉద్దేశాలు

26.1 పరిచయం

26.2 ముగింపు లెక్కల సంకలనం (Compilation) కోసం మార్గదర్శకాలు (Guidelines)

26.2.1 ఆస్తి అప్పుల పట్టీ

26.2.2 లాభ నష్టాల ఖాతా

26.3 ప్రధాన అకౌంటింగ్ విధానాలు

26.4 ఖాతాలపై గమనికలు (Notes on Accounts)

26.5 సర్దుబాట్లు (Adjustments)

26.6 ఉదాహరణలు

26.7 సారాంశం

26.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి సమాధానాలు

26.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

26.10 పదకోశం


## 26.0 ఉద్దేశాలు

బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 ప్రకారం బాంకుల ముగింపు లెక్కలను తయారుచేయడాన్ని చర్చించడం ఈ భాగం ఉద్దేశం.

BRAOU

దీనిని పూర్తి చేసిన తర్వాత మీరు :

- ముగింపు లెక్కల సంకలనం కోసం రిజర్వు బాంకు సూచించిన మార్గదర్శకాలను వివరించగలగాలి.
- ప్రధాన అకౌంటింగ్ విధానాల నమూనాను వర్ణించగలగాలి.
- ఖాతాలపై బాంకులు ఇచ్చే గమనికలను వివరించగలగాలి.
- బాంకుల ముగింపు లెక్కలను తయారుచేయగలగాలి.

## 26.1 పరిచయం

ఇంతకు ముందు భాగంలో బాంకులు నిర్వహించే ఖాతా పుస్తకాలను, ముగింపు లెక్కల నమూనాలను గురించి చర్చించాం. ఈ నమూనాల ప్రకారం బాంకులు వాటి ముగింపు లెక్కలను తయారు చేయాలని తెలుసుకొనియున్నాం. దీనికి సంబంధించి ముగింపు లెక్కలను తయారుచేయడానికి రిజర్వు బాంకు కొన్ని మార్గ దర్శకాలను జారీ చేసింది.

బాంకులు ముగింపు లెక్కలను వార్తా పత్రికలలో ప్రచురించడాన్ని మీరు చూచే యుంటారు. మనం ఇంతవరకు వివరించిన నమూనాలకు అదనంగా, బాంకులు, అవి అనుసరించిన ప్రధాన అకౌంటింగ్ విధానాలను, ఖాతాల పై గమనికలను కూడా

వాటి ముగింపు లెక్కలలో భాగంగా బహిర్గతం చేస్తాయి. అంటే బ్యాంకులు అనుసరించిన ప్రధాన అక్కౌంటింగ్ విధానాలను, వాటి ఖాతాలపై గమనికలను కూడా ఇవ్వాల్సియుంటుందన్న మాట. ఈ అంశాలన్నింటిని ఈ భాగంలో వివరించడం జరిగింది. భాగం చివరన ముగింపు లెక్కల తయారీని ఉదాహరణల సహాయంతో వివరించడం జరిగింది.

## 26.2 ముగింపు లెక్కల సంకలనం కోసం మార్గదర్శకాలు

మన దేశంలో బ్యాంకింగ్ రంగంలో ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి రిజర్వు బ్యాంకు, బ్యాంకుల ఆర్థిక పట్టీలను (financial statements) బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టంలో సూచించిన నమూనాల ప్రకారం సంకలనం (compilation) చేయడానికి మార్గదర్శకాలను ఇచ్చింది. ఈ మార్గదర్శకాలను సంగ్రహంగా క్రింద ఇవ్వడం జరిగింది.

### 26.2.1 ఆస్తి అప్పుల పట్టీ

ఆస్తి అప్పుల పట్టీ తయారీకి సంబంధించిన మార్గదర్శకాలు కింది విధంగా ఉన్నాయి. బ్యాంకుల ఆస్తి అప్పుల పట్టీని తయారు చేసే ముందు మీరు వీటిని చదివి, అవగాహన చేసుకోవాల్సి యుంటుంది.

**మూల ధనం :**

(షెడ్యూల్-1)

జాతీయ బ్యాంకుల విషయంలో కేంద్ర ప్రభుత్వం సమకూర్చిన మూలధనాన్ని చూపించాలి.

భారతదేశం బయట నమోదయిన బ్యాంకుల విషయంలో రిజర్వు బ్యాంకు పేర్కొన్నట్లు ప్రారంభపు మూలధనంగా తెచ్చిన మూలధనాన్ని చూపాలి.

ఇతర బ్యాంకుల ( భారతీయ) విషయంలో, అధీకృత; జారీ చేసిన; చందా కట్టిన; పిలిచిన మూలధనాలను ప్రత్యేకంగా చూపించాలి. పిలిచిన మూలధనం నుండి పిలుపులలో బకాయిలను తగ్గించాలి. పిలిచిన మూలధనానికి జప్తుచేసిన వాటాలపై చెల్లించిన మొత్తాన్ని కలుపాలి.

BRAOU

**రిజర్వులు, మిగులు**

(షెడ్యూల్-2)

I. శాసనాత్మక రిజర్వులు : చట్టంలోని 17వ సెక్షన్ లేదా ఏయితర సెక్షన్ ప్రకారంగాని ఏర్పాటు చేసిన రిజర్వును ప్రత్యేకంగా చూపాలి.

II. మూలధన రిజర్వు : మూలధన రిజర్వులో లాభనష్టాల ఖాతా ద్వారా పంపిణీ చేయడానికి స్వేచ్ఛాపూరిత మొత్తంగా భావించేవి కలువవు.
పునర్మూల్యాంకనం పై మిగులును మూలధన రిజర్వుగా భావించాలి.

III. వాటా ప్రీమియం : వాటాల జారీపై ప్రీమియంను ఈ శీర్షిక కింద ప్రత్యేకంగా చూపాలి.

IV. రెవెన్యూ, ఇతర రిజర్వులు : మూలధన రిజర్వులు కాని రిజర్వులు రెవెన్యూ రిజర్వులు. రిజర్వు అనే పదంలో ఆస్తుల పునర్మూల్యాంకనం కోసం లేదా ఆస్తుల విలువలలో తగ్గింపుకు నిలిపి ఉంచిన మొత్తాలు లేదా ఏదేని తెలిసియున్న బాధ్యత కోసం ఏర్పాటు చేసిన నిధి చేరియుండవు.

V. లాభం నిల్వ: వినియోగితాల తర్వాత లాభం నిల్వం. నష్టం విషయంలో దానిని తగ్గింపుగా చూపించవచ్చు.

(వివిధ రకాల రిజర్వులలోని మార్పులను షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా చూపించాలి.)

**డిపాజిట్లు**
(షెడ్యూల్-3)

A. 1) డిమాండు డిపాజిట్లు:

i) బ్యాంకుల నుండి: డిమాండుపై చెల్లించబడే అన్ని బ్యాంకు డిపాజిట్లు

ii) ఇతరుల నుండి: బ్యాంకేతర రంగాల నుండి డిపాజిట్లు దీనిలో కలిసి యుంటాయి. ఓవర్ డ్రాఫ్ట్‌లలో క్రెడిట్ నిల్వలు, నగదు క్రెడిట్ ఖాతాలు, పిలువగానే చెల్లించే డిపాజిట్లు, గడువు మీరిన డిపాజిట్లు, కొనసాగించని కరెంటు ఖాతాలు, గడువు మీరిన కాలిక డిపాజిట్లు, నగదు ధృవపత్రాలు, మొదలైనవి దీని కింద చేర్చబడుతాయి.

2) పొదుపు బ్యాంకు డిపాజిట్లు: నిర్వహించని (inoperative) పొదుపు బ్యాంకు ఖాతాలతో సహా అన్ని పొదుపు బ్యాంకు డిపాజిట్లు.

3) కాల పరిమితి డిపాజిట్లు:

i) బ్యాంకుల నుండి: ఒక నిర్ణీత కాలం తర్వాత చెల్లించబడే అన్ని రకాల బ్యాంకు డిపాజిట్లు దీనిలో కల్సియుంటాయి.

ii) ఇతరుల నుండి: బ్యాంకేతర రంగాల నుండి కాల పరిమితి డిపాజిట్లు దీనిలో కలసి యుంటాయి. ఉదాహరణకు, ఫిక్సెడ్ డిపాజిట్లు, సంచిత డిపాజిట్లు, యాన్యుటీ డిపాజిట్లు, విదేశీ కరెన్సీ నాన్-రెసిడెంటు డిపాజిట్ ఖాతాలు.

B. 1) భారతదేశంలోని బ్రాంచీల డిపాజిట్లు

2) భారతదేశం వెలుపలి బ్రాంచీల డిపాజిట్లు:

ఈ రెండు అంశాల మొత్తం, పై డిపాజిట్ల మొత్తానికి సమానంగా ఉండాలి.

**అప్పులు (Borrowings)**
(షెడ్యూల్-4)

I. భారతదేశంలోని అప్పులు:

BRAOU

| | |
|---|---|
| i) రిజర్వు బ్యాంకు నుండి: | భారతీయ రిజర్వు బ్యాంకు నుండి పొందిన అప్పులు, రీఫైనాన్స్ సౌకర్యం. |
| ii) ఇతర బ్యాంకుల నుండి: | వాణిజ్య బ్యాంకుల నుండి పొందిన అప్పులు, రీఫైనాన్స్ సౌకర్యం. |
| iii) ఇతర సంస్థలు, ఏజెన్సీలు: | భారతీయ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు, భారతీయ ఎగుమతి-దిగుమతి బ్యాంకు, ఇతర సంస్థల నుండి పొందిన అప్పులు, రీఫైనాన్స్ సౌకర్యం. |
| II. భారతదేశం వెలుపలి అప్పులు: | భారతదేశం వెలుపల ఉన్న భారతీయ బ్రాంచీలు నుండి, విదేశీ బ్యాంకు బ్రాంచీల నుండి అప్పులు. |
| పై వాటిలో కలిసియున్న భద్రత ఉన్న అప్పులు: | వీటిని ప్రత్యేకంగా చూపాలి. దీనిలో భద్రత ఉన్న భారతదేశంలోని, భారతదేశం వెలుపలి అప్పులు కల్సియుంటాయి. |

(I,II ల మొత్తం ఆస్తి అప్పుల పట్టీలో చూపే అప్పులతో సమానంగా ఉంటుంది. ఆఫీసుల మధ్య వ్యవహారాలను అప్పులుగా చూపరాదు).

**ఇతర ఋణ బాధ్యతలు, ఏర్పాట్లు**
**(షెడ్యూల్-5)**

| | |
|---|---|
| I. చెల్లింపు బిల్లులు: | డ్రాఫ్టులు, టెలిగ్రాఫిక్ బదిలీలు, ప్రయాణీకుల చెక్కులు, బ్యాంకర్ల చెక్కులు మొదలైనవి దీనిలో కల్సియుంటాయి. |
| II. ఆఫీసుల మధ్య సర్దుబాట్లు (నికరం): | ఆఫీసుల మధ్య సర్దుబాట్లు క్రెడిట్ నిల్వను చూపితే, ఈ శీర్షిక కింద చూపాలి. |
| III. చెల్లించాల్సిన వడ్డీ: | డిపాజిట్లపై సంచితమై, బకాయి పడని వడ్డీ దీనిలో కలిసి యుంటుంది. |
| IV. ఇతరాలు (ఏర్పాట్లతో సహా): | ఆదాయం పన్ను కోసం నికర ఏర్పాటు, సంయాత్మక ఋణాల కోసం మిగులు ఏర్పాటు, అగంతుక నిధులు, ప్రతిపాదిత డివిడెండ్లు, క్లెయిం చేయని డివిడెండ్లు, బకాయి పడ్డ ఖర్చులు, మొదలైనవి దీనిలో చూపబడతాయి. |

**నగదు, రిజర్వు బ్యాంకు వద్ద నిల్వలు**
**(షెడ్యూల్-6)**

చేతిలోని నగదులో విదేశీ కరెన్సీ నోట్లు కల్సియుంటాయి. విదేశీ బ్రాంచీల కరెన్సీ కూడా కలిసి యుంటుంది.

BRAOU

**బాంకుల వద్ద ఉన్న, పిలువగానే తక్కువ వ్యవధిలో వచ్చే ద్రవ్యం**
(షెడ్యూల్-7)

భారతదేశంలో: ఇందులో భారతదేశంలోని బాంకుల వద్ద ఉన్న నిల్వలన్నీ చూపబడుతాయి. కరెంటు ఖాతాలలో, డిపాజిట్ ఖాతాలలో ఉన్న నిల్వలను ప్రత్యేకంగా చూపాలి.

పిలువగానే తక్కువ వ్యవధిలో వచ్చే ద్రవ్యంలో 15 రోజులు లేదా 15 రోజుల కంటె తక్కువ వ్యవధి నోటీసు ద్వారా వసూలయ్యే డిపాజిట్లు చేరి యుంటాయి. నీటిని బాంకుల మధ్యని పిలుపు ద్రవ్య మార్కెట్ (inter-bank call money market) లో అప్పులుగా ఇస్తారు.

భారతదేశం వెలుపల: భారతదేశం వెలుపలి విదేశీ బాంకుల బ్రాంచీలు, విదేశాలలో ఉండే భారతీయ బ్రాంచీల వద్ద ఉన్న నిల్వలు దీనిలో చూపాలి. కరెంటు ఖాతాలు, డిపాజిట్ ఖాతాలలో ఉన్న మొత్తాలను విడివిడిగా చూపాలి.

**పెట్టుబడులు**
(షెడ్యూల్-8)

i) ప్రభుత్వ సెక్యూరిటీలు: నీటిలో కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలు, ట్రెజరీ బిల్లులు కల్సియుంటాయి. నీటిని పుస్తక విలువలకు చూపించాలి. పుస్తక విలువకు, మార్కెట్ విలువకు మధ్యన ఉన్న వ్యత్యాసాన్ని ఆస్తి అప్పుల పట్టీకి గమనికలలో చూపాలి.

ii) ఇతర ఆమోదిత సెక్యూరిటీలు: చట్టం ప్రకారం ఆమోదిత సెక్యూరిటీలుగా పరిగణించే ప్రభుత్వేతర సెక్యూరిటీలు.

iii) వాటాలు: పైన (ii) లో కలుపని కంపెనీలు, కార్పొరేషన్ల వాటాలలోని పెట్టుబడులు.

iv) డిబెంచర్లు, బాండ్లు: పైన (ii) లో కలుపని కంపెనీలు, కార్పొరేషన్ల బాండ్లు, డిబెంచర్లలోని పెట్టుబడులు.

v) అనుబంధ/ఉమ్మడి సంస్థలలో పెట్టుబడి: అనుబంధ కంపెనీలలో, ఉమ్మడి సంస్థలలో పెట్టిన పెట్టుబడిని దీనిలో చూపాలి.

vi) ఇతరాలు: బంగారం, వాణిజ్య పేపర్లు మొదలైన ఇతర పెట్టుబడులు.

**అడ్వాన్సులు**
**(షెడ్యూల్-9)**

సెక్షన్ 'ఎ': భారతదేశంలో, భారతదేశం వెలుపల (హామీ ఉన్న; హామీ

BRAOU

లేని) రావాల్సిన బాకీలను, వాటికోసం చేసిన ఏర్పాట్లను తీసివేసి, షెడ్యూల్‌లో పేర్కొన్నట్లు మూడు శీర్షికలు కింద చూపించాలి.

సెక్షన్ 'బి': (i) కనిపించే ఆస్తుల ద్వారా భద్రత ఉన్న (భారతదేశంలోని, భారతదేశం వెలుపల) అన్ని అడ్వాన్సులు; (ii) బ్యాంకు/ప్రభుత్వ హామీ ఉన్న అడ్వాన్సులు (భారతదేశంలోని, భారతదేశం వెలుపలి), (iii) పైన (i), (ii) లో వర్గీకరించని భద్రతలేని అడ్వాన్సులను ఇచ్చట చూపాలి.

(సెక్షన్ 'ఎ' మొత్తం, సెక్షన్ 'బి' మొత్తంతో సమానంగా ఉండాలి.)

సెక్షన్ 'సి': ఈ సెక్షన్ కింద అడ్వాన్సులను షెడ్యూల్ నమూనాలో చూపించినట్లు 'భారతదేశంలో', 'భారతదేశం వెలుపల'గా వర్గీకరించబడతాయి.

('ఎ', 'బి', 'సి'ల మొత్తాలు సమానంగా ఉంటాయి.)

**స్థిరాస్తులు**
**(షెడ్యూల్-10)**

**ఆవరణలు:** బ్యాంకులు పూర్తిగాగాని, కొంతమేరకు గాని సొంతంగా వ్యాపారం కోసం కల్గియున్న ఆవరణలను, షెడ్యూల్ నమూనాలో పేర్కొన్నట్లు ఇందులో చూపాలి.

BRAOU

**ఇతర స్థిరాస్తులు:** మోటారు వాహనాలు, ఆవరణలు మినహాయించి ఫర్నిచర్, బిగింపుల (Fixtures) తో సహా ఇతర స్థిరాస్తులను షెడ్యూల్‌లో పేర్కొన్న మాదిరిగా చూపాలి.

**ఇతర ఆస్తులు**
**(షెడ్యూల్-11)**

I. **ఆఫీసుల మధ్య సర్దుబాట్లు (నికర):** హెడ్డాఫీసు, బ్రాంచీల మధ్య, అదే విధంగా వివిధ బ్రాంచీల మధ్య అనేక వ్యవహారాలు జరుగుతాయి. ఈ వ్యవహారాలకు సంబంధించి నివేదికలను నియతి కాలికంగా హెడ్డాఫీసుకు పంపడం జరుగుతుంది. తద్వారా హెడ్డాఫీసు పుస్తకాలలో అవసరమైన సర్దుబాట్లు చేయడం జరుగుతుంది. అయితే, ఆర్థిక సంవత్సరం చివరి రోజున కొన్ని వ్యవహారాలు సర్దుబాటు కాక మిగిలి యుండవచ్చును. అందువలన బ్రాంచి ఖాతా కొంత నిల్వను చూపుతుంది. ఆ నిల్వ (అన్నింటి మొత్తం) డెబిట్ నిల్వను చూపుతుంటే, ఈ

శీర్షిక కింద చూపాలి. ఒకవేళ క్రెడిట్ నిల్వ చూపుతుంటే 'ఇతర బాధ్యతలు, ఏర్పాట్లు' షెడ్యూల్-5 కింద చూపాలి.

II. రావల్సిన (ప్రాప్తించిన వడ్డీ): పెట్టుబడులు, అడ్వాన్సులపై ప్రాప్తించి, బకాయి పడని వడ్డీ; బకాయి పడి, వసూలు కాని వడ్డీలను ఈ శీర్షిక కింద చూపాలి. సాధారణంగా వసూలయ్యే వడ్డీనే ఈ శీర్షిక కింద చూపాలి.

III. ముందుగా చెల్లించిన/ మూలంలో తగ్గించిన పన్ను: సంబంధిత పన్ను ఏర్పాట్లతో భర్తీ (set-off) కాని మేరకు ఈ అంశాలను ఈ శీర్షిక కింద చూపాలి.

IV. స్టేషనరీ, స్టాంపులు: పెద్ద మొత్తంలో కొనుగోలు చేసిన సెక్యూరిటీ పేపరు, విడి కాగితాలు, మొదలైన వాటిని క్వాసి ఆస్తులు **(Quasi assets)** గా చూపించి కొన్ని సంవత్సరాలలో రద్దు చేసే వాటిని ఈ శీర్షిక కింద చూపాలి.

V. నాన్-బాంకింగ్ ఆస్తులు: క్లెయిమ్‌లను సంతృప్తి పరచడానికి గాను సేకరించిన స్థిరాస్తులు/కనిపించే ఆస్తులను దీని కింద చూపాలి.

VI. ఇతరాలు: క్లియరింగ్ అంశాలు, ఆస్తులకు చేర్పులను సూచించే డెబిట్ అంశాలు, సర్దుబాటు చేయని ఋణ బాధ్యతలలోని తగ్గింపు, బాంకు సిబ్బందికి బాంకు, యజమానిగా యిచ్చిన అడ్వాన్సులు, వడ్డీ కాకుండా ప్రాప్తించిన ఇతర ఆదాయం, మొదలైన అంశాలను దీనిలో కలుపుతారు.

BRAOU

**అగంతుక ఋణ బాధ్యతలు (షెడ్యూల్-12)**

పాక్షికంగా చెల్లింపు చేసిన వాటాలు, డిబెంచర్లు, మొదలైనవి; బకాయి పడ్డ ఫార్‌వార్డ్ ఎక్చేంజి కాంట్రాక్టులు; భారతదేశంలో, భారతదేశం వెలుపల కాన్‌స్టిట్యుయెంట్స్ **(Constituents)** కు ఇచ్చిన హామీలు; అంగీకారాలు; ఎండార్స్‌మెంట్లు, ఇతర బాధ్యతలు (పరపతి పత్రాలు, ఖాతాదార్ల తరపున బాంకు అంగీకరించిన బిల్లులు, ఎండార్స్‌మెంట్లు); సంచిత డివిడెండ్ల బకాయిలు; చందాపూచీ కాంట్రాక్టుల కింద రీ డిస్కౌంటు చేసిన బిల్లులు; మొదలైన వాటిని బాంకుల అగంతుక బాధ్యతలుగా చూపుతారు.

వసూలు కొరకు బిల్లులు (Bills for Collection): వసూలులో ఉండి, సర్దుబాటు చేయబడని డ్రాఫ్టులు లేదా

బిల్లులను ఆస్తి అప్పుల పట్టీలో కింది భాగాన చూపాలి.

**అవగాహన ప్రశ్న - 1**

ఆస్తి అప్పుల పట్టీలో బాంకుల మూలధనాన్ని ఏవిధంగా చూపిస్తారు?

**అవగాహన ప్రశ్న - 2**

''పెట్టుబడులు'' అనే అంశాన్ని ఆస్తి అప్పుల పట్టీలో నీవు ఏవిధంగా చూపిస్తావు?

**అవగాహన ప్రశ్న - 3**

బాంకుల అగంతుక బాధ్యతలను పేర్కొనండి.

BRAOU

**అవగాహన ప్రశ్న - 4**

ఆఫీసుల మధ్యన సర్దుబాట్లు అంటే ఏమిటి? అవి ఏవిధంగా చూపబడుతాయి?

## 26.2.2. లాభనష్టాల ఖాతా

బాంకుల లాభనష్టాల ఖాతాకు సంబంధించి రిజర్వు బాంకు సూచించిన మార్గదర్శకాలు కింది విధంగా ఉన్నాయి. లాభనష్టాల ఖాతాకు సంబంధించి వివిధ అంశాలలో చేర్చాల్సిన విషయాలను వీటి నుండి గమనించవచ్చు.

**ఆర్జించిన వడ్డీ**
**(షెడ్యూల్ - 13)**

I. అడ్వాన్సులు, బిల్లులపై వడ్డీ/డిస్కౌంటు: బకాయి పడ్డ వడ్డీతో సహా, అప్పులు, అడ్వాన్సులపై అన్ని రకాల వడ్డీ దీనిలో చేరుతుంది.

II. పెట్టుబడులపై వడ్డీ: పెట్టుబడుల నుండి వడ్డీ, డివిడెండ్ల రూపంలో వచ్చే అన్ని రకాల ఆదాయం.

III. రిజర్వు బ్యాంకు, ఇతర బ్యాంకుల వద్ద ఉన్న నిల్వలపై వడ్డీ: దీనిలో రిజర్వు బ్యాంకు/ఇతర బ్యాంకులలో ఉన్న నిల్వలపై, పిలుపు ఋణాలు, ద్రవ్య మార్కెట్ ప్లేస్‌మెంట్స్‌పై వచ్చే వడ్డీ చేర్చబడుతుంది.

IV. ఇతరాలు: పై శీర్షికలలో చూపని వడ్డీ/డిస్కౌంటు దీని కింద చూపుతారు.

**ఇతర ఆదాయాలు**
**(షెడ్యూల్ - 14)**

I. కమీషన్: వసూళ్ళపై వచ్చే కమీషన్, చెల్లింపులు/బదిలీలపై కమీషన్, బ్రోకరేజి మొదలైన సేవలపై వచ్చే పారితోషికాలు చేరియుంటాయి.

II;III;IV పెట్టుబడుల అమ్మకంపై, పునర్మూల్యాంకనంపై లాభం, భవనాలు, ఇతర ఆస్తుల అమ్మకంపై లాభం: వీటిలో నికర మొత్తాన్ని మాత్రమే చూపాలి. ఒకవేళ, అది నష్టమైతే, తగ్గింపుగా చూపాలి.

V. వినిమయ వ్యవహారాలపై లాభం: విదేశీ మారక వ్యవహారంలో లాభం/నష్టం; విదేశీ మారక రూపంలో ఆర్జించిన అన్ని ఆదాయాలు, వడ్డీ మినహా విదేశీ మారక వ్యవహారాలపై వచ్చే ఛార్జీలు, కమీషన్. నికర స్థితిని మాత్రమే చూపాలి. ఒకవేళ నష్టం అయితే, తగ్గింపుగా చూపాలి.

VI. చిల్లర ఆదాయాలు: దీనిలో గిడ్డంగుల అద్దె, బ్యాంకు ఆస్తులపై ఆదాయం, సెక్యూరిటీ ఛార్జీలు, మొదలైనవి చేరియుంటాయి.

**చెల్లించిన వడ్డీ**
**(షెడ్యూల్ - 15)**

అన్ని రకాల డిపాజిట్లపై చెల్లించిన వడ్డీ: అన్ని రకాల

BRAOU

ఋణాలు, రిజర్వు బాంకు, ఇతర సంస్థల నుండి రీఫైనాన్స్‌పై వడ్డీ. పార్టిసిపేషన్ సర్టిఫికేట్ల (Participation Certificates) పై వడ్డీ, చెల్లించిన అపరాధపు వడ్డీ మొదలైన అన్ని ఇతర చెల్లింపులను షెడ్యూల్‌లో చూపినట్లు 'ఇతరాల' కింద చూపాలి.

## నిర్వహణ ఖర్చులు (Operating Expenses) (షెడ్యూల్-16)

| | | |
|---|---|---|
| I. | ఉద్యోగులకు చెల్లింపులు, ఏర్పాట్లు: | దీనిలో స్టాఫ్ జీతాలు/వేతనాలు, భత్యాలు, బోనస్, ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, గ్రాట్యుటీ, మెడికల్ అలవెన్సు మొదలైనవి చేరుతాయి. |
| II. | అద్దె, పన్నులు, లైటింగ్: | చెల్లించిన అద్దె, మున్సిపల్, ఇతర పన్నులు (ఆదాయం పన్ను, వడ్డీ పన్ను మినహా), విద్యుచ్ఛక్తి ఛార్జీలు, మొదలైనవి. |
| III. | ముద్రణ, స్టేషనరీ: | బాంకు ఉపయోగించిన పుస్తకాలు, నమూనాలు, స్టేషనరీ, ఇతర ముద్రణ ఛార్జీలు దీనిలో చూపిస్తారు. |
| IV. | ప్రకటన, పబ్లిసిటీ | పబ్లిసిటీ విషయం ముద్రిత ఖర్చులతో సహా ప్రకటనలు, పబ్లిసిటీ కోసం పెట్టిన ఖర్చులు. |
| V. | తరుగుదల: | బాంకు సొంత ఆస్తి, మోటారు కార్లు, ఇతర వాహనాలు, ఫర్నిచర్, విద్యుత్ బిగింపులు, కౌలుదారీ ఆస్తులు, నాన్-బాంకింగ్ ఆస్తులు, మొదలైన వాటిపై తరుగుదల. |
| VI,VII. | డైరెక్టర్ల మరియు ఆడిటర్ల ఫీజు, భత్యాలు, ఇతర ఖర్చులు: | వారికి సంబంధిత ఖర్చులు. |
| VIII. | న్యాయ సంబంధమైన ఖర్చులు: | న్యాయ సేవలకు గాను చెల్లించిన/తిరిగి భర్తీ చేసిన ఖర్చులు. |
| IX. | పోస్టేజి, టెలిగ్రాములు, టెలిఫోన్లు, మొదలైనవి.: | సంబంధిత ఖర్చులన్నీ. |
| X. | బీమా: | దీనిలో బీమా ఛార్జీలు, బీమా ప్రీమియంలు కలిసి యుంటాయి. |
| XI. | ఇతర ఖర్చులు: | దీనిలో లైసెన్సు ఫీజు, డొనేషన్లు, పత్రికలకు చందాలు, రవాణా ఖర్చులు మొదలైన ఖర్చులు (పై అంశాలలో చూపనివి) కలిసి యుంటాయి. |
| | ఏర్పాట్లు, అగంతుకాలు: (Provisions and Contingencies): | రాని, సంశయాత్మక బాకీల కొరకు; పన్ను కొరకు, |

BRAOU

పెట్టుబడులో వెళోవెళో తగ్గుదలకు ఏర్పాటు చేసిన ఏర్పాట్లు, అగంతుకాలకు, ఇతర సంబంధిత అంశాలకు చేసిన బదిలీలు దీనిలో చూపుతారు.

అవగాహన ప్రశ్న - 5

'ఆర్జించిన వడ్డీ' శీర్షికలో చేర్చే అంశాలను పేర్కొనండి.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

## 26.3 ప్రధాన అక్కౌంటింగ్ విధానాలు (Principal Accounting Policies)

బ్యాంకులు వాటి ఆర్థిక పరిస్థితి నిజ స్వరూపాన్ని తెలియపర్చే ఉద్దేశంతో, వాటి ఆర్థిక నివేదికలలో ఖాతాలపై గమనికలతో సహా, ముఖ్య కార్యకలాపాలకు సంబంధించి ప్రధాన అక్కౌంటింగ్ విధానాలను బహిర్గతం చేయాలి. ప్రధాన అక్కౌంటింగ్ విధానాలను బహిర్గతం చేయడానికి రిజర్వు బ్యాంకు ఒక నమూనా (Specimen form) ను జారీ చేసింది. అయినప్పటికీ, బ్యాంకులు వాటి అవసరాలకు అనుగుణంగా తగిన మార్పులను చేసుకోవచ్చు. ఈ విధానాలను షెడ్యూల్-17గా పొందుపర్చవచ్చును.

BRAOU

### అక్కౌంటింగ్ విధానాల నమూనా

అక్కౌంటింగ్ విధానాల నమూనా కింది విధంగా ఉంది. ముఖ్య కార్యకలాపాలకు సంబంధించి బ్యాంకులు బహిర్గతం చేయాల్సిన అక్కౌంటింగ్ విధానాలను ఇది సూచిస్తుంది. అవి:

**1. సాధారణమైన (General)**

ఆర్థిక నివేదికలు 'హిస్టారికల్ కాస్ట్' (Historical Cost) ఆధారంగా, దేశంలోని చట్టపరమైన ఏర్పాట్లు, అమలులో ఉన్న ఆచరణల కనుగుణంగా తయారు చేయడమైంది.

**2. విదేశీ మారకం ఇమిడి యుండే వ్యవహారాలు**

(a) ద్రవ్యత్వపు ఆస్తులను, అప్పులను సంవత్సర చివరన ఉండే ఎక్చేంజి రేట్ల ప్రకారం మార్చి చూపడం జరిగింది. ద్రవ్యేతర ఆస్తులు హిస్టారికల్ కాస్ట్ ప్రకారం పుస్తకాలలో చూపబడినవి.

(b) భారతదేశంలోని బ్రాంచీలకు సంబంధించిన ఆదాయ, వ్యయ వ్యవహారాలు, అవి జరిగిన తేదీన ఉన్న ఎక్చేంజి రేట్ల ప్రకారం చూపబడినవి. అయితే, విదేశీ బ్రాంచీల విషయంలో సంవత్సర చివరన ఉన్న ఎక్చేంజి రేట్ల ప్రకారం చూపబడినవి.

(c) నిలిచియున్న కాంట్రాక్టు (Pending contracts) లకు సంబంధించి లాభం లేదా నష్టాన్ని లెక్కలోనికి తీసుకోవడం జరిగింది.

కట్టడం జరిగింది.

(ii) ప్రస్తుత పెట్టుబడులపై రూ......... ల తరుగుదల మొత్తం ఏర్పాట్లు, అగంతుకాలలో కలసియున్నది.

(iii) భారత ప్రభుత్వ సెక్యూరిటీలలోని పెట్టుబడి పుస్తక విలువ, మార్కెట్ విలువ కంటె రూ.......... లు ఎక్కువగా ఉంది.

7. అడ్వాన్సులు: ఆచరణలో లేని (non-performing) ఆస్తులకు సంబంధించి ఏర్పాటు, రిజర్వు బాంకు మార్గదర్శకాల మేరకు, చేయడం జరిగింది.

## 26.5 సర్దుబాట్లు (Adjustments)

ముగింపు లెక్కలను తయారుచేసేటప్పుడు కొన్ని అంశాలకు సంబంధించి సర్దుబాట్లను చేయాల్సి ఉంటుంది. వీటిలో కొన్ని ముఖ్యమైన వాటిని గురించి కింద చర్చించడమైంది.

1. శాశనాత్మక రిజర్వు (Statutory Reserve): మనం ఇంతకు ముందే చర్చించినట్లు బాంకులు ప్రతి సంవత్సరం డివిడెండు ప్రకటించే ముందు లాభాల నుండి 20 శాతంను శాసనాత్మక రిజర్వుకు మళ్ళించాలి.

దీనిని లాభనష్టాల ఖాతాలో వినియోగితాల (Appropriations) కింద శాసనాత్మక రిజర్వుకు మళ్ళింపుగా చూపించి, ఆస్తి అప్పుల పట్టీలో షెడ్యూల్ 2 'రిజర్వు, మిగులు' కింద శాసనాత్మక రిజర్వు ప్రారంభపు నిల్వకు కలపాలి.

2. పన్నుకోసం ఏర్పాటు (Provision for taxation): దీనిని 'ఏర్పాట్లు, అగంతుకాల'కు కలిపి, లాభనష్టాల ఖాతాలో చూపాలి. 'ఏర్పాట్లు, అగంతుకాల'కు ప్రత్యేకంగా షెడ్యూల్ లేనందున లెక్కింపు వివరాలలో (Working notes) ఈ కూడికను చూపాలి. ఆ తర్వాత దానిని ఆస్తి అప్పుల పట్టీలో షెడ్యూల్ 5 - 'ఇతర ఋణాలు, ఏర్పాట్ల' కింద శీర్షిక 'ఇతరాలు (ఏర్పాట్లతో సహా)' కింద చూపాలి. అయితే, ఈ అంశాన్ని ఆస్తి అప్పుల పట్టీలో బహిర్గతం చేయరాదు. దీనిని ఇతర అంశాలకు లెక్కింపు వివరాలలో కలిపి, నికర మొత్తాన్ని మాత్రమే ఆస్తి అప్పుల పట్టీలో చూపాలి.

3. సంశయాత్మక బాకీలకు ఏర్పాటు (Provision for doubtful debts). దీనిని కూడా ఖాతాలలో బహిర్గతం చేయరాదు. దీనిని లెక్కింపు వివరాలలో ఇతర అంశాలతోపాటు ఏర్పాట్లు, అగంతుకాలకు కలిపి లాభనష్టాల ఖాతాలో ఖర్చు శీర్షిక కింద చూపాలి. ఆ తర్వాత లెక్కింపు వివరాలలో దీనిని క్యాష్ క్రెడిట్, ఓవర్ డ్రాఫ్టులు, అప్పుల నుండి తీసివేసి నికర మొత్తాన్ని మాత్రమే ఆస్తి అప్పుల పట్టీలోని అడ్వాన్సుల షెడ్యూల్‌లో చూపాలి.

4. డిస్కౌంటు చేసిన బిల్లులపై రిబేటు లేదా కాల పరిమితి తీరని డిస్కౌంట్లు (Rebate on bills discounted or unexpired discounts). ఆర్థిక సంవత్సర చివర తేదీన గడువు తీరని డిస్కౌంటు చేసిన బిల్లులపై ఆర్జించని డిస్కౌంటును ఇది సూచిస్తుంది. బాంకులు బిల్లులను డిస్కౌంటు చేసేటప్పుడు బిల్లుల కాలానికి సంబంధించి డిస్కౌంటును తగ్గిస్తారు. అయితే, ఆర్థిక సంవత్సరాంతాన డిస్కౌంటు చేసిన కొన్ని బిల్లుల గడువు తీరకపోవచ్చును. ఆ గడువు తీరని కాలానికి సంబంధించి డిస్కౌంటును ముందుగా వసూలైనట్లుగా భావించడం జరుగుతుంది. దీనినే డిస్కౌంటు చేసిన బిల్లులపై రిబేటు అని అంటారు.

దీనిని లాభనష్టాల ఖాతాకు సంబంధించిన షెడ్యూల్ 13-ఆర్జించిన వడ్డీలోని అడ్వాన్సులు/బిల్లులపై వడ్డీ/డిస్కౌంటు నుండి తీసివేయాలి. ఆ తర్వాత, ఆస్తి అప్పుల పట్టీలోని 'ఇతర ఋణాలు, ఏర్పాట్లు' కింద కాలపరిమితి తీరని డిస్కౌంటుగా చూపాలి. ఒకవేళ, ఈ అంశం అంకణాలోనే ఇవ్వబడితే, ఆస్తి అప్పుల పట్టీలో 'ఇతర ఋణాలు, ఏర్పాట్లు' కింద మాత్రమే చూపాలి.

BRAOU

వగాహన ప్రశ్న - 7

స్కాంటు చేసిన బిల్లులపై రిబేటు ముగింపు లెక్కలలో ఏ విధంగా చూపబడుతుంది?

............................................................................................................................

............................................................................................................................

............................................................................................................................

............................................................................................................................

............................................................................................................................

## 26.6 ఉదాహరణలు (Illustrations)

ఇప్పుడు మనం కొన్ని లెక్కలను తీసుకొని, ముగింపు లెక్కలను ఏ విధంగా తయారుచేస్తారో తెలుసుకొందాం.

1. శ్రీ వెంకటేశ్వర బాంకు లిమిటెడ్ కు చెందిన కింది వివరాల నుండి 31 మార్చి, 1995తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల ఖాతాను తయారు చేయండి.

| | | (రూ. '000) |
|---|---|---|
| i) | బిల్లులపై డిస్కౌంటు, వడ్డీ | 6,32,56 |
| ii) | పెట్టుబడులపై ఆదాయం | 2,36,20 |
| iii) | రిజర్వు బాంకు వద్ద ఉన్న నిల్వలపై వడ్డీ | 84,86 |
| iv) | పెట్టుబడుల అమ్మకంపై లాభం | 2,28 |
| v) | కమీషన్, ఎక్స్ఛేంజి, బ్రోకరేజి | 58,14 |
| vi) | డిపాజిట్లపై వడ్డీ | 6,95,32 |
| vii) | ఉద్యోగులకు చెల్లింపులు, ఏర్పాట్లు | 1,95,44 |
| viii) | అద్దె, పన్నులు, లైటింగ్ | 18,00 |
| ix) | ముద్రణ, స్టేషనరీ | 6,00 |
| x) | బాంకు ఆస్తిపై తరుగుదల | 5,84 |
| xi) | డైరెక్టర్ల ఫీజు, భత్యాలు, ఖర్చులు | 82 |
| xii) | ఆడిటర్ల ఫీజు, భత్యాలు, ఖర్చులు | 14 |
| xiii) | పోస్టేజి, టెలిగ్రాములు, టెలిఫోన్లు | 668 |
| xiv) | మరమ్మత్తులు, నిర్వహణ | 1,82 |
| xv) | ఇతర ఖర్చు | 35,98 |
| xvi) | ముందుకు తీసుకువచ్చిన లాభం | 50,00 |

సర్దుబాట్లు:

i) ఆదాయం పన్ను కోసం రూ. 20,00 ఏర్పాటు చేయాలి.

ii) చట్ట నిబంధనల ప్రకారం శాసనాత్మక రిజర్వుకు మళ్ళించండి.

BRAOU

వర్కింగ్ నోట్సు

i. ఏర్పాట్లు, అగంతుకాలు:

| | |
|---|---|
| ఆదాయం పన్నుకోసం ఏర్పాటు రూ. | 20,00 |
| ii. శాసనాత్మక రిజర్వుకు బదిలీ (28x-20/100) | 5,60 |
| iii. రెవెన్యూ రిజర్వుకు బదిలీ (28,00 x 5/100) | 1,40 |

2. కాకతీయ బ్యాంకు లి. కు సంబంధించి 31-3-1995తో అంతమయ్యే సంవత్సరానికి నిల్వలు కింది విధంగా వున్నాయి

| డెబిట్ నిల్వలు | (రూ. '000) | క్రెడిట్ నిల్వలు | (రూ. '000 |
|---|---|---|---|
| చేతిలో నగదు | 18,20 | మూలధనం: | |
| రిజర్వు బ్యాంకు వద్ద నిల్వలు | 1,07,40 | రూ. పది చొప్పున 6 లక్షల వాటాలు | 60,0C |
| ఇతర బ్యాంకుల వద్ద నిల్వలు | 12,00 | శాసనాత్మక రిజర్వు | 38,40 |
| పిలువగానే స్వల్ప వ్యవధిలో వచ్చే నగదు | 4,44 | రెవెన్యూ రిజర్వు | 92,42 |
| ప్రభుత్వ సెక్యూరిటీలు | 1,00,00 | లాభనష్టాల ఖాతా | 30,00 |
| వాటాలు | 22,35 | కాలిక డిపాజిట్లు (term deposits) | 1,02,44 |
| డిస్కౌంటు చేసిన/కొనుగోలు చేసిన బిల్లులు | 89,53 | డిమాండు డిపాజిట్లు | 2,00,00 |
| అడ్వాన్సుగా చెల్లించిన పన్ను | 48 | పొదుపు బ్యాంకు డిపాజిట్లు | 1,22,32 |
| నగదు క్రెడిట్లు, ఓవర్ డ్రాఫ్ట్‌లు | 2,00,00 | రిజర్వు బ్యాంకు నుండి ఋణాలు | 8,66 |
| ఆవరణలు | 19,00 | ఏర్పాట్లు | 20,40 |
| ఫర్నిచర్, ఫిక్చర్లు | 1,06,58 | చెల్లింపు బిల్లులు | 15,36 |
| ఆఫీసుల మధ్య సర్దుబాట్లు (నికర) | 2,81 | | |
| స్టేషనరీ, స్టాంపులు | 3,96 | | |
| సంచితమైన వడ్డీ | 3,75 | | |
| మొత్తం | 6,90,50 | మొత్తం | 6,90,50 |

BRAOU

అదనపు సమాచారం

i. బాంకు అధీకృత మూలధనం రూ. 100,00 (10 లక్షల వాటాలు ఒక్కొక్కటి రూ. 10 చొప్పున). దీని నుండి 6 లక్షల వాటాలు జారీ చేయబడి, చందా చేయబడి, పూర్తిగా చెల్లించబడినవి.

ii. అడ్వాన్సులలో 90,00 కనిపించే ఆస్తులచేత, రూ. 100,00 ప్రభుత్వ హామీలతో భద్రత కల్గియున్నవి. పోగా మిగిలిన అడ్వాన్సులు భద్రత లేనివి.

iii. 31-3-1994 నాడు ఆవరణాల ధర రూ. 22,00; ఫర్నిచర్, ఫిక్చర్ల ధర రూ. 150,50. ఈ సంవత్సరంలో వీటికి చేర్పులుగాని, వీటి అమ్మకాలుగాని లేవు.

iv. బాంకు కల్గియున్న వాటాలలో కొన్ని పూర్తిగా చెల్లింపబడనివి ఉన్నాయి. వీటికి సంబంధించి రూ. 2,00 చెల్లించవలసియున్నది.

v. కాన్స్టిట్యుయేంట్స్ తరపున బాంకు ఇచ్చిన హామీలు రూ. 50,00; వసూలు కోసం బిల్లులు 31-3-1995 నాడు రూ. 59,11గా వున్నవి. ఈ సమాచారం ఆధారంగా బాంకు ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

జవాబు

**31-3-1995 నాడు కాకతీయ బాంకు లి. ఆస్తి అప్పుల పట్టీ**

(రూ. '000)

| | షెడ్యూల్ | 31-3-1995 నాడు | 31-3-1994 నాడు |
|---|---|---|---|
| మూలధనం, అప్పులు: | | | |
| వాటా మూలధనం | 1 | 60,00 | — |
| రిజర్వు, మిగులు | 2 | 1,60,82 | — |
| డిపాజిట్లు | 3 | 4,25,26 | — |
| అప్పులు | 4 | 8,66 | — |
| ఇతర అప్పులు, ఏర్పాట్లు | 5 | 35,76 | — |
| | మొత్తం | 6,90,50 | — |
| ఆస్తులు : | | | |
| నగదు, రిజర్వు బాంకు వద్ద నిల్వలు | 6 | 1,25,60 | — |
| బాంకుల వద్ద నిల్వలు, పిలువగానే స్వల్ప వ్యవధిలో వసూలయ్యే నగదు | 7 | 16,44 | — |
| పెట్టుబడులు | 8 | 1,22,35 | — |
| అడ్వాన్సులు | 9 | 2,89,53 | — |
| స్థిరాస్తులు | 10 | 1,25,58 | — |
| ఇతర ఆస్తులు | 11 | 11,00 | — |
| | మొత్తం | 6,90,50 | — |
| అగంతుక ఋణాలు | 12 | 52,00 | — |
| వసూలు కోసం బిల్లులు | | 59,11 | — |

BRAOU

## షెడ్యూల్ 1 - మూలధనం

| | 31-3-1995 నాడు (రూ. '000) | 31-3-1994 నాడు (రూ. '000) |
|---|---|---|
| అధీకృత మూలధనం: (10 లక్షల వాటాలు ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | 100,00 | — |
| జారీ చేసిన, చందా చేసిన, చెల్లించిన మూలధనం: (6 లక్షల వాటాలు ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | 60,00 | — |

## షెడ్యూల్ 2 - రిజర్వులు, మిగులు

| | | | |
|---|---|---|---|
| I. | శాసనాత్మక రిజర్వు | 38,40 | — |
| II. | రెవెన్యూ రిజర్వు | 92,42 | — |
| III. | లాభనష్టాల ఖాతాలోని నిల్వ | 30,00 | — |
| | మొత్తం | 1,60,82 | — |

## షెడ్యూల్ 3 - డిపాజిట్లు

| | | | |
|---|---|---|---|
| I. | డిమాండ్ డిపాజిట్లు | 2,00,00 | — |
| II. | సేవింగ్స్ బాంకు డిపాజిట్లు | 1,22,32 | — |
| III. | కాలిక డిపాజిట్లు | 1,02,94 | — |
| | మొత్తం | 4,25,26 | — |

## షెడ్యూల్ 4 - అప్పులు

| | | | |
|---|---|---|---|
| I. | భారతదేశంలోని అప్పులు: (i) రిజర్వు బాంకు | 8,66 | — |

## షెడ్యూల్ 5 - ఇతర అప్పులు, ఏర్పాట్లు

| | | | |
|---|---|---|---|
| I. | చెల్లింపు బిల్లులు | 15,36 | — |
| II. | ఇతరాలు (ఏర్పాట్లతో సహా) | 20,40 | — |
| | మొత్తం | 35,76 | — |

BRAOU

## షెడ్యూల్ 6 – నగదు, రిజర్వు బ్యాంకు వద్ద నిల్వలు

| | | | |
|---|---|---|---|
| I. | చేతిలో నగదు | 18,20 | — |
| II. | రిజర్వు బ్యాంకు వద్ద నిల్వలు | 1,07,40 | — |
| | మొత్తం | 1,25,60 | — |

## షెడ్యూల్ 7 – బ్యాంకుల వద్ద నిల్వలు, పిలువగానే స్వల్ప వ్యవధిలో వసూలయ్యే నగదు

| | | | |
|---|---|---|---|
| I. | బ్యాంకుల వద్ద నిల్వలు | 12,00 | — |
| II. | పిలువగానే స్వల్ప వ్యవధిలో వసూలయ్యే నగదు | 4,44 | — |
| | మొత్తం | 16,44 | — |

## షెడ్యూల్ 8 – పెట్టుబడులు

| | | | |
|---|---|---|---|
| I. | భారతదేశంలో పెట్టుబడులు: | | |
| | (i) ప్రభుత్వ సెక్యూరిటీలు | 1,00,00 | — |
| | (ii) వాటాలు | 22,35 | — |
| | మొత్తం | 1,22,35 | — |

## షెడ్యూల్ 9 – అడ్వాన్సులు

| | | | |
|---|---|---|---|
| ఎ. | (i) కొనుగోలు, డిస్కౌంట్ చేసిన బిల్లులు | 89,53 | — |
| | (ii) నగదు క్రెడిట్లు, ఓవర్ డ్రాఫ్టులు | 2,00,00 | — |
| | మొత్తం | 2,89,53 | — |
| బి. | (i) కనిపించే ఆస్తులచే భద్రత గలవి | 90,00 | — |
| | (ii) ప్రభుత్వ హామీలచే భద్రత గలవి | 1,00,00 | — |
| | (iii) భద్రత లేనివి | 99,53 | — |
| | మొత్తం | 2,89,53 | — |

BRAOU

## షెడ్యూల్ 10 - స్థిరాస్తులు

| | | | | |
|---|---|---|---|---|
| I. | ఆవరణలు: | | | |
| | 31-3-1994 నాడు అసలు ధర | 22,00 | | |
| | (-) ఇప్పటి వరకు తరుగుదల | 3,00 | 19,00 | — |
| II. | ఫర్నిచర్, ఫిక్చర్లు: | | | |
| | 31-3-1994 నాడు అసలు ధర | 150,50 | | |
| | (-) ఇప్పటి వరకు తరుగుదల | 43,92 | 1,06,58 | — |
| | మొత్తం | | 1,25,58 | — |

## షెడ్యూల్ 11 - ఇతర ఆస్తులు

| | | | |
|---|---|---|---|
| I. | ఆఫీసుల మధ్య సర్దుబాట్లు (నికరం) | 2,81 | — |
| II. | ప్రాప్తించిన వడ్డీ | 3,75 | — |
| III. | ముందుగా చెల్లించిన వడ్డీ | 48 | — |
| IV. | స్టేషనరీ, స్టాంపులు | 3,96 | — |
| | మొత్తం | 11,00 | — |

## షెడ్యూల్ 12 - అగంతుక ఋణ బాధ్యతలు

| | | | |
|---|---|---|---|
| 1. | చెల్లించాల్సిన వాటాలకు సంబంధించి బాధ్యత | 2,00 | — |
| 2. | కాన్స్టిట్యుయెంట్స్ తరపున ఇచ్చిన హామీలు | 50,00 | — |
| | మొత్తం | 52,00 | — |

BRAOU

1. వైజాగ్ బాంకు లి. వారి 31-3-1995 నాటి కింది అంకణా నుండి, అదనపు సమాచారాన్ని పరిగణనలోనికి తీసుకొన్న తర్వాత, ముగింపు లెక్కలను తయారుచేయండి.

| డెబిట్ | (రూ. '000) | క్రెడిట్ | (రూ. '000) |
|---|---|---|---|
| పిలువగానే స్వల్ప కాలంలో వసూలయ్యే నగదు | 4,80 | మూలధనం: | |
| పెట్టుబడులు | 21,00 | 100 వేల ఈక్విటీ వాటాలు | |
| చెల్లించిన వడ్డీ | 2,00 | ఒక్కొక్కటి రూ. 10 కాగా | |
| ఉద్యోగులకు చెల్లింపు | 80 | చెల్లింపు చేసినది రూ. 5 | 5,00 |
| అద్దె, పన్నులు, లైటింగ్ | 20 | శాసనాత్మక రిజర్వు | 1,50 |
| సాధారణ ఖర్చులు | 20 | ఇప్పటి వరకు ఆవరణపై తరుగుదల | 1,00 |
| డివిడెండు (1994-95) | 50 | లాభనష్టాల ఖాతా | |
| ఆవరణలు (31-3-1994 నాడు ధర) | 12,00 | (1-4-1994 నాడు) | 1,30 |
| చేతిలో నగదు | 1,50 | రెవెన్యూ రిజర్వు | 50 |
| రిజర్వు బాంకు వద్ద నిల్వలు | 12,00 | బాంకుల నుండి అప్పులు | 7,50 |
| ఇతర బాంకుల వద్ద నిల్వలు | 8,40 | చెల్లింపు బిల్లులు | 6,00 |
| నాన్-బాంకింగ్ ఆస్తులు | 2,00 | క్లెయిం చేయని డివిడెండ్లు | 20 |
| కొనుగోలు చేసిన, డిస్కౌంటు చేసిన బిల్లులు | 5,00 | వివిధ ఋణదాతలు | 40 |
| డైరెక్టర్ల ఫీజు, భత్యాలు | 5,00 | వడ్డీ, డిస్కౌంటు | 46,50 |
| నగదు క్రెడిట్‌లు, ఓవర్ డ్రాఫ్టులు | 60,00 | ఫిక్స్‌డ్ డిపాజిట్లు | 6,50 |
| ఆడిటర్ల ఫీజు, భత్యాలు | 3,00 | పొదుపు డిపాజిట్లు | 25,50 |
| న్యాయపర ఖర్చులు | 1,00 | కరెంటు ఖాతాలు | 37,50 |
| మొత్తం | 1,39,40 | | 1,39,40 |

BRAOU

అదనపు సమాచారం

1. సంవత్సర చివరి తేదీన ఉన్న వసూలు కోసం బిల్లులు రూ. 2,00; ఖాతాదార్ల తరపున అంగీకారాలు రూ. 12,00.
2. డిస్కౌంటు చేసిన బిల్లులపై రిబేటు కోసం రూ. 2,00 ను ఏర్పాటు చేయాలి.
3. ఆవరణలపై రూ. 65 తరుగుదలకు ఏర్పాటు చేయాలి.
4. సంశయాత్మక ఋణాలకు రూ. 20,00 ఏర్పాటు చేయాలి.

జవాబు

## 31-3-1995 నాడు వైజాగ్ బాంక్ లి. వారి ఆస్తి అప్పుల పట్టీ

(రూ. '000)

| | షెడ్యూల్ | 31-3-1995 నాడు | 31-3-1994 నాడు |
|---|---|---|---|
| మూలధనం, అప్పులు: | | | |
| మూలధనం | 1 | 5,00 | — |
| రిజర్వు, మిగులు | 2 | 14,45 | — |
| డిపాజిట్లు | 3 | 69,50 | — |
| అప్పులు | 4 | 7,50 | — |
| ఇతర అప్పులు, ఏర్పాట్లు | 5 | 8,60 | — |
| | మొత్తం | 1,05,05 | — |
| ఆస్తులు : | | | |
| చేతిలో నగదు, రిజర్వు బాంకు వద్ద నిల్వలు | 6 | 13,50 | — |
| బాంకుల వద్ద నిల్వలు, పిలువగానే స్వల్ప కాలంలో వసూలయ్యే నగదు | 7 | 13,20 | — |
| పెట్టుబడులు | 8 | 21,00 | — |
| అడ్వాన్సులు | 9 | 45,00 | — |
| స్థిరాస్తులు | 10 | 10,35 | — |
| ఇతర ఆస్తులు | 11 | 2,00 | — |
| | మొత్తం | 1,05,05 | — |
| అగంతుక బాధ్యతలు | 12 | 12,00 | — |
| వసూలు కోసం బిల్లులు | | 2,00 | — |

## 31-3-1995తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల ఖాతా

(రూ. '000)

| | | షెడ్యూల్ | 31-3-1995తో అంతమయ్యే సంవత్సరానికి | 31-3-1994తో అంతమయ్యే సంవత్సరానికి |
|---|---|---|---|---|
| I. | ఆదాయం: | | | |
| | ఆర్జించిన వడ్డీ | 13 | 44,50 | — |
| | ఇతర ఆదాయం | 14 | — | — |
| | మొత్తం | | 44,50 | — |
| II. | ఖర్చులు: | | | |

| | | | |
|---|---|---|---|
| ఖర్చు చేసిన వడ్డీ | 15 | 2,00 | — |
| నిర్వహణ ఖర్చులు | 16 | 10,85 | — |
| ఏర్పాట్లు, అగంతుకాలు | | 20,00 | — |
| మొత్తం | | 32,85 | — |
| **I.** లాభం: | | | |
| ఈ సంవత్సరం లాభం | | 11,65 | — |
| ముందుకు తీసుకొచ్చిన లాభం | | 1,30 | — |
| మొత్తం | | 12,95 | — |
| **V.** వినియోగితాలు: | | | |
| శాసనాత్మక రిజర్వుకు మళ్ళింపు | | 2,33 | — |
| డివిడెండుకు మళ్ళింపు | | 50 | — |
| ఆస్తి అప్పుల పట్టీకి తీసుకెళ్ళినది | | 10,12 | — |
| మొత్తం | | 12,95 | — |

### షెడ్యూల్ 1 – మూలధనం

| | 31-3-1995 నాడు (రూ. '000) | 31-3-1994 నాడు (రూ. '000) |
|---|---|---|
| అధీకృత, జారీచేసిన, చందా కట్టిన మూలధనం: (100 వేల వాటాలు ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | 10,00 | — |
| వెల్లించిన మూలధనం: 100 వేల వాటాలు ఒక్కొక్కటి రూ. 5 చొప్పున | 5,00 | — |

BRAOU

### షెడ్యూల్ 2 – రిజర్వులు, మిగులు

| | | | |
|---|---|---|---|
| శాసనాత్మక రిజర్వు: | | | |
| ప్రారంభ నిల్వ | 1,50 | | |
| చేర్పులు | 2,33 | 3,83 | — |
| రెవెన్యూ రిజర్వు | | 50 | |
| లాభనష్టాల ఖాతాలో నిల్వ | | 10,12 | — |
| మొత్తం | | 14,45 | — |

## షెడ్యూల్ 3 - డిపాజిట్లు

| | | |
|---|---|---|
| ఫిక్సెడ్ డిపాజిట్లు | 6,50 | — |
| పొదుపు డిపాజిట్లు | 25,50 | — |
| కరెంటు డిపాజిట్లు | 37,50 | — |
| మొత్తం | 69,50 | — |

## షెడ్యూల్ 4 - అప్పులు

| | | |
|---|---|---|
| బ్యాంకుల నుండి | 7,50 | — |

## షెడ్యూల్ 5 - ఇతర అప్పులు, ఏర్పాట్లు

| | | |
|---|---|---|
| చెల్లింపు బిల్లులు | 6,00 | — |
| ఇతరాలు (ఏర్పాట్లుతో సహా) | 2,60 | — |
| మొత్తం | 8,60 | — |

## షెడ్యూల్ 6 - నగదు, రిజర్వు బ్యాంకు వద్ద నిల్వలు

| | | |
|---|---|---|
| నగదు | 1,50 | — |
| రిజర్వు బ్యాంకు వద్ద నిల్వ | 12,00 | — |
| మొత్తం | 13,50 | — |

## షెడ్యూల్ 7 - బ్యాంకుల వద్ద నిల్వ, పిలువగానే స్వల్ప కాలంలో వసూలయ్యే నగదు

| | | |
|---|---|---|
| బ్యాంకుల వద్ద నిల్వలు | 8,40 | — |
| పిలువగానే స్వల్పకాలంలో వసూలయ్యే నగదు | 4,80 | — |
| మొత్తం | 13,20 | — |

## షెడ్యూల్ 8 - పెట్టుబడులు

| | | |
|---|---|---|
| పెట్టుబడులు | 21,00 | — |

## షెడ్యూల్ 9 - అడ్వాన్సులు

| | | |
|---|---|---|
| భారతదేశంలో: | | |
| కొనుగోలు, డిస్కౌంటు చేసిన బిల్లులు | 5,00 | — |
| క్యాష్ క్రెడిట్లు, ఓవర్ డ్రాఫ్టులు | 40,00 | — |
| మొత్తం | 45,00 | — |

BRAOU

### షెడ్యూల్ 10 - స్థిరాస్తులు

| | | |
|---|---|---|
| ఆవరణలు | 12,00 | — |
| ఇప్పటివరకు తరగుదల | (-) 1,65 | — |
| మొత్తం | 10,35 | — |

### షెడ్యూల్ 11 - ఇతర ఆస్తులు

| | |
|---|---|
| నాన్ బాంకింగ్ ఆస్తులు | 2,00 |

### షెడ్యూల్ 12 - అగంతుక బాధ్యతలు

| | |
|---|---|
| ఖాతాదార్ల తరపున అంగీకారాలు | 12,00 |

### షెడ్యూల్ 13 - ఆర్జించిన వడ్డీ

| | |
|---|---|
| వడ్డీ, డిస్కౌంటు | 44,50 |

### షెడ్యూల్ 14 - ఖర్చు చేసిన వడ్డీ

| | |
|---|---|
| చెల్లించిన వడ్డీ | 2,00 |

### షెడ్యూల్ 15 - నిర్వహణ ఖర్చులు

BRAOU

| | | |
|---|---|---|
| ఉద్యోగులకు చెల్లింపు | 80 | — |
| అద్దె, పన్నులు, లైటింగ్ | 20 | — |
| ఆవరణలపై తరుగుదల | 65 | — |
| డైరెక్టర్ల ఫీజు, భత్యాలు | 5,00 | — |
| ఆడిటర్ల ఫీజు, భత్యాలు | 3,00 | — |
| న్యాయపర ఖర్చులు | 1,00 | — |
| సాధారణ ఖర్చులు | 20 | — |
| మొత్తం | 10,85 | — |

### వర్కింగ్ నోట్స్

| | |
|---|---|
| 1. వివిధ ఋణదాతలు | 40 |
| క్రియింపచేయని డివిడెండు | 20 |
| డిస్కౌంటు చేసిన బిల్లులపై రిబేటు | 2,00 |
| ఇతరాలు (ఏర్పాట్లతో సహా) | |
| షెడ్యూల్ 4లో చూపినది | 2,60 |
| 2. ఆర్జించిన ఆదాయం | 46,50 |
| (-) డిస్కౌంటు చేసిన బిల్లులపై రిబేటు | 2,00 |

షెడ్యూల్ 13 - ఆర్జించిన వడ్డీలో చూపినది 44,50

**4. 31-3-1995 నాటి ప్రుడెన్షియల్ బాంకు లిమిటెడ్ యొక్క అంకణా నుండి, ముగింపు లెక్కలను తయారు చేయండి.**

| డెబిట్ నిల్వలు | (రూ. '000) | క్రెడిట్ నిల్వలు | (రూ. '000) |
|---|---|---|---|
| చేతిలో నగదు | 2,20,00 | చెల్లించిన మూలధనం (5,00,000 వాటాలు, ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | 50,00 |
| రిజర్వు బాంకు వద్ద నిల్వలు | 6,50,00 | శాసనాత్మక రిజర్వు | 45,07 |
| ఇతర బాంకుల వద్ద నిల్వలు | 1,11,61 | రాబడి రిజర్వు | 60,00 |
| పిలువగానే స్వల్పకాలంలో వసూలయ్యే నగదు | 8,48 | డిమాండు డిపాజిట్లు | 10,14,00 |
| ఆవరణలు (31-3-1994 నాటి ధర) | 3,61 | సేవింగ్స్ బాంకు డిపాజిట్లు | 8,65,20 |
| ఇతర స్థిరాస్తులు (31-3-1994 నాటి ధర) | 18,90 | కాలిక డిపాజిట్లు | 19,65,00 |
| ఆఫీసుల మధ్య సర్దుబాట్లు (నికర) | 12,06 | ప్రాప్తించిన వడ్డీ | 12,00 |
| నాన్-బాంకింగ్ ఆస్తులు | 5,74 | అడ్వాన్సులు, బిల్లులపై వడ్డీ/ డిస్కౌంటు | 5,11,40 |
| ప్రాప్తించిన వడ్డీ | 30,60 | పెట్టుబడులపై ఆదాయం | 2,40,00 |
| ముందుగా చెల్లించిన పన్ను | 72,21 | రిజర్వు బాంకు వద్ద నిల్వలపై వడ్డీ | 25,46 |
| పెట్టుబడుల అమ్మకంపై నష్టం | 2,15 | కమీషన్, ఎక్ఛేంజి, బ్రోకరేజి | 40,00 |
| డిపాజిట్లపై చెల్లించిన వడ్డీ | 2,23,03 | పెట్టుబడుల అమ్మకంపై లాభం | 2,50 |
| రిజర్వు బాంకు అప్పులపై వడ్డీ | 9,45 | లాభ నష్టాల ఖాతా (ముందుకు తీసుకువచ్చినది) | 36,00 |
| ఉద్యోగులకు చెల్లింపులు | 1,00,00 | ఇప్పటి వరకు ఆవరణలపై తరుగుదల | 1,00 |
| ఆడిటర్ల ఫీజు, భత్యాలు | 3,00 | ఇతర స్థిరాస్తులపై ఇప్పటి వరకు తరుగుదల | 10,00 |
| డైరెక్టర్ల ఫీజు, భత్యాలు | 29,18 | చెల్లింపు బిల్లులు | 90,00 |
| అద్దె, పన్నులు, లైటింగ్ | 5,00 | రిజర్వు బాంకు నుండి అప్పులు | 30,00 |
| ముద్రణ, స్టేషనరీ | 4,21 | వాటా ప్రీమియం | 2,00 |
| బాంకు ఆస్తిపై తరుగుదల | 2,71 | మారక వ్యవహారలపై లాభం | 2,11 |
| మరమ్మత్తులు, నిర్వహణ | 4,00 | ఇతర బాంకుల నుండి అప్పులు | 1,21 |
| భీమా | 9,68 | | |
| పోస్టేజి, టెలీగ్రాములు, మొదలైనవి | 1,03 | | |
| ఇతర ఖర్చు | 8,35 | | |
| ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి | 9,00,00 | | |
| వాటాలలో పెట్టుబడి | 4,82,51 | | |
| డిబెంచర్లు, బాండ్లలో పెట్టుబడి | 1,15,00 | | |
| కొనుగోలు, డిస్కౌంటు చేసిన బిల్లులు | 2,00,00 | | |
| క్యాష్ క్రెడిట్‌లు, ఓవర్ డ్రాఫ్ట్‌లు | 8,97,60 | | |
| కాలిక ఋణాలు | 8,49,84 | | |
| ఆమోదిత సెక్యూరిటీలలో పెట్టుబడి | 23,00 | | |
| మొత్తం | 50,02,95 | మొత్తం | 50,02,95 |

BRAOU

అదనపు సమాచారం

1. బ్యాంకు అధీకృత మూలధనం రూ. 1,00,00,000 (10,00,000 వాటాలు ఒక్కొక్కటి రూ. 10 చొప్పున). దీనిలో సగం మూలధనంను జారీచేయగా, చందా చేయబడింది.
2. అడ్వాన్సులలో రూ. 16,00,21 మేరకు కనిపించే ఆస్తులచే భద్రత కల్గియుండగా, రూ. 2,56,00 మేరకు ప్రభుత్వ హామీని కల్గియున్నవి. పోగా మిగిలినవి భద్రత లేనివి.
3. రూ. 20,00 మేరకు క్రెయిమ్‌లను ఋణాలుగా అంగీకరించలేదు (claims against the bank not acknowledged as debt) కాన్‌స్టిట్యుయెంట్స్ తరపున ఇచ్చిన హామీలు రూ. 1,47,00; అంగీకారాలు, ఎండార్స్‌మెంట్స్, ఇతర బాధ్యతలు రూ. 29,00.
4. 31-3-1995 నాడు వసూలు కోసం ఉన్న బిల్లులు రూ. 28,00
5. ఆదాయం పన్నుకోసం ఏర్పాటు రూ. 50%
6. 20% లాభాన్ని శాసనాత్మక రిజర్వుకు మళ్ళించాలి.
7. రూ. 21,03ను రెవెన్యూ రిజర్వుకు మళ్ళించాలి.
8. డిస్కౌంట్ చేసిన బిల్లులపై ఏర్పాటు చేయాల్సిన రిబేటు రూ. 10,00.

జవాబు

**31-3-1995 నాడు ప్రుడెన్సియల్ బ్యాంకు లి. ఆస్తి అప్పుల పట్టీ**

(రూ. '000)

| | షెడ్యూల్ | 31-3-1995 నాడు | 31-3-1994 నాడు |
|---|---|---|---|
| మూలధనం, అప్పులు: | | | |
| మూలధనం | 1 | 50,00 | — |
| రిజర్వు, మిగులు | 2 | 3,47,91 | — |
| డిపాజిట్లు | 3 | 38,44,20 | — |
| అప్పులు | 4 | 31,21 | — |
| ఇతర అప్పులు, ఏర్పాట్లు | 5 | 2,44,63 | — |
| | మొత్తం | 45,17,95 | — |
| ఆస్తులు : | | | |
| నగదు, రిజర్వు బ్యాంకు వద్ద నిల్వలు | 6 | 8,70,00 | — |
| ఇతర బ్యాంకుల వద్ద నిల్వలు, కోరగానే స్వల్ప కాలంలో వసూలయ్యే నగదు | 7 | 1,20,09 | — |
| పెట్టుబడులు | 8 | 15,20,51 | — |
| అడ్వాన్సులు | 9 | 19,47,44 | — |
| స్థిరాస్తులు | 10 | 11,51 | — |
| ఇతర ఆస్తులు | 11 | 48,40 | — |
| | మొత్తం | 45,17,95 | — |
| అగంతుక బాధ్యతలు | 12 | 1,96,00 | — |
| వసూలు కోసం బిల్లులు | | 28,00 | — |

BRAOU

## 31-3-1995తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల ఖాతా

(రూ. '000)

| | | షెడ్యూల్ | 31-3-1995తో అంతమయ్యే సంవత్సరానికి | 31-3-1994తో అంతమయ్యే సంవత్సరానికి |
|---|---|---|---|---|
| I. | ఆదాయం: | | | |
| | ఆర్జించిన వడ్డీ | 13 | 7,66,86 | — |
| | ఇతర ఆదాయం | 14 | 42,46 | — |
| | మొత్తం | | 8,09,32 | — |
| II. | ఖర్చులు: | | | |
| | ఖర్చు చేసిన వడ్డీ | 15 | 2,32,48 | — |
| | నిర్వహణ ఖర్చులు | 16 | 1,67,16 | — |
| | ఏర్పాట్లు, అగంతుకాలు | | 2,04,84 | — |
| | మొత్తం | | 6,04,48 | — |
| III. | లాభం/నష్టం: | | | |
| | నికర లాభం | | 2,04,84 | — |
| | ముందుకు తీసుకొచ్చిన లాభం | | 36,00 | — |
| | మొత్తం | | 2,40,84 | — |
| IV. | వినియోగితాలు: | | | |
| | శాసనాత్మక రిజర్వుకు మళ్ళింపు | | 40,97 | — |
| | రెవెన్యూ రిజర్వుకు మళ్ళింపు | | 21,03 | — |
| | ఆస్తి అప్పుల పట్టీకి తీసుకెళ్ళిన లాభం | | 1,78,84 | — |
| | మొత్తం | | 2,40,84 | — |

BRAOU

## షెడ్యూల్ 1 – మూలధనం

| | 31-3-1995 నాడు (రూ. '000) | 31-3-1994 నాడు (రూ. '000) |
|---|---|---|
| అధీకృత మూలధనం: (10,00,000 వాటాలు ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | 1,00,00 | — |
| జారీ చేసిన, చందా కట్టిన, పిలిచిన, చెల్లించిన మూలధనం (5 లక్షల వాటాలు ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | 50,00 | — |

## షెడ్యూల్ 2 - రిజర్వులు, మిగులు

| | | |
|---|---|---|
| శాసనాత్మక రిజర్వు: | | |
| ప్రారంభ నిల్వ | 45,07 | |
| సంవత్సరంలో చేర్పులు | 40,97 | 86,04 |
| వాటా ప్రీమియం | | 2,00 |
| రెవెన్యూ రిజర్వు: | | |
| ప్రారంభ నిల్వ | 60,00 | |
| సంవత్సరంలో చేర్పులు | 21,03 | 81,03 |
| లాభనష్టాల ఖాతాలో నిల్వ | | 1,78,84 |
| మొత్తం | | 3,47,91 |

## షెడ్యూల్ 3 - డిపాజిట్లు

| | |
|---|---|
| డిమాండు డిపాజిట్లు | 10,14,00 |
| పొదుపు డిపాజిట్లు | 8,65,20 |
| కాలిక డిపాజిట్లు | 19,65,00 |
| మొత్తం | 38,44,20 |

## షెడ్యూల్ 4 - అప్పులు

| | |
|---|---|
| రిజర్వు బాంకుల నుండి అప్పులు | 90,00 |
| ఇతర బాంకు నుండి అప్పులు | 1,21 |
| మొత్తం | 91,21 |

## షెడ్యూల్ 5 - ఇతర అప్పులు, ఏర్పాట్లు

| | |
|---|---|
| చెల్లింపు బిల్లులు | 90,00 |
| ప్రాప్తించిన వడ్డీ | 12,00 |
| ఇతరాలు (ఏర్పాట్లుతో సహా) | 1,42,63 |
| మొత్తం | 2,44,63 |

## షెడ్యూల్ 6 - నగదు, రిజర్వు బాంకు వద్ద నిల్వలు

| | |
|---|---|
| చేతిలోనగదు | 2,20,00 |
| రిజర్వు బాంకు వద్ద నిల్వ | 6,50,00 |
| మొత్తం | 8,70,00 |

## షెడ్యూల్ 7 - బాంకుల వద్ద నిల్వలు, కోరగానే స్వల్ప కాలంలో వసూలయ్యే నగదు

| | |
|---|---|
| ఇతర బాంకుల వద్ద నిల్వలు | 1,11,61 |
| పిలువగానే స్వల్పకాలంలో వసూలయ్యే నగదు | 8,48 |
| మొత్తం | 1,20,09 |

BRAOU

## షెడ్యూల్ 8 – పెట్టుబడులు

| | |
|---|---|
| ప్రభుత్వ సెక్యూరిటీలు | 9,00,00 |
| ఆమోదిత సెక్యూరిటీలు | 23,00 |
| వాటాలు | 4,82,51 |
| డిబెంచర్లు, బాండ్లు | 1,15,00 |
| మొత్తం | 15,20,51 |

## షెడ్యూల్ 9 – అడ్వాన్సులు

| | |
|---|---|
| ఎ. కొనుగోలు, డిస్కౌంటు చేసిన బిల్లులు | 2,00,00 |
| క్యాష్ క్రెడిట్లు, ఓవర్ డ్రాఫ్టులు | 8,97,60 |
| కాలిక ఋణాలు | 8,49,84 |
| మొత్తం | 19,47,44 |
| బి. కనిపించే ఆస్తులచే భద్రత కలవి | 16,00,21 |
| ప్రభుత్వ హామీ కలవి | 2,56,00 |
| భద్రత లేనివి | 91,23 |
| మొత్తం | 19,47,44 |

## షెడ్యూల్ 10 – స్థిరాస్తులు

| | | |
|---|---|---|
| ఆవరణలు | | |
| 31-3-1994 నాడు అసలు ధర | 3,61 | |
| (-) ఇప్పటివరకు తరగుదల | 1,00 | 2,61 |
| ఇతర స్థిరాస్తులు : | | |
| 31-3-1994 నాడు ధర | 18,90 | |
| (-) ఇప్పటి వరకు తరుగుదల | 10,00 | 8,90 |
| మొత్తం | | 11,51 |

## షెడ్యూల్ 11 – ఇతర ఆస్తులు

| | |
|---|---|
| ఆఫీసుల మధ్య సర్దుబాట్లు (నికరం) | 12,06 |
| ప్రాప్తించిన వడ్డీ | 30,06 |
| నాన్ బాంకింగ్ ఆస్తులు | 5,74 |
| మొత్తం | 48,40 |

## షెడ్యూల్ 12 – అగంతుక బాధ్యతలు

| | |
|---|---|
| అప్పుగా అంగీకరించని బాంకు క్లెయిములు | 20,00 |
| కాన్స్టిట్యుయెంట్ తరపున ఇచిన హామీలు | 1,47,00 |
| అంగీకారాలు, ఎండార్సుమెంట్సు | |
| ఇతర బాధ్యతలు | 29,00 |



BRAOU

| | | |
|---|---|---|
| మొత్తం | | 1,96,00 |

## షెడ్యూల్ 13 - ఆర్జించిన వడ్డీ

| | | |
|---|---|---|
| అడ్వాన్సులు, బిల్లులపై వడ్డీ/డిస్కౌంటు | | 5,01,40 |
| పెట్టుబడులపై ఆదాయం | | 2,40,00 |
| రిజర్వుబాంకు వద్ద నిల్వలపై వడ్డీ | | 25,46 |
| మొత్తం | | 7,66,86 |

## షెడ్యూల్ 14 - ఇతర ఆదాయం

| | | |
|---|---|---|
| కమీషన్, ఎక్స్ఛేంజి, బ్రోకరేజి | | 40,00 |
| పెట్టుబడుల అమ్మకంపై లాభం | 2,50 | |
| (-) పెట్టుబడుల అమ్మకంపై నష్టం | 2,15 | 35 |
| ఎక్ఛేంజి వ్యవహారాలపై లాభం | | 2,11 |
| మొత్తం | | 42,46 |

## షెడ్యూల్ 15 - ఖర్చు చేసిన వడ్డీ

| | | |
|---|---|---|
| డిపాజిట్లపై వడ్డీ | | 2,23,03 |
| రిజర్వుబాంకు నుండి అప్పులపై వడ్డీ | | 9,45 |
| మొత్తం | | 2,32,48 |

BRAOU

## షెడ్యూల్ 16 - నిర్వహణ ఖర్చులు

| | | |
|---|---|---|
| ఉద్యోగులకు చెల్లింపు | | 1,00,00 |
| అద్దె, పన్నులు, లైటింగ్ | | 5,00 |
| ముద్రణ, స్టేషనరీ | | 4,21 |
| బాంకు ఆస్తిపై తరుగుదల | | 2,71 |
| డైరెక్టర్ల ఫీజు, భత్యాలు | | 29,18 |
| ఆడిటర్ల ఫీజు, భత్యాలు | | 3,00 |
| పోస్టేజి, టెలిగ్రామ్స్, మొదలైనవి | | 1,03 |
| మరమ్మత్తులు, నిర్వహణ | | 4,00 |
| భీమా | | 9,68 |
| ఇతర ఖర్చులు | | 8,35 |
| మొత్తం | | 1,67,16 |

### వర్కింగ్ నోట్స్

| | | |
|---|---|---|
| 1. | అడ్వాన్సులు/బిల్లులపై వడ్డీ/డిస్కౌంటు | 5,11,40 |
| | (-) డిస్కౌంటు చేసిన బిల్లులపై రిబేటు | 10,00 |

| | | | |
|---|---|---|---|
| | షెడ్యూల్ 13లో చూపాల్సినది | | 5,01,40 |
| 2. | పన్నుకోసం ఏర్పాటు లెక్కింపు: | | |
| | ఆర్జించిన వడ్డీ | | 7,66,86 |
| | ఇతర ఆదాయం | | 42,46 |
| | (-) ఖర్చు చేసిన వడ్డీ | 2,32,48 | 8,0932 |
| | నిర్వహణ ఖర్చులు | 1,67,16 | 3,99,64 |
| | లాభం | | 4,09,48 |
| | పన్ను కోసం ఏర్పాటు | | |
| | (4,09,68 X 50/100) | | 2,04,84 |
| 3 | పన్నుకోసం ఏర్పాటు | 2,04,84 | |
| | (-) ముందుగా చెల్లించిన పన్ను | 72,21 | 1,32,63 |
| | డిస్కౌంటు చేసిన బిల్లులపై ఏర్పాటు | | 10,00 |
| | ఇతరాలు (ఏర్పాట్లుతో సహా) | | |
| | షెడ్యూల్ 5లో చూపినది | | 1,42,63 |

## 26.7 సారాంశం

బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949లో పొందుపర్చిన నమూనాల ప్రకారం బాంకుల ఆర్థిక నివేదికల సంకలనం కోసం రిజర్వు బాంకు కొన్ని మార్గదర్శకాలను ఇచ్చింది. ఈ భాగంలో వీటిని సంగ్రహంగా పేర్కొనడం జరిగింది. బాంకుల ఆస్తిఅప్పుల పట్టీ, లాభనష్టాల ఖాతాలకు సంబంధించిన వివిధ షెడ్యూల్ లలో చేర్చే వివిధ అంశాలను ఈ మార్గదర్శకాల నుండి తెలుసుకోవచ్చు. వీటిని సరిగా అవగాహన చేసుకొన్నప్పుడే, బాంకుల ముగింపు లెక్కలను తయారు చేయడం సాధ్యమవుతుంది. బాంకులు కొన్ని ముఖ్యమైన విషయాలకు సంబంధించి అనుసరించిన అకౌంటింగ్ విధానాలను షెడ్యూల్ 17లో బహిర్గతం చేయాల్సి ఉంటుంది. దీనితోపాటుగా ఖాతాలపై గమనికలను కూడా బాంకులు పొందు పరచాల్సి ఉంటుంది. ప్రధాన అకౌంటింగ్ విధానాల కోసం రిజర్వు బాంకు ఇచ్చిన నమూనాను కూడా ఈ భాగంలో పొందుపర్చడం జరిగింది.

BRAOU

## 26.8 అవగాహన ప్రశ్నలకు మాదిరి సమాధానాలు

1. జాతీయ బాంకుల విషయంలో, పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న మూలధనాన్ని చూపాలి. ఇతర భారతీయ బాంకుల విషయంలో, అధీకృతం మూలధనం. జారీ చేసిన మూలధనం, చందా కట్టి మూలధనం, పిలిచిన మూలధనంలను విడి విడిగా ఇవ్వాలి. పిలిచిన మూలధనం నుండి పిలుపులలో బకాయిలను తగ్గించాలి. ఒకవేళ జప్తుచేసిన వాటాటుంటే, వాటి చెల్లింపు విలువను పిలిచిన మూలధనానికి కలుపాలి.

2. పెట్టుబడులను, ప్రభుత్వ సెక్యూరిటీలు, ఇతర ఆమోదిత సెక్యూరిటీలు; వాటాలు; ఇతరాలు అనే శీర్షికల కింద చూపాలి. ప్రభుత్వ సెక్యూరిటీలను పుస్తక విలువకు చూపాలి. పుస్తక విలువకు, మార్కెట్ విలువకు మధ్యన ఉన్న వ్యత్యాసాన్ని ఆస్తి అప్పుల పట్టీకి గమనికలో చూపించాలి. బంగారం, కమర్షియల్ షేవర్లు, మొదలైన వాటిని ఇతరాల కింద చూపాలి.

3. ఆస్తి అప్పుల పట్టీలో షెడ్యూల్ 12లో చూపే అగంతుక బాధ్యతలలో కింది అంశాలు చేరియుంటాయి:

   i. పాక్షకంగా చెల్లించిన వాటాలు, డిబెంచర్లు మొదలైన వాటిపై బాధ్యతలు.

   ii. చెల్లించాల్సిన (outstanding) ఫార్వర్డ్ ఎక్సేంజి వ్యవహారాలు.

   iii. కాన్‌స్టిట్యుయెంట్స్ తరపున ఇచ్చిన హామీలు.

   iv. ఖాతాదార్ల తరపున ఇచ్చిన అంగీకారాలు, ఎండార్సుమెంట్లు, పరపతి పత్రాలు, అంగీకరించిన బిల్లుల లాంటి ఇతర బాధ్యతలు.

v. సంచితమైన డివిడెండు బకాయిలు, మొదలైనవి.

4. ఆర్థిక సంవత్సరాంతాన ఆఫీసుల మధ్యన ఉండే వ్యవహారాలకు సంబంధించి ప్రధాన కార్యాలయపు పుస్తకాలలో సర్దుబాటు కాని నిల్వలను 'ఆఫీసుల మధ్య సర్దుబాట్లు' అంటారు. ఇది డెబిట్ నిల్వను కాని, క్రెడిట్ నిల్వనుగాని చూపవచ్చు. ఒక వేళ డెబిట్ నిల్వను చూపిస్తే, షెడ్యూల్ 11 ఇతర ఆస్తుల కింద; క్రెడిట్ నిల్వను చూపిస్తే షెడ్యూల్ 5లోని ఇతర ఋణాలు, బాధ్యతల కింద చూపాలి.

5. ఆర్జించిన వడ్డీ అనే అంశం లాభనష్టాల ఖాతాకు చెందినది. దీనిలో (i) అడ్వాన్సులు/ బిల్లులపై వడ్డీ/ డిస్కౌంటు; (ii) పెట్టుబడులపై ఆదాయం; రిజర్వు బాంకు వద్ద నిల్వలు, బాంకుల మధ్య నిధులపై వడ్డీ; (iv) ఇతర వడ్డీ, డిస్కౌంటు చేరియుంటాయి.

6. బాంకులు ప్రధాన అక్కౌంటింగ్ విధానాలను బహిర్గతం చేయాల్సిన ముఖ్యమైన విషయాలు (i) సాధారణమైనవి; (ii) విదేశీ మారకం ఇమిడియుండే వ్యవహారాలు; (iii) పెట్టుబడులు; (iv) అడ్వాన్సులు; (v) స్థిరాస్తులు; (vi) ఉద్యోగుల ప్రయోజనాలు; (vii) నికర లాభం.

7. దీనినే ఆర్జించని లేదా కాలపరిమితి తీరని డిస్కౌంటు అంటారు. దీనిని లాభనష్టాల ఖాతాలో వడ్డీ/డిస్కౌంటు నుండి తగ్గిస్తారు. ఆస్తి అప్పుల పట్టీలో షెడ్యూల్ 5 ఇతర బాధ్యతలు, ఏర్పాట్ల కింద చూపిస్తారు. ఒకవేళ, ఈ అంశాన్ని అంకణా లోనే యిస్తే, నేరుగా ఆస్తి అప్పుల పట్టీలో షెడ్యూల్-5 కింద చూపాలి.

## 26.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో సమాధానం రాయండి:

1. బాంకింగ్ కంపెనీ ఆస్తి అప్పుల పట్టీకి సంబంధించి రిజర్వు బాంకు మార్గదర్శకాలను క్లుప్తంగా వర్ణించండి.
2. ఊహాజనిత అంకెలతో, కింది అంశాలను బాంకు ఆస్తి అప్పుల పట్టీలో చూపండి.
   (i) పెట్టుబడులు (ii) అడ్వాన్సులు; (iii) డిపాజిట్లు; (iv) అగంతుక బాధ్యతలు.
3. కింది వాటిని వివరించండి.
   (i) శాసనాత్మక రిజర్వు; (ii) నాన్-బాంకింగ్ ఆస్తులు; (iii) వసూలు కోసం బిల్లులు.
4. బాంకులు బహిర్గతం చేయాల్సిన అక్కౌంటింగ్ విధానాలను వివరించండి.

II. కింది వాటికి ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో సమాధానం రాయండి:

1. డిస్కౌంటు చేసిన బిల్లులపై రిబేటు ఏ విధంగా ఉత్పన్నమవుతుంది? దానిని ముగింపు లెక్కలలో ఏ విధంగా చూపుతారు?
2. బాంకుల ఆస్తి అప్పుల పట్టీలో చూపే అడ్వాన్సుల వివరాలను తెల్పండి.
3. 'ఆఫీసుల మధ్య సర్దుబాట్లు' ఆస్తి అప్పుల పట్టీలో ఏ విధంగా చూపబడుతాయి?
4. కింది అంశాలను ఏ విధంగా చూపుతారో తెల్పండి.
   (i) సంశయాత్మక బాకీలకు ఏర్పాటు; (ii) శాసనాత్మక రిజర్వు.
5. బాంకులు చూపాల్సిన 'ఖాతాలపై గమనికల' ను గురించి రాయండి.

BRAOU

లెక్కలు

1. శ్రీరామా బ్యాంకు లిమిటెడ్ యొక్క 31-3-1995 నాటి అంకణా నుండి, లాభ నష్టాల ఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| డెబిట్ | (రూ. '000) | క్రెడిట్ | (రూ. '000) |
|---|---|---|---|
| చెల్లించిన వడ్డీ | 54 | వాటా మూలధనం: | 50,00 |
| ప్రభుత్వ సెక్యూరిటీలు | 6,00 | (5,00,000 వాటాలు ఒక్కొక్కటి | |
| వాటాలు | 31,00 | రూ. 10 చొప్పున) | |
| ఇతర సెక్యూరిటీలు | 29,24 | శాసనాత్మక రిజర్వు | 6,00 |
| ఉద్యోగులకు చెల్లింపులు | 74 | రెవెన్యూ రిజర్వు | 6,00 |
| అద్దె, పన్నులు, లైటింగ్ | 74 | కరెంటు డిపాజిట్ ఖాతాలు | 77,32 |
| ఆవరణలపై తరుగుదల | 44 | సేవింగ్స్ బ్యాంకు ఖాతాలు | 70,00 |
| చేతిలో నగదు, రిజర్వు బ్యాంకు వద్ద నిల్వలు | 15,80 | ఫిక్సెడ్ డిపాజిట్ ఖాతాలు | 7,32 |
| ఇతర బ్యాంకుల వద్ద నిల్వలు | 15,88 | లాభనష్టాల ఖాతా (నిల్వ) | 30 |
| పిలువగానే స్వల్ప కాలంలో వసూలయ్యే నగదు | 5,48 | వడ్డీ/ డిస్కౌంట్ | 2,90 |
| డిస్కౌంటు చేసిన బిల్లులు | 3,70 | పెట్టుబడులపై ఆదాయం | 2,00 |
| ఆవరణలు | 6,00 | | |
| ఫర్నిచర్ | 2,36 | | |
| ఋణాలు, అడ్వాన్సులు | 97,18 | | |
| కౌలుదారీ ఆవరణలు | 6,74 | | |
| మొత్తము | 2,21,84 | మొత్తం | 2,21,84 |

అదనపు సమాచారం:

1. డిస్కౌంట్ చేసిన బిల్లుల కోసం రిబేటును రూ. 0,06 అను ఏర్పాటు చేయాలి.

2. అంగీకారాలు, ఎండార్సుమెంట్లు రూ. 50,00 గా ఉన్నవి.

3. వసూలు కోసం బిల్లులు రూ. 21,00.

జవాబు: (లాభం రూ. 2,38 ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 219,38)

2. 31-3-1995 నాటి గ్లోబల్ బ్యాంకు లిమిటెడ్ యొక్క ఆవర్జా నిల్వల నుండి, ఆస్తి అప్పుల పట్టీని లాభ నష్టాల ఖాతాను తయారు చేయండి.

BRAOU

| | (రూ. '000) | | (రూ. '000) |
|---|---|---|---|
| కాలిక డిపాజిట్లు | 6,50 | నాన్ బాంకింగ్ ఆస్తులు | 1,00 |
| సేవింగ్స్ డిపాజిట్లు | 35,50 | ఫర్నిచర్ | 1,40 |
| డిమాండ్ డిపాజిట్లు | 77,50 | పిలువగానే వసూలయ్యే నగదు | 4,80 |
| ప్రభుత్వ సెక్యూరిటీలు | 15,00 | వాటా మూలధనం (50,000 వాటాలు, ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | 5,00 |
| వాటాలు | 16,00 | | |
| డిపాజిట్లపై వడ్డీ | 2,00 | | |
| జీతాలు | 1,20 | శాసనాత్మక రిజర్వు | 2,00 |
| అద్దె, రేట్లు, లైటింగ్ | 20 | రెవెన్యూ రిజర్వు | 1,00 |
| ఆడిటర్ల ఫీజు | 10 | లాభనష్టాల ఖాతా (31-3-1994 నాడు (క్రెడిట్ నిల్వ) | 2,60 |
| ఆవరణలు (31-3-1994 నాటి వరకు రూ. 2,00 తరుగుదల తర్వాత) | 12,00 | చేతిలో నగదు | 15,60 |
| రిజర్వు బాంకు వద్ద నిల్వలు | 2,00 | చెల్లింపు బిల్లులు | 7,00 |
| ఇతర బాంకుల వద్ద నిల్వలు | 8,40 | వివిధ ఋణదాతలు | 1,50 |
| వడ్డీ, డిస్కౌంటు | 6,00 | క్లెయిమ్ చేయని డివిడెండ్లు | 10 |
| అప్పులు | 9,60 | నగదు క్రెడిట్లు, ఓవర్ డ్రాఫ్ట్‌లు | 35,00 |
| | | డిస్కౌంటు చేసిన బిల్లులు | 40,00 |

అదనపు సమాచారం

డిస్కౌంటు చేసిన బిల్లులపై రిబేటును రూ.0,10 గా ఏర్పాటు చేయాలి. ఆవరణల అసలు ధర (Original Cost) పై 5% తరుగుదలను ఏర్పాటు చేయండి. రూ.0,50 సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయండి. రూ.0,80 ల ఏర్పాటును పన్ను కోసం సృష్టించాలి. అంగీకారాలు, ఎండార్సుమెంట్లు రూ.10,00 గా, వసూలు కోసం బిల్లులు రూ.21,11 గా ఉన్నవి.

జవాబు: (ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళించిన లాభం రూ. 3,24; ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ.1,50,00).

BRAOU

3. హమారా బాంకు లిమిటెడ్ యొక్క 31-3-1995 నాటి అవర్జా నిల్వం నుండి లాభనష్ట ఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| | (రూ. '000) | | (రూ. '000) |
|---|---|---|---|
| మూల ధనం: | | న్యాయపరమైన ఖర్చులు | 4 |
| (2 లక్షల వాటాలు ఒక్కొక్కటి | | ఆడిటర్ల ఫీజు | 14 |
| రూ. 10 చొప్పున) | 20,00 | డైరెక్టర్ల ఫీజు | 3 |
| డిమాండు డిపాజిట్లు | 70,00 | ఫర్నిచర్ (ధర రూ. 1,00) | 76 |
| సేవింగ్స్ బాంక్ డిపాజిట్లు | 40,00 | వడ్డీ, డిస్కౌంటు | 3,50 |
| కాలిక డిపాజిట్లు | 88,70 | డిపాజిట్లపై చెల్లించిన వడ్డీ | 40 |
| అద్దె, పన్నులు | 9 | పోస్టేజి, టెలిగ్రాంలు | 3 |
| పెట్టుబడులపై ఆదాయం | 2,50 | ప్రింటింగ్, స్టేషనరీ | 80 |
| ఆవరణలు (ధర రూ.6,00) | 4,10 | గడువు తీరని భీమా | 2 |
| రిజర్వు బాంకు వద్ద నిల్వలు | 6,00 | ఇతర ఖర్చులు | 4 |
| పిలువగానే వసూలయ్యే నగదు | 2,00 | చేతిలో నగదు | 5,00 |
| ఋణాలు, నగదు క్రెడిట్‌లు, ఓవర్ డ్రాఫ్టులు | 1,40,00 | ఇతర బాంకుల వద్ద నిల్వలు | 29,58 |
| శాసనాత్మక రిజర్వు | 4,00 | డిస్కౌంటు చేసిన బిల్లులు | 30,00 |
| రెవెన్యూ రిజర్వు | 3,80 | పెట్టుబడులు | 16,00 |
| కమీషన్, బ్రోకరేజి | 2,00 | | |
| ఆఫీసుల మధ్య సర్దుబాట్లు (నికరం) | 60 | | |

BRAOU

అదనపు సమాచారం

(i) ఆవరణలపై రూ. 0,20; ఫర్నిచర్‌పై రూ.0,08 తరుగుదలను ఏర్పాటు చేయాలి.

(ii) 31-3-1995 నాడు పెట్టుబడుల మార్కెట్ విలువ రూ. 15,72.

(iii) వసూలు కోసం బిల్లులు రూ.11,00.

(iv) ఖాతాదార్ల తరపున ఇచ్చిన అంగీకారాలు, ఎండార్సుమెంట్లు రూ. 59,01.

జవాబు: (ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళించిన లాభం రూ. 4,64; ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 2,32,90).

4. కింది నాగార్జున బాంకు లిమిటెడ్ అంకణా నుండి 31-3-1995 తో అంతమయ్యే సంవత్సరానికి ముగింపు లెక్కలను తయారు చేయండి.

| డెబిట్ | (రూ. '000) | క్రెడిట్ | (రూ. '000) |
|---|---|---|---|
| చేతిలో నగదు | 1,00,00 | మూల ధనం: (50 లక్షల వాటాలు ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | 5,00,00 |
| రిజర్వు బాంకు వద్ద నిల్వలు | 10,22,00 | శాసనాత్మక రిజర్వు | 1,00,00 |
| పిలువగానే వసూలయ్యే నగదు | 11,48 | రెవెన్యూ రిజర్వు | 5,00 |
| డిపాజిట్లపై వడ్డీ | 8,26,00 | అడ్వాన్సులు/బిల్లులపై వడ్డీ/డిస్కౌంటు | 14,34,12 |
| రిజర్వు బాంకు నుండి అప్పులపై వడ్డీ | 22,59 | పెట్టుబడులపై ఆదాయం | 4,00,00 |
| ప్రభుత్వ సెక్యూరిటీలు | 27,00,00 | రిజర్వు బాంకు వద్ద నిల్వలపై వడ్డీ | 1,50,00 |
| ఇతర ఆమోదిత సెక్యూరిటీలు | 13,27,98 | కమీషన్, బ్రోకరేజి | 1,40,00 |
| ప్రాప్తించిన వడ్డీ | 98,00 | పెట్టుబడుల అమ్మకంపై లాభం | 25,00 |
| ముందుగా చెల్లించిన పన్ను | 62,00 | సేవింగ్స్ బాంకు డిపాజిట్లు | 20,25,00 |
| ఆవరణలు (31-3-1994 నాడు ధర) | 21,00 | డిమాండు డిపాజిట్లు | 10,00 |
| ఇతర స్థిరాస్తులు (31-3-1994 నాడు ధర) | 80,00 | కాలిక డిపాజిట్లు | 60,20,00 |
| ఉద్యోగులకు చెల్లింపులు | 2,60,00 | రిజర్వు బాంకు నుండి అప్పులు | 80,00 |
| అద్దె, పన్నులు, లైటింగ్ | 23,00 | సంచితమైన వడ్డీ | 1,20,00 |
| భీమా | 25,00 | స్థిరాస్తులపై తరుగుదల (ఇప్పటి వరకు) | 5,00 |
| ముద్రణ, స్టేషనరీ | 8,12 | ఇతర ఆస్తులపై తరుగుదల (ఇప్పటి వరకు) | 10,00 |
| బాంకు ఆస్తిపై తరుగుదల | 7,95 | | |
| ప్రకటనలు, పబ్లిసిటీ | 90 | | |
| డైరెక్టర్ల ఫీజు, భత్యాలు | 2,10 | | |
| ఆడిటర్ల ఫీజు, భత్యాలు | 1,50 | | |
| మరమ్మత్తులు, నిర్వహణ | 3,50 | | |
| ఇతర ఖర్చులు | 12,00 | | |
| కాలిక అప్పులు | 12,40,00 | | |
| కాష్ క్రెడిట్లు, ఓవర్ డ్రాఫ్టులు | 24,50,00 | | |
| కొనుగోలు, డిస్కౌంటు చేసిన బిల్లులు | 7,29,00 | మొత్తం | 1,10,34,12 |
| మొత్తం | 1,10,34,12 | | |

BRAOU

అదనపు సమాచారం

(i) వసూలు కోసం బిల్లులు రూ. 1,11,21 గా ఉన్నవి.

(ii) అగంతుక బాధ్యతలు కింది విధంగా ఉన్నవి.

(a) కాన్‌స్టిట్యుయెంట్స్ తరపున ఇచ్చిన హామీలు రూ. 3,48,00

(b) అంగీకారాలు, ఎండార్సుమెంట్లు రూ. 29,00,11

(iii) ఆదాయం పన్ను కోసం 50% ఏర్పాటు చేయాలి.

(iv) చట్ట ప్రకారం శాసనాత్మక రిజర్వుకు మళ్ళించండి.

(v) లాభం నిల్వను రెవెన్యూ రిజర్వుకు మళ్ళించండి.

## 26.10 పదకోశం

| | | |
|---|---|---|
| 1. | పిలువగానే, తక్కువ వ్యవధిలో వసూలయ్యే నగదు (Money at Call & Short Notice): | 15 రోజులలో లేదా అంతకంటే తక్కువ నోటీసుతో వసూలయ్యే అంతర్బాంకు పిలుపు ద్రవ్య మార్కెట్‌లో ఇచ్చిన అప్పులు. |
| 2. | అగంతుకు బాధ్యతలు: | భవిష్యత్తులో ఏదైనా సంఘటన జరిగినపుడు ఏర్పడడానికి అవకాశమున్న ఋణ బాధ్యతలు. |
| 3. | ఆఫీసుల మధ్య సర్దుబాట్లు: | ఆర్థిక సంవత్సరాంతాన హెడ్ ఆఫీసు పుస్తకాలలో ఆఫీసుల మధ్య వ్యవహారాలకు సంబంధించి సర్దుబాటు కాని నిల్వ. |
| 4. | డిస్కౌంటు చేసిన బిల్లులపై రిబేటు: | డిస్కౌంటు చేసిన బిల్లులపై గడువు తీరని లేదా ఆర్జించని డిస్కౌంటు. |
| 5. | చెల్లింపు బిల్లులు: | బాంకుచే జారీ చేయబడి, ఆర్థిక సంవత్సర చివరి వరకు నగదులోనికి మార్చబడని డిమాండు డ్రాఫ్టులు, టెలిగ్రాఫిక్ ట్రాన్స్‌ఫర్లు. |
| 6. | క్యాష్ క్రెడిట్లు: | అనుమతించిన మొత్తాన్ని తన అవసరానికి అనుగుణంగా వాడుకోవడానికి ఖాతాదారునికి అధికారమిస్తూ అతనితో బాంకు కుదుర్చుకొన్న ఒప్పందాలు. |

BRAOU